RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 364 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, ఏప్రిల్, 12, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## జాతీయ రహదారులు, ఆర్ఆర్ఆర్ పురోగతిపై సీఎం సమీక్ష..



**హైదరాబాద్,ఏప్రిల్,11,తెలంగాణ పత్రిక:** రానున్న వందేళ్ల అవసరాలకు అనుగుణంగా డ్రైపోర్ట్‌కు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. రీజినల్ రింగ్ రోడ్డు సమీపంలో సరైన ప్రాంతంలో డ్రైపోర్ట్ ఉండాలని చెప్పారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, ఆర్ఆర్ఆర్ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఇటీవల రాష్ట్ర పునర్విభజన అంశాలపై ఢిల్లీలో జరిగిన తెలంగాణ, ఏపీ అధికారుల సమావేశంలో హైదరాబాద్ – విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ తయారీకి సూత్రప్రాయ ఆమోదం తెలపాలని కేంద్ర హోం శాఖ కార్యదర్శి ఆదేశించిన నేపథ్యంలో ఆ పనులపై దృష్టి సారించాలని సీఎం రేవంత్ సూచించారు.
రీజినల్ రిం గు రోడ్డు ఉత్తర భాగానికి సంబం ధించిన భూ సేకరణ పూర్తి చేయాలని, దక్షిణ భాగం డీపీఆర్ కన్స ల్టెన్సీ నివేదికను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరాన్ని ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌తో అనుసంధానించేలా జాతీయ రహదారికి ప్రతిపాదనలు తయారు చేసి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు పంపించాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులపై ముఖ్యమంత్రి ఆరా తీశారు.

# పరివార్ కా సాథ్, పరివర్ కా వికాస్

- ప్రతిపక్షాలకు కుటుంబ ప్రయోజనాలే ముఖ్యం
- ప్రతిపక్షాలపై మోడీ విమర్శలు
- వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని



**వారణాసి,,ఏప్రిల్ 11:** ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. పులే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' (కుటుంబంతో కలిసి.. కుటుంబం కోసం) అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్'



(అందరితో కలిసి..అందరి కోసం) నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు. గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని పేర్కొన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు.

## ఢిల్లీలో గాలి దుమారం...

15 విమానాల దారి మళ్లింపు

విమాన రాకపోకలపై ప్రతికూల ప్రభావం

ఆలస్యంగా నడుస్తున్న విమానాలు

- విరిగిపడిన చెట్లు

హెచ్చరికలు జారీ చేసిన అధికారులు



**న్యూఢిల్లీ,ఏప్రిల్,11:** కొన్ని రోజులుగా తీవ్రమైన వేడితో అల్లాడుతున్న దేశ రాజధాని ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారింది. ఈరోజు సాయంత్రం ఢిల్లీ, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్లోని అనేక ప్రాంతాలలో బలమైన గాలులతో కూడిన దుమ్ము తుపాను సంభవించింది. ప్రతికూల వాతావరణం కారణంగా విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఈదురు గాలుల కారణంగా ఢిల్లీకి రాకపోకలు సాగించే 15 విమానాలను దారి మళ్లించాల్సి వచ్చింది. ఎయిర్ ఇండియా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ భారీ ఉరుములు, ఈదురు గాలుల కారణంగా ఢిల్లీ ఎయిర్ పోర్టు నుంచి విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని తెలిపారు. ఇండిగో మరియు స్పైస్‌జెట్ విమాన సర్వీసులు కూడా వాతావరణం కారణంగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆయా సంస్థలు పేర్కొన్నాయి. దుమ్ము తుపాను కారణంగా పంటలకు, బలహీనమైన నిర్మాణాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, ప్రయాణాలు చేయకుండా ఉండాలని సూచించింది. చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని, కాంక్రీట్ నేలపై పడుకోవద్దని, కాంక్రీట్ గోడలకు ఆనుకోవద్దని సూచించారు. విద్యుత్ పరికరాలను అన్‌ప్లగ్ చేయాలని, నీటి వనరుల నుంచి వెంటనే బయటకు రావాలని అధికారులు హెచ్చరించారు. దుమ్ము, శిథిలాలు గాలికి ఎగిరిపడుతూ వాహనాలపై భవనాలపై కమ్ముకున్నాయి.

## రాష్ట్రవ్యాప్తంగా 24 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది...

- నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లిస్తాం..
- రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, దుదిల్ల శ్రీధర్ బాబు...



12లో..

## తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు టెట్ పరీక్షలు

పూర్తి వివరాలు ఏప్రిల్ 15న వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడి – వెల్లడించిన పాఠశాల విద్యా శాఖ



**హైదరాబాద్,ఏప్రిల్,11,తెలంగాణ పత్రిక:** తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. పాఠశాల విద్యాశాఖ తెలిపిన వివరాల ప్రకారం... జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలను ఏప్రిల్ 15వ తేదీన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించింది. ఏప్రిల్ 15 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తారు. జులై 22వ తేదీన ఫలితాలు విడుదల చేయనున్నారు. ఒక పేపర్ రాసేవారికి రూ. 500, రెండు పేపర్లు రాసేవారికి రూ. 1,000గా రుసుమును నిర్ణయించారు. జూన్ 9వ తేదీ నుంచి హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.తెలంగాణలో ఏడాదికి రెండుసార్లు (జూన్, డిసెంబర్) టెట్ పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని గత ఏడాది జులైలో ప్రకటించింది. ఇందులో భాగంగా గత ఏడాది డిసెంబర్‌లో టెట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఏడాది జనవరిలో పరీక్షలు నిర్వహించింది. జనవరిలో జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 2.75 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, రెండు లక్షల మందికి పైగా హాజరయ్యారు.

## అమెరికా, చైనాల మధ్య ముదిరిన వాణిజ్య యుద్ధం..



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 11:**అమెరికా,చైనా మధ్య వాణిజ్య యుద్ధం ముదురుతోంది.డొనాల్డ్ ట్రంప్ చైనాని టార్గెట్ చేస్తూ సుంకాలను పెంచారు. మిగతా ప్రపంచ దేశాలకు అమెరికా మూడు నెలలు పాటు టారిఫ్స్‌ని నిలిపేసింది. కానీ, చైనాకు మాత్రం అమెరికా ఎలాంటి వెసులుబాటు ఇవ్వలేదు. చైనా ఉత్పత్తులపై యూఎస్ విపరీతమైన సుంకాలను విధించింది. ఇదిలా ఉంటే,చైనా కూడా అంతేధీటుగాఅమెరికా వస్తువులపై సుంకాలను పెంచుతూ పోతోంది.తాజాగా,యూఎస్ వస్తువు లపై సుంకాలను84శాతం నుంచి 125శాతానికి పెంచుతామని చైనాశుక్రవారం తెలిపింది. మరోవైపు,శనివారంనుంచిచైనా ఉత్పత్తులపై అమెరికా విధించిన సుంకాలు 145 శాతం అమ లులోకి వస్తున్నాయి. అమెరికా నిర్ణయానికి ధీటుగా చైనా కూడా స్పందిస్తోంది. రెండు దేశాల మధ్య వాణిజ్య యుద్ధం మరింత తీవ్రమైంది. ఇదిలా ఉంటే, అమెరికా టారిఫ్ దెబ్బకు కలిసి పనిచేద్దామని భారత్‌ని చైనా కోరింది. అమెరికా సుంకాలను అడ్డుకోవాలని చెప్పింది.

## ఈనెల 14న తెలంగాణ భూ భారతి...

**హైదరాబాద్,ఏప్రిల్,11,తెలంగాణ పత్రిక:** తెలంగాణ భూ భారతి (రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్స్) యాక్ట్, 2025 ఆవిష్కరణకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఈ నెల 14వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా దీనిని ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్టుగా సమాచారం. భూ భారతి చట్టం ప్రొవిజన్స్‌తో కొత్త పోర్టల్‌ను ప్రారంభించనున్నారు. రాజ్యాంగ నిర్మాణ అంబేద్కర్ జయంతి రోజునే సామాన్య రైతులకు మేలైన సేవలందించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నట్టుగా తెలిసింది. శిల్ప కళావేదికలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారని అధికారికవర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్లను సిసిఎల్‌ఏ నవీన్ మిట్టల్ ఆదేశించినట్టుగా తెలిసింది..

## తెలంగాణ లోకాయుక్తగా రిటైర్డ్ జడ్జి ఎ. రాజశేఖర్ రెడ్డి నియామకం

**హైదరాబాద్,ఏప్రిల్,11,తెలంగాణ పత్రిక:** తెలంగాణ లోకాయుక్తగా రిటైర్డ్ జడ్జి ఎ.రాజశేఖర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉప లోకాయుక్తగా బీ.ఎస్. జగ్జీవన్ కుమార్, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్‌గా షమీమ్ అక్తర్ నియమితులయ్యారు. మానవ హక్కుల కమిషన్ సభ్యులుగా శివాడి ప్రవీణ, బి. కిశోర్‌లను ప్రభుత్వం నియమించింది. దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న మానవ హక్కుల కమిషన్ చైర్మన్, లోకాయుక్త, ఉపలోకాయుక్త పోస్టుల భర్తీ కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 5వ తేదీన సచివాలయంలో సమావేశమైన సెలక్షన్ కమిటీ అభ్యర్థుల జాబితాను పరిశీలించి వీరి పేర్లను ఖరారు చేసింది.

## ఉద్యోగ అవకాశాలను.. సద్వినియోగం చేసుకోండి

- మంత్రులు కొండ సురేఖ, ధనసరి అనసూయ సీతక్క
- మెగా జాబ్ మేళాను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మంత్రులు....
- నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఉద్ఘాటించిన మంత్రులు...



12లో..

## మే 1నుంచి దేశంలోని ఈ 15 బ్యాంకులు విలీనం..: కేంద్రం..!

**తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 11:** మే1నుండి భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఒక రాష్ట్రం ఒక ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు(ఆర్ఆర్‌బీ)అనే విధానం మే1నుంచి అమల్లోకి రానుంది.ఈ ప్రతిపాదన ప్రకారం,11 రాష్ట్రాలలో 15 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల విలీనం కోసం ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.ఈ విలీనం ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఏకీకరణలో నాల్గవ దశ. దీని తర్వాత దేశంలో,ఆర్ ఆర్ బి (రీజినల్ రూరల్ బ్యాంకు)ల సంఖ్య 43 నుండి 28కి తగ్గుతుంది.ఈ బ్యాంకులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్ బి ఐ)తో సహా అనేక ప్రభుత్వ బ్యాంకులతో అనుబంధంగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను మరింత బలోపేతం చేస్తుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ప్రకారం,దీని ప్రభావం దేశంలోని 11 రాష్ట్రాలలో కనిపిస్తుంది.అవి ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, గుజరాత్, జమ్మూ కాశ్మీర్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్. ఈ రాష్ట్రాల్లో ఉన్న ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఒకే సంస్థగా విలీనం కానున్నాయి. ఈ విధంగా ప్రభుత్వం ఒక రాష్ట్రం ఒక ఆర్ ఆర్ బి లక్ష్యాన్ని సాధించవచ్చు.ఈ ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల విలీనం కోసం తేదీ మే 1,2025గా నిర్ణయించారు.



## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు..



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 11: తాటి చెట్టు పై నుండి పడి గీతకార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లాఅలేరు మండలంలోని శారజీపేట గ్రామంలో చోటుచేసుకుంది.వివరాలకు వెళితే దూడల ఆంజనేయులు గౌడ్ వయసు 45 సం!! వృత్తిలో భాగంగా శుక్రవారం ఉదయం తాటి చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడ్డాడు.తాటి చెట్టు పై కింది పడడంతో వెన్నుముకకు, చాతికి అతనికి తీవ్ర గాయాలు అవడంతో హుటాహుటిన ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది.పరిస్థితి విషమంగా ఉండడంతో నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ కు తరలించడం జరిగింది.ప్రమాదవార్త తెలుసుకున్నటు వంటి గౌడజనా హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) నాయకులు హాస్పిటల్ కి వెళ్లి ఆంజనేయులు గౌడ్ ను పరామర్శించడం జరిగింది.నిరుపేదకుటుంబం అయిన ఆంజనేయులుగౌడ్ కుటుంబాన్ని కాంగ్రెస్ గవర్నమెంట్ అన్ని విధాల ఆదుకోవాల్సిందిగా యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరఫున విజ్ఞప్తి చేశారు..

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి...



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 11:సంఘసంస్కర్త,బలహీన వర్గాల భవితకు మార్గదర్శి జ్యోతిరావు పూలే జయంతిని శుక్రవారం ఆలేరు కోర్టులో ఇటీవల నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల వనమరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తుంగ హరికృష్ణ,సీసా శ్రీనివాస్, కల్లూరి సిద్ధులు, గొట్టిపాముల సాయి కృష్ణ,బి హనుమంతు,పి రవికుమార్, గ్యార పోశెట్టి,నాయకం రమేష్ తదితరులు ఉన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 11:ఆలేరు పట్టణంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు కార్యకర్తల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున వెనుకబడిన వర్గాల అభ్యున్నతికై అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయులు ప్రముఖ సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఆలేరు పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షుడు ఎగ్గిడి సంపత్ ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు నందగంగేష్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ జిల్లా సీనియర్ నాయకులు బడుగు జాంగిర్, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు కంతుల శంకర్,సాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బైరి.మహేందర్ గౌడ్,పట్టణ కార్యదర్శి వెంకటేష్, మహిళా మోర్చా కీర్తి ఎస్సీ మోర్చా సుక్కరాజు,తోట ప్రశాంత్ రమణ చిలుగురి నర్సిరెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొని నివాళ్ళు అర్పించారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11పోషణ్ అభియాన్ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం రోజు నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు నరసయ్య గూడెం అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ నన్నెపంగ విజయ పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అంగన్వాడి కేంద్రంలో అందించే పోషక ఆహర పదార్ధాలని గర్భిణీ స్త్రీలు మరియు పిల్లలు,బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పోషకాహార పదార్ధాలతోనే గర్భిణీ స్త్రీలకు పిల్లలకు మంచి ఆరోగ్యం అందుతుందని అన్నారు.కార్యక్రమంలో ఏఎన్ఎం రమణ,అంగన్వాడి ఆయా సమాధానం మరియు గర్భిణీ స్త్రీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమం బిజెపితోనే సాధ్యం

### - జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి...

గరిడేపల్లి: ఏప్రిల్ 10( తెలంగాణ పత్రిక) హుజూర్నగర్ నియోజకవర్గం, గరిడేపల్లి మండలం, సర్వారం గ్రామంలో మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన నిర్వహించిన గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి... ఈ సందర్భంగా శ్రీలతరెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ నేతృత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంతో గత పదేళ్లలో దేశం ఉహాకందని అభివృద్ధి సాధించిందనీ, గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు... వార్డు స్థితిగతులను పరిశీలించి ఆ వార్డ్ బూత్ లలో కమిటీలను అధ్యయనం చేసి అక్కడ ఉన్న వివిధ సంఘాల నేతలను, కవులను, కళాకారులను, క్రీడాకారులను కలిసి కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించి ఆ వార్డ్ లోని సమస్యల గురించి చర్చలు జరపాలన్నారు... బిజెపి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో ప్రజలు



బిజెపికి మద్దతు తెలియజేసే దిశగా పని చేయాలన్నారు... ప్రజల్లో వక్స్ బోర్డ్ సవరణలపై అవగాహన కల్పిస్తూ, కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణల వల్ల పేద ముస్లింలకు కలిగే ప్రయోజనాల్ని గూర్చి వివరించాలన్నారు... ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ నర్సింగ్ అంజయ్య, బిజెపి సీనియర్ నాయకులు పొలిశెట్టి అంజయ్య, జెనిగల శ్రీను, చిత్తలూరు సోమయ్య, చంద్రశేఖర్రెడ్డి, తాళ్ళ సురేష్, గుండు బాలకృష్ణ, రామకృష్ణ, కందుల వెంకటరెడ్డి, రాజు, వినయ్, పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# ఈనెల 12న జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి



మఠంపల్లి, ఏప్రిల్ 10 (తెలంగాణ పత్రిక) : ఈనెల 12వ తేదీన అనంతగిరి మండలం శాంతినగర్ ఫంక్షన్ హాల్లో జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు అనుబంధం) జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో విలేఖరులతో మాట్లాడుతూ వ్యవసాయం యాంత్రికరణ అయిన నేపథ్యంలో జీవించేందుకు రెక్కలు తప్ప ఇక ఎలాంటి జీవనఆధారం లేని వ్యవసాయ కార్మికులకు జీవిత భద్రత కల్పించాలని కనీసం సంవత్సరానికి రెండు వందల రోజుల పని కల్పించాలని కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 700 రూపాయల వేతనం అందించాలని ఉపాధి కూలీలకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోగా ఇటీవల కాలంలో కేవలం ఏడు రూపాయల వ్యతిరేకించి చేతులు దులుపుకోవడం ఉపాధి కూలీలను అవమానించడమే అని ఆయన అన్నారు ఈ వేసవిలో మండుటెండల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు మంచినీటి సౌకర్యంతో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు టెంట్లు పనిముట్లు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాల్సిన కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా కూలీలను హింస పెడుతూ పైశాచిక ఆనందం అనుభవిస్తున్నది ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 12వ తేదీ జరుగుతున్న జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలో ఉపాధి కూలీలు అనుభవిస్తున్న ఈతి బాధల పట్ల చర్చించి పోరాట కార్యక్రమం రూపొందించన్నట్లు ఆయన తెలిపారు ఈ మహాసభకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి హాజరవుతున్నారని ఆయన తెలియజేశారు ఆయన వెంట సిపిఐ మఠంపల్లి మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

### సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి.

హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక)కేంద్ర ప్రభుత్వ అనాలోచిత విధానాల పట్ల రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతున్నందున దానికి వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వాముడై రాజ్యాంగాన్ని పరిరక్షించాలని సిద్ధిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి పిలుపునిచ్చారుశుక్రవారం ఆయన హుస్నాబాద్ పట్టణంలో 10 వ వార్డులో గుటాటిపల్లి కాలనీలో ఒకటో వార్డులో నేతాజీ నగర్ లో డబుల్ బెడ్ రూంలో దగ్గర జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్నర్ మీటింగ్ పాదయాత్ర నిర్వహిస్తూ రాజ్యాంగం పట్ల మనకున్న అవగాహన హక్కుల గురించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు రాజ్యాంగ విధి విధానాలను లక్ష్యాలను వివరిస్తూ అవగాహన కల్పిస్తూ రాజ్యాంగాన్ని పరిరక్షించాలని అందుకు అందరం కలిసికట్టుగా కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల కోఆర్డినేటర్ డాక్టర్ సూర్య వర్మ, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ కౌన్సిలర్



స్వర్ణలత, కోమటి సత్యనారాయణ వల్లపు రాజు , పు న్న సది లావణ్య, సరోజన మేధర వేణి శ్రీనివాస్ ఎండి హుస్సేన్ హుస్నాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్య నాయక్ బూరుగు కృష్ణ స్వామి గుర్రాల సంజీవరెడ్డి మైదం శెట్టి వీరన్న గడిపే బాలు బత్తుల రవీందర్ నరస గౌడ్ కాషా వేణి సాంబరాజు పిల్లి తిరుపతి, దండి లక్ష్మి కొమురయ్య సావుల రాజయ్య పచ్చిమట్ల రాధక్క బోనగిరి రజిత నాయిని రజిత గడిపే రమ బోయిన కమల శ్రీకాంత్ యాదవ్ సాగర్ యాదవ్ గట్టు రాములు నగేష్ బూరుగు సతీష్ ఇరుకుల్ల రజిత రాకేష్ గౌడ్ సావుల అశోక్ తదితర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణకై పాటుపడాలి

# మానవ హక్కులకు భంగం కలగకుండా చూడాలి

### - నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సైదాపూర్ మండల అధ్యక్షుడిగా వేముల శ్రీనివాస్ నియామకం- సిద్దిపేట జిల్లాఎన్ హెచ్ అర్ సి ఎన్జీవో అధ్యక్షులు పెందోట భూశంకరాచారి

హుస్నాబాద్ ప్రతినిధి, సైదాపూర్ ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక) హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ మండలంలో గురువారం రోజున నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) నేషనల్ చైర్మన్ ఐలేని శ్రీనివాసరావు మరియు రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారం ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీవో అధ్యక్షులు పెందోట భూ శంకరాచారి సైదాపూర్ మండలం దుద్దనపల్లి గ్రామానికి చెందిన వేముల శ్రీనివాస్ ను సైదాపూర్ మండల అధ్యక్షుడిగా నియమించి నియామక పత్రం అందించామని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు, ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలియజేశారు . ఈ సందర్భంగా మండల నూతన అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు సమాజా సేవలో అందుబాటు ఉంటూ మానవ హక్కులకు భంగం కలిగినప్పుడు హక్కుల పరిరక్షణకై పాటుపడతానని, అలాగే నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) బలోపేతానికి కృషి చేస్తానని నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను రాజ్యాంగానికి లోబడి సమస్యను పరిష్కరించే దిశగా ఎల్లవేళలా కృషి చేస్తారని, అలాగే ఈ నియామకానికి తోడ్పడిన జాతీయ చైర్మన్ కు మరియు రాష్ట్ర అధ్యక్షులకు మరియు జిల్లా అధ్యక్షులకు ధన్యవాదములు తెలియ చేశారు. జిల్లా అధ్యక్షుడు పెందోట భూ శంకరాచారి మాట్లాడుతూ మండల కేంద్రంలో



సామాన్య ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మన దృష్టికి వచ్చిన సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకుపోతూ సంస్థ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెందోట భూ శంకరాచారి , జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పోలోజు రవీందర్ , జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జాల శ్రీనివాస్ , హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎదులాపురం నవీన్, కోహెడ మండల అధ్యక్షుడు ఆరె కిషోర్ , సైదాపూర్ సభ్యులు చందా వెంకటేష్, వేముల సునీల్, నర్సింగం, రజనీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ ధర్మశాస్త్ర హరిహర సుతుడు అయ్యప్ప వారి జన్మ నక్షత్రం ఉత్తరా నక్షత్రం సందర్భంగా మజ్జిగ విచరణ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సభ్యులు చిన్నపల్లి శ్రీను గురు స్వామి కొనతం కృష్ణారెడ్డి అయిల శ్రీను గురు స్వామి చిట్యాల శ్రీను గురు స్వామి అలిశెట్టి శ్రీను పంగ శ్రీను మనేందుర్గారావు మాలవతు కృష్ణ కేశవరపు మహేష్ ఉపేంద్ర చారి కుమార్ రమణ చారి నాగ రాజు చంద్ర చారి మొదలగున వారు పాల్గొన్నారు.



## సామాజిక వైతాళికుడు మహాత్మ జ్యోతిరావు పూలే కు ఘన నివాళులు!!!



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 11:సామాజిక వైతాళికుడు అభ్యుదయ వాదిసంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి 198వ జయంతి సందర్భంగా కొలనుపాక గ్రామంలో పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్త్రీకి విద్యా అందుబాటులో ఉండాలని తన ఇంటిని పాఠశాలగా మార్చిన మహనీయుడని కొనియాడారు కుల వ్యవస్థ రూపుమాపడం కోసం సత్యశోధకు సమాజ్ స్థాపించి ప్రజల మధ్య ఐక్యత చాటిన గొప్ప మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గడ్డం నాగరాజు,బల్లెపు సంపత్ కుమార్, తుంగ కుమార్ అఖిలపక్ష నాయకులు గొట్టం విజేందర్రెడ్డి జంగస్వామి భోగ శ్రీనివాస్ చాడ రాజు మాజీ సర్పంచులు గంగుల శ్రీనివాస్ మోత్కూరి ఐలయ్య మామిడాల సోమయ్య కోపరేటివ్ డైరెక్టర్ ఆరె మల్లేశం మామిడాల నరసింహులు, మామిడాల అంజయ్య,గాదే సోమిరెడ్డి మామిడాల భానుచందర్ రవి పత్రిక విలేకరులు పాపకారి మాధవరెడ్డి దూడల సాగర్ ఎదునూ రి భాస్కర్,బైరి కాలేందర్ తదితరులు పాల్గొన్నారు

## కస్తూర్బా లో మహాత్ముల జయంతి వేడుకలు



మఠంపల్లి, ఏప్రిల్ 10(తెలంగాణ పత్రిక):సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల పరిధిలోగల బక్కమంతులగూడెం గ్రామంలోని కస్తూర్బ గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం కస్తూర్బా గాంధీ, మహాత్మ జ్యోతి రావ్ పూలె జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా స్పెషల్ ఆఫీసర్ ఒగ్గు విజయకుమారి మాట్లాడుతూ మహిళలను విద్యకు దూరంగా ఉంచిన సమాజంలో మహాత్మ జ్యోతిరావ్ పూలె తన భార్యఐన కస్తూర్భాగాంధీ చే మహిళకు విద్యను అందించడం జరిగిందన్నారు. అలాంటి మేధావుల సేవలను కొనియాడాడం భావితరాలకు స్ఫూర్తిదాయకం కావాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ కె సల్మా, నస్రీన్, త్రివేణి, సుజాత, ఫర్జాన, ఉమ తదితరులు పాల్గొన్నరు. మహాత్మా జ్యోతి రావ్ పులే ను ఆదర్శంగా తీసుకోవాలి

## సంగారెడ్డి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఎండీ జావేద్



సదాశివపేట,ఏప్రిల్ 11, (తెలంగాణ పత్రిక ): సదాశివపేట పట్టణంలో మహాత్మా జ్యోతి రావ్ పులే జయంతినీ పురస్కరించుకుని బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు ఎండీ జావేద్ నాయకులతో కలిసి పులే కు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరంఆయన మాట్లాడు తూ.... అణగారిన వర్గాల ఆశ్యాజ్యోతి పులే అని, స్త్రీల విద్యాభివృద్ధి కోసం పాఠశాలలను నిర్మించి సమాజంలో స్త్రీలు గర్వపడేలా దేశంలోనే మొట్టమొదటి సంఘా సంస్కర్తగా పేరుగాంచిన గొప్ప వ్యక్తి పులే, అదేవిధంగా అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించి అన్ని కులాల సారాంశం ఒక్కటే అని, అన్ని కుల,మతాలకు సంబంధించిన ఒక్క సంఘాని నిర్మించి అన్ని మతాల వాళ్ళు సభ్యులుగా ఉండొచ్చని భావించి గొప్ప సాంఘ సంస్కర్త అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పరిగి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు మన్నె మల్లేష్,నాయకులు ఎండీ వలిహమ్మద్,కే. సత్యనారాయణ పాల్గొన్నారు.

## నల్గొండ హజ్ సొసైటీ ఆధ్వర్యంలో పవిత్ర మక్కాయాత్ర శిక్షణ క్యాంపు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 11ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి పవిత్ర మక్కా యాత్రకు వెళ్తున్న యాత్రికుల కోసం నల్గొండ హజ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 13 ఆదివారం నాడు ఉదయం 9 గంటలకు నల్గొండ పట్టణంలోని హజ్ హౌస్ గ్రీన్ ల్యాండ్ హెూటల్ పక్కన మజీద్ అన్సార్ దగ్గర శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని హజ్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి అఫ్జల్ఉద్దీన్ శుక్రవారం రోజున తన పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.వారు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమము మౌలానా ఇసనుద్దీన్ హాజ్ కమిటీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వారి అధ్యక్షతన జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు అఫ్జల్ బియబని ఖుసురు పాషా,సజ్జాద్ అలీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, షర్ఫుద్దీన్ హజ్ కమిటీ డైరెక్టర్,మత పెద్దలు పవిత్ర మక్కా యాత్రకు వెళ్తున్న వారికి శిక్షణ ఇస్తారు కావున ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి మక్కా యాత్రకు వెళ్తున్న ప్రతి ఒక్కరూ రావాల్సిందిగా వారు ఈ సందర్భంగా కోరారు.



# సంపాదకీయం

## పన్నులపై ఒకడుగు వెనక్కు తగ్గిన ట్రంప్! -

4 డోనాల్డ్ ట్రంప్‌కు తత్వం తలకెక్కుతోందా! ప్రపంచ దేశాలతో రాజీకి వస్తున్నాడా!! మూడు నెలల పాటు తాను ప్రకటించిన పన్నుల యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లు చేసిన ప్రకటన దేనికి సూచిక గతంలో మాదిరి ఈసారి కూడా చైనా మీద ఏదో ఒక సాకుతో వాయిదా లేదా సుంకాల తగ్గింపు చర్యలకు పాల్పడే అవకాశాలు లేకపోలేదు. ప్రపంచ మార్కెట్ల మీద చైనా ఎలాంటి గౌరవం ప్రదర్శించని కారణంగా 125 శాతం విధిస్తున్నట్లు, దాని మీద ఎలాంటి సంప్రదింపులు ఉండవని ట్రంప్ చెప్పటం మేకపోతు గాంభీర్యం తప్ప మరొకటి కాదు. యావత్ ప్రపంచం మీద పన్ను పోరు ప్రకటించిన అతగాడి నిర్వాకం కారణంగా స్టాక్‌మార్కెట్లు పతనమయ్యాయన్నది తెలిసిందే. మూడు నెలల వాయిదా గురించి కొద్ది రోజుల క్రితమే సామాజిక మాధ్యమంలో వచ్చిన వార్తలను ట్రంప్ యంత్రాంగం తోసి పుచ్చింది. మూడు నెలల వాయిదా ప్రకటనతో ప్రపంచ వ్యాపితంగా స్టాక్‌మార్కెట్లు కోలుకున్నాయి. చిత్రం ఏమిటంటే చైనా మీద విధించిన 125 శాతంపై వెనక్కు తగ్గేది లేదన్న తరువాత కూడా చైనా స్టాక్ మార్కెట్లు మిగతా వాటితో పాటు గురువారం నాడు పెరిగాయి. ఈ పూర్వరంగంలో చైనా మీద ప్రతి సుంకాలు ఎందుకు ప్రభావం చూపలేదు? పర్యవసానాలు ఏమిటి? అసలు ట్రంప్ ఎందుకు వెనక్కు తగ్గాడనే చర్చ, విశ్లేషణలు ప్రారంభమయ్యాయి. మూడు నెలల వాయిదాకు దోహదం చేసిన అంశాలేమిటి? తమ మంత్రిత్వశాఖలు, వాణిజ్య ప్రతినిధితో 75 దేశాలు సంప్రదింపులు జరిపినట్లు ట్రంప్ చెప్పుకున్నాడు. రిపబ్లికన్ పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ మనకు ఫోన్లు చేస్తున్న దేశాల వారు ప్లీజ్ ప్లీజ్ సర్ ఒప్పందం చేసుకోండి, నేను ఏదైనా చేస్తాను అని చెబుతున్నారన్నాడు. అబద్ధాలు, గొప్పలు చెప్పటంలో ఆరితేరిన ట్రంప్ గురించి తెలిసినప్పటికీ%ొ%చైనా మాత్రం తగ్గేదేలే అని చెప్పింది. మిత్ర పక్షంగా ఉన్న ఐరోపా సమాఖ్య 23 బిలియన్ డాలర్ల మేరకు అమెరికా వస్తువుల మీద పన్ను విధించనున్నట్లు ప్రకటించింది, కెనడా కూడా అదే బాటలో ఉంది. మనం అటూ ఇటూ ఏదీ చెప్పకుండా గోడమీద పిల్లి వాటాన్ని ప్రదర్శిస్తున్నాం. ఎక్కువ పన్నులు విధించిన దేశాల నుంచి సరకులను మనదేశానికి దిగుమతి చేసుకొని వాటిని తిరిగి ఎగుమతి చేయవద్దని మన వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ మన ఎగుమతిదార్లను హెచ్చరించారు. పిటిఐ వార్త మేరకు చైనా, ఇతర ఆసియన్ దేశాల సరకులను మన దేశం నుంచి ఎగుమతి చేయవద్దని చెప్పారట. అలా జరుగుతోందని గతంలో ఎన్నడూ మన ప్రభుత్వం చెప్పలేదు. ఇప్పుడు అలా మాట్లాడారంటే ఎవరి మెప్పు పొందేందుకో అర్ధం చేసుకోవచ్చు. ఇక్కడ మరో సందేహం కూడా తలెత్తుతోంది. గతంలో అలా చేసి ఉంటే అసలు నిజంగా మన ఎగుమతులు పెంచామని బిజెపి పాలకులు కొట్టుకుంటున్న డబ్బా మీదనే అనుమానం వస్తోంది. అసలు పన్నుల వాయిదా నిర్ణయానికి దారితీసిందేమిటి? మొదటి కారణంగా చెప్పుకోవాలంటే ఏప్రిల్ ఐదున 150 సంస్థల పిలుపు మేరకు 20 లక్షల మంది జనం నిరసన ప్రదర్శనలు చేశారు. వెనక్కు తగ్గకపోతే మరింత పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. తొలుత మద్దతు ప్రకటించిన ద్రవ్య పెట్టుబడిదారులు, ఇతరులు కూడా పర్యవసానాలను చూసి వైఖరి మార్చు కుంటున్నారు. ఒక్కరంటే ఒక్క ఆర్థికవేత్త కూడా సానుకూలంగా మాట్లాడిన ఉదంతం లేదు. ట్రంప్ అధికారానికి వచ్చిన తరువాత భారీగా పెరుగుతుందని ఆశించిన ఎలన్ మస్క్ సంపద ఇప్పటి వరకు 135 బిలియన్ డాలర్లు హరించుకుపోయింది. చైనా సహా ఎవరి మీదా పన్నులు వేయవద్దని, పునరాలోచించాలని ట్రంప్‌ను మస్క్ గట్టిగా కోరినట్లు వాషింగ్టన్ పోస్టు పత్రిక రాసింది. చైనా వెనక్కు తగ్గకపోగా ఐరోపా సమాఖ్య కూడా ప్రతిఘటనకు పిలుపు ఇచ్చింది. పన్నుల విధింపులో కీలక పాత్ర పోషించిన సలహాదారు పీటర్ నవారో, మరో కీలక సలహాదారు ఎలాన్ మస్క్ వీధులకెక్కి విమర్శించుకుంటున్నారు. ఈ పరిణామాలతో గోడ మీద పిల్లులు కూడా వ్యతిరేక శిబిరంలో చేరే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. స్వదేశంలో పెట్టుబడులు పెట్టి వస్తూత్పత్తి చేయాలన్న పిలుపుకు పెద్ద స్పందన కనిపించటం లేదు. మూడు నెలల కాలంలో లొంగుబాటును ప్రదర్శించే దేశాల మీద కొన్ని ఒప్పందాలను రుద్ది లబ్ధి పొందే ఎత్తుగడ కూడా దీని వెనుక ఉండవచ్చు. ఈ వ్యవహారం కూడా త్వరలోనే బట్టబయలు కానుంది, ఎవరు ఎలా స్పందిస్తారో తెలియదు. ఒకడుగు వెనక్కు వేసిన ట్రంప్‌ను దారికి తేవాలంటే అమెరికన్లు మరింతగా వీధుల్లోకి రావాలి. బాధిత దేశాలన్నీ సమైక్యం కావాల్సిన అవసరం ఉంది. పోరాడే వారే కాదు, జయచంద్రులు కూడా ఉన్నారు. ద్రోహానికి పాల్పడిన జయచంద్రను ఉపయోగించుకున్న వారే చివరికి హతమార్చారన్న కథ పునరావృతం అవుతుందా? చూద్దాం!పన్ను అస్త్రాన్ని ప్రయోగించాడు. అమెరికాలో ఆర్థిక అత్యవసర పరిస్థితి చట్టానికి దుమ్ము దులిపి వినియోగంలోకి తెచ్చాడు. యాభై దేశాల మీద వివరాలు ప్రకటించినప్పటికీ కనీసం 100 దేశాలు ప్రభావితం అవుతాయని చెబుతున్నారు. దాంతో దేశాలూ, నేతలూ%ొ%కాస్త వెనుకా ముందూ చూసుకొని తమ శస్త్రాలను సంధిస్తారు. విముక్తి దినంగా ప్రకటించిన ఏప్రిల్ రెండవ తేదీ సుంకాలతో 30 లక్షల కోట్ల డాలర్లు లేదా నలుగురున్న కుటుంబం మీద మూడు లక్షల డాలర్ల మేర భారం పడుతుందని అమెరికా మాజీ విత్త మంత్రి, ప్రపంచ బ్యాంకు ప్రధాన ఆర్థికవేత్తగా పని చేసిన లారెన్స్ హెచ్ సమర్స్ హెచ్చరించాడు. ఇది రాసిన సమయానికి ఒక్క నరేంద్ర మోడీ తప్ప అనేక దేశాల నేతలు ఇప్పటికే స్పందించారు. ఔషధాలు, మరికొన్నింటి మీద పన్నులను మినహాయించినట్లు, అందువలన మన మీద పెద్దగా ప్రభావం ఉండదనే విశ్లేషణలు వెలువడినప్పటికీ స్టాక్‌మార్కెట్ వడిదుడుకులకు లోనైంది. కొన్ని పన్నులు గురువారం నుంచి అమల్లోకి రాగా మిగిలినవి క్రమంగా వస్తాయి. వస్తుసేవల ఎగుమతుల్లో తలసరి 2,638 (2023 జనాభా) డాలర్లు ఉన్న చైనా మీద 34 శాతం, 538 డాలర్లున్న మన మీద ట్రంప్ 26 శాతం పన్ను విధించాడు. మొత్తం మీద కనీసంగా పది శాతం, దేశాల వారీ అమెరికా దిగుమతులు మీద ఎంత పన్ను విధిస్తే దానిలో సగం అమెరికా విధించింది. చైనా 67, భారత్ 52 శాతాలుగా ఉన్నందున వాటి మీద సగం విధించాడు. గరిష్టంగా కంపూచియా మీద 49 శాతం, వియత్నాంపై 46 శాతం మోపాడు. యాభై దేశాలకూ ఇదే ప్రమాణాన్ని పాటించాడు తప్ప నరేంద్ర మోడీతో ఉన్న స్నేహం కారణంగా మనకు ప్రత్యేక రాయితీ ఇచ్చిందేమీ లేదు. గ్రామాల్లో రెండు సామాజిక త పెరుగు, మజ్జిగల స్వీకరణకు మినహాయింపులు ఇస్తున్నట్లుగానే అమెరికాకు అవసరమైన వాటికి సుంకాల నుంచి మినహాయించారు లేదా నామమాత్రంగా విధించారు. అలా మన దేశం నుంచి ఔషధాలు, ఐటి, సెమీ కండక్టర్లు, రాగి, కలప, కొన్ని ఖనిజాలు వీటిలో ఉన్నాయి. దీని అర్థం మనకు శాశ్వత మేలు కాదు. తక్షణ ఉపశమనం మాత్రమే. తమ వ్యవసాయ, ఇతర ఉత్పత్తులను దిగుమతి చేసుకొని వాణిజ్య అసమతూకాన్ని సరి చేయాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. దానికోసం వాణిజ్య ఒప్పందం పేరుతో చర్చలు జరుపుతూ ఒత్తిడి తెస్తోంది. దాన్లో మోడీ సర్కార్ లొంగిపోయి దిగుమతులకు తలుపులు బార్లా తెరిస్తే సరే లేకుంటే ఇప్పుడు మినహాయించిన వాటినీ ట్రంప్ వదలడని గ్రహించాలి. తన తొత్తు ఇజ్రాయిల్ మీదా 17 శాతం విధించిన అంశాన్ని మరచిపోరాదు.

# ఆదాయం తగ్గింది.. ఆదరణ కరవైంది..

**- ఆర్థిక ఇబ్బందుల్లో ఆటో డ్రైవర్లు - ఆటోడ్రైవర్ల సంక్షేమాన్ని మరచిన ప్రభుత్వం -అటకెక్కిన ఏడాదికి 12వేల ఎన్నికల హామీ -రాజీవ్ యువ వికాసంలో అవకాశం ఇవ్వాలంటున్న ఆటోడ్రైవర్లు**





ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 11, (తెలంగాణ పత్రిక):గతంతో పోల్చి చూసుకుంటే ప్రస్తుతం మూడు చక్రాల ఆటోకు ఆదాయం గణనీయంగా తగ్గింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటో డ్రైవర్ల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందని వారు పేర్కొంటున్నారు. మహిళలకు ఈ ఉచిత ప్రయాణం పథకం అమలుకావడంతో ఆటో డ్రైవర్ల ఆదాయం క్రమంగా తగ్గింది. ఆటోలు నడుపుతూ వారి కుటుంబాలను పోషించుకునే డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం లేని గ్రామాల్లో మాత్రమే కొంత మంది కొంత దూరం వరకు తమ ప్రయాణాన్ని ఆటోల్లో చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రస్తుత మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాలలో ఎంతో మంది ఆటో కార్మికులు జిల్లా కేంద్రాలకు వచ్చి బ్రతుకుతెరువు కోసం ఆటోలను నడుపుకుంటారు. ఆటో జీవనమే ప్రధానాధారంగా కుటుంబాలు పోషించుకుంటూ వచ్చే ఆదాయంతో ఆటో ఫైనాన్స్ చెల్లిస్తున్నారు. ఆటో ట్రిప్పులు తగ్గి పోవడంతో ఆదాయం తగ్గి అవస్థలు పడుతున్నామని పలువురు ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కుటుంబాలను, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనిహొఆర్ధికంగా ఆటో డ్రైవర్లను ఆదుకోవాలనిహొ ఆయా జిల్లాల ఆటో డ్రైవర్స్ యూనియన్‌హొఅధక్షులు కోరుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో గల మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల ఆటో డ్రైవర్లుకు సహకారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఆటో డ్రైవర్లకు వర్తింపజేయాలని కోరుతున్నారు. ఆటో డ్రైవర్ రా సామాజిక భద్రత కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు ఎన్నికల హామీలు ఇచ్చిన ఏడాదికి 12,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తమ కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు రాజీవ్ యువ వికాసం పథకంలో అవకాశం కల్పించాలి. ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకొని సమస్యలు పరిష్క రించాలి. ఏళ్ల తరబడి ఆటో నడపడమే జీవనాధారంగా జీవిస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పొద్దంతా వేచి ఉన్నా ఆటో ఎక్కేవారు లేరు. ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. ఆటో డ్రైవర్లకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం నెరవేర్చాలి.హొఆటో డ్రైవర్ల సామాజిక భద్రతకోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. ఎన్నికల హామీలో భాగంగా ఏడాదికి పన్నెండు వేల రూపాయల ఆర్థిక సాయం అందించి ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి.

## హాస్పిటల్ ప్రారంభించిన ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్11(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రమ్యరిచ్ ఆసుపత్రిని యాజమాన్యం రత్నాకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మానవ సేవే మాధవ సేవ అన్నట్టు మంచి వైద్యం అందించాలన్నారు. అనంతరం ఆసుపత్రి యాజమాన్యం రత్నాకర్ కమిషన్ చైర్మన్ ను శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చింతల జ్యోతీ-కృష్ణ, పిఏసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, అక్బర్ పేట-భూంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపలి రవి, మాజీ సర్పంచ్ లు స్వరూప బుచ్చయ్య, భూంపల్లి మాజీ ఎంపీటీసీ ఆబ్బుల ఉమరాని బాలగౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ వడ్ల ప్రభాకర్, చిట్టాపూర్



మాజీ సర్పంచ్ పోతనక రాజయ్య, పాపని స్వామి ప్రజా ప్రతినిధులు, ఆసుపత్రి యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# జనసేన అధినేత పవన్ పై ఎమ్మెల్సీ కవిత అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**జనసేన పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ తగరపు శ్రీనివాస్**

హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక)జనసేన పార్టీ అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పైన ఎమ్మెల్సీ కవిత చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని హుస్నాబాద్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తగరపు శ్రీనివాస్ తెలిపారు లిక్కర్ కేసులో ఆరు నెలలకు పైగా జైలు లో ఉండి, దేశ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర పరువును తీసిన కవిత ఇలా మాట్లాడడం చాలా హాస్యాస్పదం అని అన్నారు. పవన్ కళ్యాణ్ సీరియస్ పొలిటీషియన్ కాదు అని డిప్యూటీ సీఎం గా అనుకోకుండా అయ్యారని అన్న వ్యాఖ్యలకు శ్రీనివాస్ స్పందిస్తూ, పది సంవత్సరాలు ఓటమిలో ఉన్నా ఆయన కష్టపడి సంపాదించిన డబ్బులు ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు సాయం చేసారని, పవన్ కళ్యాణ్ ప్రజా బలంతో ఉపముఖ్యమంత్రి అయ్యారని, ఎంపి గా పోటీ చేస్తే ప్రజలు ఓడిస్తే, మేనేజ్మెంట్ కోటలో ఎం.ఎల్.సి అవ్వలేదన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొని వారి మన్నలను పొంది



దేశ రాజకీయ చరిత్రలో ఎన్నడు లేని విదంగా పోటీ చేసిన ప్రతి చోట ప్రజలమన్నలను పొంది గెలిచారని అన్నారు. పవన్ కళ్యాణ్ పైన చేసిన వ్యాఖ్యలను బేషరతుగా వెన్నకి తీసుకోవాలని హుస్నాబాద్ నియోజకవర్గ జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేశారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**- వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి - డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి**



కుకునూరుపల్లి, ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక):దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ అధ్యక్షులు చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కుకునూరుపల్లి మండలంలోనీ పలు గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం సేకరణ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం ఇచ్చే బోనస్ ను రైతులు తీసుకోవాలన్నారు. కుకునూరుపల్లి మండలంలోని బొబ్బాయిపల్లి, మాతపల్లి, తిప్పారం గ్రామాల్లో ఆయన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ దేవేందర్ రెడ్డి తో పాటు, కుకునూరుపల్లి ఎంపీడీఓ రాంప్రసాద్, ఏపిఎం మగ్దుం అలీ, కుకునూరుపల్లి, కొండపాక మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, వాసరి లింగారావు, మాజీ సర్పంచ్ లు కోల శ్రీనివాస్, బచ్చలి మహిపాల్, కందూరి ఐలయ్య, మిట్టపల్లి ఋషి, గ్రామ పార్టీ అధ్యక్షులు కొంతం కర్ణాకర్, కన్నమైన మహేష్, సీనియర్ నాయకులు రెడ్డమైన రవీందర్, కోల ఉపేందర్, తూం శ్రీకాంత్ రెడ్డి, కోగూరి కిష్టారెడ్డి, వ్యవసాయ, ఐకేపి శాఖల అధికారులు, గ్రామాల ప్రజలు, హమాలీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**- కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసోకండి-గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లా రెడ్డి**

గజ్వేల్ రూరల్, ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక):దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లా రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం బయ్యారం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకుండా ఐకెపి సెంటర్ల ద్వారా ప్రభుత్వానికి అమ్మాలని వారు తెలియజేశారు. ప్రభుత్వానికి అమ్మడం ద్వారా రైతులకు సన్నవడ్లకు 500 బోనస్ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, పిఏసిఎస్ డైరెక్టర్ బాల్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, బుచ్చిరెడ్డి, శాంతం స్వామి, సింగిరెడ్డి ప్రణయ రాజశేఖర్ రెడ్డి, సాయిరాం, రాజలింగం గౌడ్, బయ్యారం



కాంగ్రెస్ నాయకులు దయానంద రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, బయ్యారం గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి



చేర్యాల ,ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక) చేర్యాలలో అంబేద్కర్ విగ్రహం వద్ద జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల స్త్రీలకు విద్యను అందించడానికి తన భార్యకు చదువు చెప్పి ఆమె ద్వారా బడుగు బలహీన వర్గాల స్త్రీలకు చెప్పించడం జరిగింది. అందరూ చదువుకుని సంపూర్ణ అక్షరాస్యతను సాధించడమే అతనికి మనము అందించే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు చింతల విజయ్ కుమార్,గుస్క రామదాసు రిటైర్డ్ ఉద్యోగాలు, నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరా%శీ% వెంకటేష్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చంద శ్రీకాంత్, చేర్యాల పట్టిన మహిళ అధ్యక్షురాలు గుస్క వాసంతి, మండల నాయకులు గుస్క గోవర్ధన్, కమలాపురం రమేష్, ఎనమల్ల యాదమ్మ, కాటం సత్తయ్య, ఎనమల శేఖర్ , నీరటి శ్రీనివాస్, ఒలిమి బాబురావు, కల్లాటి మహాదేవులు, జంగం సిద్ధి లింగం , అంజయ్య పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి జన్మదినోత్సవం

**భక్తిశ్రద్ధలతో పడిపూజ మహొత్సవం**



చేర్యాల,ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక)అయ్యప్ప స్వామి జన్మ దినోత్సవం సందర్భంగా శుక్రవారం చేర్యాల పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త-శకుంతల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజపంచామృతభిషేకాలు అత్యంత వైభవంగా నిర్వహించి నైవేద్యం సమర్పించారు. పట్టణంతో పాటు పలు గ్రామాల నుంచి భక్తులు వేడుకలకు తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో పడిపూజ మహొత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు పడిని ఆంజనేయులు గుప్త వెలిగించారు. శరణం శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఆలయం మార్మోగింది. ఈ మహాపడిపూజ మహొత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గుప్త మాట్లాడుతూ.. భక్తిభావం అలవర్చుకున్నప్పుడే శాంతియుత సమాజం నెలకొంటుందన్నారు. వచ్చిన భక్తులకు శబరిగిరీశా సేవాసమితి నిర్వాహకులు తీర్ధ ప్రసాదాలు అందజేసి పలువురిని శాలువతో సత్కరించారు.

## మందకృష్ణ ను సన్మానించిన బీజేపీ నాయకులు



కుకునూరుపల్లి, ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండలం చిన్న కిష్టాపూర్ గ్రామంలో జై భీమ్ యూత్ ఆహ్వానం మేరకు విచ్చేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డాక్టర్ బాబు జగజ్జీవన్ రాం విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, కుకునూరు పల్లి మండల బిజెపి మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి, కుకునూరుపల్లి మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నాగరాజు చేతుల మీదుగా మందకృష్ణ కు చిరు సన్మానం చేసి, మెమోంటోను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ గౌరారం కృష్ణ, జనరల్ సెక్రెటరీ సదానంద గౌడ్, రెడ్డమైననాగరాజు, ఉపాధ్యక్షుడు బోనాల రాజు, బూత్ అధ్యక్షులు పరశురాం, తన్నీరు యాదగిరి, కోశాధికారి రమేష్, గణేష్, రెడ్డమైన శ్రీనివాస్, చిన్నగానీ రాజయ్య, చందు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాజి మంత్రి హరీష్ రావు తండ్రిని పరామర్శించిన ఎమ్మెల్యే

దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్11(తెలంగాణ పత్రిక):సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణరావు ఇటీవలే అనారోగ్యంతో గచ్చిబౌలి ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజి ఎమ్మెల్యే గణేష్ బిగాల శుక్రవారం ఆసుపత్రిలో పరామర్శించి తన ఆరోగ్య పరిస్థితిని హరీష్ రావును అడిగి తెలుసుకున్నారు.



## మహానేత జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు

### -బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్



మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11.(తెలంగాణ పత్రిక)పటాన్‌చెరు పట్టణం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సమీపంలో ఘనంగా నిర్వహించిన మహానేత జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలో జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటు కోసం శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారితో కలిసి మాదిరి ప్రిథ్వీరాజ్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సత్యనారాయణ కార్పొరేటర్ మెట్టు కుమార్ మాజీ కార్పొరేటర్ సపన దేవ్ ప్రకాష్ రావు బైకాడి విజయ్ రుద్రారం శంకర్ కోమరగూడెం వెంకటేష్ గారు, శంకర్ బైండ్ల కుమార్ భిక్షపతి నర్సింహ అశోక్ అన్వర్ మరియు పట్టణ ప్రముఖులు, సీనియర్ నాయకులు, అంబేద్కర్ యువజన సేవా సమితి సభ్యులు ఎస్ సి ఆర్ పి ఎస్ కార్యవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వం కోసం పోరాడిన తత్వవేత్త జ్యోతిబా పూలే

### ..ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకం:.నీలం మధు ముదిరాజ్.:.చిట్కుల్ లో ఘనంగా జ్యోతిబా పూలే జయంతి..





మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్11.(తెలంగాణ పత్రిక)మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే అని ఆయన ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలె చిత్ర పటానికి నీలం మధు పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక దార్శనికుడుగా సంఘ సంస్కర్తగా, వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన మహనీయుడు పూలే అన్నారు. వివక్షలేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబా పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలు, ఆశలకు అనుగుణంగా సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని స్పష్టం చేశారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా దశాబ్దాలుగా ప్రజల న్యాయబద్ధ డిమాండ్ లైన బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

### -పాల్గొన్న అధికారులు, నాయకులు



కొండపాక, ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం శుక్రవారం జప్తినాచారం గ్రామంలో ఐకేపీ వారి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండలం సూపరిండెంట్, కుకునూరుపల్లి ఎంపీడీఓ రాంప్రసాద్, కొండపాక ఏపీఎం మగ్దుం అలీ, ఆత్మ కమిటీ డైరెక్టర్లు ఆకారంసరోజ, దుంపలపల్లి శ్రావణ్, ఐఎన్టియుసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వడ్ల కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని, రైతులకు మద్దతు ధర కు నేరుగా రైతుల వద్ద నుండే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరకు వడ్ల కొనుగోలు కేంద్రాలలో మాత్రమే రైతులు వడ్లను అమ్ముకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీ కవిత, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాణి, సిఎ భవిత, వివో లత, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నర్సింలు, హమాలీ సంఘం కార్మికులు గిరినారాయణరెడ్డి, కర్ణాకర్, గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

### అంతక పేట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.



హుస్నాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక) అనగారిన వర్గాల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని అంతక పేట ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ నాయక్ అన్నారు హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండల పరిధిలోగల అంతక పేట గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో పూలే జయంతి వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ మహారాష్ట్రీయుడైన మహాత్మా జ్యోతీరావు పూలే గొప్ప సంఘసంస్కర్త. ఆయన పందొమ్మిదవ శతాబ్దంలోని వ్యక్తి. దళితులకు, స్త్రీలకు విద్య నిర్బంధంగా యిచ్చి తీరాలని వారి కోసం పోరాడిన ధీశాలి. అంతేకాక వారి ఉన్నతి కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి. భారతీయ సాంఘ్కిక వ్యవస్థని క్షాళన చేయాలని సంకల్పించాడు. నవతరానికి ఆయన స్ఫూర్తిగా నిలిచాడని జ్యోతిరావు పూలే జీవితంలోని విశేషాలు ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ఆయన అడుగుజాడలలో నడుస్తారని ఆశిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో వినీత, రమాదేవి, రమేష్, మధుసూదనచారి, స్కావెంజర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11: తెలంగాణ పత్రిక)మెదక్ జిల్లానర్సాపూర్ మండలంలోని రెడ్డి పల్లి గ్రామంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యేసునీతాలక్ష్మా రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులందరికీ కనీస మద్దతు ధర అందించాలనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకొని లాభం పొందాలని తెలియజేశారు. ఎమ్మార్వో శ్రీనివాస్ గారు మాట్లాడుతూ రైతులందరూ ఈ సీజన్ నుండి వారు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్ద తూర్పారబట్టిన తర్వాత మాత్రమే అమ్మాలని తెలిపారు తద్వారా అదనపు తరుగు లాంటిది ఉండకుండా రైతులు లాభం పొందే అవకాశాలు ఉ ంటాయని అవగాహన పరిచారు.మండల పంచాయతీ అధికారి వైద్య శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులందరూ వారి పొలాల వద్ద ధాన్యాన్ని పూర్తిగా ఎండబెట్టిన తర్వాతే కొనుగోలు కేంద్రానికి టోకెన్ ప్రకారం తీసుకురావాలని తెలిపారు. అదే విధంగా వచ్చేటప్పుడు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, పట్టా పాస్ బుక్ పూర్తి వివరాలు కొనుగోలు ముందే అందించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గారితో పాటు ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీఓ వైద్య శ్రీనివాస్ ఏపీఎం గౌరీశంకర్, సీసీ ప్రవీణ, ఏఈఓ నిరోషా, పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామ పెద్దలు వెంకటేష్ గౌడ్, శేఖర్ గౌడ్, భోగ శేకయ్య, ప్యాట రాజు,కనకయ్య గ్రామ సంఘం లీడర్లు చంద్రకళ, నాగరాణి సిఏలు మహేశ్వరి మంగ మరియు మహిళలు రైతులు పాల్గొన్నారు..

# వీరన్న పేట ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి...

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్..



చేర్యాల ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక )చేర్యాల మండలం వీరన్నపేట గ్రామ ఉపాధి హామీలో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలకు గత సంవత్సరం కాలం నుండి కూలి డబ్బులు చెల్లించడంలో ప్రభుత్వం జాప్యం వహిస్తుందని వెంటనే కూలీల పెండింగ్ వేతనాలను చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున వీరన్న పేట గ్రామంలో పనిచేస్తున్న కూలీల పని ప్రదేశానికి వెళ్లి కూలీలతో వారి సమస్యలను ఇబ్బందులను అడిగి తెలుసుకున్న తర్వాత గొర్రె శ్రీనివాస్ మాట్లాడుతూ కూలీలు ఎండాకాలంలో సమ్మర్ అలవెన్స్ కు నోచుకోవడం లేదని ఇతర సౌకర్యాలను ఏమి ప్రభుత్వం చూపకుండా కనీసం మంచినీళ్లు సైతం ఏర్పాటు చేయకుండా కూలీల పట్ల నిర్లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఈ విధానం మానుకోవాలని పని చేసిన 15 రోజుల్లో డబ్బులు ఇవ్వాల్సి ఉండగా సంవత్సరం గడిచిన డబ్బులు ఇవ్వని పరిస్థితి ఉందని వెంటనే కూలీల పొట్ట కొట్టే విధానాన్ని మార్చుకొని చేసిన పనులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఎండాకాలంలో పనిచేస్తున్న కూలీలకు సమ్మర్ అలవెన్స్ చెల్లించాలని ,మంచినీళ్లు ఏర్పాటు చేయాలని, కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని, గడ్డపార సానపెట్టే చార్జీలు చెల్లించాలని, పని ప్రదేశంలో టెంట్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని, కూలి రేట్లు 600 కు పెంచాలని, పని దినాలను కుటుంబానికి రెండు వందల రోజులు కల్పించాలని గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలో పని చేస్తున్న వీరన్నపేట కూలీలకు ట్రాన్స్పోర్ట్ చార్జీలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ డిమాండ్ల సాధన కోసం కూలీలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గుండ రవీందర్ మండల కమిటీ సభ్యులు పొన్న మైయిన సిద్ధులు, బొందుగుల కలమ్మ పొన్నమైన లింగమ్మ, చేర్యాల మల్లయ్య, జంగ లింగయ్య, పోకల పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - దళారులను నమ్మి మోసపోవద్దు-డీసీసీబీ ఛైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి



కొండపాక, ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక):దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని డీసీసీబీ ఛైర్మెన్ దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం దుద్దెడ గ్రామంలో పిఎసిఎస్ కొండపాక శాఖ ఆధ్వర్యంలో జరిగిన వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని, కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల కాంగ్రెస్ అధ్యక్షులు వాసరి లింగారావు, గ్రామ శాఖ అధ్యక్షులు పంజా అఖిల్, మాజీ ఎంపిటిసి బాలాజీ, జిగురు యాదగిరి, కాంగ్రెస్ నాయకులు మంచాల చిన్న శ్రీనివాస్, ఆరేపల్లి శ్రీనివాస్, మిద్దె శంబయ్య, సుదర్శన్, పెద్దంకుల శ్రీకాంత్ గౌడ్, ప్రతాప్ చంద్ర యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మిద్దె సురేష్, తిరుపతి, నరసింహులు, ఏఈఓ ప్రనూష, బ్యాంకు సిబ్బంది గాదగోని భాస్కర్, రాజు, గ్రామ రైతులు కాటా కిష్టయ్య, కాట పోచయ్య, రొడ్డ బాలయ్య, హమాలి కార్మికులు దయ్యాల భాస్కర్, కురాటి నరసింహులు, తిరుపతి, కనకయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సామాజిక సమానత్వం సాధ్యం

### -హన్మకొండలో బీసీల కోసం పూలే భవనం ఏర్పాటు చేయాలి-బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,11, (తెలంగాణ పత్రిక):విద్యతోనే జీవితాల్లో సుస్థిరమైన మార్పులు సాధ్యమవుతాయన్న ఆశయంతో పోరాడిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా మనమంతా కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. శుక్రవారం జ్యోతిబా పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన హన్మకొండలోని ములుగు రోడ్డు వద్ద గల మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఒకనాటి కుల, వర్ణ వ్యవస్థల వల్ల దళితులు, బడుగు, బలహీన వర్గాలు తీవ్ర వివక్షతకు గురయ్యారని, అలాంటి సమాజంలో 1827లోనే బడుగు బలహీన వర్గాల, మహిళల అభ్యున్నతికి పూలే చేసిన కృషి అపూర్వమన్నారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల విద్య కోసం వారు చేసిన కృషి అందరికీ ఆదర్శనీయమన్నారు. జ్యోతిబా పూలే జయంతి రోజును ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని, హన్మకొండ నగరంలో బీసీల కోసం పూలే భవనం ఏర్పాటు చెయ్యాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మరియు జిల్లా నాయకులు డా: చిర్ర రాజు, బోనగాని యాదగిరి గౌడ్, తంగళ్ళపల్లి రమేష్, అరెగంటి నాగరాజు, వల్లాల జగన్, జనగాం శ్రీనివాస్, ఏరుకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 198 వ జ్యోతిబాపూలే,జయంతి ని. ఘనంగా నిర్వహించిన బీసీ నాయకులు మల్లెల రామనాథం. మరియు అడ్వకేట్. మల్లెల ఉషారాణి



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక ) ఉమ్మడి ఖమ్మం జిల్లా. ఖమ్మం పట్టణంలో జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా. ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన. బీసీ నాయకులు. ఉద్యమకారుడు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ. ప్రజా సమస్యలు ఎరిగిన నాయకుడు. మన మల్లెల రామనాథం. ఆయనతో పాటు ఆయన సతీమణి. వృత్తి రీత్యా అడ్వకేట్ అయిన. తనకంటూ ముద్ర వేసుకున్న. మహిళా సమస్యల మీద. పోరాటం చేస్తూ. బీసీలకు ఏ సమస్య వచ్చినా. ముందుండి నడిపించే మహిళా నాయకురాలు మన మల్లెల ఉషారాణి. ఈరోజు. ప్రపంచ మేధావి. భారత రాజ్యాంగ నిర్మాత. అయినటువంటి. అంబేద్కర్ గారే స్వయంగా. పూలే నా గురువు అని ప్రకటించుకున్న. మహనీయులు %వీ% ఆధునిక సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబాపూలే. జయంతి సందర్భంగా. ఖమ్మంలో జరిగిన జయంతోత్సవ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన. బీసీ నాయకులు. మల్లెల రామనాథం. టీచర్ యూనియన్ నాయకులు. శోభన్ నాయక్. అడ్వకేట్. బీసీ మహిళా నాయకురాలు. మల్లెల ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...




కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 11( తెలంగాణ పత్రిక)కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లైబ్రరీ కాన్ఫరెన్స్ హాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన మహత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ప్రసంగిస్తు మహత్మ జ్యోతిరావు పూలే ఆధునిక సామాజిక ఉద్యమ కారుడు అని మహత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మారపాక రమేష్, కిలారు పురుషోత్తం, కటకం పుల్లయ్య, యసా యుగేందర్ తదితరులు ప్రసంగిస్తు మహత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గోపి కృష్ణ, కార్యదర్శి మాధవ రావు, కార్యవర్గ సభ్యులు పార్వతి, రమేష్, చిన్ని కృష్ణ, అరుణ్, సినియర్ న్యాయవాదులు పురుషోత్తమరావు, బాబురావు, ఉదయ్ భాస్కర్, మనోహర్ రావు, రమేష్ కూమార్ మక్కడ్, కొదుమూరి సత్యనారాయణ, విజయ భాస్కర్ రెడ్డి, సాదిక్ పాషా, కామేష్, సునీల్, సామంత్, అనుదీప్, అన్నపూర్ణ, శాంత, నీలావేణి, శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

### - వాక్ఫ్ బిల్ కు జిల్లాలో వ్యతిరేక నిరసన సెగలు..- కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు, మహమ్మద్ ఖాన్.



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ శుక్రవారం నమాజ్ అనంతరం సారపాక పట్టణంలోని మస్జీద్ ఎ దావత్ పెద్ద మసీదులో ముస్లింలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో యువత చేతికి నల్లబ్యాడ్జిలు ధరించి, మస్జిద్ నుంచి మెయిన్ రోడ్డు వరకు ప్లకార్డులతో నిరసన ర్యాలీలు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ దేశ రాష్ట్రంలో ఉన్నటువంటి ముస్లింలు ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు, రాజ్యాంగ వాదులు కుల మతాలకు అతీతంగా రాజ్యాంగ విరుద్ధమైనటువంటి బిల్లును ఎదురుకోవటానికి దీన్ని రద్దు చేసే వరకు కూడా పోరాటానికి సిద్ధపడటం జరుగుతుంది. వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన నల్ల చట్టాలను వెనక్కి తీసుకొనే వరకు శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మస్జిద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారూ.

## సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11.(తెలంగాణ పత్రిక) మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సందర్భంగా, సంగారెడ్డి ఎమ్.ఎల్.ఎ క్యాంపు కార్యాలయం ప్రక్కన వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ సి. దామోదర రాజనర్సింహ కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్ . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే ఒక గొప్ప సంఘ సంస్కర్త, విద్య, మహిళా సాధికారత అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన న్యాయవాది అన్నారు.పులే జీవితం ఆయన బోధనలు అందరికీ మార్గదర్శకం అని, సమానత్వం, న్యాయం మరియు సామాజిక సామరస్యం యొక్క విలువలను నిలబెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అటువంటి గొప్ప వ్యక్తులకు నివాళులు అర్పించడం అంటే వారి మార్గాన్ని అనుసరించడం మరియు మెరుగైన సమాజం కోసం పనిచేయడమే అని ఎస్పీ అన్నారు.

## ఆధునిక భారతదేశ సాంస్కృతిక విప్లవోద్యమ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే 197 వ జయంతి



చేర్యాల ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక) ఆధునిక భారతదేశ పుస్మృతిక విప్లవోద్యమ పితామహుడు మహాత్మా జ్యోతిరావు పూలే 197 జయంతినిపురస్కరించుకొని చేర్యాల పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. యువజన సంఘం అధ్యక్షులు మల్లిగారి శ్రీనివాస్ మాట్లాడుతూ తరతరాల అణచివేతను తొలగించుట కొరకై మహనీయుడు జ్యోతిరావు పూలే తన జీవితాన్ని త్యాగం చేసి ఈ దేశ మూలవాసులను అణచి వేయబడ్డ జనులందరినీ ఉద్ధరించుట కోసం పోరాడినటువంటి గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్, గద్దల మహేందర్, రామగళ్ల నాగరాజు, భూమిగారి మధుకర్, దామోదర్,రాజేశ్వర్ ,యాదయ్య, శ్రీకాంత్, తిరుపతి ,పోశెట్టి,విజయ్, సాయి,చంటి, మరియుఅంబేద్కర్ యువజన సంఘం కుల పెద్దలు పాల్గొనడం జరిగింది.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మట్టా దయానంద్



సత్తుపల్లి, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు మేలు చేసే విధంగా సన్న రకం వరి పంటకు క్వింటాకు 500 రూపాయిలు బోనస్ ఇవ్వడం అనేది దేశ చరిత్రలోనే ఎక్కడలేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. రైతులు ప్రతి ఒక్కరూ దీనిని వినియోగించుకోవాలి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో, ఏఈవో, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయుకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గడ్డం రాజశేఖర్ అక్రమ అరెస్ట్ ను ఖండించిన. మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ :- మోదుగు జోగారావు

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక )హైదరాబాద్ :- కొత్తపేట ఏరియా,అష్టలక్ష్మి టెంపుల్,ఏప్రియల్ (11):: ఈరోజు హైదరాబాద్ లోని,కొత్తపేటలో జరిగిన రాజకీయలలో మాదిగల పాత్ర కార్యక్రమానికి హాజరు అయ్యిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు మాట్లాడుతూ,మాదిగలు ప్రతి సందర్భంలో పార్టీలకు శక్తి వంచన లేకుండా పని చేసి,చివరకు ఆపార్టీలోనే అన్యాయం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసినారు.మాదిగల కోటి ఓట్లు ఈ రాష్టంలోంగ్రెస్ పార్టీకి వేసి అధికారంలోకి తీసుకొని వస్తే,కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క ఎం.పి.సీటు ఇవ్వకుండా అవమాన పరిచ్చిందని తెలిపినారు.ఇప్పటికైనా మంత్రి పదవితో పాటు, కార్పొరేషన్ చైర్మన్లు,డైరెక్టర్ పదవులు ఖాళీగా ఉన్నాయని,వాటిని మాదిగలకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరినారు.కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ఎంతో కష్టపడిన,కాంగ్రెస్ కార్యకర్త ఉన్నత విద్యావంతుడు గడ్డం రాజశేఖర్ ను,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షులు కొత్తగూడెం పర్యటన సమయంలో అరెస్ట్ చేయుటం,మాదిగలను అవమాన పరచటమే అని అన్నారు.ఇలాంటివి పునరావృతం అవకుండా కాంగ్రెస్ పార్టీ చూసుకోవాలని తెలిపినారు.



# నెల 8 నుండి 22 వరకు పోషణ పక్షం కార్యక్రమాలు

### - ఆరోగ్య లక్ష్మి పథకంతో గర్భిణీ, బాలింతలకు ఒక పూట సంపూర్ణ భోజన పథకం సద్వినియో గించుకోవాలి. - ఐసిడియస్ దుబ్బాక సీడీపిఓ ఎల్లయ్య.



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్11 (తెలంగాణ పత్రిక): ఆరోగ్య లక్ష్మీ పథకం ద్వారా గర్భిణీ, బాలింతలకు ఒకపూట సంపూర్ణ భోజన పథకం సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ ఎల్లయ్య సూచించారు. పోషణపక్షం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట మూడవ అంగన్వాడి కేంద్రంలో పోషణపక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ నెల 8 నుండి 22 ఏప్రిల్ వరకు దుబ్బాక ప్రాజెక్టు పరిధిలోని ప్రతి అంగన్వాడీ గ్రామ, వార్డు, మండల, పట్టణ స్థాయిలలో పోషణ పక్షం కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. స్థానిక ఆహార పదార్థాలను, ఉపయోగించి అనుబంధ ఆహార వంటకాలను, తయారు చేయడంపై అవగాహన కల్పిస్తూ, గర్భిణి మొదటి రోజు నుండి బేబీ రెండు సంవత్సరాలు నిండే వరకు వెయ్యి రోజుల ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా గర్భిణీ, బాలింతలకు ఒక పూట సంపూర్ణ భోజన పథకం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అడిబా మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలకు తల్లిపాలు ప్రాముఖ్యత, పాలు పట్టే విధానంపై అవగాహన కల్పించారు. బాలికలలో రక్తహీనత లోపాన్ని నివారించడానికి ఆకుకూరలలో ఉండే ఐరన్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఐసిపిఎస్ సూపర్వైజర్ నరసింహను మాట్లాడుతూ బాల బాలికల సంరక్షణ, చట్టాల పైన అవగాహన కల్పించారు. "సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ" పోషణ లోపం ఏ ఊరిలో కనిపించకూడదు అనే నినాదంతో కార్యక్రమం అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రోషెట్టి, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్యాంసన్, కో ఆప్షన్ మెంబర్ పెంటమ్మ, సెక్టర్ సూపర్వైజర్ స్వరూప, అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి, విజయ, పద్మ, స్వరూప, ఆశాలు సుజాత, విజయలక్ష్మి, బాలింతలు, పిల్లలు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సామాజిక సమానత్వం సాధ్యం: వేముల మహేందర్ గౌడ్

### -జ్యోతిబా పూలే ఆశయాలు సమాజ నిర్మాణానికి దిశానిర్దేశకం



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక): విద్యతోనే జీవితాల్లో సుస్థిరమైన మార్పులు సాధ్యమవుతాయన్న ఆశయంతో పోరాడిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా మనమంతా కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం జ్యోతిబా పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన హన్మకొండలోని ములుగు రోడ్డు వద్ద గల మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఒకనాటి కుల, వర్ణ వ్యవస్థల వల్ల దళితులు, బడుగు, బలహీన వర్గాలు తీవ్ర వివక్షతకు గురయ్యారని, అలాంటి సమాజంలో 1827లోనే మహిళల అభ్యున్నతికి పూలే చేసిన కృషి అపూర్వమన్నారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల విద్య కోసం వారు చేసిన కృషి అందరికీ ఆదర్శనీయమన్నారు. ప్రభుత్వం బడుగు వర్గాల విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల ఏర్పాటు, బీసీ మరియు ఎస్సీ స్టడీ సర్కిళ్ళ ద్వారా పోటీ పరీక్షల శిక్షణ వంటి అంశాలను మహేందర్ గౌడ్ వివరించారు. ఒకే ఒక్కరోజులో మార్పులు రాలేకపోయినా, విద్యా రంగంలో దశలవారీగా మార్పులు కనిపిస్తున్నాయన్నారు. మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు.

## మా భూములు మాకు ఇప్పించి న్యాయం చేయండి

### -ముప్పారం భూ బాధిత రైతుల ఆవేదన



ధర్మసాగర్ ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక)మా భూములను మాకు ఇప్పించి న్యాయం చేయాలని ముప్పారం రైతులు అటవీ శాఖ అధికారులకు ఉన్నతాధికారులకు మీడియా ముఖంగా తమ ఆవేదన వెళ్ళబోశారు. శుక్రవారం ధర్మసాగర్ మండలం ముప్పారం ఇనుప రాతి గట్ల పరిసర ప్రాంతంలో ఉన్న చింతలొద్ది ప్రాంతంలో అటవీ శాఖ అధికారుల భూ బాధితులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రైతులు రైతు పక్షాన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 1967 వ సంవత్సరంలో అటవీశాఖ అధికారులు దేవనూరు ముప్పారం ప్రాంతంలో ఉన్న ఇనపరాతి గట్ల భూములను 3750 అటవీ విస్తీర్ణం ఉందని గుర్తించి అటవీ శాఖకు ఈ భూమిని అప్పగించాలని ప్రపోజల్ ప్రభుత్వానికి పంపించారని ఈ నోటిఫికేషన్ కు ముందు అటవీ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చేసి ఈ అటవీ భూములను గుర్తిస్తే ఇప్పుడు రైతులకు ఈ సమస్య వచ్చి ఉండేది కాదని అప్పుడు రైతులకు సమాచారం అందించకుండా గూగుల్ మ్యాప్ ద్వారా సర్వే చేయడం జరిగిందని పట్టా భూములలో కూడా చెట్లు ఉండడం వల్ల సాటిలైట్ దానిని కూడా పరిగణలోకి తీసుకొని ఫారెస్ట్ ల్యాండ్ గా తప్పుడుగా సర్వే చేసిందని దాని ఫలితంగానే అటవీ శాఖ భూముల కిందికి పట్టా రైతుల భూములు వెళ్లాయని అటవీ శాఖ అధికారుల క్షేత్రస్థాయి సర్వే చేయకపోవడం వల్లే ఈ తప్పిదం జరిగిందని దాని ఫలితంగా 213,214,215,216 సర్వే నెంబర్లలో గల 59 ఎకరాల భూమి ఫారెస్ట్ ల్యాండ్స్ కింద లెక్క కట్టుతున్నారని ఈ తప్పును గుర్తించిన ఫారెస్ట్ అధికారులు కూడా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు అనుకూలంగా నోటిఫికేషన్ వచ్చేలా కృషి చేశారని సేత్వారి పట్టా పాస్ పుస్తకాలు పరిశీలించి అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తే ఈ తప్పు జరగకపోయేదని ఫలితంగా ముప్పారం దేవునూరు రైతులు ఆందోళనకు గురి అవుతున్నారని డ్రాఫ్ట్ నోటిఫికేషన్ లో లేని 43.38 ఎకరాల దేవునూరు భూములను అటవీ అధికారులు దౌర్జన్యంగా ట్రెంచులు వేసి స్వాధీనపరుచుకుంటున్నారని రైతులను వ్యవసాయం చేసుకోకుండా వారి పనులు చేసుకోకుండా అడ్డుకొని వారి వాహనాలను లాక్కుని కేసులు పెడుతున్నారని వీరికి పట్టా పాస్ పుస్తకాలు గత ప్రభుత్వం ద్వారా రైతుబంధు లబ్ధి పొంది ఉన్నారని ఫారెస్ట్ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ లో లేని 43.38 ఎకరాల అటవీ భూమిని రైతులకు అందించి న్యాయం చేయాలని ఉద్దేశంతో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలెక్టర్ ఉన్నత అధికారులతో మాట్లాడి రైతు పక్షాన ఉంటే ఓర్చుకోలేని బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే రాజయ్య జనగామ ప్రస్తుత ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కడియం శ్రీహరి 2000 ఎకరాలు కబ్జాకు పాల్పడ్డాడని తప్పుడు ఆరోపణలు చేస్తూ ఉన్నారని అవగాహన లేని మాటలు మాట్లాడుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారని మొరిగినంత మాత్రాన ప్రజలు చూస్తూ ఊరుకోరని ఇది సోషల్ మీడియా యుగమని ఇప్పటికైనా నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ భూ బాధిత రైతులు చామల మహేందర్ రెడ్డి దారపు రాములు వల్లపు రెడ్డి సందీప్ రెడ్డి ఎద్దిరాజుల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహారెడ్డి కూనూరు రాజు తోట నాగరాజు పెసరు రమేష్ రావులవెంకట్ రెడ్డి రొండి రాజు మహమ్మద్ పాషా రవీందర్ సతీష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే

# 198వ జయంతి వేడుకలు

### సమసమాజ స్ఫూర్తిదాత మహాత్మా జ్యోతిరావు పూలే



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఏప్రిల్ 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద, మహాత్మ జ్యోతిరావు పూలే 198వ, జయంతిని, సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ మండల విద్యాధికారి చీర బిక్షపతి హాజరై, పూలమాల అలంకరించిన అనంతరం మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలో, 1827 ఏప్రిల్ 11న పూలే జన్మించాడు. జ్యోతిరావు పూలే నమ్మిన సిద్ధాంతం విద్య లేనిదే వికాసం లేదు. వికాసం లేనిదే పురోగతి లేదు. పురోగతి లేనిదే ఆర్థిక ప్రగతి లేదు. ఆర్థిక ప్రగతి లేనిదే అణగారిన వర్గాల పురోగతి పాలయ్యారు. అన్ని అనర్థాలకు కారణం విద్య లేకపోవడం అని చాటిన మహానీయుడు జ్యోతిరావు పూలే. బడుగు, బలహీన వర్గాలు బానిసలుగా ఉండడానికి కారణం. అగ్రకుల దోపిడి అణచివేత, వివక్షతను అర్థం చేసుకోకపోవడం అందుకు గల కారణం. చదువు లేకపోవడమే అని గ్రహించాడని అన్నారు. సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నాంది రామయ్య నివాళులు అర్పించి, ఎస్సీ, ఎస్టీ సంఘం డైరీని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ.. అణగారిన వర్గాల పై, ఆగ్రకుల దోపిడీ అణచివేత వివక్షలను నిర్మూలించాలని కంకణం కట్టుకొని, అంటరాని వారికి, బాలికల కొరకు పాఠశాల లను స్థాపించిన మొదటి వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే. ఇలా అగ్రకులాల వ్యతిరేకతతో, అణగారిన వర్గాలకు విద్యనందిస్తున్న క్రమంలో భయపడ్డా ఆగ్రకులస్తులు, ఆయన తండ్రి చేత కుటుంబం నుండి బహిష్కరింపజేశారు. అయినప్పటికీ పూలే బాధపడకుండా ధైర్యంతో, పట్టుదలతో మరింత ముందుకు వెళ్లి, తన భార్య సావిత్రిబాయి పూలే సహకారంతో, ఆగ్రకుల వ్యతిరేక పోరాటాలని నేర్పించారు. పూలే ఒక జాతి, మరొక జాతిపై పెత్తనం కొనసాగిస్తున్నంత కాలం, దేశం బాగుపడదని చెప్పారు. సమాజంలో కులపరమైన వివక్షను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధార పోసిన మహాత్ముడు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు మోకాళ్ళ వెంకన్న , మండల అధ్యక్షుడు చుంచ బాలయ్య, వికలాంగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర బిక్షపతి, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సింగుడాల వీరస్వామి, ఎలక్ట్రికల్ గూడూరు ఏఈ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి యువకులే పట్టుకొమ్మలు

### -కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కె ప్రతాప్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ ,11తెలంగాణ పత్రిక) : కాంగ్రెస్ పార్టీకి యువకులే పట్టుకొమ్మలని కాంగ్రెస్ పార్టీ మొట్లపల్లి గ్రామ ఉపాధ్యక్షుడు కె ప్రతాప్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ ఒక కుడి భుజం లాంటిదని, కాంగ్రెస్ పార్టీకి యువకులే పట్టుకొమ్మలని, పార్టీకి యూత్ సేవలు కీలకమని ఈ సందర్భంగా అభివర్ణించారు. ఏఐసీసీ నుంచి మండల కమిటీ వరకు ఏ పిలుపు వచ్చిన సమర్థవంతంగా ఎదుర్కొని, పార్టీ కార్యకలాపాలలో ముందుండి పార్టీని నడిపించే విధంగా యూత్ కాంగ్రెస్ ఎప్పుడు ముందుండాలని ఆయన యూత్ కాంగ్రెస్ నాయకులకు సూచించారు.

## సత్తుపల్లి లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి



సత్తుపల్లి, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక)మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సత్తుపల్లి పట్టణం, మెయిన్ రోడ్ లో గల పూలే మహనీయుడి విగ్రహానికి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ, సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్స్, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## శ్రీ అంకమ్మతల్లి, మహాలక్ష్మి అమ్మవార్ల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్

కల్లూరు, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక)కల్లూరు మండలం, కప్పలబంధం గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీ అంకమ్మతల్లి,మహాలక్ష్మి అమ్మవార్ల 25 వార్షికోత్సవ తిరునాళ్ల మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు మండల యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు..

## మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కల్లూరు అయ్యప్ప భక్త బృందం



కల్లూరు ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక)పట్టణంలో కనకగిరి శివాలయం వద్ద హరిహర సుత అయ్యప్ప స్వామి జన్మదిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కే రాధాకృష్ణ నాయక్ గురుస్వామి ఆశీస్సులతో మల్లాది బసవయ్య గురుస్వామి ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారంతో ఉదయం అభిషేకం పూజా కార్యక్రమలు మధ్యాహ్నం మహా అన్నదానం సాయంత్రం స్వామి ఊరేగింపు మంగళ వాయిద్యాలతో కోలాట బృందంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ మహా అన్నదాన కార్యక్రమంలో సుమారు మూడు వేల మంది భక్తులు పాల్గొన్నారు కార్యక్రమానికి పసుమర్తి చంద్రావు ,లక్కినేని రఘు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమానికి కల్లూరు పట్టణ ప్రజలు, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రబాబు, మాజీ జడ్పిటిసి లక్కినేని రఘు, హరిహర సుత అయ్యప్ప భక్త బృందం , భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మట్టా దయానంద్

కల్లూరు, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక)కల్లూరు మేజర్ గ్రామంలో శుక్రవారం జరిగిన బొడ్డు వారి వివాహ వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులు కృష్ణ ప్రసాద్ - ధరణి లను ఆశీర్వదించారు. కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రావు, కల్లూరు మండల యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



# మహాత్మ జ్యోతిరావు పూలె అనుసరించిన మార్గం అందరికీ ఆచరణీయమని

## పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాలవంచ పట్టణ, కాంగ్రెస్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పూలే త్యాగాలను, వారు సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు మాట్లాడుతూ సామాన్యుడిగా మొదలై ఒక సామాజిక ఉద్యమ కెరటం గా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు.సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకం గా పోరాడిన సంఘసంస్కర్త పూలే బావితరాలకు మార్గదర్శకుడని, సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనోద్ధరణకు పూలే ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సు ను కాంక్షించే వారందరికీ స్ఫూర్తి గా నిలుస్తుందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రగతి భవన్ కు మహాత్మా జ్యోతిభా పూలే పేరు పెట్టి ప్రజా భవన్ గా మార్చడం జరిగిందని గుర్తు చేశారు. పూలే స్ఫూర్తితోనే విద్య, ఉపాధి అవకాశాలు అన్ని వర్గాల వారికి అందించాలనే లక్ష్యంతోనే ఎస్సీ వర్గీకరణ చేపట్టడం జరిగిందన్నారు. దేశంలోనే తొలి సారిగా బీసీ కుల గణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం జరిగిందన్నారు. మహాత్మ జ్యోతి పూలే జయంతి ని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని, పూలే దంపతులకు. భారత రత్న ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని నూకల రంగారావు. డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాము నాయక్, పట్టణ కాంగ్రెస్ నాయకులు కొమర్రాజు విజయ్,భువన సుందర్ రెడ్డి, నల్లమల సత్యం, కాంగ్రెస్ ఎస్ టి. సెల్ జిల్లా కార్యదర్శి దేవీలాల్, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షులు బిన్,చారి, రూరల్ ఓబీసీ అధ్యక్షులు కట్టా సోమయ్య,పట్టణ కాంగ్రెస్ ఎస్సీ, సెల్ అధ్యక్షులు పెంకి శ్రీను,సేవాలాల్, సుందర్ రావు,శనగ రాంచందర్,ఉపేందర్,లింగ్యా నాయక్ సుమన్ నాయక్,వేమా రాంబాబు,రఫీ, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి షేక్ షఫీ,మస్నా శ్రీను, పట్టణ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సోమిశెట్టి భార్గవ్, తరుణ్, సన్నీ, మహిళా కాంగ్రెస్ నాయకులు మురారి పద్మ, నందిని,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను ఒక పండుగలా నిర్వహించు బోతున్నాం

**- రజతోత్సవ సభను విజయవంతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి- కొత్తగూడెం నియోజకవర్గం నుండి వేలాదిమంది తరలిరావాలి- వరంగల్ బిఆర్ఎస్ పార్టీ సభకు 10 లక్షల మంది జనం తరలి రావడం ఖాయం- కెసిఆర్ పేరును చెరిపేయడం ఎవరి తరం కాదు, కెసిఆర్ తెలంగాణ చరిత్రలో మరో బాపూజీ**




కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. చుంచుపల్లి మండల కేంద్రంలోని. టిఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది,కెసిఆర్ హేయంలో తెలంగాణ రాష్ట్రం నాడు పురోగమనంలో నడిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో లో రాష్ట్రం తిరోగమనంలో నడుస్తుంది : వనమా,రేగనాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కలను సహకారం చేసి సగర్వంగా తలెత్తుకొనేలా చేసిన జెండా గులాబీ జెండా :వనమా,రేగతెలంగాణ పాలిట భూతం కాంగ్రెస్, అబద్ధాలు, అన్యాయాలు, మోసాలు ఇది కాంగ్రెస్ పాలన విధానం : వనమా,రేగకాంగ్రెస్ పార్టీ మెడలు వంచడానికి ఈనెల 27న వరంగల్లో జరిగే బిఆర్ఎస్ పార్టీ సభ.ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యం : వనమా,రేగ.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల వాగ్దానం పచ్చి అబద్ధం, తెలంగాణ ప్రజలను మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది : వనమా,రేగ,ఈనెల 27వ వరంగల్ లో జరుగు బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ సన్నాహక సమావేశము లో పాల్గొని కార్యకర్తల ఉద్దేశించి ప్రసంగించిన మాజీ మంత్రి, శ్రీ వనమా వెంకటేశ్వరరావు గారు మరియు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ కమిటీ చైర్మన్ దిండిగల రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్. సీనియర్ నాయకులు కిలారి నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీలో బాదావత్ శాంతి, బుక్య సోనా, సొసైటీ వైస్ చైర్మన్ కాంపల్లి కనకేష్, మాజీ కౌన్సిలర్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య,మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా,టీబీజీకేస్ నాయకులు కాపు కృష్ణ , మండల పార్టీ అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి, పట్టణ అధ్యక్షులు రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శులు బొమ్మిడి శ్రీకాంత్, సత్యనారాయణ (సంపూ), మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్లు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మండల కమిటీ సభ్యులు, పట్టణ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 198,వ,జ్యోతిరావు పూలే, కి నివాళులర్పించిన

**(తెలంగాణ పత్రిక )కొత్తగూడెం ఆర్ సి, రిపోర్టర్. కొప్పుల రమేష్ మహారాజ్**





కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని కలెక్టరేట్ లో. 198వ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించిన. తెలంగాణ పత్రిక కొత్తగూడెం ఆర్సి రిపోర్టర్ కొప్పుల రమేష్ మహారాజ్. యొక్క సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ. ఆధునిక బుద్ధుడు మహాత్మా జ్యోతిరావు పూలే. అని ఆయన కొనియాడారు.

ఆధునిక భారతదేశ చరిత్రలో సామాజిక పరివర్తన ఉద్యమానికి బలమైన పునాది వేసిన ప్రముఖ గొప్ప వ్యక్తులలో మహనీయులు మహత్మ జ్యోతిరావు పూలే అని జగమెరిగిన సత్యం సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు సంఘ సేవకుడు. ఆయన గోవిందరావు పూలే చిన్నబ్బాయి దంపతులకు మహారాష్ట్రలోని సతార జిల్లాలో ఏప్రిల్ 11 1827 సంవత్సరంలో జ్యోతిరావు పూలే జన్మించాడు పూలే తండ్రి మొదట్లో కూరగాయల అమ్మేవాడు కాలక్రమేవాన. సిపావ పరిపాలన కాలంలో పూలే వ్యాపారం చేయడం వల్ల వారి ఇంటి పేరు కూలీగా మార్పు చెందింది అయితే జ్యోతిరావు పూలే మహారాష్ట్రలోని మలి కులానికి చెందినవారు ఉలేకి సంవత్సరం వయసు రాకముందే తల్లి మరణించింది ఏడు సంవత్సరాలు వయసులో పూలే పాఠశాలలో ప్రాథమిక విద్యాసాభ్యసించాడు. తర్వాత చదువు మానేసి వ్యవసాయ%శీ% చేస్తున్న. తండ్రికి సహాయం గా ఉండేవాడు, ప్రతి తక్కువ కాలం పాఠశాలకు వెళ్లిన. ఎక్కువగా ఉండేది సమాసు రచించిన మానవ హక్కులను పుస్తకం ఆలోచించేనని ఎక్కువ ప్రభావితం చేసిన పూలేకి 13 ఏళ్లకి 9 సంవత్సరాల సావిత్రి బాలయోగం జరిగింది,1848లో జరిగిన తన బ్రాహ్మణ స్నేహంకి వివాహంలో బిసి మాలానికి చెందిన వ్యక్తి కావడం మూలంగా కుల వ్యవస్థకు గురవుతాడు,నుండి కుల వ్యవస్థను వ్యతిరేకంగా పోరాటం చేసి. సమ సమాజ స్థాపన కోసం పాటుపడాలని నిర్ణయించుకున్నాడు, మనువాద బ్రాహ్మలు ప్రవేశపెట్టిన హిందూ వ్యవస్థని బ్రాహ్మణులు ఆదిపత్యం. అనే నేత్రం చేస్తుంటూ ఖండించేవారు,మనువాద బ్రాహ్మణులు జ్ఞానబదమైన అందరికీ సమాన అవకాశంలోకపోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం. చేశాడు. ఇలాంటి ఆదర్శ మూర్తికి నివాళులర్పించటం. నాకు చాలా ఆనందింపజేసింది.

# సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్రకం సభ్యులు కామ్రేడ్ ఎస్కే ముక్తార్ పాష సంతాప సభను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 11( తెలంగాణ పత్రిక)సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ముక్తార్ పాషా స్థూపావిష్కరణ, సదస్సు ఈనెల 15న మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో ఉంటుందని దీనికి అధిక సంఖ్యలో ప్రజలు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెంటర్ లో రైటర్ బస్తి ఐ ఎఫ్ టి యు కార్యాలయం నందు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ కామ్రేడ్ ముక్తార్ పాష చదువుకునే వయసులోనే విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పి డి ఎస్ యు విద్యార్థి సంఘం లో చేరి అదే క్రమంలో పేద ప్రజల బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకుడిగా కొత్తగూడెం డివిజన్ సెక్రెటరీ గా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడిగా, కేంద్ర కమిటీ స్థాయి వరకు ఎదిగాడు.అదే క్రమంలో కార్మిక రంగ సమస్యల పరిష్కారం కోసం అనేక ఫెడరేషన్ లను స్థాపించాడు.భూమి,భుక్తి ఈ దేశ విముక్తి కోసం జరిగే పోరాటంలో ఆయన వంతు పాత్ర పోషించాడు. ఆదివాసీల జీవన ఆధారమైన రెండవ పంటైన తునికాకు సమస్య పరిష్కారం కై రేట్ల పెంపు కై అనేక పోరాటాలు నిర్వహించాడు.పెంకు ఫ్యాక్టరీ కార్మికుల సుప్రదాత గా పేరొందిన వ్యక్తి అని వారన్నారు.పోడు భూముల పోరాటాలకు నాయకత్వం వహించాడు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసి జిల్లాగా ప్రకటించాలని తన గొంతు వినిపించాడు ఆదివాసి పోడు భూముల కోసం ఆయన వంతు పాత్ర పోషించాడు.ఆదివాసీలను ఆదివాసి గ్రామాలను దెబ్బతీసే విమానాశ్రయాన్ని వ్యతిరేకించడం లో ప్రధాన పాత్ర పోషించాడు.ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ తో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ తరఫున వినతిపత్రం ఇచ్చి పోడు భూములపై సర్వే నిర్వహించాలని చర్చలు నడిపి ఒక ఐఏఎస్ ను కేటాయించి ఆదివాసి గ్రామాలకు రప్పించి సర్వే చేయించిన వ్యక్తి. ఉద్యమాలకు నిలయమైన కామ్రేడ్ పాష అన్న 2020లో కరోనా మహమ్మారికి గురై మరణించాడు.ఆయన మరణానంతరం కార్మిక,కర్షకుల గుర్తుగా మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో 55 అడుగుల స్థూపం నిర్మాణం చేశారు స్తుపావిష్కరణ బహిరంగ సభ ఈ నెల 15న బయ్యారంలో ఉంటుందని దీనికి ముఖ్య వక్తలుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,గౌని ఐలయ్యలు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఎం శ్రీనివాస్,జె సీతారామయ్య,అనురాధ లు పాల్గొని ప్రసంగిస్తారని ఈ సభ అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్,నాయకులు సురేష్,నరసింహ,కృష్ణ,సంధ్య, నాగమణి,కరుణ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం పోరాడటమే మహాత్మ జ్యోతిరావు పూలే కు ఇచ్చే నివాళి

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 11 ( తెలంగాణ పత్రిక) సంఘ సంస్కర్త , సామాజిక ఉద్యమకారుడు , బడుగు , బలహీన అభ్యున్నతికై పాటు పడిన నాయకుడు అయిన మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను శుక్రవారం స్థానిక మంచికంటి భవన్ లో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య గారు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు ప్రజల అభ్యున్నతి కోసం జ్యోతిరావు పూలే తన యావత్ జీవితాన్ని అంకితం చేశాడని, ముఖ్యంగా మురికివాడల్లోని పిల్లలకు చదువు నేర్పించడం , దేశ జనాభాలో సగమైన మహిళలకు చదువు అవసరం అని, చదువు లేకపోతే దేశం అభివృద్ధి చెందదు అనే సత్సంకల్పంతో ఎంతో దూర దృష్టితో ఆడపిల్లలకు చదువు నేర్పించేందుకు ముందుకు వచ్చిన సందర్భంలో ఆనాటి చాందసవాదులు ఆయనను ఆయన కుటుంబాన్ని అనేక అవమానాలకు గురిచేసి, ఇబ్బందులు పెట్టినప్పటికీ అనుకున్న లక్ష్యం కోసం అవిశ్రాంత ప్రయాణం చేసిన ధన్యజీవి జ్యోతిరావు పూలే అని వారు అన్నారు. మొదట తన భార్య సావిత్రి భాయి పూలే కి చదువు నేర్పించి మొట్టమొదట బాలికల పాఠశాల ఏర్పాటు చేసి స్త్రీ విద్యకి కృషి చేశారని అన్నారు.జ్యోతిరావు పూలే ఏ అట్టడుగు వర్గాల వారి కోసం ఐతే పోరాడాడో ఆ వర్గ ప్రజలు ఐక్యం కావాలని కోరారు. నేడు దేశంలో పాలిస్తున్న బీజేపీ పార్టీ రాజ్యాంగాన్ని తొలగించి మధ్య యుగాల కాలం నాటి మనువాద సిద్ధాంతాన్ని బలవంతంగా రుద్దాలని ప్రయత్నిస్తున్నదని వారు విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జ్యోతిరావు పూలే కలలు కన్న సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కార్యదర్శి లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ , డి.వీరన్న , నందిపాటి రమేష్ , అమర్ సింగ్, వై వెంకటేశ్వరరావు,నాగక్రిష్ణ , రాంచరణ్ , తదితరులు పాల్గొన్నారు.


# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## మూతపడిన ఆక్సిజన్ ప్లాంట్ ను ప్రారంభించాలి : ఏఎఎస్ ఆజాద్ అధికార్ సేన పార్టీ జిల్లా ఇంచార్జ్ ప్రేమ్ దయాళ్



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 11 ( తెలంగాణ పత్రిక) సింగరేణి ప్రధాన ఆసుపత్రి సీఎంఓ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆజాద్ అధికార్ సేన పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ బోడికల ప్రేమ్ దయాళ్. ఇందులో భాగంగా పలు అంశాలపై ప్రస్తావించగా సానుకూలంగా స్పందించిన సీఎంఓ అమలు దిశగా చర్యలు తీసుకుంటా అని చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మెడికల్ బోర్డు నిర్వహణ పారదర్శకంగా నిర్వహించి మెడికల్ బోర్డ్ లో కార్మికులకు నష్టం వాటిల్ల కుండా న్యాయం చేయాలని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా పూర్తి స్థాయిలో వైద్యులను, వైద్య సిబ్బందిని నియమించి సిబ్బందికి పని భారం తగ్గించాలని, వైద్యానికి అనుగుణంగా అవసరమైన వైద్య పరికరాలను కొనుగోలు చేయాలని చెప్పారు. మందుల కొరత లేకుండా పూర్తి స్థాయిలో అవసరమైన ఔషధాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు పూర్తి స్థాయిలో ఉచిత వైద్యం అందించాలని కోరారు. మూతపడిన ఆక్సిజన్ ప్లాంట్ ను ప్రారంభించాలని. చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యంతో పాటు పౌష్టికాహారం ఇవ్వాలి విజ్ఞప్తి చేశారు.

# పాల్వంచలో నూతనంగా నాయుడు ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించినరాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల. మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా.



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాల్వంచ అంబేద్కర్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన,నాయుడు,ఫ్యామిలీ రెస్టారెంట్ ను శుక్రవారం,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ప్రారంభించారు. పాల్వంచ పట్టణంలోని నెహ్రూ నగర్ వ్యాపారస్తులు,గంట్యాడ బోసు బాబు, ఆధ్వర్యంలో ఈ వెజ్ అండ్ నాన్ వెజ్ రెస్టారెంట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ రెస్టారెంట్ యాజమాన్యం వినియోగదారులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. షాబీర్ పాషా,కాంగ్రెస్ నాయకులు రామలింగం, ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాల్వ దేవదాస్, వై వెంకటేశ్వరరావు, కనగాల నారాయణ, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, బండి లక్ష్మణ్, ఎన్ పి నాయుడు, మల్లేష్ నాయుడు, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, ఎర్రం శెట్టి మధు, పులి సత్యనారాయణ, మల్లికార్జున్, బండి నాగరాజు, అజిత్, షేక్ బాషా, డప్పు రాము, బండి అంబేద్కర్, షేక్ చాంద్ పాషా , వేణు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు



సూర్యాపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక): తొలి మహాత్మా బిరుదాంకితులు, సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల మహిళలకు చదువు ఉండాలని పడ భార్య సావిత్రిబాయి కి చదువు చెప్పించి దేశంలోని తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా తీర్చి దిద్దిన గొప్ప మహానీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. తన జీవితాంతం బ్రాహ్మణవాదానికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. ప్రజలను పట్టి పీడిస్తున్న మూఢనమ్మకాలైన సతి సహగమనం, వరకట్న వేధింపులు, బాల్య వివాహాలు, వివక్షత, అంటరానితనం కు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. ప్లేగు వ్యాధి సోకిన బాల బాలికల కోసం అనేక ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసి అనాధలకు ఆత్మబంధువుగా నిలిచాడని అన్నారు. అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా అణగారిన వర్గాలకు విద్య అందాలని విద్య ద్వారానే ఆర్థిక అసమానతలు అంతం అవుతాయని పోరాటాలు చేశారని అన్నారు. జ్యోతిరావు పూలే నిమ్న జాతి కులాల అభివృద్ధికి మహిళ విద్యాభివృద్ధికి కృషి చేసిన మహానీయుడు పూలే అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసిందని, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవిందు,జిల్లా పెళ్లి నరసింహారావు, వీరబోయిన రవి, మేకన పోయిన శేఖర్,మద్దెల జ్యోతి, మే రెడ్డి కృష్ణారెడ్డి, మేకన బోయిన సైదమ్మ,పిండిగా నాగమణి, మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల పోపా ఆధ్వర్యంలో ఉచిత పాలిసెట్ శిక్షణ ప్రారంభం





సిరిసిల్ల టౌన్ ఏప్రిల్11(తెలంగాణ పత్రిక)పదవ తరగతి పరీక్ష రాసిన విద్యార్థులకు పాలిటెక్నిక్ లో ప్రవేశం కోసం పాలిసెట్ ప్రవేశ పరీక్ష కు సిద్ధం చేయడానికి సిరిసిల్ల పోపా ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభించింది.సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రారంభ కార్యక్రమానికి సిరిసిల్ల పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మామిడాల భూపతి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్రం శ్రీనివాస్ సిరిసిల్ల ఎంఈఓ దూస రఘుపతి రిటైర్డ్ ప్రిన్సిపాల్ గాజుల ప్రతాప్ లు హాజరై మాట్లాడారు. పోప నిర్వహించే పాలీసెట్ ఉచిత శిక్షణలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు తమ సేవలు అందించనున్నారని దీనిని విద్యార్థులందరూ చక్కగా ఉపయోగించుకోవాలని కోరారు. పాలిసెట్ ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకులను సాధించాలని ఆకాంక్షించారు. పోపా ఉపాధ్యక్షులు భూపతి మాట్లాడుతూ 30 రోజులపాటు నిరంతరంగా సాగే ఈ శిక్షణకు విద్యార్థుల నుంచి చక్కని స్పందన వచ్చిందని, అదే స్థాయిలో మంచి ర్యాంకులను అందించాలని కోరారు. సిరిసిల్ల సమీప గ్రామాల నుండి సుమారు 130 మంది విద్యార్థినీ, విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకొని హాజరు కాగా వీరిని రెండు గ్రూపులుగా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పోపా సభ్యులు మచ్చ ఆనంద్, అంకారపు జ్ఞానోబా, భైరి రవీందర్, ఆడెపు వేణు, చేరాల ప్రభాకర్, శ్రీపతి శ్రీనివాస్, భూమేష్, బండారి శ్రీనివాస్, నవీన్, రాజేశం, మనోహర్, అశోక్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో ఏసీబీ అధికారుల దాడులు

ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం ట్రెజరీ ఆఫీసు లో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ రఘు రూ. 7 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ ఆఫీసర్లు.ఓ వ్యక్తికి సాంక్షన్ చేసిన డబ్బులకు ప్రతిఫలంగా లంచం ఇవ్వాలని డిమాండ్ చేసిన సీనియర్ అసిస్టెంట్ రఘు.నిత్యం వేధింపులకు గురి చేయడంతో ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు.



# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు





వేములవాడ, ఏప్రిల్, 11, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా మహిళ విద్యకు సానుకూలంగా భారతీయ సామాజిక సంస్కర్త విద్యావేత్త 19వ శతాబ్దంలోని ప్రజలను చైతన్యపరిచిన గొప్ప మహనీయత వ్యక్తి అని కొనియాడారూ. మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ భారత దేశ మహోన్నత వ్యక్తి జ్యోతి పూలే జయంతి ఉత్సవాలు బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జరుపుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డమీద శీను,, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి,, రేగుల శ్రీకాంత్,, సగ్గు రాహుల్ ,,తడక రాజు బుర్ర మనిషిగౌడ్ ,,జవ్వాది రాజశేఖర్ ,,మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మజ్జిగ పంపిణీ వాహనం ప్రారంభించిన విఎన్ఆర్

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11: కరీంనగర్ లోని కొత్తపల్లిలోని రామాలయం ఆవరణలో హనుమాన్ దేవాలయం వద్ద కొండగట్టులో వైభవంగా నిర్వహింపబడే హనుమాన్ జయంతి సందర్భంగా విచ్చేసే భక్తులకు మజ్జిగ పంపిణీ చేసే వాహనాన్ని వేదమంత్రాలతో ఘనంగా ప్రారంభించి న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల, విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి . సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవం చాలా విశిష్టమైనదని స్వామివారి నామాన్ని జపించిన వారికి అన్ని శుభాలే కలుగుతాయని . తెలియజేశారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ దేవుడిని ప్రార్థించానని, ప్రజలందరికీ చిన్న హనుమాన్ జయంతి శుభాకాంక్షలు అని అన్నారు .ఈ



కార్యక్రమంలో విఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు దీక్షాపరులు మరియు అభిమానులు పాల్గొన్నారు

# నిరుద్యోగ యువతకు వరం రాజీవ్ యువ వికాసం పథకం

**- లింగాల అజయ్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్**

**- భవిష్యత్తును మలిచే గొప్ప పథకం రాజీవ్ వికాసం**



కొడిమ్యాల ఏప్రిల్ 11. తెలంగాణ పత్రికకొడిమ్యాల మండల కేంద్రంలోని యువకులు యువత భవిష్యత్తును మలిచే గొప్ప పథకం రాజీవ్ వికాసం ఈ పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని వైస్ ప్రెసిడెంట్ లింగాల అజయ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ..ఈ పథకం రూ.6,000 కోట్ల భారీ బడ్జెట్ తో రూపుదిద్దుకుంది అని.మార్చి 15 నుంచి ఏప్రిల్ 14 వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు పరిశీలన, లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని.జూన్ 2 న మంజూరు పత్రాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఒక్కో లబ్ధిదారుడికి అత్యధికంగా రూ. 4 లక్షల ఆర్థిక సాయం అవుతుందని,5 లక్షల మంది ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీ యువతకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ఈ పథకం ద్వారా అర్హత కలిగిన నిరుద్యోగ యువత వ్యాపారం, స్వయం ఉపాధి రంగాల్లో ముందడుగు వేయగలుగుతారని ధీమా వ్యక్తం చేశారు.సొంతంగా వ్యాపారం ప్రారంభించాలని కలలు కనే వారికి ఇది భరోసా కల్పించే అవకాశం అని.ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకునేవారు కొత్తగా కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేయవలసిన అవసరంలేదని అధికారులు స్పష్టం చేశారని, 2016 తర్వాత పొందిన ధ్రువీకరణ పత్రాలను కూడా పరిగణలకి తీసుకుంటామని వారు తెలిపారు.రేషన్ కార్డు,కుల ధ్రువీకరణ పత్రం,ఆదాయ ధ్రువీకరణ వీటిలో ఏ ఒక్కటి ఉన్న సరిపోతుందని అన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు.మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో ఆఫీస్ లో 2 సెట్లు దరఖాస్తు ఫారాలను ఇవ్వాలని కోరారు.అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు.ఇంతటి చక్కని పథకాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పూలే మార్గం అందరికీ అనుసరణీయం...

**- కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు.**

**- తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన విద్యావేత్త పూలే.**

**- యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్.**



హుజురాబాద్ ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక)మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబీ పూలే సేవలను కొనియాడారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. స్త్రీల అభ్యున్నతికి, స్త్రీ విద్యకు మహనీయుడు పూలే కృషిచేశారని తెలిపారు. తొలి బాలికల పాఠశాలను ప్రారంభించిన విద్యావేత్త పూలే అని అభివర్ణించారు. సమ సమాజ స్థాపనే జ్యోతిరావు పూలే లక్ష్యమని చెప్పారు.మహాత్మా జ్యోతిరావు పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని అన్నారు. ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నామని చెప్పారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. సమసమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే మనం అర్పించే ఘన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్య, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, ఫిషరీస్ విభాగం రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పాతకాల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేబుషి అజయ్, దొడ్డ నవీన్, పాతకాల ప్రవీణ్, రాజ్ కుమార్, పచ్చిమట్ల భాను, జావిద్, అస్రఫ్, సతీష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం...

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడికృష్ణారెడ్డి..**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11:మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. పూలే జయంతి ని పురస్కరించుకొని శుక్రవారం రోజున కరీంనగర్లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా పూలే త్యాగాలను, సమాజానికి సేవలను గంగాడి కృష్ణారెడ్డి గుర్తుచేసుకొని మాట్లాడారు. సామాన్యుడిగా మొదలై, సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. అంటరానితనం , కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని , సమ సమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడు పూలే అని కొనియాడారు. వెనుకబడిన వర్గాలు, దళిత జనార్ధరణకు ఆయన ఎంచుకున్న బాట, అనుసరించిన మార్గం సమాజ శ్రేయస్సును కాంక్షించే వారందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ముఖ్యంగా పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే మనం అర్పించే ఘన నివాళి అని గంగా డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

# వేములవాడ గుడి చెరువులో ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం

వేములవాడ, ఏప్రిల్,11, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో గుడి చెరువులో ఒక గుర్తు తెలియని మహిళ మృతి దేహం ఉన్నదని సమాచారం రాగా అట్టి మృతదేహాన్ని బయటకు తీసి చూడగా వయస్సు సుమారు 35-40 సంవత్సరాలు ఉంటుంది దాదాపు నాలుగు నుండి ఐదు రోజుల క్రితం చనిపోయి ఉండవచ్చు ఆమెబ్లాక్ కలర్ టాప్ వేసుకుంది ఆమె యొక్క వివరాలు ఎవరికైనా తెలిసినచో వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ నందు సంప్రదించగలరు. ఇన్స్పెక్టర్ వేములవాడ టౌన్.



# సన్న బియ్యం లబ్ధిదారులతో భోజనం చేసిన సత్య ప్రసన్న రెడ్డి

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11: గోపాల్రావుపేట లో ఉచిత సన్న బియ్యం పథకంలో భాగంగా సన్న బియ్యం లబ్ధి దారులు మాజి వార్డ్ మెంబర్ పొన్నం పుష్పలత లింగస్వామి గౌడ్ కుమారుడు అజయ్ కు నూతనంగా పెండ్లి అయినా సందర్భంగా వీరి ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి .సత్యప్రసన్న మాట్లాడుతు రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం అందజేయడం వలన పేద ప్రజలు సంతోషంగా ఉన్నారని అదేవిధంగా రైతు బరోసా,రుణమాఫీ,ఉచిత విద్యుత్,500 రూపాయలకే వంటగ్యాస్,ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వలన ఇలాంటి కుటుంబాలు చాలా సంతోషంగా ఉన్నారు ఇలాంటి మంచి పథకాలు ప్రవేశ పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నకు మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో మాజి వార్డు సభ్యులు నేరెళ్ల కవితా రాజు,పొన్నం గాయిత్రి అజయ్ ,పొన్నం విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన వంట గ్యాస్ ధరలను కేంద్ర బిజెపి ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలి...

**- సామాన్యుల పై భారం పడకుండా గ్యాస్ సిలెండర్ ధరలు తగ్గించాలని నిరసన**

**- మండల సిపిఎం పార్టీ డిమాండ్.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 11)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వంట గ్యాస్ 50 రూపాయలు పెంచిన ధరలకు వ్యతిరేకంగా బోయినిపల్లి, మండల కేంద్రంలో,సిపిఎం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజలా శ్రీధర్, మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా వంట గ్యాస్, డీజిల్ ,పెట్రోల్ రేట్లు తగ్గించాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచడం దారుణమని విమర్శించడం జరుగుతుంది. దీనివల్ల ఈ రాష్ట్రంలో అట్టడుగు పేదల పై కూడా, ఉజ్వల పథకం లబ్ధిదారుల సాధారణ వినియోగదారులతో పాటు అనేక వర్గాల పై భారం పడుతుంది



.కాబట్టి పెంచిన ధరలను తగ్గించే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వంపై,ఒత్తిడి తేవాలని డిమాండ్ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా నాయకులు రామంచ అశోక్, బోయినిపల్లి గ్రామస్తులు ఎడపల్లి రాజు, అంజయ్య, రాజా మల్లయ్య, తదితరులుపాల్గొన్నారు..

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,11) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీ రామ భక్త హనుమాన్ భజనలు చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం అన్నప్రాసద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఆలయకమిటి సభ్యులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు. అలాగే శ్రీ ఆంజనేయ కలర్ గ్రానెట్ కు సంబందించిన పాములపర్తి వేణుగోపాల చారి, హనుమాన్ ఆలయ అభివృద్ధి కోసం 25,116 రూపాయల డొనేట్ చేయడం జరిగింది.

# మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు



వేములవాడ,ఏప్రిల్, 11, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే దేశ మొదటి సంఘసంస్కర్తగా, దేశంలో ఉన్న అసమానతలను తొలగించడం కోసం విద్యాను ప్రధానమైన ఆయుధంగా భావించి బడుగు బలహీన వర్గాలకు విద్యను ఆయుధంగా అందించిన మహనీయుడని కొనియాడారు. భారత దేశంలో స్త్రీలను వంటగదికే అంకితం చేసిన మనువాద కుట్ర నుంచి విముక్తి కలిగించే ఆయుధంగా విద్యను అందించడం కోసం సావిత్రిబాయి పూలేను మొదటి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శంకర్, సిరిగిరి రామచందర్, బొడ్డు రాములు, గుండా థామస్, గుడిసె మనోజ్ కుమార్, గసికంటి ప్రభాకర్, జింక శ్రీధర్, రాగుల రాంప్రసాద్, గుడిసె కిషన్, సామర్ల ప్రతాప్, ముద్రకోల గణేష్, జింక శ్రీకాంత్, కొమ్ము రణధీర్, నేదురు జనార్ధన్, శంకర్ మల్యాల శంకర్, కొమ్ము తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్షం కార్యక్రమంలో



గొల్లపల్లి ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక)గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు మిల్లెట్స్ చిరుధాన్యాలు మొలకెత్తిన విత్తనాలు స్థానికంగా దొరికే ఆకుకూరలు కూరగాయల లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని ప్రతి ఇంట్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని తాజా కూరగాయలు పండ్లు ఆకుకూరలు తీసుకోవాలని గర్భిణీ స్త్రీలు ప్రతినెల క్రమం తప్పకుండా బరువు చూయించుకోవాలని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఐరన్ కాల్షియం మాత్రలు అవసరం మేరకు తీసుకుంటే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారని సూపర్వైజర్ జానకి తెలిపారు. గర్భిణులకు శ్రీమంతాలు ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ మాట్లాడుతు బాల్య వివాహాల గురించి మాట్లాడుతూ ఆడవారికి 18 సంవత్సరాలు మగవారికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు చేయాలని సూచించారు. మరియు అనాధ పిల్లల పోషణ గురించి అలాగే బాల కార్మికుల సంరక్షణ గురించి1098పై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జానకి చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ పంచాయతీ కార్యదర్శి జీవన్ అంగన్వాడి టీచర్లు ఏం. స్వప్న ఎం. తిరుమల ఆశాలు రాధా, లక్ష్మి తల్లులు కిశోర బాలికలు పాల్గొన్నారు.

# నేడే హనుమద్విజయోత్సవం...



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11:

!!బుద్ధిర్బలం యశో ధైర్యం
నిర్భయ త్వమరోగాతా ఆజాడ్యం
వాక్పటుత్వంచ హనుమత్ స్మరణా
ధ్భవేత్!!
!!యత్ర యత్ర రఘునాథ కీర్తనం
తత్ర తత్ర కృతమస్తకాంజలమ్
భాష్ప వారి పరిపూర్ణ లోచనం
మారుతింనమత రాక్షసాంతకమ్!!

ఎక్కడెక్కడ రామ కీర్తనం జరుగుతుందో అక్కడ హనుమంతుడు కొలువై ఉండి పులకితుడై అంజలి జోడించి ఉంటాడు. హిందూ సాంప్రదాయంలో ఆంజనేయునికి అధిక ప్రాధాన్యత ఉంది కష్ట సమయాల్లో ఆదుకునే ఆపద్బాంధవుడిగా కోరిన కోరికలు తీర్చే అభయాంజనేయ స్వామిగా భక్తుల కొంగు బంగారం మై వెలసిన ఆ పరాక్రముడి నేడు విజయోత్సవం(చిన్న హనుమాన్ జయంతి)జరుపుకుంటున్నాము. ఈ విజయోత్సవానికి కరీంనగర్ లోని కట్టరాంపూర్ అభయాంజనేయ స్వామి దేవాలయం ఏర్పాట్లు సర్వం సిద్ధమయ్యాయి.హనుమ జయంతి ఎప్పుడు అనేది చాలామందికి తెలియని ప్రశ్న ఎందుకంటే దక్షిణాదిలో ఎక్కువగా వైశాఖ మాసం దశమి తిథి పూర్వాభాద్ర నక్షత్రమున జరుపుకుంటారు. ఉత్తరాది వారు చైత్ర పౌర్ణమి రోజు న హనుమాన్ జయంతిని జరుపుకుంటారు. దీనిలో ఏది సరైనది భావిస్తే పరాశర సంహిత అనే గ్రంథం ప్రకారం వైశాఖ బహుళ దశమి తిథి పూర్వాభాద్ర నక్షత్రం శనివారం స్వామివారి జన్మించిన రోజు కాబట్టి అదే రోజున జయంతి జరుపుకోవాలని సూచించారు. కొన్ని ఇతిహాసాల ప్రకారం చైత్ర పౌర్ణమి నాడు కొంతమంది రాక్షసులను సంహరించిన




హనుమంతుడు విజయం సాధించిన రోజు కాబట్టి కొన్ని చోట్ల విజయోత్సవంగా( చిన్న హనుమాన్ జయంతి ) జరుపుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా చైత్ర పౌర్ణమి రోజే హనుమాన్ జయంతి జరుపుకునే సాంప్రదాయం జరుగుతుంది. కాబట్టి సీతారాముల కళ్యాణం రోజు నుండి హనుమాన్ జయంతి కోసం ఆలయంలో తగిన ఏర్పాట్లు చేస్తున్నారు ఆలయమునకు వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకొని ఎవరికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆలయ ఈవో ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. వేసవి దృష్ట్యా ఎండ తీవ్రత నుండి కాపాడుటకు చలువ పందిళ్లు, దాహం తీర్చడానికి మంచినీళ్లు మజ్జిగ సమకూర్చనున్నారు. నేటి ఉదయం గణపతి పూజా పుణ్యవచనం రక్షాబంధనతో మొదలై మూల విరాట్ కి ఫల పంచామృతాలతో సుగంధ ద్రవ్యాలతో స్వామికి అభిషేకం చేసి అష్టోత్తర నామావళితో వివిధ పత్రపుష్పములతో పూజలు ఆ స్వామి అందుకో నున్నాడు.అనంతరం స్వామివారికి మహా నివేదన మంగళ హారతి మంత్ర మంత్రపుష్పము కర్పూర హారతి తీర్థ గోష్టి తో కార్యక్రమం ముగుస్తుంది. ఆలయంలో విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. కావున హిందూ బంధువులందరూ హనుమంతుని దర్శించుకుని భయాలను తొలగించుకొని అష్టైశ్వర్యాలను పొంది ఆ స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు కోరుచున్నారు

# దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులను ఆపాలి

## - ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలి .
## - ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరణ

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవనం లొ ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక 20ఏప్రిల్ న నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభ కరపత్రాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం రోజు బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక కన్వీనర్ లు ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూ అడవులలోని కొట్లాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుండి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజూడం,, గ్రీన్ హంట్,ఆపరేషన్ సమాధాన్,ఆపరేషన్ అనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవులనుండి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, అందులో బాగాంగానే ఆరు నెలల పసి గుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణుక మిడ్కో వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు,దళితులు,మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు.భూమి, భుక్తి, విముక్తి, ఆత్మగౌరవం కోసం జరిగిన ఇంద్రవెల్లి పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహిస్తుంది. ఈ సభకు వక్తలుగా వీక్షణం ఎడిటర్ ఎన్. వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, సి ఎల్ సి ,రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిపిఐ ఎంఎల్ఏ కూనంనేని సంబశివరావు, సిఎల్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్. నారాయణ రావు, సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర నాయకులుమాజీ యంఎల్ఏ గుమ్మడి నర్సయ్య, ఐఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కట్ల విశ్వనాథ్, సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి పాల్గొంటారని అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక, కర్షక, మహిళా, యువజన,విద్యార్థి నాయకులు పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు, కరీంనగర్ సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి,కొయ్యడ సృజన్ కుమార్,విరసం బాలసానిరాజన్న, సిఎల్ సి బొడ్డుపల్లి రవి,డిహెచ్ పిఎస్ తాళ్ళపల్లి లక్ష్మన్,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడి పల్లి రాజు,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుకసిరెడ్డి మణికంఠ రెడ్డి, ఐ ఎఫ్ టీ యుజిల్లా కార్యదర్శి జిందం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# గుండ్రప్ప శివాలయానికి నార వేప కర్ర ధ్వజస్తంభం దాత

## - అంకం విజయ్ బాబు మేఘన కుటుంబం

కొడిమ్యాల ఏప్రిల్ 11. తెలంగాణ పత్రిక. కొడిమ్యాల మండల కేంద్రంలోని పురాతనమైన గుండప్ప శివాలయం పునర్నిర్మాణ పనులలో భాగంగా నిర్మాణ కమిటీ సభ్యులు శివాలయానికి నార వేప కర్ర ద్వాజస్తంభం కావాలని విషయం ఇంకా విజయబాబుకు తెలుపగానే తక్షణమే స్పందించి ఆలయానికి దాత రూపంలో సహకరించిన అంకం విజయబాబు మేఘన. కుమారులు సాయి పవన్ సాయి శ్రేయాన్స్. విరాళంగా ధ్వజ స్థంభం కొరకు సుమారు 1,80,000 రూపాయల విలువగల నార వేప కర్ర ధ్వజస్తంభం కొరకై వారు దాతగా సహకరించి నారవేప చెట్టు కర్ర ధ్వజస్తంభం 35 ఫీట్లు ఏర్పాటు చేయడం కొరకు భూపాలపల్లి నుండి తీసుకురావడం జరిగింది.ఇట్టి ధ్వజస్తంభం బస్టాండ్ నుండి ఊరేగింపుగా శివుడి పాటలతో పాటలు పాడుతూ నినాదాలు చేస్తూ ఘనంగా తీసుకరావడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు హనుమాన్ దీక్ష స్వాములు ఇట్టి పవిత్ర కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ధ్వజ స్తంభం దాత అంకం



విజయబాబు మేఘన వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ గుండ్రప్ప శివాలయ దేవుడి శివయ్య అనుగ్రహం ఎల్లవేళలా ఎల్లప్పుడూ ఉండాలని వారిని దేవుడు చల్లగా చూడాలని ఇంకా ముందు వారు సహాయ సహకారాలు అందించాలని. వారికి గుండ్రప్ప శివాలయం నిర్మాణ కమిటీ సభ్యులు భక్తులు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# మహాత్మా జ్యోతిబా పూలె 199వ జయంతి



సారంగాపూర్ తెలంగాణ దినపత్రిక ఏప్రిల్11శ్రీ మహాత్మా జ్యోతిబా పూలె 199వ జయంతి సందర్భంగా సారంగపూర్ సెక్షన్ ఆఫీస్ కార్యాలయం నందు సిబ్బంది సమక్షంలో నివాళులు అర్పించిన సి. హెచ్ ప్రసాద్ ( జగిత్యాల సర్కిల్ సెక్రటరీ). సి. హెచ్ ప్రసాద్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే అని.. ఆయన ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు . మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఆధిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కే. చంద్రశేఖర్ గౌడ్ (జగిత్యాల డివిజన్ సెక్రటరీ), బి.రవి (ఎస్ ఎల్ ఐ), కె.గంగాధర్ (ఎల్.ఐ), ఏ.మధు (ఎల్.ఎం), కె.రవీందర్ (ఎల్.ఎం), ఇతర సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు...

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కోనాపూర్లో పోషణ పక్వాడా కార్యక్రమం



సారంగాపూర్ తెలంగాణ దినపత్రిక ఏప్రిల్11 ఈరోజు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగే పోషణ పక్వాడా కార్యక్రమం లో భాగంగా సారంగాపూర్ మండలం లోని కోనాపూర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా1000 రోజుల ప్రాముఖ్యతను గురించి మరియు గర్భిణీల పౌష్టికాహారము, చిరుధాన్యాలను ఉపయోగించి అనుబంధ ఆహార వంటకాలు చేయడం పట్ల అవగాహన కల్పించడం జరిగిందిమరియు ప్రసవానంతరము తల్లిపాలు వీలైనంత త్వరగా పట్టించడం పట్ల అవగాహన కల్పించడం జరిగింది, మరియు ఆరు నెలల పిల్లల వరకు కేవలం తల్లిపాలు 6 నిండిన పిల్లలకు అనుబంధ ఆహారం



ఇవ్వడం పట్లఅవగాహన కల్పించడం జరిగింది అదేవిధంగా పిల్లల పెరుగుదల పర్యవేక్షణ గురించి తల్లులకు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరిగింది అదేవిధంగా హ్యాండ్ వాష్ చేసే పద్ధతుల గురించి మరియు పరిశుభ్రమైన ఆహారము గురించి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్ సూపర్వైజర్ లత ఏఎన్ఎం అరుణ కుమారి ఆశా వర్కర్లు శ్యామల కవిత మరియు తల్లులు, పిల్లలు,అంగన్వాడీ టీచర్స్ అన్నపూర్ణ, రమణ, జ్యోతి, లక్ష్మి పాల్గొన్నారు.

# గుండు ఆంజనేయ స్వామి ని దర్శించుకున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి ఎప్రిల్ 11(తెలంగాణ పత్రిక)గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో శ్రీ గుండు ఆంజనేయ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు అందజేశారు అనంతరం భక్తుల సౌకర్యార్థం దేవాలయ ఆవరణలో సుమారు పది లక్షల వ్యయంతో నిర్మించనున్న షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, డైరెక్టర్లు అరవింద్ గౌడ్, హరి కిరణ్ ,రమేష్ రెడ్డి, మోహన్ రెడ్డి, మహేశ్,నాయకులు, హనుమాన్ దీక్షాపరులు, మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11 జగిత్యాల జిల్లా కథలా పూర్ మండల కలికోట, అంబారి పేట్, ఇప్ప పెల్లి, దుం పేట్, దూలూరు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన లిరాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి వారి వెంట కథలా పూర్ మండల మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య,కథలా పూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ పుంగ్ర నారాయణ రెడ్డి,మార్కెటి కమిటీ మాజీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్ రావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, మాజీ సర్పంచులు దారావత్ సరోజ సీతారాం,కొలి వసంత నరేందర్, గోపు శ్రీనివాస్, అంబటి లత పురుషోత్తం, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ. రఫీ,ఎంపీటీసీలు గంగం దేవేంద్ర గంగారెడ్డి,వేముల గంగరాజం,పాక్స్ వైస్ చైర్మన్ మిట్ట పెల్లి లక్ష్మి గంగారెడ్డి,పాక్స్ డైరెక్టర్ క్యాతం అనంత రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బొమ్మ రాజేశం,జెల్లా వేణు గోపాల్,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు,జగిత్యాల జిల్లా మాజీ రైతు సమితి సభ్యులు చీటి విద్య సాగర్ రావు,కరిపే సత్యం, వి డి సి సభ్యులు,పాక్స్ సీఈఓ ఉషాకోళ్ళ అరుణ్,సిబ్బంది నక్క రవి,చెన్నవేణి భాను చందర్,ఏలేటి సంజీవ్,రాగుట్ల విజయ్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీమంత్రి జీవన్ రెడ్డి



రాయికల్ ఏప్రిల్ 11(తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు కైరం పురుషోత్తం గౌడ్, పట్టణంలోని 10వ వార్డుకు చెందిన లింగంపల్లి మహేందర్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను,రామాజీపేట గ్రామంలోని రిట్రైర్డ్ పంచాయతీ కార్యదర్శి ఎనుగంటి రాములు తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు . మాజీ మంత్రి వెంట కాంగ్రెస్ నాయకులు గోపి రాజిరెడ్డి ,మాక్యల రమేష్ , గుగ్రం మహేంధర్ గౌడ్,బాబురాపు నర్సయ్య ,కొయ్యడి మహిపాల్ రెడ్డి,ఎద్దండి దివాకర్ రెడ్డి , తంగెళ్ళ రమేష్,మండ రమేష్,పొన్నం శ్రీకాంత్ గౌడ్,కైరం స్వామి గౌడ్ ,బత్తిని నాగరాజ్, రాజీవ్, రాంకీ, మోహన్ రెడ్డి, రాజు రావు,రవి, హరీష్ రావు, సుధీర్ రెడ్డి, లక్ష్మీ పతిరావు,తదితరులు ఉన్నారు

## అవినీతికి వ్యతిరేకంగా పని చేయవలసిన అధికారులే అక్రమంగా అవినీతికి పాల్పడుతున్నారు




గంగాధర మండల కేంద్రంలో ని తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారు.కొన్ని రోజుల క్రితం నిరుద్యోగ యువత కోసం అమలులో కి వచ్చిన రాజీవ్ యువవికసం దరఖాస్తులకు కులా మరియు ఆదాయ సర్టిఫికెట్ అవసరంగా మారింది.దీనితో ప్రతి ఒక్కరు కులా ఆదాయ సర్టిఫికెట్ కోసం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చెసుకుంటున్నారు.ప్రజలకు సహాయంగా పని చేయవలసిన అధికారులు మాత్రం కులం సర్టిఫికెట్ కి 500 మరియు ఆదాయ సరిఫికెట్ కి 500 చొప్పున ప్రజాల వద్ద అన్యాయంగా వసూళ్లకు పాల్పడుతున్నరు.పెరోవిలకు పనులు ఒక్కటి రెండు రోజుల్లో అవ్వడం సామాన్యుల పని మాత్రం నెల రోజులు అయిన కాకాపోవడం.ఈ అన్యాయం ఏంది అని ప్రజలు ప్రశ్నింస్తే సైట్ వాస్తలేదు అంటు దాబాయిస్తున్నారు.రాజీవ్ యువవికసం దరఖాస్తు గడువు దగ్గర్లో ఉండడం వల్ల ఎం చేయాలో తెలియక మండల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఇలాంటి అవినీతి అధికారుల పట్ల ఉన్నత అధికారులు మరియు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అనుకుంటూ ఎం చేయలేక వెనుదిరిగి ఇంటి ప్రయాణం పడుతున్న మండల ప్రజలు....

## రామాజిపేట్ లో బీజేపీ ఆధ్వర్యంలో "గావ్ చలో బస్తీ చలో" కార్యక్రమం...





రాయికల్ ఏప్రిల్ 11(తెలంగాణ ప్రతిక): రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి స్థానిక నాయకులు కార్యకర్తలు కలిసి రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు గ్రామంలోని పార్టీ జెండా ఆవిష్కరించి , సీనియర్ ఎమర్జెన్సీ టైం మరియు కర సేవా నాయకులను సన్మానించి .గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు.అనంతరం గ్రామంలోని స్థానిక నాయకులతో కలిసి రచ్చబండ కార్యక్రమం నిర్వహించి గ్రామంలో పలు సమస్యల గురించి తెలుసుకొని గ్రామ ప్రజలతో చర్చించి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు.గ్రామంలో స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మంచినీటి సరస్సు వద్ద స్వచ్ఛత అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, మండల ప్రధాన కార్యదర్శి తీపి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ముత్యంరెడ్డి, ఉపాధ్యక్షులు కోల శంకర్, సాయి రాజు, బోయిని నరేందర్, వట్టిమల శీను, బంటి, కంటే భూమేష్, ఎనుగంటి నాగరాజు, ఇద్దం గంగారెడ్డి, ఆర్మూరు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11:స్వర్గీయ మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్, పిసిసి కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్ ఇతర ముఖ్య నేతలు హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నగర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలోని శాతవాహన యూనివర్సిటీ వద్ద గల పూలే విగ్రహానికి మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ , నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం , కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఇతర ముఖ్య నేతలు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..అణగారిన వర్గాల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం పోరాడి, వారి జీవితాల్లో వెలుగు నింపిన మహాత్మా జ్యోతి భాపూలే ఆలోచనలతో ఈ భారత దేశం నిర్మించబడింది.భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ సైతం మహాత్మ జ్యోతిబాపూలే నా గురువు అని, వారే నాకు ఆదర్శం అని పేర్కొన్నారు అంటే పూలే ఘన చరిత్ర ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చు అక్షరాస్యత మహిళలు అణిచివేతకు గురవుతున్న కాలంలో రాత్రి బడులు స్థాపించి మహిళా పాఠశాలలు నెలకొల్పి విద్యా ప్రధానం చేసి మహాత్మునిగా కీర్తించబడినారు, వారి ఆశయాల సాధన కోసం వారు కన్న కలల సామ్రాజ్యాన్ని స్థాపించడం కోసం దేశంలోని ప్రతి పౌరుడు కృషి చేయాలని కోరుతున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి తాజ్, బానోతు శ్రవణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, గడ్డం విలాస్ రెడ్డి, చర్ల పద్మ, మల్లికార్జున రాజేందర్, మల్యాల సుజిత్ కుమార్, మల్లేశం, మునిగంటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



కరీంనగర్ ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక) :సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా కుల సంఘాల ఐక్యవేదిక ఆద్వర్యంలో కరీంనగర్ లో స్థానిక తెలంగాణ చౌక్ వద్ద వారి చిత్ర పాఠానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారిని స్మరించుకోవాడం జరిగింది. ఈ సందర్భంగా బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడటానికి పునాది వేశడాని బహుజనులకు విద్య మరియు సమానత్వం కోసం అదేవిధంగా మహిళల హక్కుల కోసం వారికి అన్నిరకాల ప్రోత్సహించడానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహెూన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిబా పూలే అని అన్నారు. మహాత్మ తన జీవితంలో ఎప్పుడూ నిమ్న కులాల ప్రజల కోసం తనే స్వయంగా విద్యాలయాలను ప్రారంభించాడు తన భార్య సావిత్రిబాయి ఫూలేతో కలిసి పూణేలో భారతదేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించాడు.సామాజిక సంస్కరణ అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన మరియు సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడానికి అవిశ్రాంతంగా పనిచేశాడు సమానత్వాన్ని పెంపొందించడానికి అట్టడుగు వర్గాలకు అధికారం ఇవ్వడానికి అతను సత్యశోధక్ సమాజ్ ని అనే సంస్థను స్థాపించాడు. మహాత్మా జ్యోతిబా పూలే జీవితాంతం చేసిన ఆయన జన్మదినోత్సవాన్ని జరుపు కుంటున్నప్పుడు, ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఉజ్వలమైన సమగ్రమైన భవిష్యత్తు కోసం కృషి చేయడం ద్వారా మహాత్మా జ్యోతిబా పూలే వారసత్వాన్ని కొనసాగిద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల నాయకులు మేకల చంద్రశేఖర్ యాదవ్, వారల శ్రీనివాస్, కలర్ సత్తన్న, కొడూరి పర్శరం గౌడ్, కర్రె పావని, శ్రీలత, జక్కం సంపత్, కల్వ మల్లేష్ యాదవ్, తూల భాస్కర్ రావు సర్వేశం, కర్రె శ్రీనివాస్, పొన్నం అనీల్ గౌడ్ శ్రీనివాస్, జయంత్ తదితరులు పాల్గొన్నారు

## బంగినపల్లి మామిడి జగిత్యాల లాంగ్ బీరా విత్తనాలకు భౌగోళిక గుర్తింపుకై ప్రయత్నించాలి





కొడిమ్యాల ఏప్రిల్ 11 తెలంగాణ పత్రిక.ఇటీవల వరంగల్ చపాట మిర్చికి భౌగోళిక గుర్తింపు లభించడం ఆనందదాయకం .ఈ విధంగానే కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అందులో ముఖ్యంగా జగిత్యాల జిల్లా మామిడి రైతులు పండించే బంగినపల్లి మామిడి రకానికి మరియు జగిత్యాల లాంగ్ (అతి పొడవాటి జగిత్యాల బీర) విత్తనాలకు భౌగోళిక గుర్తింపు రావడానికి రాష్ట్ర వ్యవసాయ ఉద్యాన మార్కెటింగ్ శాఖామాత్యులు మరియు శ్రీ కొండా లక్ష్మణ్ బాబూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం (ములుగు) వైస్ ఛాన్సర్ దండ రాజారెడ్డి ఇందుకు సంబంధించిన వివరాలను భౌగోళిక గుర్తింపుకై ఆర్జీ పెట్టుకొని విషయాలను సేకరించి పంపించాలి.దీనితో మన బంగినపల్లి మామిడి కి మరియు జగిత్యాల లాంగ్ బీర విత్తనాలకు భౌగోళిక గుర్తింపు లభించి ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ డిమాండ్ ఏర్పడి ఈ పంటలు పండించే మన రైతులకు ఆర్థికంగా లాభం చేకూరుతుందని మాజీ వ్యవసాయ విశ్వవిద్యాలయ సలహా సభ్యులు వెలుముల రామిరెడ్డి,రాష్ట్ర వ్యవసాయ ఉద్యాన శాఖ మాత్యులు మరియు శ్రీ కొండా లక్ష్మణ్ బాబూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ కి లేఖల ద్వారా తెలియజేయడం జరిగింది. దీని ప్రతులు రాష్ట్ర రైతు కమిషన్, ముఖ్యులు శ్రీ కోదండ రెడ్డికి మామిడి పరిశోధన స్థానం అధిపతి (సంగారెడ్డి ) మరియు జగిత్యాల జిల్లా ఉద్యాన అధికారులకు తగు చర్య నిమిత్తమై పంపించబడినది.

## అంబలి వితరణ కేంద్రం ప్రారంభం..





కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11: కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు తణుకు సాయి ఆధ్వర్యంలో కమాన్ కూడలి వద్ద "అంబలి వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి అంబలి కేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు నగునూరి రాజేందర్ జిల్లా అధ్యక్షులు కన్నా కృష్ణ , 48వ డివిజన్ కార్పొరేటర్ దుర్శెట్టి అనూప్ కుమార్ లు హాజరై అంబలి వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ యువజన సంఘం అధ్యక్షులు తనకు సాయి కృష్ణ మాట్లాడుతూ వేసవికాలం ముగిసే వరకు సుమారు ప్రతిరోజు 500 మందికి ఉదయం 9:00 గంటల నుంచి అంబలి వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎండ తాకిడి వల్ల తలెత్తే సమస్యలో కొంతమేర ఉపశమనం కలిగేలా , ఆరోగ్య రీత్యా అంబలి వల్ల చాలా ఉపయోగాలు ఉన్నందున ఈ వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి పట్టణ మహిళా సంఘం రావికండి భాగ్యలక్ష్మి ,జిల్లా అధ్యక్షురాలు చకిలం స్వప్న ,యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సాయి కృష్ణ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కన్న సాయి, కోశాధికారి సూరజ్ అదనపు ప్రధాన కార్యదర్శి గంప వెంకటేష్, ఉపాధ్యక్షులు ఆకాష్ ,రాహుల్, రాజేష్, కార్యదర్శి సాయి కృష్ణ ,ప్రమోద్ ,యశ్వంత్, సాయి యువజన సంఘం సభ్యులు ,ఆర్యవైశ్య పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి సేవా స్వాముల వద్దకు వెళ్లి స్వాములను అభినందించారు

సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) ఏప్రిల్11 సారంగాపూర్ మండల కేంద్రంలో ఆంజనేయ దీక్షలో ఉన్న స్వాములు కొండగట్టు అంజన్న స్వామి దేవాలయానికి పాదయాత్రగా వెళ్తున్న ఆంజనేయ దీక్షలో ఉన్న స్వాములకు భక్తులకు మజ్జిగ మరియు పండ్లు ఇస్తుండడం గమనించిన మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి స్వాముల వద్దకు వెళ్లి స్వాములను అభినందించారు.స్వాములకు అందజేస్తున్న మజ్జిగ మరియు పండ్ల ఖర్చులకు తన వంతు విరాళం అందజేశారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండ్ర రాంచంద్ర రెడ్డి ,లక్ష్మారెడ్డి , సత్యం రెడ్డి, గుడిశెట్టి రాజన్న, అసాది రాజన్న, కోటి, మహేష్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు అసాది హరీష్, యువజన నాయకులు శేఖర్, కొక్కు ఉపేందర్, వెంకటేష్, వివిధ హెూదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు...

## బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా వివిధ వార్డులలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాలు





వేములవాడ, ఏప్రిల్,11, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా వివిధ వార్డులలో గావు చలో బస్తీ చలో కార్యక్రమాలలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పలు వార్డులలో పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాలలో పాల్గొని పార్టీ ఆవిర్భావ నుండి ఇప్పటివరకు పార్టీ ఆవిర్భవించిన నుండి కేవలం నాలుగేళ్లలో జాతీయ పార్టీగా అవతరించిన పరిస్థితులను గుర్తు చేస్తూ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న నిధులను వివరిస్తూ కార్యక్రమాలను నిర్వర్తించడం జరిగింది. ఈ సందర్భంగా ఈరోజు 5 వ 6వ వార్డు 7వ వార్డు 8 వ వార్డు 18 వ వార్డు 13వ వార్డు 28వ వార్డు 20వ వార్డు లలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమాలలో మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# మైనర్లకు వాహనాలు ఇస్తే ఇక జైలుకే...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-11 నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్, ఆదేశాల ప్రకారము ట్రాఫిక్ పోలీస్ వారు ఎన్ఫోర్స్మెంట్ డ్యూటీ చేసే సమయంలో (08) ఎనిమిది మంది మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టు పడగా వారి యొక్క వాహనాలు అదుపులో తీసుకొని, ఈరోజు వారి యొక్క కుటుంబ సభ్యులను పిలిచి, డి టి ఓ జె ఉమామహేశ్వర రావు, ఏ.సి.పి ట్రాఫిక్ నిజామాబాద్ టీ. నారాయణ ఆధ్వర్యంలో మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిజామాబాద్ ఎస్ హెచ్ ఓ పి. ప్రసాద్ సమక్షంలో మైనర్లు మరియు వారి యొక్క తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి సదరు ఎనిమిది మంది వాహన యజమానులకు జరిమానాలు విధించినైనది.ఇకముందు నుండి ఎవరైనా మైనర్లు వాహనము నడిపితే వాహన యజమానులపై కేసు నమోదు చేసి సంబంధిత న్యాయస్థానంలో హాజరు పరిచి చట్టపరమైన చర్యలు తీసుకొనబడును, మరియు రూ.25 వేల వరకు జరిమానా కూడా విధించబడును, న్యాయస్థానాలు వాహన యజమానిపై 3 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 12 నెలల పాటు అట్టి వాహనం యొక్క రిజిస్ట్రేషన్ రద్దు చేసే అవకాశం కలదు అంతేకాక మైనర్ కి 25 సంవత్సరాలు వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి వీలులేదు.

# గులాబీ జెండా ఎగరవేసి దండిగా తరలి రావాలి



## - మాజీ ఎమ్మెల్యే సురేందర్

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక):బీఆర్ఎస్ రజతోత్సవంలో భాగంగా ఈనెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహించనున్న బహిరంగ సభకు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు.శుక్రవారం సదాశివనగర్ మండలం పద్మాజీవాడి ఎక్స్ రోడ్డులోని ఓ హోటల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ భారీ బహిరంగ సభకు ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని ప్రతి బస్తీ,ప్రతి గల్లీ,ప్రతి గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు,కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు.పార్టీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో పార్టీ జెండాలను ఎగురవేయాలన్నారు.జెండా ఎగరవేసి దండీగా సభకు కదలి రావాలని పిలుపునిచ్చారు.నియోజకవర్గ మొత్తం పండగ వాతావరణం కనిపించాలని పేర్కొన్నారు.సభకు వచ్చే వాళ్ళ అందరికీ భోజనాల వసతి కూడా ఏర్పాటు చేశామని వివరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# "అణగారిన వరాలకు ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే...




ఎల్లారెడ్డి, ఏప్రిల్11(తెలంగాణ పత్రిక):సామాజిక రుగ్మతలు,దురాచారాలను పారదోలేందుకు అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే సదాశివనగర్ మండలం మర్కల్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి అన్నారు.మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా కళాశాల ఆవరణలో జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులతో కలిసి కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలో అణగారిన వర్గాలకు తగిన గౌరవం దక్కాలంటే విద్యతోనే సాధ్యం అని గుర్తించిన పూలే,విద్యను నేర్చుకోవాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారన్నారు.ప్రత్యేకించి బాలికల విద్య కోసం పాఠశాలలు నెలకొల్పి ప్రత్యేక కృషి కొనసాగించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు







## - సాంఘిక బహిష్కరణలు విధించే వీడీసీలపై కఠిన చర్యలు: కలెక్టర్ స్పష్టీకరణ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-11మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో న్యూ అంబేడ్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన ఉత్సవాలకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేయగా, రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, సామాజిక రుగ్మతలను, దురాచారాలను పారద్రోలేందుకు అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని కొనియాడారు. అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలో అణగారిన వర్గాలకు తగిన గౌరవం దక్కాలంటే విద్యతోనే సాధ్యం అని గుర్తించిన పూలే, విద్యను నేర్చుకోవాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారన్నారు. ప్రత్యేకించి బాలికల విద్య కోసం పాఠశాలలు నెలకొల్పి ప్రత్యేక కృషి కొనసాగించారని గుర్తు చేశారు. అన్ని వర్గాలకు సమానత్వం ఉండాలన్నదే పూలే అభిమతం అని, ఆ దిశగా తుది వరకు తన కృషిని కొనసాగించారని కొనియాడారు. ఆయన చూపిన బాటలో పయనిస్తూ, పూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్ర గురించి, వారు సమాజ అసమానతలకు వ్యతిరేకంగా జరిపిన పోరాటాల గురించి తెలుసుకోవాలని సూచించారు. మహనీయులను స్మరించుకుంటూ వారి ద్వారా ప్రజలు స్ఫూర్తి పొందాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం అధికారకంగా జయంతి ఉత్సవాలు నిర్వహిస్తోందని అన్నారు. పరస్పర సమన్వయంతో మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటూ జిల్లాను ఆదర్శంగా నిలుపుదామని ఆయా సంఘాల ప్రతినిధులకు సూచించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయా వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం తరపున ఎల్లవేళలా చొరవ చూపుతామని, ఎలాంటి సమస్య ఉన్న తనను సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు. సాంఘిక బహిష్కరణలు విధిస్తే కఠిన చర్యలుకాగా, జిల్లాలోని పలు ప్రాంతాల్లో గ్రామాభివృద్ధి కమిటీల పేరిట సాంఘిక బహిష్కరణలు విధిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, అలాంటి వీ.డీ.సీలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పూలే జయంతి వేదిక ద్వారా స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధికి వీ.డీ.సీలు కృషి కొనసాగిస్తే ఎవరికీ ఎలాంటి అభ్యంతరం ఉండదని, అందుకు భిన్నంగా వీడీసీ ముసుగులో చట్టాన్ని ఉల్లంఘించే చర్యలకు పూనుకుంటే ఎంతమాత్రం ఉపేక్షించబోమని తేల్చి చెప్పారు. సాంఘిక బహిష్కరణ ఫిర్యాదులపై పోలీస్ కమిషనర్ తో ఒకటి రెండు రోజుల్లోనే చర్చించి చట్ట ప్రకారం చర్యలు చేపట్టేలా చూస్తామని అన్నారు. సాంఘిక బహిష్కరణలు వంటి రుగ్మతలకు వ్యతిరేకంగా వివిధ సంఘాలు కూడా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సమాజంలో ఇంకనూ అక్కడక్కడ నెలకొని ఉన్న వివక్షతను రూపుమాపేందుకు పూలే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఇదిలాఉండగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారికి అందించే ఈ.డబ్ల్యూ.సీ పత్రాలను సమగ్ర విచారణ జరిపి అర్హత కలిగిన వారికి మాత్రమే మంజూరు చేసేలా ఆర్డీఓలు, తహసీల్దార్ లకు ఆదేశాలు జారీ చేస్తామని అన్నారు. బీ.సీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణం విషయంలో నెలకొని ఉన్న న్యాయపరమైన అడ్డంకులు తొలిగేలా ప్రత్యేక చొరవ చూపుతామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ లు మాట్లాడుతూ, పూలే కృషిని కొనియాడారు. దాదాపు 200 సంవత్సరాల క్రితం అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలో నెలకొని ఉన్న రుగ్మతలను పారద్రోలేందుకు జ్యోతిబాపూలే చేసిన కృషి అనన్య సామాన్యమైనదని అన్నారు. అనేక అవరోధాలు, అవమానాలు ఎదురైనప్పటికీ ఏమాత్రం వెరువకుండా పూలే నాటి సాంఘిక దురాచారాలను తుదముట్టించేందుకు ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. ముఖ్యంగా అణగారిన వర్గాలు, శూద్రులు సమానత్వం సాధించాలంటే విద్య ఎంతో అవసరమని గుర్తించి వారికి విద్య అందేలా తీవ్రంగా కృషి చేశారని, మహిళల విద్య కోసం ప్రత్యేకంగా మొట్టమొదటి పాఠశాలను స్థాపింపజేశారని అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆలోచనలకు ప్రభావితమైన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలేను తన గురువుగా ప్రకటించారని తెలిపారు. పూలే ఆశయాలు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం పాటుపడుతోందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, 57 వేల ఉద్యోగ నియామకాలు జరిపిందని, హాస్టల్ విద్యార్థులకు గణనీయంగా డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచిందని, యువత స్వయం ఉపాధి కోసం పెద్ద ఎత్తున రాయితీతో కూడిన రుణాలు అందించి వారు ఎంపిక చేసుకునే యూనిట్లను స్థాపించేందుకు ఆర్థిక సహాయం అందించేలా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని వివరించారు. పూలే వంటి మహనీయులు చూపిన బాటలో పయనిస్తూ వారి ఆశయాల సాధన కోసం కృషి చేసినప్పుడే మన జీవితానికి కూడా సార్థకత చేకూరుతుందన్నారు. కాగా, ఈ కార్యక్రమానికి ముందు వినాయక్ నగర్ హనుమాన్ జంక్షన్ వద్ద గల మహాత్మా పూలే విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బీసీ సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారిణి స్రవంతి, సహాయ అధికారి నర్సయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు గైని గంగారాం, బుస్స ఆంజనేయులు, నరాల సుధాకర్, మాడవేడి వినోద్ కుమార్,రవీందర్, బంగారు సాయిలు, రాజేశ్వర్, బుస్సాపూర్ శంకర్, పెద్ది రాములు, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# అంటరానితనానికి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే...

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 11:ఈ రోజు సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా మరియు నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హంధాన్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో అంటరానితనానికి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి అని, కుల వ్యవస్థను నిర్మూలించి అందరికీ సమాన హక్కులు కల్పించే విధంగా ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లారని, అదేవిధంగా మహిళలకు విద్యలో ప్రాధాన్యం కల్పించి సమాజంలో మహిళలకు హక్కులు కల్పించే విధంగా జ్యోతిరావు పూలే ఆయన భార్య సావిత్రిబాయి పూలే కృషి చేయడం జరిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడుతూనే ఉంటుందని ,రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి అందులో భాగంగా బీసీ కులగణన చేసి అన్ని



వర్గాలకు జనాభాను తగ్గట్టు రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచడం జరిగింది అని ఆయన అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ అణగారిన వర్గాలను ఏకం చేస్తూ వారికి హక్కులను కల్పిస్తూ వారి పక్షాన నిలుస్తూ ముందుకు వెళుతున్నారని ఆయన అన్నారు.ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సామాజిక సంస్కర్తగా సమాజంలో అంటరానితనాన్ని కుల వ్యవస్థను నిర్మూలించే విధంగా కృషి చేశారని, అందరికీ సమాన హక్కులు కల్పించే విధంగా పోరాడిన వ్యక్తి అని ఆయన అన్నారు. అదేవిధంగా మహిళలకు విద్యను కల్పించి సమాజంలో కుటుంబంలో వారి ప్రాధాన్యతని పెంచిన గొప్ప వ్యక్తి అని మరొకసారి జ్యోతిరావు పూలే కి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హమ్దాన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నుడా చైర్మన్ కేశ వేణు , పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి ,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, పోల ఉష ,ఎస్సీ సెల్ వినయ్ లవంగ ప్రమోద్, మహేందర్, శోభన్ ,ఆడె ప్రవీణ్, నరేందర్ సింగ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సాధిద్దాం పూలె ఆశయాలను సాధిద్దాం...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-11 నిజామాబాద్ మహాత్మా జ్యోతి రావ్ పూలె 199వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో వినాయక నగర్ విగ్రహాల పార్క్ వద్ద నిర్వహించిన జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా మహాత్మా పూలె విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు మహాత్మా జ్యోతి రావ్ పూలె సామజిక తత్త్వవేతగా బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయులని కొనియాడారు.మన దేశ ప్రగతి యాత్రలో వెనుకబడటానికి, వందల సంవత్సరాలు విదేశీయుల పాలనలో మ్రగ్గడానికి,మూఢచారాలు ప్రబలడానికి కారణం ప్రజల్లో జ్ఞానం లేకపోవడమే అని గుర్తించి సమాజంలో అందరిని విద్యావంతులను చేయాలనేవిషయంలో శ్రద్ధ వహించకపోవడమేనన్న విషయాన్నీ గ్రహించి జ్యోతిరావు పులే తన జీవితం అంత బడుగు బలహీన వర్గాల ప్రజలకు, స్త్రీలకు విద్య నేర్పించడానికి జీవితాన్ని అంకితం చేసారన్నారు.సత్యశోదక్ సమాజ్ ద్వారా సమాజంలో అసమానతలను, మూఢ నమ్మకాలను రూపుమాపడానికి పోరాటం చేసారన్నారు.జ్ఞానం లేకుంటే గౌరవం లభించదని, శిక్షణ లేకుంటే సమాజంలో సంస్కరణ సాధ్యం కాదని, స్త్రీలను విద్య అందించాలన్న సంకల్పంతో మొదట తన భార్య సావిత్రిభాయ్ విద్య నేర్పిచి పూణే నగరంలో మొదటిసారిగా బాలికల కోసం ఒక ఎ ా ం ్ శ ా ల న ు ప్రారంభించారనితెలియజేసారు.ఆంగ్లప్రభుత్వం పేదప్రజల కొరకు ఉచితంగా చదువు చెప్పించే ఏర్పాటు చేసి, వారి అజ్ఞానాన్ని, పేదరికాన్ని తొలగించి, ప్రజలను సుఖంగా, సంతృప్తిగా జీవించేటట్లు చూసుకోవడం ప్రభుత్వం యొక్క బాధ్యత అని, బ్రిటిష్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపిన మహనీయులు పులే అని అన్నారుపులే దంపతులు ఇరువురు సమాజంలో అసమానతలు, కుల వ్యవస్థ నిర్మూలనకు పోరాటం చేస్తూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా, వితంతు గర్భిణీలకు అండగా, అనాధ పిల్లలను అక్కున చేర్చుకున్న మహనీయులు పులే దంపతులు అన్నారు.సమాజం ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న, సంఘ బహిష్కరణలు చేసిన చివరికి తండ్రి కూడా ఇంటినుండి వెళ్లగొట్టిన వనవాసనికి రాముని వెంట సీతలా పులే వెంట సావిత్రి భాయ్ భర్త



లక్షసాధనలో తోడుండి ఈ దేశానికి మొదటి పంతులమ్మ అయ్యి వారి జీవితాన్ని పూర్తిగా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి,సమానత్వం కోసం పాటుపడటం జరిగిందన్నారు.నేటి సమాజం,యువత వారి ఆశయ సాధనలో నడవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో పిల్లలపట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11 దండేపల్లి దండేపల్లి మండల గోదావరి పరిసర ప్రాంతాల లో వేసవికాలం కావడంతో తమ పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని లక్షెట్టిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లం నరేందర్ మరియు దండేపల్లి ఎస్ఐ తహసోద్దీన్ వారు మాట్లాడుతూ వేసవికాలం కావడంతో ప్రస్తుతం పాఠశాలకు సెలవులు సమిపిస్తుండడం తో మన గోదావరి పరివాహక ప్రాంతం కావున పిల్లలు సమీపంలోని గోదావరిలో, వ్యవసాయ బావుల్లో స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి అవంచనియా సంఘటనలు జరగకుండా తల్లిదండ్రులు చూసుకోవాలన్నారు. అలాగే ఎండలో తిరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నీడ పట్టణం ఉండే ఆటలు ఆడుకునే విధంగా చూసుకోవాలన్నారు. వేసవి కాలంలో తమ పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని



లక్సెట్టిపేట్, దండేపల్లి, జన్నారం మండల ప్రజలను జాగ్రత్తగా ఉండాలని తెలిపారు,

## మహాత్మ జ్యోతిబాఫూలే జయంతి వేడుకలు

తెలంగాణ పత్రిక రెబ్బెన మార్చ్ 11: మండలంలోని కొండపల్లి గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బహుజనుల అభ్యున్నతి కోసం మరియు స్త్రీ విద్య కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు మహత్మ జ్యోతిబాఫూలే గారి 198వ జయంతిని మాలి సంఘం అధ్వర్యంలో శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఫూలే సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మోర్లే తిరుపతి మాట్లాడుతూ భారత దేశంలోనే మొట్టమొదట "మహాత్మ" అనే బిరుదును పొందిన మహానీయుడు ఫూలేఅలాగే భారతదేశ మొట్టమొదట మహిళ ఉపాధ్యాయిని సావిత్రి బాయి ఫూలే భారతదేశంలోనే స్త్రీల అభ్యున్నతి కోసం, విద్యకోసం మొట్టమొదటి సారిగా పాఠశాలను స్థాపించిన ఆదర్శ దంపతులు అయిన శ్రీ మహాత్మ జ్యోతిబాఫూలే సావిత్రిబాయిఫూలే దంపతులకు భారత ప్రభుత్వం "భారతరత్న"



బిరుదును ఇచ్చి గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలి సంఘ జిల్లా నాయకులు గుర్నులే సత్తయ్య , మాజీ ఎంపిటిసి మోర్లే రఘుపతి , మాజీ సర్పంచ్ వడై శాంత-పోశం,గ్రామ పటేలు మరియు యువకులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాలలో ప్రధానమంత్రి ఫోటో ఏర్పాటు చేయాలని వినతి

తెలంగాణ పత్రిక రెబ్బెన మార్చి11: భారతీయ జనతా పార్టీ రెబ్బెన మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ( రేషన్ షాపుల )చౌక ధరల దుకాణాల వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ఉండేటట్లు చూడాలని రెబ్బెన మండల తాసిల్దార్ రామ్మోహన్ రావుకి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని రెబ్బెన మండల బిజెపి అధ్యక్షులు మల్రాజు రాంబాబు తెలిపారు. ఈ వినతికి తహసిల్దార్ సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా ఫొటో ఉండేటట్లు చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పసుపులేటి మల్లేష్, కో కన్వీనర్, రామగిరి సతీష్,ముంజల వెంకన్న, రాజేష్, శంకర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## వెడ్మ బొజ్జు పటేల్ తనవంతుగా 10 వేల రూపాయలు ఆర్థిక చేయూత

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 11 :ఇచ్చోడ,ఉట్నూర్ మండలంలోని నర్సాపూర్ (బి)గ్రామ పంచాయతీ పరిధిలోని గోటి గ్రామానికి చెందిన సిద్ధార్థ వివాహం శుక్రవారం రోజు పూజా తో నిశ్చయించారు.దీంతో వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు - ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తనవంతుగా పెండ్లికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో వెడ్మ ఫౌండేషన్ సభ్యులు అక్షయ్,మెస్రం నగేష్, కనక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల ప్రవేశ పరీక్షలలో కిన్నెరపల్లె విద్యార్థుల హవా

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 11 :-బోథ్,ఇచ్చోడ ,బజారుహత్నూర్ మండలంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల కిన్నెరపల్లె విద్యార్థులు ఇటీవల ప్రకటించిన గురుకుల ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష లలో ఉన్నత ప్రతిభ కనబర్చి సీట్లు సంపాదించుకున్నారు. ఈ సందర్భంగా సీట్లు పొందిన విద్యార్థులు హరిగిలే గంగోత్రి, సాగురే రాజశ్రీ, సూర్యావంశీ ఆయుష్, మోరే అనురూప్, మోరే నీతేష్ మరియు దాసరే శ్రీనివాస్ లను పాఠశాల ఉపాధ్యాయులు గంద్రత్ శ్రీనివాస్, కాంబ్లే విజయ్ కుమార్ తోటి విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు.



## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

బోథ్, ఏప్రిల్ 11,తెలంగాణ పత్రికబోథ్ నియోజకవర్గ మండల కేంద్రంలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని స్థానిక పోలీసులు పట్టుకున్నారు. ఎస్.ఐప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని డేరా గ్రామానికి చెందిన వ్యక్తి గురువారం రోజున విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీ చేయగా 125 గ్రాముల గంజాయి 3000 వేల నగదు లభించించాయి. దీంతో ఆ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు.



## శిథిలావస్థలో నక్కల వడ వంతెన...

బోథ్, ఏప్రిల్ 11,తెలంగాణ పత్రికనక్కల వాడ వద్ద నూతన బ్రిడ్జి నిర్మాణం, రేషన్ షాపు ఏర్పాటు చేయాలని తాసిల్దార్ కు టిఆర్ఎస్ పార్టీ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నక్కల వాడ గ్రామపంచాయతీ పరిధిలోని నాలుగు గ్రామాలైన లక్ష్మీపూర్ రేండ్లపల్లి కొత్తపల్లి నక్కలవాడ గిరిజన గ్రామాల ప్రజలు రేషన్ దుకాణం లేక బోత్ మర్లపల్లి గ్రామాలకు వెళ్లి రేషన్ సరుకులు తీసుకువస్తున్నారు దీంతో వారిపై రవాణా చార్జీల భారం పడుతున్నదని,ఒకరోజు సమయం వృధా అవుతున్నదని .నక్కలవాడ వద్దగల పెద్దవాగు పై ఉన్న వంతెన కూలిపోయే స్థితిలో ఉన్నందున నూతన వంతెన నిర్మించాలని రవాణా సౌకర్యము వర్షాకాలంలో కూడా నిరాటంకంగా కొనసాగేలా చూడాలని కోరడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ఉన్నతాధికారులకు సమగ్ర నివేదిక అందిస్తామని తెలపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ చైర్మన్ మల్లెపూల సుభాష్. మాజీ గ్రంథాలయ డైరెక్టర్ కుంట వెంకటరమణ గౌడ్. బీసీ సెల్ మండల అధ్యక్షులు భీమ బుచ్చన్న మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మడావి భీమ్రావు యూత్ అధ్యక్షులు మేడిచర్ల ప్రవీణ్ నాయకులు చిలుకూరు వెంకటరమణ పాల్గొన్నారు.

## భారతీయ సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే

మందమర్రి టౌన్ ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక ) మందమర్రి జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలుమంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణం జాతీయ సంక్షేమ బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకల సందర్భంగా బీసీ సంఘం నాయకులు కలిసి సింగరేణి మనోవికాస్ పాఠశాలలో మరియు మార్కెట్లో ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి డా. నీలకంఠేశ్వరరావు, అలాగే మందమర్రి సెకండ్ ఎస్ ఐ నూనె శ్రీనివాస్ కలిసి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఆయన పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్ల పంపిణీ. దాదాపు 200 మందికి మజ్జిగ కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మందమర్రి జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు సకినాల శంకర్ మాట్లాడుతూ. జ్యోతిరావు పూలే జన్మదిన కార్యక్రమానికి పురస్కరించుకొని బీసీ సంఘం నాయకులు కు బీసీ సంఘం కార్యకర్తలు కు ప్రతి కుల సంఘ నాయకులకు పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేస్తూ. అతను అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు. లాగ్రేంజ్లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. అతను, అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ



బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే. జ్యోతిరావు పూలే కు బిసి సంఘం తరపున ప్రభుత్వం ఆయనకు భారతరత్న బిరుదు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ మందమర్రి జాతీయ బీసీ సంఘంతరుపు నుండి ప్రభుత్వానికి విన్నపించుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నేరేళ్ల వెంకటేష్, ఉప అధ్యక్షులు పోల్ శ్రీనివాస్, బొలిశెట్టి రాజయ్య ,వర్కింగ్ ప్రెసిడెంట్ బీర వేణుగోపాలరావు, ముఖ్య సలహాదారుడు రామస్వామి, శేఖర్, ఎగ్జిక్యూటివ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్ల సారంగపాణి ,ఆర్గనైజింగ్ సెక్రటరీ గాండ్ల సంజీవ్, సతీష్ బాబు, పెంద్యాల గౌతం చారి, భోజన పెల్లి రవీందర్ ,పోల్ సంపత్, పవన్ కుమార్ ,మునిశెట్టి సత్యనారాయణ, మాడ గోని శంకర్, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం మందమర్రి మార్కెట్

మందమర్రి టౌన్ ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక ) యందు తేది 12-04-2025 శనివారం రోజున మధ్యహం 01 బీగంటలకు హనుమాన్ జయంతి సందర్భంగా అన్న ప్రసాదం కార్యక్రమము మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బండారు సూరిబాబు-జయరాణి దంపతులచే అన్నప్రసాద వితరణ చేస్తున్నారు ఈ కార్యక్రమానికి మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, హనుమాన్ దీక్ష స్వాములు భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని మనవిబండారు సూరిబాబు మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు



## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ ఘనంగా జయంతి వేడుకలు...

మందమర్రి టౌన్ ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక)మందమర్రి పట్టణం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని మందమర్రి పాత బస్టాండ్ ప్రాంతంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. యూత్ కాంగ్రెస్ నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించి కేక్ కట్చేయడం జరిగింది.యూత్ కాంగ్రెస్ నాయకుడు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ అంటరానితనం,కుల వ్యవస్థ నిర్మూలన,అణగారిన కుల లకు విద్యను అందించడంలో మహాత్మ జ్యోతిరావు పూలే ఎంతో పోరాటాలు చేయడం జరిగింది. ఆ మహనీయుని స్ఫూర్తి వల్లనే విద్య ఒక్కటే యువత జీవితాలను మారుస్తుందని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులుబియ్యపు రవి కిరణ్,సొత్కు ఉదయ్,రామసాని సురేందర్,ఒజ్జ గణేష్, నెరువట్ల



స ్ ం జి త ్ , స ా ద , ్ ం ల
చింటూ,అన్వేష్,రాజేష్,మహేందర్,కిరణ్,అష్రాఫ్,సతీష్ మరియు ఆటో యూనియన్ నాయకులు కూడా పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై కొరడా జులిపించిన పోలీసులు

బోథ్, ఏప్రిల్ 11,తెలంగాణ పత్రిక బోథ్ మండలంలోని కౌటా బి, ధన్నూర్ బి గ్రామాలలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై దాడి చేసినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆకస్మికంగా దాడులు నిర్వహించగా కౌటా గ్రామంలోని బెల్ట్ షాపు లో 690 బాటిల్స్ మద్యం 90000/- రూ దొరికియని బెల్టు షాపు లో పనిచేస్తున్న జాదవ్ కృష్ణ బెల్ట్ షాపు ఓనర్ శ్రీనివాస్ గౌడ్, వీడీసీ కి చెందిన వ్యక్తులు బడాల శ్రీకాంత్, కొర్రి సురేష్ ల పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా ధన్నూర్ గ్రామంలో 587 బాటిల్స్ 134000/- మద్యం దొరికింది బెల్ట్ షాపు నిర్వాహకుడు రత్నపురం సాయన్న వీడీసీ కి చెందిన వ్యక్తులు నల్లా రాజేశ్వర్ రెడ్డి, సింగం భూమారెడ్డి, ల కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఇకపై గ్రామాలలో ఎవరు కూడా అక్రమంగా బెల్ట్ షాపులు నడపడానికి వీల్లేదని అలాగే బిల్డ్ షాపులకు వీడిసి వారు పర్మిషన్లు ఇచ్చే అధికారం కూడా వారికి లేదని ఈ సందర్భంగా ఎడ్యుయేశారు ఇకపై నుంచి గ్రామాలలో ఎవరు కూడా అక్రమంగా బెల్ట్ షాపులు నడపవద్దని హెచ్చరించారు.



## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్

బోథ్, ఏప్రిల్ 11,తెలంగాణ పత్రిక బోథ్ మండలంలోని ధన్నూర్ గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని గత నెల 30 వ తేదీన కలిసి తమ గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరగా తక్షణమే ఎమ్మెల్యే కలెక్టర్ కి లేఖ రాసి చారవాణిలో సంప్రదించి జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా దన్నూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి కొనుగోలు కేంద్రం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఫాక్స్ చైర్మన్



ప్రశాంత్, మాజీ జెడ్పిటిసి సంధ్యారాణి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, గొర్ల రాజు యాదవ్,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

**మొదటి పేజీ తరువాయి**

**వరంగల్‌జిల్లా ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక):** ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు ధనసరి అనసూయ (సీతక్క) అభిప్రాయపడ్డారు.వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధిలోని ఏం కేనాయుడు కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను సహచర మంత్రి వర్యులు ధనసరి అనసూయ (సీతక్క)తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రులు కొండా సురేఖ, సితక్క,కలెక్టర్ లు పరిశీలించారు. తొలిత 17 మంది నర్సింగ్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మంత్రులు, కలెక్టర్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులకు గజమాలలు వేసి, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాను ఉద్దేశించి మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఆకాంక్ష తో ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా 2లక్షల ఉద్యోగాలను కల్పించాలని ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణకు దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని అన్నారు. తెలంగాణ రైజింగ్ ఇక ఆగదని, ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్‌గా మనం నిలిచామని మంత్రి తెలిపారు. నిరుద్యోగుల బాధలను గుర్తించే.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 59 వేల వివిధ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరిగింది. ఒకే ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తెలంగాణలోని ప్రజా ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు. నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 65 కి పైగా వివిధ మల్టీ నేషనల్ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అర్హత ఉండి సాధించే సత్తా ఉంటే అవకాశాలు లభిస్తాయని అందివచ్చిన అవకాశాలను వదులుకోవద్దని జాబ్ ద్వారా ఆత్మసంతృప్తి లభిస్తుందని భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగడానికి అప్ గ్రేడ్ కావడానికి ఇలాంటి ఉద్యోగాలు ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తాయని,ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు. కంపెనీ ప్రతినిధులు మానవత దృక్పథంతో నిరుద్యోగ అభ్యర్థులకు అవసరం మేరకు శిక్షణ అందజేసి ఉద్యోగాలు ఇవ్వాలని తెలిపారు. నిరుద్యోగ సమస్య ను పారద్రోలడానికి ఇలాంటి జాబ్ మేళా లు ఎంతగానో ఉపయోగపడతాయని, వరంగల్ జిల్లా లో ప్రాధాన్య క్రమంలో నియోజక వర్గాల వారిగా జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇప్పటికే పరకాల భూపాలపల్లి నియోజక వర్గాల్లో జాబ్ మేళా లు ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి కొండ సురేఖ తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించడం చరిత్రాత్మకం అని మంత్రి సురేఖ ను అభినందించిన మంత్రి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నది ఉద్యోగాల కోసమని రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగాల కోసం యువకులు పోరాడి సాధించుకున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గడచిన సంవత్సర కాలంలో 59 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని కుటుంబ సభ్యులకు భారం కాకుండా ఈ ఉద్యోగాలు తోడ్పాటును అందిస్తాయని సుమారు 11 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయని రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా14వేల అంగన్వాడీ ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల వివరాలు సేకరిస్తున్నామని, అప్పటి వరకు ఖాళీ గా ఉండకుండా ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం అవుతూనే ఇలాంటి జాబ్ ల ద్వారా ఉపాధి అవకాశాలు పొందాలని,నిరాశ నిస్పృహలకు లోను కాకుండా ఎక్కడ ఉద్యోగ అవకాశం వచ్చినా సద్వినియోగం చేసుకోవాలని దీనిద్వారా పనిలో అనుభవం నైపుణ్యం లభిస్తుందని అన్నారు. ఏ ఉద్యోగం చేసిన ఉన్నత చదువులు చదువుకోవాలని అలా ఎంతోమంది కలెక్టర్లు గా ఉన్నత ఉద్యోగాలు సాధించారని, తల్లిదండ్రుల కు నిరాశ కలిగించవద్దని, రాబోయే కాలం వరంగల్ జిల్లా కు స్వర్ణయుగం అని సుధీర్ఘ కాలం పెండింగ్ లో ఉన్న మామునూరు ఎయిర్పోర్ట్ జిల్లాకు రావడం ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రుల ల సమష్టి కృషికి నిదర్శనమని,రాబోయే కాలంలో వరంగల్



నగరానికి పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పన జరగాలని,వరంగల్ నగరం పెద్ద ఎత్తున అభివృద్ధి జరగాలని హైదరాబాద్ తర్వాత రెండవ పెద్ద నగరంగా వరంగల్ ఉండాలనేదే ముఖ్యమంత్రి ఆకాంక్ష అని అన్నారు.

వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి పయనించుటకు ముఖ్యమంత్రి వేల కోట్ల రూపాయలను కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి,
టాస్క్ సీఈఓ రెడ్డి, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్ పోశాల పద్మ కావేటి కవిత బైరబోయిన ఉమా బాల్నే సురేష్ బసవరాజు కుమారస్వామి ఫుర్కాన్ బల్దియా అదనపు కమిషనర్ జోనా జడ్ పి సిఈ ఓ రామ్‌రెడ్డి డిఆర్ డి ఏ కౌసల్య సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి రాజేశ్వర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు లక్షల్లో ఇందిరమ్మ ఇళ్లు..




కరీంనగర్: ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం, నిలువ నీడలేని నిరుపేదల స్వంత ఇంటి కళను నిజం చేసేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. ఐదు లక్షల వ్యయంతో 418 చదరపు అడుగుల్లో మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి లబ్ధిదారులకు అవగాహన కల్పించే పనిలో నిమగ్నమైంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ పనులను వేగవంతం అయ్యాయి. లబ్ధిదారులకు అవగాహన కల్పించి పనులు శరవేగంగా పూర్తి చేసే పనిలో అధికారులు నిమగ్నమ య్యారు. అందులో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ లో గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో 418 చదరపు అడుగుల్లో ఐదు లక్షల వ్యయంతో సింగిల్ బెడ్ రూమ్, హాల్, కిచెన్, లోపల బయట బాత్ రూమ్ ల సౌకర్యంతో ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మించారు. త్వరలో వీటిని ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నారు. మోడల్ ఇందిరమ్మ ఇల్లును చూపించి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ళను పూర్తిచేసేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసింది. అయితే పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి నిలువ నీడలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇళ్ళ నిర్మాణం చేపట్టే బాధ్యత ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి పునాదులు తీయగా మరికొన్ని గ్రామాల్లో లెంటల్ లేవల్ వరకు నిర్మాణం జరిగింది. అయితే లబ్ధిదారులందరు శరవేగంగా పనులు చేపట్టేందుకు ప్రతి మండలంలో మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల కోసం లక్షా 48 వేల 471 దరఖాస్తులు చేసుకున్నారు. వారందరికీ ఒకేసారి ఇల్లు మంజూరు చేసే అవకాశం లేకపోవడంతో తొలి విడతగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని ఆ గ్రామంలో పూర్తిస్థాయిలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారు. ప్రస్తుతం కరీంనగర్ జిల్లాలో 15 మండలాల్లోని 15 గ్రామాల్లో 2027ఇల్లు మంజూరు చేశారు. అవి త్వరితగతిన
నిర్మాణం చేపట్టి పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ప్రస్తుతం అన్నింటి ధరలు పెరిగిన నేపథ్యంలో ఐదు లక్షలతో సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించడం కష్టమే అంటున్నారు అధికారులు. అయినా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకోవడంతో ఐదు లక్షల వ్యయంతో 418 చదరపు అడుగుల్లో సింగిల్ బెడ్ రూమ్ హాల్ కిచెన్ లోపల బయట బాత్ రూమ్ లతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి
ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని కరీంనగర్ జిల్లా గృహ నిర్మాణ సంస్థ డిఎం గంగాధర్ స్పష్టం చేశారు. పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి మండలంలో ఒక మోడల్ ఇల్లు నిర్మించి లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మరో 15 రోజుల్లో కరీంనగర్ కలెక్టరేట్ లో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం చేస్తామని చెప్పారు. ఐదు లక్షల వ్యయంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడం నిరుపేదలకు నిజంగా వరంలాంటిదేనని తెలిపారు.



# కోతులు బాబోయ్... కోతులు

కరీంనగర్: శతమర్కటం – పితలాటకం. కోతుల యుద్ధం మనుషుల చావుకొచ్చింది. మనుషులకే కాదు మర్కటాలకు కూడా గట్టు పంచాయితీలు ఉంటాయి. నేను లోకల్ అంటూ అవి యుద్ధానికి దిగితే ఎట్టా ఉంటాదో తెలుసా? ఓ చిన్న పల్లె సాక్షిగా వేలాది కోతులు సరిహద్దు పంచాయితీపై బస్తీ మేసవాల్ అన్నాయి. ఆయుద్ధం చూసిన ఊరు గజగజలాడిపోయింది. రెండు దేశాల మధ్య యుద్ధం కాదు. రెండు ఏరియాల కోతులు ఒకే చోట చేరితే? ఊరంతా పీకి పందిరేశా యి. మా ఏరియాలోకి వస్తారా అంటూ కొత్త కోతులపై పాత కోతుల దండుదాడి చేసింది. ఈ ఈ వానర దండుయాత్రతో ఊరంతా రణరం గంగా మారింది. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెన్కేపల్లిలో కోతులు యుద్ధానికి దిగాయి. వందలాది కోతులు.. రెండు గ్రూపులుగా సమరమే అంటూ నానా విధ్వంసం సృష్టించాయి. వెన్కేపల్లి గ్రామంలో ఆల్రెడీఓపెద్ద కోతుల గుంపు తిష్టవేసి గ్రామస్తులను కాల్చుకు తింటోంది. వాటికి పోటీగా, అక్కడి ఆహారంలో వాటా కోసం మరో పెద్ద కోతుల గుంపువెన్కేపల్లికి వచ్చింది. దీంతో లోకల్ కోతులు,నాన్ లోకల్ కోతుల గుంపుల మధ్య అతి భీకరయుద్ధం జరిగింది. ఒకదాన్ని ఒకటి రక్కుతూ, కోరలతో పీకుతూ, మంకీస్ గ్యాంగ్ వార్‌కి తెర తీశాయి. అవి యుద్ధం చేయడమే కాకుండా,ఇళ్లల్లోని సామాన్లను చిందరవందర చేసి పారేశా యి. మనుషుల మధ్యే కాదు.. మర్కటాల మధ్య కూడా ప్రాంతీయ ద్వేషాలు.. లోకల్, నాన్ లోకల్ పంచాయితీలు ఎలా ఉంటాయో ఈ సంఘటనను చూస్తే అర్థమవుతుందంటున్నారు గ్రామస్తులు. ఒక ప్రాంతపు కోతులు మరో ప్రాంతంలో ఆకలి దాడి చేస్తే, అక్కడి కోతులు తిరగబడ్డాయి. కోతుల గోల అండ్ భీకర యుద్ధం చూసి ఊరంతా షాక్ అయింది. వేలాది కోతులు రెండు వర్గాలుగా యుద్ధం చేస్తుంటే, గ్రామస్తులు తలుపులు వేసుకుని ఇళ్లలో దాక్కున్నారు. కాలు బయట పెట్టే సాహసంచేయలేక పోయారు. కనిపిస్తే కరిచివేత అన్నట్లు కోతులు పెట్టిన కర్ఫ్యూతో, 2గంటల పాటు ఊరి జనం ఇళ్లకే పరిమితమయ్యా రు. 2గంటల వార్‌తర్వాత,రెండు గ్రూపులు యుద్ధ విరమణ ప్రకటించ దంతోఊరంతా ఊపిరి పీల్చుకుంది.

# రాష్ట్రవ్యాప్తంగా 24 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది..



**మొదటి పేజీ తరువాయి**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక):** రాష్ట్రవ్యాప్తంగా24వేల ఎకరాల్లో నష్టం జరిగిందని,అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లిస్తామని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం జిల్లాలోని చిన్నకోదూరు మండలం ఇబ్రహీంనగర్ గ్రామంలోని పంట పొలాలను రాష్ట్ర మంత్రుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. రైతులు వారికి జరిగిన పంట నష్టం వివరాలను మంత్రులకు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అకాల వర్షాలతో పంట నష్టపోవడం దురదృష్టకరమని గత మూడు రోజులుగా కురిసిన అకాల వర్షం, రాళ్ల వాన మూలంగా రైతన్న గారికి తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు కేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ లు పంట నష్ట వివరాలను పరిశీలించి వివరాలను వెంటనే అందజేయాల్సిందిగా ఆదేశించామన్నారు. సిద్దిపేట జిల్లాలో ఎక్కువనష్టం జరిగిందని తర్వాత సిరిసిల్లలో జరిగిందని రాష్ట్రవ్యాప్తంగా 24 వేల ఎకరాల్లో నష్టం జరిగిందని అన్నారు. మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పంటనష్టపోయిన ప్రతిరైతును ఆదుకుంటామని, ఎవరు అధైర్యపడవద్దు అని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి మాట్లాడుతూ జిల్లాలో 9300 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేయడం జరిగిందని.. వాటిలో 6400 ఎకరాల్లో వరి, 1200 ఎకరాల్లో మామిడి, 1600 ఎకరాల్లో కూరగాయల పంట నష్టం జరిగిందని వ్యవసాయ, ఉద్యానవన అధికారులతో నష్టాన్ని అంచనా వేస్తున్నామన్నారు. నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి పూర్తి నివేదిక అందజేస్తామని తెలిపారు.

# బీజేపీ బాస్ గా డీకే అరుణ..?



హైదరాబాద్: బీజేపీ రాష్ట్ర అధ్యక్ష రేసులో ఇప్పటి వరకు చాలా పేర్లు వినిపించాయి. అందులో ప్రధానంగా ఈటల రాజేందర్, బండి సంజయ్, ధర్మపురి అరవింద్, రాం చరందర్ రావు, మురలీధర్ రావు, రఘునంధన్ రావు పేర్లు ఉన్నాయి. కొంతకాలంగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పేరు కూడా వినిపిస్తుంది. అయితే బీజేపీ జాతీయ నాయకత్వం డీకే అరుణ పేరును చాలా సీరియస్ గా పరిశీలిస్తుందంట. దేశాన్ని యూనిట్ గా తీసుకుంటే వాటిలో కొన్ని రాష్ట్రాలకు మహిళా అధ్యక్షురాళ్లను సైతం పెట్టాలన్నది బీజేపీ జాతీయ నాయకత్వం ఆలోచనలో ఉందట. దానికి రాష్ట్రంలో ఉన్న ఈక్వేషన్స్ కూడా తోడు కావడంతో డీకే అరుణ రాష్ట్ర అధ్యక్ష రేసులో ముందున్నట్టు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. తెలంగాణ బీజేపీలో రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న నేతలతో పాటు పార్టీ శ్రేణులు కూడా వివిధ గ్రూపులుగా విడిపోయారంట. తమకే అధ్యక్ష పదవి ఇవ్వాలని నాయకులు అంటుండగా.. తమ నాయకుడు అయితేనే పార్టీని సమర్ధవంతంగా నడపగలడని పార్టీ శ్రేణులు వాదించుకుంటున్నారంట.


డీకే అరుణ పేరును తెరపైకి తీసుకుని రావడం ద్వారా ఒక మహిళా నేతకు రాష్ట్ర బాధ్యతలు అప్పగించినట్టు ఉంటుందని జాతీయ నాయకత్వం వద్ద చర్చ ఉందట. దీనికి తోడు డీకే అరుణకు ఇప్పటికే బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా అధిష్టానం దృష్టిలో మంచి మార్కులు కొట్టేయడంతో ఆమె పేరు బలంగా వినిపిస్తుందంట.

# మహిళా సంఘాలకు రైస్ మిల్లులు

హైదరాబాద్:మహిళలు తమ కాళ్లపై నిలబడేలా ఎదిగేందుకు తెలంగాణ ప్రభుత్వంచర్యలు చేపట్టింది. ఇదివరకే రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల నిర్వహణ, సౌర విద్యుదుత్పత్తి రంగాల్లో మహిళలను ప్రభుత్వం భాగస్వాములు చేసింది. తాజాగా రైస్‌మిల్లుల పరిశ్రమలో వారికి అవకాశాలు కల్పించాలని భావించి అందుకు కార్యాచరణను ప్రారంభించింది. మహిళా సంఘాలకు తోడ్పాటు అందించేందుకు ప్రతి మండలంలో ఒక రైస్‌మిల్లు నిర్మించేందుకు సర్కార్ ప్లాన్ చేస్తోంది. ఇటీవల మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రతి మండల కేంద్రంలో మహిళాసంఘాల ఆధ్వర్యంలో రైస్‌మిల్లులు ఏర్పాటు,గోదాములు నిర్మించిఇస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు గ్రామీణాభివృద్ధి శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో మహిళా సమాఖ్యలు ఉన్నాయి. మొత్తం 553మండలమహిళా సమాఖ్యలు ఉండగా.. గ్రామస్థాయిలో 18000గ్రామైక్య సంఘాలు ఉన్నాయి. మహిళాసమాఖ్యలున్న మండలాలకు ఒక్కో రైస్‌మిల్లు చొప్పున మంజూరు చేస్తే మొత్తం 553 రైస్ మిల్లులను నిర్మించి వారికి అందించాల్సి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో 4.37 లక్షల స్వయం సహాయక సంఘాలు ఉండగా.. వాటిలో సభ్యులుగా 47.40లక్షల మంది మహిళలు ఉన్నారు. ఇందుకు మెషినరీ మన దగ్గరే లభిస్తుంది.
గంటకు 4మెట్రిక్ టన్నుల సామర్థ్యమున్న మెషీన్లు కొనుగోలు, వాటిని మిల్లులలో బిగించి అంతా సిద్ధం చేయడానికి రూ.1.10 కోట్ల వరకు అవుతుంది. వీటికి అదనంగా మట్టిపెళ్లలు, బెరుకులను వేర్వేరు చేసి తొలగించే యంత్రాలను కల్పించడానికి మరో రూ.75 లక్షలు వెచ్చించాలి. భవన నిర్మాణం, మెషీన్లు, విద్యుత్, నీటి సరఫరా, ఇతర అన్ని సదుపాయాలతో కలుపుకుంటే ఒక్కో రైస్ మిల్లుకు రూ.3.50 కోట్ల వరకు అవుతుందని అంచనా వేశారు.

## వాట్సాప్ లో ఈ సెట్టింగ్‌లను ఆన్ చేయండి

# సైబర్ నేరాల నుంచి దూరం అవ్వండి...



తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 11: కొంతకాలంగా ఆన్‌లైన్ మోసాల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. సైబర్ నేరస్థులు ఎక్కువగా వాట్సాప్ వంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇక్కడ నకిలీ సందేశాలు, ఫిషింగ్ లింక్‌లు,కాల్‌ల ద్వారా అమాయక ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ మీరు అస్సలు ఆందోళన చెందకూడదు. వాట్సాప్‌లో కొన్ని ప్రైవసీ సెట్టింగ్‌లను ఆన్ చేయడం ద్వారా మీరు ఈ ఆన్‌లైన్ మోసాలను నివారించవచ్చు. మీరు ఇప్పుడే ఆన్ చేయవలసిన ప్రత్యేక సెట్టింగ్‌ల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.

**ప్రొఫైల్ ఫోటో చూసి స్కామర్లు మిమ్మల్ని లక్ష్యంగా చేసుకుంటారు**

మీ ప్రొఫైల్ చిత్రాన్ని చూసి కూడా చాలా మంది స్కామర్లు మిమ్మల్ని లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉంది. అంతేకాదు మీ ఫోటోను కూడా దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. అందుకే మీ ప్రొఫైల్ చిత్రాన్ని ఎప్పుడు తెలియని వ్యక్తులకు కనిపించకుండా మీ ప్రొఫైల్ లో ఉన్నవారు మాత్రమే చూసేలా సెట్ చేయాలి. దీన్ని మార్చడానికి, ముందుగా మీరు సబ్ వాట్సాప్ సెట్టింగ్‌లు ప్రైవసీ ప్రొఫైల్ ఫోటోకి వెళ్లాలి. అక్కడ ఓన్లీ మై కాంటాక్ట్స్ మీద క్లిక్ చేయండి.

**లాస్ట్ శ్రీనును ఎవరికి కనబడకుండా చూడాలి**

మీరులాస్ట్ సీన్ వివరాలు, ఎబౌట్ లను వాట్సాప్‌లో అందరికీ ఓపెన్ చేసి ఉంచితే స్కామర్లు మీ కార్యాచరణను ట్రాక్ చేయవచ్చు. అవును, ఈ రోజు ఆ వ్యక్తి ఎప్పుడు ఆన్‌లైన్‌లోకి వచ్చాడనే దాని గురించి సమాచారం పొందడానికి ఇలాంటి యాప్‌లు
చాలా అందుబాటులో ఉన్నాయి. దీనితో, స్కామర్లు ఏ సమయంలో ఎక్కువగా యాక్టివ్‌గా ఉంటారు? మిమ్మల్ని ఎప్పుడు లక్ష్యంగా చేసుకోవడం ఉత్తమం వంటి ప్లాన్ లు వేసుకుంటారు. కాబట్టి,'లాస్ట్ సీన్' 'ఎబౌట్' లను ఆఫ్ చేయండి.

**డబుల్ వెరిఫికేషన్ ఇలా చేయాలి**

ఈ జాబితాలో ఇది అతి ముఖ్యమైన సెట్టింగ్,దీనిని మీరు అస్సలు లైట్ తీసుకోవద్దు. నిజానికి,మీరు ఈ సెట్టింగ్‌ని ఆన్ చేసిన తర్వాత,మీ అనుమతి లేకుండా ఎవరూ మీ వాట్సాప్‌ను ఉపయోగించలేరు. ఈ సెట్టింగ్‌ని ఆన్ చేయడం ద్వారా, ఎవరైనా మీ ఓటిపిని తీసుకోవాలి అనుకున్నా సరే వారు మీ వాట్సాప్ ఖాతాను ఉపయోగించలేరు. మీ ఖాతాలోకి లాగిన్ అవ్వడానికి ఓటిపి తర్వాత 6 అంకెల పిన్‌ను నమోదు చేయమని స్కామర్ మిమ్మల్ని అడుగుతాడు.
అయితేఈ సెట్టింగ్‌ను ఆన్ చేయడానికి, ముందుగా వాట్సాప్ సెట్టింగ్‌లకు వెళ్లండి. దీని తరువాత, సెట్టింగ్‌లలో ప్రైవసీ ఁ డబుల్ వెరిఫికేషన్ పై క్లిక్ చేయండి. ఇక్కడ మీరు 6అంకెల పిన్ సెట్ చేసుకోవచ్చు. అంతేకాదు ఇప్పుడు మీరు మీ ఇమెయిల్ ఐడిని ఇక్కడ యాడ్ చేయాలి. తద్వారా మీరు పిన్‌ను మరచిపోతే దాన్ని మళ్ళీ రీసెట్ చేయవచ్చు. కొంతకాలంగా,స్కామర్లు మొదట మీ ప్రయోజనాల గురించి పెద్ద పెద్ద విషయాలు చెప్పే గ్రూపులో చేర్చుతారు.
కానీ మీరు వారి ఉచ్చులో పడితే,అది మీ బ్యాంక్ ఖాతాను కూడా ఖాళీ చేస్తుంది. అందువల్ల,మిమ్మల్ని ఎవరు గ్రూప్ లో యాడ్ అవమని అడిగినా సరే అవద్దు. దీన్ని మార్చడానికి, మీరు వాట్సప్ సెట్టింగ్‌లు ఁ ప్రైవసీ గ్రూప్‌లకు వెళ్లాలి. ఇప్పుడు ఇక్కడ కాంటాక్ట్స్ లో ఉన్న వారికి మాత్రమే అనే ఆప్షన్ ను క్లిక్ చేయండి.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# ఆపరేషన్ కాగారును నిలుపుదల చేయాలి

## ఏప్రిల్ 25వ, తారీఖున జరిగే జిల్లా సదస్సు ను జయప్రదం చేయండి.

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది.

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం కొత్తగూడెం సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఏప్రిల్ 25,2025 భద్రాద్రి కొత్తగూడెం కేంద్రం లో జిల్లా సదస్సును విజయవంతం చేయాలని, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండ ను తక్షణమే నిలిపివేయాలని వాల్ పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది. కగార్ పేరుతో జరుగుతున్న హత్యాకాండ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి. "అఖిలభారత రైతు కూలీ సంఘం"( ఏఐకేఎంఎస్ ), ఆల్ ఇండియా కేత్ మజ్దూర్ కిసాన్ సభ( ఏఐకేఎంఎస్ ) ల ఆధ్వర్యంలో ఈనెల ఏప్రిల్ 25వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లో జరుగు సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కొత్తగూడెం సబ్ డివిజన్ కమిటీ నాయకులు భూక్య కిషాన్, ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ముఖ్యంగా మధ్యభారతంలో ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వం దాడులు హత్యాకాండను జరుపుతూ, నిత్యం నరమేధం సృష్టిస్తూ, రక్తాన్ని ఏరులై పారుస్తున్నది. అడవుల్లో ఉన్నటువంటి సహజ అటవీ, ఖనిజ సంపదను బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్లకు దోచిపెట్టడం కోసం ప్రతిఘటిస్తున్న ఆదివాసులను హతమారుస్తున్నారు. నాడుబ్రిటిష్ సామ్రాజ్య వాదులు అటవీ సహజ సంపదను బంగారం వజ్రాలు వగైరా సంపదను కొల్లగొట్టుకొని పోతే ఈనాటి ఈ బీజేపీ ప్రభుత్వం వారి అభిమానులైన అంబానీ,ఆదాని అయిన బడా కార్పొరేట్లకు ఈ సంపదను దోచిపెడుతున్నది. ఎదురుతిరిగిన అమాయక ఆదివాసి గిరిజనులను నిత్యం ఎన్కౌంటర్ల పేరుతో చంపి వేస్తూ, వారిని నక్సలైట్లుగా ముద్ర వేస్తూ, ప్రశ్నించిన వారిని కూడా జైల్లో నింపుతూ బేస్ క్యాంపులలో కూడా బందీలుగా నిర్బంధిస్తూ, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసి జాతిహననానికి బిజెపికి చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాల్పడుతున్నాయి. క్రూరమైన హత్యాకాండ కు తెగబడుతున్నాయి. ఆదివాసీలు జెల్, జంగల్, జమీన్ కోసం ఉద్యమిస్తున్నారు. వారు ఈ దేశ సంపదను అటవీ సహజ వనరులను కాపాడుతున్నారు. పరిశ్రమలు పర్యాటక కేంద్రాల పేరుతో అడవులను కొల్లగొడుతున్నారు. ఈ పాలకులు. కార్పొరేట్లతో మల్టీనేషన్ కంపెనీలతో కుమ్మక్కై ఆదానీ,అంబానీలతో చేతులు కలిపి దేశ మూలవాసులైన ఆదివాసీ,గిరిజనులను నిత్యం చంపుతున్నది. మణిపూర్, అస్సాం, పంజాబ్, కాశ్మీర్ తదితర రాష్ట్రాలలో మత ఘర్షణలు రెచ్చగొట్టి అంతులేని క్రూరహింసాకాండ కొనసాగిస్తున్నదన్నారు. ఆదివాసీల పోరాటాల ఫలితంగా 1/70 చట్టం,అటవీ హక్కుల చట్టం, పెసాచట్టం, 2006 అటవీ హక్కుల చట్టం ఆదివాసుల గూడాలలో ఆదివాసులదే అధికారం అమలుకై రెండు వందల సంవత్సరాలుగా ఆదివాసులు ఉద్యమిస్తున్నారు. పంజాబ్, ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాల తదిత రైతులపై నిర్బంధాన్ని మోపి రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చారు. కార్మికుల ఐక్యతను చీల్చి వారి శ్రమను దోచుకునేందుకు 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా తెచ్చారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా దేశ ప్రజలు,యువకులు, కార్మికులు,విద్యార్థులు, ఉద్యోగులు,మేధావులు పోరాడుతుంటే ఉక్కు పాదంతో అణచివేసి, ప్రశ్నించే వారిని కూడా జైల్లో బట్టి నిర్బంధిస్తున్నారని అన్నారు . జల్ జంగల్ జమీన్ ఆదివాసులకు అడవులపై పూర్తి హక్కుల ఆదివాసులకు దక్కాలని అడవుల సహజ సంపదను బలా కార్పొరేట్లకు దోచిపెట్టడాన్ని వెనక్కి తీసుకోవాలని ఆదివాసీలపై జరుపుతున్న హత్యాకాండ దమన కాండపై సిట్టింగ్ సుప్రీంకోర్టు



జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలి. పెసా చట్టం 2006 ను అమలు చేయాలి. ఆదివాసీల భూమి హక్కును ,జీవించే హక్కును, కాపాడాలని అన్నారు. ఈనెల 25వ తేదీన, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సు కామ్రేడ్స్ సనప పొమ్మయ్య,బొర్ర ఆనంద్ ఏఐకేఎంఎస్,తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుల అధ్యక్షతన వక్తలు జస్టిస్ చంద్రకుమార్ విశ్రాంత,హైకోర్టు న్యాయమూర్తి,కా,,పి టాన్యా అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ అధ్యక్షురాలు, కా,,ఎస్. ఝాన్సీ ఎఐకెఎంకెఎస్ కో–కన్వీనర్, కా,,ప్రసాదన్న ఎఐకెఎంకెఎస్ నాయకులు,కా,,బి.భాస్కర్ ఎఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కా,,కెమిడి ఉప్పలయ్య తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి,కా,,ఎం.ప్రతాప్ రెడ్డి ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు,కా,,ఈర్ల పైడి తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కా,,అరెళ్ళి క్రిష్ణ ఐఎఫ్ టియు రాష్ట్ర అధ్యక్షులు,కా,,బానాత్ ఊక్ల ఎఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు పాల్గొంటారు. ఈ సదస్సులో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కార్యక్రమాలు వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈర్ల ఆనంద్,అనిత,రాజేష్,పాపమ్మ,రంగమ్మ, సుజాత,హరిత,రాజమ్మ తదితరులు పాల్గొన్నారు విప్లవాభిన%శీ%దనలతో నాయకులుజి భూక్య కిషాన్. సిపిఐ ( ఎం ఎల్ )న్యూడెమోక్రసీ కొత్తగూడెం సబ్ డివిజన్ కమిటీ!!!

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే198వ జయంతి వేడుకలు



సూర్యాపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక): హుజూర్నగర్ పట్టణంలోని బీసీ భవన్ నందు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి హుజూర్నగర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు మాట్లాడుతూబడుగు, బలహీన వర్గాలకు ఆత్మస్టైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సత్యశోధక్ సమాజ్ స్థాపించి ఎన్నో సంఘసంస్కరణ కార్యక్రమాలు చేపట్టిన మహనీయుడుశ్రీ మహాత్మా జ్యోతిరావు పులే అని అన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హుజూర్నగర్ నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ పట్టణ బీసీ సంఘం అధ్యక్షులు బొడ్డు గోవిందరావు ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి. కార్యదర్శి బండి నాగేశ్వరావు మరియు బీసీ సంఘ సభ్యులు కొరివి వీరయ్య శెట్టి శ్రీనివాస్ మధు కొట్టు శేఖర్ కర్నె కృష్ణ నాగేందర్ రెడ్డి, అమరయ్య మేస్త్రి. రాళ్ల బండి రామారావు. జె గోపి. కే రాములు. రాజు. నలికంటి గణేష్. మోహన్ రావు బ్రదర్స్. జక్కుల నారాయణ . జూలకంటి సత్యనారాయణ కొత్తూరు బ్రహ్మచారి తదితరులు పాల్గొనడం జరిగింది.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను సాధిస్తాం

### కురిమెల్లా శంకర్ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు బహుజన్ సమాజ్వాది పార్టీ

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి శ్రీమతి ఇందిరా అధ్యక్షతన జరిగిన 198వ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలలో కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు బహుజన్ సమాజ్వాది పార్టీ కురిమెళ్ళ శంకర్ మాట్లాడుతూ 18వ శతాబ్దంలో మహారాష్ట్ర రాష్ట్రంలో జన్మించిన మహాత్మ జ్యోతిరావు పూలే తనకు ఎదురైనా అవమాన కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప వ్యక్తి ,ఆ రోజుల్లోనే మనువాదులకు వ్యతిరేకంగా సత్యశోధక్ అనే సంస్థను స్థాపించి అనేక గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు, తన భార్య అయిన సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించి ఆమె ద్వారా దళిత స్త్రీలకు, అనగారిన వర్గాల మహిళలను చేరదీసి చదువును నేర్పించారు, అట్టడుగు వర్గాల ప్రజల ఆత్మగౌరవంతో బ్రతకాలని దానికి మూలం విద్యనని ఆ విద్యను ప్రజలందరికీ ఒక ఉద్యమంలో చేరవేయడంలో సఫలీకృతమైనరు ఆనాడు వారు వేసిన బీజం ఈరోజుఎంతోమంది స్త్రీలను, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు అభివృద్ధితో ఆత్మగౌరవంతో జీవిస్తున్నారు, అంతేకాదు పూలే కన్న కలలు సమ సమాజం ఏర్పడాలని,దానికి మూలం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు రాజ్యాధికారాన్ని సాధించినట్లయితే తప్పకుండా సమ సమాజం ఏర్పడుతుందని,ఆ దిశగా బహుజన్ సమాజ్ వాద్ పార్టీ ఎస్సీలను ఎస్టీలను బీసీలను మైనార్టీ వర్గాలను వారిలో చైతన్యాన్ని నింపి



రాజ్యాధికారం సాధించి, పూలే కలలుగా అన్న సమాజం ని స్థాపిస్తామని, ఈ సందర్భంగా పేర్కొన్నారు, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్మించాలని అధికారులను డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి కొదుమూరి సత్యనారాయణ బీసీ నాయకులు బండి రాజు గౌడ్ మిట్టపల్లి సాంబయ్య అంకినీడు ప్రసాద్ గుమలాపురం సత్యనారాయణ భూపతి శ్రీనివాస్ రాంబాబు, బుర్ర జయమ్మ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొప్పుల రమేష్ మాదిగ. తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు

## సన్న బియ్యం పథకం పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం వరం

### - రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ - కొత్వాల





కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో శుక్రవారం,కొత్వాల, తో పాటు గ్రామస్తులు సన్నబియ్యం లబ్ధిదారుని ఇంటిలో సహా పంక్తి భోజనం చేశారు. సన్న బియ్యం పంపిణీ పథకం భేషుగ్గా వుందనీ, సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులను గ్రామస్తులు సన్మానించారు. తమకు అతిద్యమిచ్చిన కామా చారి దంపతులను,కొత్వాల,శాలువా పూల దండలతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రజలు జేజేలు కొడుతున్నారని అన్నారు. అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం అన్నారు. కాంగ్రెస్ పథకాలకు ప్రజలు మద్దతు తెలపాలని,కొత్వాల, అన్నారు.మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఆర్టిఏ, మెంబర్ బాదర్ల జోషి, మాజీ సర్పంచ్ బానోత్ అనిత, కాంగ్రెస్ నాయకులు గంధం నరసింహారావు, వై. వెంకటేశ్వర్లు, బానోత్ బాలాజీ, బ్రహ్మచారి, కామాచారి, బండి ఉదయ్, కుమార్, షేక్ బాషా, దప్పు రాము, కవిత, సరోజిని, రాములమ్మ, జలందర్, కుమార్, పాల్గొన్నారు.

## ఆదివాసీ సోదరుడి నివాసం లో రేషన్ సన్న బియ్యంతో భోజనం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు



సత్తుపల్లి, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ సన్న బియ్యం తో సత్తుపల్లి పట్టణంలో 1వ వార్డ్, గుడిపాడు రోడ్ లో నివాసముంటున్న ఆదివాసీ సోదరుడు గంటా విష్ణు నివాసం లో శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ గుడిపాడు రోడ్ ఆదివాసీ కుటుంబ సభ్యులు తో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా దంపతులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలు గురించి ప్రజలతో మాట్లాడి పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా పేద, మధ్య తరగతి ప్రజలు రేషన్ సన్న బియ్యం ఇవ్వటం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రులు బట్టి కి, తుమ్మల కి, పొంగులేటి కి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులకు గుడిపాడు ప్రజలు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఆదివాసీల ఇంటికి వచ్చి వారి ఇంట భోజనం చెయ్యటం పట్ల ఆదివాసీ సోదర కుటుంబ సభ్యులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ కౌన్సిలర్స్ పద్మ జ్యోతి, కంటే నాగలక్ష్మి, నాగుల్ మీరా, దూదిపాల రాంబాబు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణారావు, కమల్ పాషా, కొల్లి నరసింహ రావు, పూచి గోవర్ధన్, పూచి యశోద, వీరాస్వామి, జొన్నలగడ్డ కృష్ణ వంశీ, సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే 198 వ జయంతి ఉత్సవాలు

### - భారత ప్రథమ సామాజికతత్వవేత్త జ్యోతిరావు పూలే- ఉద్యమకారుడు సంఘసేవకుడు జ్యోతీరావ్ పూలే- థామస్ రచించిన 'మానవ హక్కులు' పుస్తకం అతని ఆలోచనలను ప్రభావితం చేసింది:పెబ్బేర్ మండల కాంగ్రెస్ పార్టీ

పెబ్బేరు టౌన్ ఏప్రిల్ 11 తెలంగాణ పత్రిక: పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని గవర్నమెంట్ హాస్పిటల్ ముందు ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసిన నివాళులు అర్పించిన పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు.మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడు.ఆయన తండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయలు అమ్మేవాడు. కాలక్రమేణా పీష్వా పరిపాలనాకాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారి ఇంటి పేరు పూలేగా మార్పు చెందింది. జ్యోతిరావుకి సంవత్సరం వయస్సు రాకుండానే తల్లి తనువు చాలించింది. 7 సంవత్సరాల వయస్సులో పూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించాడు. తరువాత చదువు మానివేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవాడు. అతి తక్కువ కాలం పాఠశాలకు వెళ్ళినప్పటికీ పూలేకి పుస్తక పఠనం పట్ల ఆసక్తి ఎక్కువ. ప్రతిరోజూ నిద్రకు ఉపక్రమించే ముందు లాంతరు వెలుతురులో చదువుకునే వాడు. జ్యోతిరావుకు చదువుపట్ల ఆసక్తిని గమనించిన ఒక ముస్లిం టీచర్, ఇంటి ప్రక్కనే ఉండే ఒక క్రైస్తవ పెద్దమనిషి జ్యోతిరావు తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారు.ఆయన 1841లో స్కాటిష్ మిషన్ పూణేలో నడుపుతున్న పాఠశాలలో చేర్పించాడు. సదాశివ భిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణునితో పూలే పరిచయం జీవితకాల స్నేహంగా మారింది. చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించాడు పూలే. జ్యోతిరావు చిన్నప్పటి నుంచే శివాజీ అంటే అభిమానం ఎక్కువ శివాజి, జార్జ్ వాషింగ్టన్‌ల జీవిత చరిత్రలు ప్రభావితం చేయడంవల్ల దేశభక్తి, నాయకత్వ గుణాలు అలవాటయ్యాయి. థామస్ రచించిన 'మానవ హక్కులు' పుస్తకం అతని ఆలోచనలను ప్రభావితం చేసింది. అమెరికా స్వాతంత్ర్యపోరాటం అతనిని ప్రభావితం చేయడమే కాకుండా మానవత్వపు విలువలెట్కన స్వేచ్ఛ, సమానత్వం గురించి లోతుగా ఆలోచింపచేసింది. గులాంగిరి, పూణే సత్య సోధక సమాజ నివేదిక, తృతీయ రత్న, ఛత్రపతి శివాజీ, రాజ్‌భోంస్లే యాంఛ, విద్యాకాథాతిల్, బ్రాహ్మణ్ పంతోజి



మొదలెట్కనవి మహాత్మ పూలే ముఖ్య రచనలు.13 ఏళ్ళ ప్రాయంలో జ్యోతిరావుకి 9 సంవత్సరాల సావిత్రితో వివాహం జరిగింది. విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత ఆయన తన కుటుంబ వ్యాపారమైన పూలవ్యాపారం ప్రారంభించాడు.1848లో జరిగిన తన బ్రాహ్మణ స్నేహితుడి వివాహంలో పూలే, బిసి 'మాలి' కులానికి చెందిన వాడ అవడం వల్ల కులవివక్షకు గురయ్యాడు. ఆ క్షణం నుండి కుల వివక్షపై పోరాడాలని నిశ్చయించుకున్నాడు.ఈ కార్యక్రమంలో పెబ్బేర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని ,పెబ్బేర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మాజీ వనపర్తి జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు గంధం రాజశేఖర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, పెబ్బేర్ పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామన్ గౌడ్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ, యుగంధర్ రెడ్డి, షకీల్ ,దయాకర్ రెడ్డి, వీరస్వామి నాయుడు, ఆశన్న నాయుడు, రాంపురం సత్తిరెడ్డి, భగవంతు, వెంకటరెడ్డి, శివారెడ్డి, దండోరా భగవంతు, రాజారెడ్డి,వనం మల్లేష్, తాటికొండ కృష్ణ, పెద్ద రాములు, రంగం నరసింహ, కాటమొని వెంకటయ్య గౌడ్, సర్వారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు యూత్ అసెంబ్లీ ప్రెసిడెంట్ సాయి రెడ్డి, పెబ్బేర్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజేష్, అల్వాల సాయి గౌడ్, రణధీర్ రెడ్డి,వినోద్,భాను, తదితరులు పాల్గొన్నారు.

## వెనకబడిన వర్గాల కోసం మహిళా హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 తెలంగాణ పత్రిక: వెనకబడిన వర్గాల కోసమే కాకుండా, మహిళా హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెనకబడిన వర్గాల కోసమే కాకుండా, మహిళా హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు. సామాజిక న్యాయమే ధ్యేయంగా ఆయన అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. ఆ నెలకొల్పినట్లు గుర్తు చేశారు. ఆర్థికంగా బాగున్నప్పుడే సామాజిక న్యాయం కోసం మనం పోరాడగలమని చెప్పిన కలెక్టర్, జ్యోతిబాపూలే ఆ రోజుల్లోనే పూణే నగరానికి మున్సిపల్ కమిషనర్'గా పనిచేసినట్లు గుర్తు చేశారు. మనదేశంలో మహాత్మా అనే బిరుదు ఇద్దరు మహనీయులకు మాత్రమే దక్కిందని అందులో ఒకరు మహాత్మా గాంధీ అయితే, మరొకరు మహాత్మ జ్యోతిబాపూలే అని చెప్పారు. జ్యోతిబాపూలే రాసిన కవితలు, పుస్తకాలు అందరూ చదివి ఆయనను ఆదర్శంగా తీసుకొని జీవితంలో గొప్పగా ఎదగాలన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఎంచుకున్న మార్గం, ఆయన బోధనలు అందరికీ ఆచరణీయమని తెలిపారు. జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. మహాత్మ జ్యోతిబాపూలే, ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే ఇద్దరు సమాజంలో




అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో సేవ చేశారని కొనియాడారు. దేశంలో మొట్టమొదటి బాలిక పాఠశాల వీరి కృషితోనే సాకారం అయిందని అన్నారు. వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 1827 లో మహారాష్ట్రలో జన్మించిన జ్యోతిబాపూలే, సమాజంలో అసమానతలు తొలగించడానికి ఎన్నో ఉద్యమాలు చేశారని కొనియాడారు. బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు రాచాల యుగేందర్ గౌడ్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జ్యోతిబాపూలే దంపతులు చేసిన సేవను గుర్తు చేసుకుంటూ వారిని దేశంలో అత్యున్నత పురస్కారంతో గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే198వ జయంతి వేడుకలు

### - పట్టణ అధ్యక్షులుకారుపాకుల వెంకట రాములు ఆధ్వర్యంలో- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

పెబ్బేరు వనపర్తి జిల్లా 11 ఏప్రిల్( తెలంగాణ పత్రిక)పెబ్బేరు పట్టణ కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి జన్మదిన సందర్భంగా పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న పెబ్బేర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ,ప్రమోదిని, పెబ్బేర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీని వాస్ గౌడ్ మాజీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గంధం రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామన్ గౌడ్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ యుగంధర్ రెడ్డి, షకీల్, దయాకర్ రెడ్డి, వీరస్వామి నాయుడు, ఆశన్న నాయుడు, రాంపురం సత్తిరెడ్డి, భగవంతు, వెంకటరెడ్డి,



శివారెడ్డి, దండోరా భగవంతు రాజారెడ్డి, వనం మల్లేష్, తాటికొండ కృష్ణ, పెద్ద రాములు, రంగం నరసింహ, కాటమొని వెంకటయ్య గౌడ్, సర్వారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు యూత్ అసెంబ్లీ ప్రెసిడెంట్ సాయి రెడ్డి, పెబ్బేర్ మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజేష్, అల్వాల సాయి గౌడ్, రణధీర్ రెడ్డి, వినోద్, భాను పాల్గొన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రభుత్వ కళాశాలలో మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి వేడుకలు..



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 11 ( తెలంగాణ పత్రిక ) భారతదేశ ప్రప్రథమ సామాజిక తత్త్వవేత్త, సత్యశోధకుడు, దీనబంధు, విద్యా జ్యోతి, మహాత్మా జ్యోతిబా పూలే జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, ఎన్ఎస్ఎస్ పిఓ జల్దా విశ్వనాథ్ కుమార్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పి.విజయ్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ కులనిర్మూలన కోసం, స్త్రీ విద్య కోసం పాటుపడిన మహనీయుడుగా కీర్తించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా.ఎన్ రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య లు ప్రసంగించగా, అకడమిక్ కో ఆర్డినేటర్ కె.గీత, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎస్ యమున, డా.వి.శ్రీనివాసరావు తదితర అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 2024/25 ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను వసూళ్లలో జిహెచ్ఎంసిలో చందానగర్ సర్కిల్ నాలుగవ స్థానం..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఏప్రిల్ 11,( తెలంగాణ పత్రిక )బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో 2024/25 ఆస్థి పన్ను వసూలు రికార్డు స్థాయిలో వసూలైన సందర్భంగా జిహెచ్ఎంసి రెవెన్యూ విభాగానికి (30 సర్కిళ్లకు) సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు, దీనిలో భాగంగా చందానగర్ సర్కిల్-21 నాలుగవ స్థానం (నాలుగవ స్థానం) వచ్చినందున చందానగర్ సర్కిల్ రెవెన్యూ విభాగనికి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉప కమీషనర్ పి. మోహన్ రెడ్డి, మాట్లాడుతూ, 2024/25 ఆర్థిక సంవత్సరంలో రూ. 109.54 కోట్ల ఆస్తి పన్ను వసూలైనట్లు తెలిపారు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, టాక్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు మొత్తం బృందం సమిష్టి కృషి వల్ల ఈ ఘనత సాధించగలిగామని తెలిపారు, చందానగర్ రెవిన్యూ విభాగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు, ఈ కార్యక్రమం లో సర్కిల్ రెవెన్యూ విభాగం ఏఎంసీలు, టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు, ఎర్లీ బర్డ్ స్కీం ద్వారా ఆస్తి పన్ను ఏప్రిల్ 30వ తేదీ లోగా చెల్లిస్తే 5 శాతం రాయితీ పొందే అవకాశం ఉందని, ఏప్రిల్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఎర్లీ బర్డ్ స్కీం అందుబాటులో ఉందని, కేవలం 2025/26 ఆర్థిక సంవత్సర ఆస్తి పన్నుకు మాత్రమే ఎర్లీ బర్డ్ స్కీం వర్తింస్తుందని, గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలపై ఎర్లీ బర్డ్ స్కీం వర్తించదని ఉప కమీషనర్, తెలిపారు, శనివారం, ఆదివారం, సోమవారం మరియు ఏప్రిల్ నెలలోని అన్ని సెలవు రోజులలో బిల్



కలెక్టర్ అందుబాటులో ఉంటారని, సర్కిల్ ఆఫీస్ సిటిజన్ సర్వీస్ సెంటర్ కూడా అందుబాటులో ఉంటుందని, ఫోన్ పే, గూగుల్ పే, క్రెడిట్ కార్డ్, మీ సేవా సెంటర్ల లో ఆస్థి పన్ను చెలించుకోవచ్చని, ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా చందానగర్ సర్కిల్ ప్రజలకు ఉప కమిషనర్ మోహన్ రెడ్డి, కోరడమైనది..

## ఆస్కార్ స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి, 11 ( తెలంగాణ పత్రిక ) మహాత్మ జ్యోతిరావు పూలే నూట తొంబై ఎనిమిదవ జయంతి సందర్భంగా శేర్లింగంపల్లి సిపిఐ మండల కార్యాలయంలో సిపిఐ శేర్లింగంపల్లి మండల కార్యదర్శి టి రామకృష్ణ, ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతిరావు పూలే గారు దేశానికి మార్గదర్శకత్వం ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు దళితుల పాలిట దీనబాంధవుడు అని జ్యోతిరావు పూలేను కొనియాడారు ఇదేవిధంగా ప్రతి సంవత్సరం జయంతి వర్ధంతి ఉత్సవాలు తప్పనిసరిగా నిర్వహించాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు . ఆయన ఆశయాల సాధన కోసం అనునిత్యం ఉద్యమాలలో ముందుండాలని పిలుపునిచ్చారు పూలే గారికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగిందిఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షులు కే.సుధాకర్ గోపి కొండల్ జే శ్రీనివాసులు సీనియర్ నాయకురాలు నరసమ్మ దేవేందర్ యాదవ్ నారాయణ గారు ఏఐఎస్ఎఫ్ నితీష్ గారు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది..

# ఘనంగా కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 11 ( తెలంగాణ పత్రిక )శామీరేపేట్ మండలంలోని అంతాయాపల్లి గ్రామంలో ఉన్న ఎస్ ఎన్ ఆర్ పుష్ప కన్వెన్షన్ శుక్రవారం ఉదయం కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించబడింది. పేద కుటుంబాల్లో పెళ్లిళ్లు జరిపేందుకు ఆర్థిక సహాయంగా ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ద్వారా అనేక మంది లబ్ధిదారులు చక్కటి మద్దతును పొందుతున్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి , మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్, హాజరై లబ్ధిదారులకు స్వయంగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ఈ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే కాకుండా, సామాజిక న్యాయాన్ని సాధించడంలో కీలకంగా మారుతున్నాయి" అని పేర్కొన్నారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లబ్ధిదారులకు మేడిపల్లి మండల ఎం ఆర్ ఓ హసీనా చేతుల మీదుగా చెక్కులు అందజేయడంలో ప్రముఖంగా పాల్గొన్నవారు బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ,





మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ మాజీ కార్పొరేటర్లు బీంరెడ్డి నవీన్ రెడ్డి, సుభాష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజిరెడ్డి రెడ్డి, యాసారం మహేష్, బోడిగె కృష్ణ గౌడ్, కవడపు రాంరెడ్డి, కవిడె కుమార్, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ,"ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవాలి అనే సంకల్పంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు మేము పాటుపడుతున్నాం. లబ్ధిదారుల ముఖాల్లో సంతోషాన్ని చూడగలగడం మా ధ్యేయాన్ని నెరవేర్చినట్టు అనిపిస్తోంది. ఈ తరహా సంక్షేమ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం మనందరి బాధ్యత" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిలక నగర్ లో ఘనంగా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు





**- బారాస నాయకుడు పిట్టల నరేష్ ముదిరాజ్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 11 ( తెలంగాణ పత్రిక )చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆద్వర్యం లో చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలె చిత్రపటానికి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందిఅనంతరం పిట్టల నరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారత దేశంలో ఒక గొప్ప సామాజిక సంఘ సంస్కర్తగా విద్యావేత్తగా రచయితగా ఉద్యమకారుడుగా ఆయన ముఖ్యంగా అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారని మహిళా విద్యకు పునాదిగా తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి తొలి బాలికల పాఠశాలను స్థాపించారని ఇది భారతదేశంలో తొలి బాలికల పాఠశాలని ఆయన అన్నివర్గాలకు విద్యను అందించాలన్న సంకల్పంతో పాఠశాలలు గ్రంథాలయాలు స్థాపించారని బాల్యవివాహాన్ని వ్యతిరేకిస్తూ బాలికలకు విద్య అవసరమని ఆయన రచించిన గులాం గిరి అనే గ్రంథం అణగారిన వర్గాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని ఆహ్ మా మహనీయుణ్ణి కొనియాడారు..ఈ కార్యక్రమం లో స్థానిక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి జగదీష్ ముదిరాజ్ జల్లి మోహన్ పల్లె నర్సింగ్ రావు గుడి మధుసూధన్ రెడ్డి కొంపల్లి రవీందర్ ముదిరాజ్ మాస శేఖర్ ఆకిటి బాల్ రెడ్డి ఎడ్ల పరమేశ్వర్ మాటేటి కైలాసం నేత యండి అఫ్సర్ భాయ్ శనిగరం తిరుమలేష్ కొంపల్లి రాజ్ కుమార్ ప్రతాప్ రెడ్డి గిరెడ్డి జనార్ధన్ రెడ్డి సకినాల ప్రసాద్ నేత బండి శ్రీను సదానంద్ చారి మారపాక సాయిలు దాసరి సిద్దయ్య కొండ్ర రాములు నిమ్మనగోటి యాదగిరి పోచయ్య డి పురుషోత్తం రాంనర్సయ్య జిక్కి నర్సింహా రాంచందర్ పొడిశెట్టి కృష్ణ ముస్కు అశోక్ దరిపెల్లి ఉపేందర్ కల్వల సంతోష్ పాలమాకుల సురేష్ సీత రాజు యాదవ్ బొబ్బాల నవీన్ రెడ్డి పొట్ట వినోద్ పొట్టోలు రాజు యాసరేని నరేష్ చౌడబోయిన రాజు ఎల్లబోయిన ప్రవీణ్ దాచేపల్లి సాయి కుమార్ బండి లింగన్న తదిరులు పాల్గొన్నారు

## ఆస్కార్ స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 11 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ భగాయత్ లోని హెచ్ఎండీఏ లే అవుట్ లో ఏర్పాటు చేసిన ఆస్కార్ స్విమ్మింగ్ పూల్ ను ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. హెచ్ఎండీఏ లే అవుట్ లో తొలిసారిగా ఆస్కార్ స్విమ్మింగ్ పూల్ ను ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించారు. భగాయత్ లో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుతో ఈ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్విమ్మింగ్ పూల్ యజమాని మేకల కరుణాకర్ రెడ్డి ని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో మేకల వెంకట్ రెడ్డి ,మేకల రంగ రెడ్డి మేకల వెంకట్ రెడ్డి ,మేకల సంతోష్ రెడ్డి ,మందుముల అంజి రెడ్డి ,ఈగ సంతోష్ ముదిరాజ్ , లింగంపల్లి రామకృష్ణ ,తుమ్మల దేవి రెడ్డి ,మోహన్ నాయక్ ,నాగు నాయక్ ,పాల్గొన్నారు

# మహాత్మా జ్యోతిరావు పూలె జయంతి వేడుకల్లో పాల్గొన్న మందముల పరమేశ్వర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 11 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ నియోజకవర్గం కాప్రా,ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లలో :మహాత్మా జ్యోతి రావ్ పూలె జయంతి సందర్బంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి కాప్రా బంజారా కాలనీ వద్ద ఆ మహనీయుడి చిత్రపటానికి ఏ ఎస్ రావు నగర్ జమ్మిగడ్డ వద్ద జోతి రావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళల హక్కుల కోసం, బాలికల చదువుకోసం పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు. ఆ మహనీయుడి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, కేశెట్టి ప్రసాద్, అంజిరెడ్డి, సీతారామ్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రాజేందర్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూర్ణయాదవ్, పవన్ కుమార్,పడమటి మల్లారెడ్డి, బాబురావ్,రాకేష్ యాదవ్, జి సత్యనారాయణ, టి శ్రీహరి, పెద్దినగరాజ్, పెద్దిశ్రీను,నరేందర్ గౌడ్, శివ కుమార్, నాగరాజు, శ్రీధర్ రెడ్డి, సతీష్ యాదవ్, అలీ, సిద్ధిక్, ప్రదీప్,శివ, అజీజ్, శ్రీకాంత్ రెడ్డి, మచ్చ శ్రీకాంత్ గౌడ్, సోంనాథ్,శ్యామ్ చారి, అనిల్, నర్సింహా, బాషా, ప్రశాంత్ గౌడ్, అరుణ్ కిరణ్, బిల్లరవి, ఇమ్రాన్, బాలనర్సింహా, మామిడి శ్రీను, స్వామి, ఉష, భవాని, సంధ్య, రాణి, మీనా, రామలింగం, సందీప్ గౌడ్, ప్రవీణ్, సాహెబ్తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్ టు నాగపూర్...

ప్రధాన మంత్రి పదవి చేపట్టిన తర్వాత పదకొండేళ్లకు అంటే మార్చి30న నాగపూర్ లోని ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయాన్ని నరేంద్ర మోడీ సందర్శించటం జాతీయ స్థాయిలో కచ్చితమైన రాజకీయ సంకేతాలు ఇచ్చింది. ఔరంగజేబు సమాధికి సంబంధించి నాగపూర్‌లో అల్లర్లు జరగటం, పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లు ఆమోదం, కాశీ మధుర మసీదు మందిర వివాదాలలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొనవచ్చునని దాని కీలక ద్వితీయ నాయకుడైన దత్తాత్రేయ హొసబ్లే కాషాయ జెండా ఊపడం ఒక వరుస లోవే. త్వరలో జరిగే బీహార్, యుపి, గుజరాత్, బెంగాల్, కేరళ ఎన్నికలకు ముందు బిజెపి సంఘ పరివార్ హిందుత్వ ఎజెండాను ఉధృతం చేయబోతున్న సూచనలే.పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లు మీద జరిగిన హొరాహొరీ పోరాటం ఒక విషయాన్ని స్పష్టం చేసింది. రాజ్యాంగం 25 నుంచి 28 అధికరణాల వరకు మత స్వేచ్ఛకు ఇస్తున్న ప్రాథమిక హక్కులపై దాడిగా ప్రతిపక్షాలు ఈ బిల్లును అభివర్ణించాయి. అయితే హోం మంత్రి అమిత్ షా, బిల్లును ప్రతిపాదించిన న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజుజు మాత్రం ఇదేదో పేద ముస్లింలకు మేలు చేయడానికి తెచ్చినట్లు గొప్పలు పోయారు కానీ వారి భాష, ఇచ్చిన ఉదాహరణలు చూస్తే రాజకీయ కోణం స్పష్టమవుతుంది. ఈ పార్లమెంటు భవనం కూడా వక్ఫ్ కిందకే వస్తుందని వారు వాదిస్తారని రిజుజు ముస్లింలను ఉద్దేశించి అన్నారు. చర్చను కాంగ్రెస్ వైపు మళ్ళించి 2014 ఎన్నికలకు ముందు ఆ పార్టీ వేలాది ఆస్తులను కట్టబెట్టిందని ఆరోపించారు.

# మహిళల హక్కులకోసం పోరాడిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే...



**- పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న యాటకారి సిద్దేశ్వర్.**

శంషాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 11 తెలంగాణ పత్రిక..రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాటకారి సిద్దేశ్వర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళల హక్కుల కోసం, బాలికల చదువుకోసం పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు. ఆ మహనీయుడి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుమ్మరి యోగేందర్ తో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కవ్వగూడగ్రామ అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్ల బహుకరణ



శంషాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 12, తెలంగాణ పత్రిక..రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని కవ్వగూడ గ్రామంలో సీల్ వెల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటడ్ ఛైర్మెన్ సుబ్బ రావు సహకారంతో గ్రామంలోని అంగన్ వాడి కేంద్రానికి గ్రామ యువకుడు క్రాంతి కుమార్ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన ఆంగన్ వాడి కేంద్రం లో చదువుకునే పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు ఇబ్బంది పడుతున్నారు.కాబట్టి క్రాంతి కుమార్ కోరడం తో రెండు సీలింగ్ ఫ్యాన్స్ అందజేయడం జరిగింది. ఇంతకుముందు కూడా సుబ్బ రావు గ్రామఅభివృద్ధికి సహకారాలను అందించాడు. ఈ సందర్భంగా కావడ గ్రామానికి చెందిన రొడ్డ క్రాంతి కుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నిమిత్తం తనవంతుగా సహాయ సహాయ సహకరాలందిస్తానని క్రాంతి కుమార్ తెలిపారు.

# అంగరంగ వైభవంగా లిమ్స్ డాక్టర్ నితీష్ రెడ్డి, జన్మదిన వేడుకలు



**- ముఖ్య అతిథిగా లిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. రామ్ రాజ్**

**- డాక్టర్ నితీష్ రెడ్డి సేవా దృక్పథం అభినందనీయం డా. రామ్ రాజ్**

రంగారెడ్డి జిల్లా/ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక)శంషాబాద్ మున్సిపాలిటీలోని లిమ్స్ హాస్పిటల్లో శుక్రవారం ఉదయం డాక్టర్ నితీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడాయి. వైద్యునిగా సేవలందిస్తున్న ఆయనకు సిబ్బంది, సహచర డాక్టర్లు, స్నేహితులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన లిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. రామ్ రాజ్ మాట్లాడుతూ %-% "డాక్టర్ నితీష్ రెడ్డి సేవా దృక్పథం అభినందనీయం. రోగుల పట్ల మానవతా భావనతో సేవలందిస్తున్న ఆయన, హాస్పిటల్‌కు ఒక విలువైన ఆస్తిగా నిలుస్తున్నారు. ఆయనకు సాల్వా తో భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తున్నాం" అని అన్నారు.జన్మదిన వేడుకలో డాక్టర్ గోవర్ధన్, డాక్టర్ స్మిత, డాక్టర్ శ్వేతా, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ అనిల్ తదితరులు పాల్గొని పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నర్సులు, పరామర్శ సిబ్బంది, ఇతర హాస్పిటల్ ఉద్యోగులు కూడా కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు.

# తొండపల్లిలో అక్రమ లేవకట్టు- అధికారుల మౌనంపై సిపిఐ నేతల ఫైర్

**- 111 జీవో వ్యతిరేకంగా రియల్ ఎస్టేట్ కబ్జాలు - అధికారుల నిద్రపోతున్నా?**

శంషాబాద్, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక):శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండపల్లి గ్రామంలో జరుగుతున్న అక్రమ లేవకట్టపై సిపిఐ నేతలు తీవ్రంగా స్పందించారు. సర్వే నంబర్లు 212, 213లలో అనుమతులు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు లేవకట్టాలని, రోడ్డు స్థలాన్ని ఆక్రమించారని ఆవేదన వ్యక్తం చేశారు.రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి, ఏఐటీసీ మండల అధ్యక్షుడు అన్నపు ప్రభు మీడియాతో మాట్లాడుతూ ూ "శంషాబాద్ మండలం 111 జీవో పరిధిలో ఉంది. ఇక్కడ ఎలాంటి అభివృద్ధి పనులు ప్రభుత్వ అనుమతులు లేకుండా చేయడం పూర్తిగా చట్టవిరుద్ధం. అయినా అధికారుల సహకారంతో కొందరు రియల్టర్లు రెచ్చిపోతున్నారు" అని మండిపడ్డారు.అధికారుల మౌనమే అనుమతి అయిందా?పక్కన ఉన్న రోడ్డు స్థలాన్ని కూడా జెసిబిలతో గుంతలు వేశారు. ప్రజాధనాన్ని రౌడీశీలకు వదిలేస్తున్నారని, ఇది మౌలిక హక్కులపై దాడి అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "మున్సిపల్, మండల అధికారులు ఈ సమాచారం తెలిసినా ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కేవలం పత్రికలలో ప్రకటనలకే,పరిమితమవుతున్నారు. ప్రజలను మోసం చేస్తున్నారు" అని విమర్శలు గుప్పించారు.సత్వర చర్యలే లేకపోతే నిరసనలు తప్పవు,తక్షణమే అక్రమ పనులు ఆపకపోతే రంగారెడ్డి జిల్లా కలెక్టర్, అల్ట్రా కమిషనర్‌ను కలుస్తామని, అవసరమైతే ఉద్యమ పంథాలోకి వెళతామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు.



# ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే 198వ జయంతి వేడుకలు

**- నివాళులర్పించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**- కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**

**- బీసీ కుల సంఘనాయకులు**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఏప్రిల్ 11 తెలంగాణ పత్రిక : జ్యోతిరావు పూలే విద్య,సమానత్వం సమాజంలో దురాచారాలను రూపుమాపడంలో కీలక పాత్ర పోషించారు అని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు.ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్లో హస్మత్ పేట్ చెరువు కట్ట బతుకమ్మ కుంట వద్దమహాత్మ జ్యోతి రావు పూలే 198 వ జయంతి వేడుకలు బీసీ కులసంఘుల నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా మాధవరం కృష్ణారావు,కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ హాస్మత్ పేట్ చెరువు కట్ట పై జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలి అని బీసీ సంక్షేమ సంఘుల నాయకులు అడిగారు,దీనికి ఎమ్మెల్యే, కార్పొరేటర్ స్పందించి మా సొంత ఖర్చులతో కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం బీసీ కులసంఘ నాయకులు మట్టిశీను,సత్యనారాయణ, పోచయ్య మాట్లాడుతూ..హస్మత్ పేట్ చెరువు కట్టపై జ్యోతి రావు పూలే 198 వ జయంతి వేడుక ఘనంగా



నిర్వహించమని,ముఖ్య అతిథులుగా,మా ఎమ్మెల్యే,మా కార్పొరేటర్, మా బీసీ కులబంధువులు అందరూ హాజరై సహకరించినందుకు అభినందనలు తెలుపుతున్నాం,ఇక్కడ జ్యోతిరావు పూలే చిత్రపటం పెట్టి నివాళులర్పించడం జరిగిందని,నెక్స్ట్ టైం విగ్రహం కావాలంటే నేను అడగడంతో విగ్రహ దాతగా సొంత ఖర్చులతో పెట్టిస్తానని మా ఎమ్మెల్యే చెప్పడం తో బీసీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.ఇదే విషయమై ఎమ్మెల్సీ కవిత అసెంబ్లీ వద్ద జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు విషం పై 119 డివిజన్ బీసీ కుల సంఘ నాయకులు ఎమ్మెల్సీ కవితకు పూర్త సహకారం అందిస్తామన్నారు. హైదరాబాదులో అందరి కంటే ఫస్ట్ మేమే జ్యోతిరావు పూలే ఫోటో పెట్టి 119 డివిజన్ లో బీసీ నాయకులు అందరూ కలిసి జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాము.రాబోయే



జయంతి కల్లా కాంస్య విగ్రహం ఏర్పాటు చేసుకొని ఇంకా మంచిగా వేడుకలు నిర్వహిస్తామని పోచయ్య అన్నారు..ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, హరినాథ్, నరేందర్ గౌడ్,కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్ రావు,మట్టి శ్రీనివాస్,మక్కల సత్యనారాయణ,పిట్ల రాజు ముదిరాజ్,బుర్రి యాదగిరి,పోచయ్య,రాజు గౌడ్,ఖదీర్,కోమటి బాల రాజ్,నాగేష్,శ్రీనివాస్ రెడ్డి,రాజు గౌడ్,వాసు యాదవ్, చందుయాదవ్, మిరాజ్,కుమ్మరి బాలరాజ్,అశోక్,గణేష్ చారి, ఐలేష్,సంపత్, మక్కల అశోక్, బలవంత రెడ్డి,సంఘాల నాయకులు శ్రీకృష్ణ,మహిళా అధ్యక్షురాలులలిత,ఉదయ్ రాణి,సరోజినీ, దేవి, సునంద, కమల,ఉమా,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొని ఘన నివాళులర్పించారు..

# తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు శంషాబాద్ సిద్ధం

- ఏప్రిల్ 21, 22 తేదీలలో మహాసభలుం విజయవంతం చేయాలని పిలుపు
- భద్రతా లేకుండానే పనిచేస్తున్న లక్షలాది భవన కార్మికులు-పర్వతాలు
- కార్మికుల హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తాం -ఏఐటీయూసీ
- శ్రమదోపిడీ, నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడిన కార్మిక సంఘం నేతలు
- రాష్ట్ర స్థాయి మహాసభల పోస్టర్ల విడుదల చేసిన నేతలు
- కార్మికుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా చర్చలు - శంషాబాద్‌లో కీలక సభ

రంగారెడ్డి జిల్లా / ఏప్రిల్ 11/తెలంగాణ పత్రిక/శంషాబాద్: తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 21, 22 తేదీలలో శంషాబాద్ పట్టణంలోని ఎలైట్ హోటల్‌లో జరగనున్నాయి. ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు.శుక్రవారం నాడు శంషాబాద్‌లో మహాసభల పోస్టర్లను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. "భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులు ప్రాణభద్రతల లేకుండా బహుళ అంతస్తులలో పనిచేస్తున్నారు. వలస కార్మికులకు సురక్షిత పరికరాలు లేకుండా తక్కువ జీతాలతో శ్రమ దోపిడీ జరుగుతోంది. ప్రమాదాలు జరిగినపుడు కంపెనీలు బాధ్యత తీసుకోకుండా, నష్టపరిహారం ఇవ్వకుండా కార్మికులను వారి ప్రాంతాలకు తరలిస్తున్నాయి," అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో గతంలో కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేసి ఎక్స్ గ్రేషియా పొందించిన సందర్భాలను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి గుర్తు



చేశారు.రాష్ట్ర మహాసభల్లో భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్టు, రాష్ట్రవ్యాప్తంగా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించనున్నట్టు భవన నిర్మాణ కార్మిక సంఘం నేత ప్రవీణ్ గౌడ్ తెలిపారు. ఈ మహాసభలను విజయవంతం చేయడానికి జిల్లాలోని కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఎస్. మల్లేష్, కన్యగారి నరసింహారెడ్డి, నర్రగిరి, సక్కురు నాయక్, అన్యపు ప్రభు, ఎండి షకీల్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మనిషిని మహోన్నతుడిగా తీర్చేది విద్య ఒక్కటే...



**- మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్**

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 11 ( తెలంగాణ పత్రిక ) మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒకటే అని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.అందరికీ విద్యను అందించేలా కృషిచేసిన మహనీయుడు, తత్వవేత్త, సంఘ సంస్కర్తమహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా సైనిక్ పూరి లో జరిగిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూసమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవాతావాది



పూలే.సామాజిక ఉద్యమాల మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే చదువు లేనిదే జ్ఞానం లేదు, జ్ఞానం లేనిదే పురోగతి లేదు అనే సత్యాన్ని గ్రహించి 19వ శతాబ్దపు తొలినాళ్లలో నిమ్న జాతుల కోసం, మహిళల కోసం దేశంలో మొదటిసారిగా పాఠశాలలను ఏర్పరిచిన మహనీయుడు జ్యోతి రావు పూలే. విద్యావ్యాప్తి ద్వారా కుల వివక్షతను, సాంఘిక దురాచారాలను, మూఢనమ్మకాలను నిర్మూలించేందుకు కృషి చేశారు. కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతలకు వివక్షతలకు గురయిన బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. జ్యోతిరావు పూలే అభిమానులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరిలో ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు





కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11. కోటగిరి మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో జన్మదిన వేడుకలను ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హరిహారపుత్ర అయ్యప్పస్వామి జన్మదినం సందర్భంగా శ్రీసాయి అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా శ్రీసాయి అయ్యప్ప అలయకమిటి చైర్మన్. పోల విఠల్ రావు గుప్తా మాట్లాడుతూ.... అయ్యప్పస్వామి పుట్టినరోజు సందర్భంగా స్వామివారికి పంచబృతాబిషేకం,ఉయ్యాల కార్యక్రమం,పద్దెనిమిది మెట్ల పూజ,భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తుల కొరినకోరికలు తిరుస్తూ కొంగుబంగారంగా అయ్యప్ప స్వామి నిలిచారన్నారు .అయ్యప్పని నముకున్నవారికి అన్ని శుభలే జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ.కార్యక్రమంలో పోల అశ్విన్ సెట్, నిశాంత్ సెట్ గోగినేనిహన్మంతరావు,సాయిలుశంకర్,శివకుమార్,అరవింద్,గంగప్రసాద్ గౌడ్,సత్యనారాయణ,అరుణ్ గౌడ్,మధు,సాయిబాబా,బర్ల సునీల్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రను శాంతియుతంగా నిర్వహాణకై 1300 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీస్ కమీషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-11 నిజామాబాద్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ నుంచి డివిజన్ పరిదిలోని ఈ నెల 12న నిర్వహించే హనుమాన్ జయంతి, శోభాయాత్ర, అన్నదాన కార్యక్రమాలు శాంతియుతంగా నిర్వహించాలని పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్., తెలియజేశారు.ఇందుకోసం నిజామాబాద్ ఖమ్మం, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి , ములుగు , మహబూబాబాద్ జిల్లాల నుండి పోలీస్ సిబ్బంది మరియు టి ఎస్ ఎస్ పి బెటాలియన్ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వాహణ కోసం దాదాపు 1300 మందితో ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.నిజామాబాద్ డివిజన్ పరిధిలలో హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా శోభాయాత్ర ప్రారంభం నుండి చివరి వరకు దారి పోడువున " సి.సి కెమెరాలు , డ్రోన్ కెమెరాలు ఏర్పాట్లు, బైనాక్యూలేర్లతో పర్యవేక్షణ, పాత నేరస్థులపై నిఘా పటిష్ట పర్చడం జరిగింది. అన్ని చోట్ల పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా ప్రతీ ఒక్కరు అన్ని రకాల జాగ్రత్తలు వహించాలని, శోభాయాత్ర సందర్భంగా అవసరమైనజాగ్రత్తలు వహించాలని , శోభాయాత్ర ప్రారంభం నుండి ప్రశాంతంగా సాగేందుకు యాత్ర నిర్వాహకులు, భక్తులు యాత్రలో పాల్గొనే ప్రజలు నిబంధనల ప్రకారం నడుచుకుంటు పోలీసులకు సహకరించాలని, శోభాయాత్రను అందరు శాంతి యుతంగానే జరుపుకోవడం అందరికి శ్రేయస్సుకరమని, ఎలాంటి రూమర్లును నమ్మవద్దని, ప్రతిఒక్కరు స్నేహభావంగా ఉండాలని తెలియజేశారు.తేది.12-04-2025 నాడు ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఈ దిగవ తెలియజేసిన రోడ్డు మార్గంలో తమరి వాహనాలు వెళ్ళవలెను. ఈ దిగవ చూపబడిన ప్రకారం వాహనాల ట్రాఫిక్ డైవర్షన్ గలదు.హైదరాబాద్, ఆదిలాబాద్, వరంగల్ వెల్లు బస్సులు ఆర్టీసీ బస్ స్టాండ్, జెడ్పి "టి" రోడ్, నిర్మల హృదయ స్కూల్ ముందు నుండి అంబెడ్కర్ కాలనీ, దుబ్బ రోడ్, గిరిరాజ్ కాలనీ నుండి బైపాస్ రోడ్డు చేరుకోవాలి.బోధన్ నుండి వచ్చి పోయే వాహనాలు:-అర్సపల్లి రైల్వే గేట్ నుండి కొత్త కలక్టరేట్, కాంటేశ్వర్ బై పాస్, కంటేశ్వర్ టెంపుల్ టి" జంక్షన్, ఎన్టీఆర్ చౌరాస్తా, ఆర్టీసీ బస్ స్టాండ్ చేరుకోవాలి.బాన్స్ వాడ నుండి వచ్చి పోయే వాహనాలు:వర్ని చౌరాస్తా నుండి పులాంగ్ సర్కిల్, కోర్ట్ సర్కిల్, ఎన్టీఆర్ చౌరస్తా, రైల్వే స్టేషన్ ఆర్టీసీ బస్సు స్టాండ్ చేరుకోవాలి.నిజామాబాద్ డివిజన్ మొత్తం సిబ్బంది పోలీస్ కమీషనర్, అదనపు పోలీస్ కమీషనర్లు , ఎ.సి.పిలు, సి.ఐ లు, ఎస్.ఐ లు. ఎ.ఎస్.ఐ లు, హెడ్ కానిస్టేబుల్స్ , కానిస్టేబుల్స్ , మహిళా కానిస్టేబుల్స్ , స్పెషల్ పార్టీలు అండ్ ఇతర సిబ్బంది దాదాపు 1300 మంది బందోబస్తులో విధులు నిర్వహించడం జరుగుతుంది.

## "అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే...




ఎల్లారెడ్డి, ఏప్రిల్11(తెలంగాణ పత్రిక):సామాజిక రుగ్మతలు,దురాచారాలను పారదోలేందుకు అవిశ్రాంతంగా కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే సదాశివనగర్ మండలం మర్కల్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి అన్నారు.మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా కళాశాల ఆవరణలో జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులతో కలిసి కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలో అణగారిన వర్గాలకు తగిన గౌరవం దక్కాలంటే విద్యతోనే సాధ్యం అని గుర్తించిన పూలే,విద్యను నేర్చుకోవాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారన్నారు.ప్రత్యేకించి బాలికల విద్య కోసం పాఠశాలలు నెలకొల్పి ప్రత్యేక కృషి కొనసాగించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఘనంగా రామాలయ 25వ వార్షికోత్సవం



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11కోటగిరి మండలంలోని నాగేంద్రపూర్ క్యాంప్ లో శ్రీరామాలయ 25వ. వార్షికోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు భక్తి శ్రద్ధలతో ఆలయంలోని విగ్రహాలకు అభిషేకాలు ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలను కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణం చేపట్టి నేటికీ 25 సంవత్సరాలు పూర్తి కావడంతో వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబా పూలే జయంతోత్సవం



చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 11. అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు కడారి గంగరాజు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే 198వ జయంతోత్సవ కార్యక్రమాన్ని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ హాజరై మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసిన మహనీయుడు పూలే అని అన్నారు. అనంతరం మాచర్ల వినయ్ - సౌజన్య మాజీ జెడ్పిటిసి,రిటైర్డ్ ఉద్యోగులు ఎనగందుల రాజయ్య, కడారి రాజలింగం మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడుగా ఎంతో ప్రఖ్యాత ఆదరణలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో సెక్స్ వర్కర్లకు లేబర్ కార్డులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-11 పంపిన చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. సునీతనిజామాబాదు జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత చేతుల మీదుగా 13 మంది మహిళా సెక్స్ వర్కర్లకు లేబర్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా నిన్న ఐడిఓసిలో జరిగిన ఒక కార్యక్రమంలో 8 మంది మహిళా సెక్స్ వర్కర్లకు కుట్టు మిషన్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ యోహాన్, స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ జ్యోతి, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి, కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్మయి, స్నేహ టిఐ ప్రాజెక్టు మేనేజర్ బాలరాజు, జిఎన్ఎమ్ మౌనిక, కౌన్సిలర్ అన్విత, హెచ్ఆర్డీలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి అంబేద్కర్ సంఘం అధ్యక్షునిగా పుప్పల దత్తాత్రి ఎన్నిక



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11.కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం నూతన కమిటీని ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా పుప్పల దత్తాత్రి,ఉపాధ్యక్షుడిగా చిన్న గంగారం, కార్యదర్శిగా పుప్పల గణేష్, అర్జున్, కోశాధికారిగా పుప్పల సాయిలు, ఉపకోశాధికారిగా దేవదాస్ ప్రచార కార్యదర్శి వినోద్ కుమార్ లను ఏకగ్రీవంగా గ్రామస్థులు ఎన్నుకున్నారని నూతన కమిటీ అధ్యక్షులు దత్తాత్రి పాత్రికేయులతో తెలిపారు.

## బోధన్ పోలీస్ స్టేషను పర్యవేక్షించిన పోలీస్ కమీషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-11 శుక్రవారం మధ్యాహ్నం సమయంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య, ఐ.పి.యస్. బోధన్ పోలీస్ స్టేషన్ పర్యవేక్షించడం జరిగింది.

**ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్**

**1)పోలీస్ స్టేషన్ మొత్తం కలియతిరిగి పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు**

**2)రిసిప్షన్ సెంటర్ పనితీరును , కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకు న్నారు.**

**3)5%వా% విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకొని మొత్తం చూసారు.**

**4)వాహనాల పార్కింగ్ చూసారు.**

**5)రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రధానంగా ఎక్కువ ప్రమాదాలు ద్విచక్ర వాహనాదారులకు జరుగుతున్నందున, తప్పనిసరి హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు.**

**6)గంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ఎవరయిన గంజాయికి బానిస అవుతే వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు , దాని నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.**

**7) సైబర్ మోసగాండ్ల నుండి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు**

**8)గెమింగ్ అప్ ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహి%శీ%చాలని అన్నారు.9)సిబ్బ%శీ%ది సాధక బాధలు ప్రతీ ఒక్కరిని అడిగి తెలుసుకొనఏసిపి**

**ఈ సందర్భంగా బోధన్ ఏసిపి శ్రీనివాస్, బోధన్ టౌన్ ఎస్ హెచ్ ఓ వెంకట్ నారాయణ లు పాల్గొన్నారు.**

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-11 తలసేమియా బాధితుల కోసం టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పేర్కొన్నారు. టీఎన్జీవోస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గృహకల్ప కార్యాలయంలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేస్తే టీఎన్జీవోస్ ప్రతినిధులు సేవాకార్యక్రమాల్లోనూ ముందుండడం అభినందనీయమన్నారుత్వరలో నిజామాబాద్‌లో రక్తదానం శిబిరంఉద్యోగులు ఆర్నెల్లకొకసారి రక్తదానం చేస్తే తలసేమియా బాధితులకు ఎంతో సేవ చేసినవారవుతారని టీఎన్జీవోస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ పేర్కొన్నారు. తలసేమియా బాధితుల కోసం రాష్ట్ర టీఎన్జీవోస్ శాఖ భారీ ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటుచేయడం సంతోషకరమన్నారు. త్వరలో నిజామాబాద్‌లోనూ మెగా రక్తదానశిబిరం ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

## వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని నిజామాబాద్ నగరంలో అన్ని మస్జిద్ల లో నిరసన వ్యక్తం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-11 శుక్రవారం నమాజు తర్వాత ప్రతి ఒక్క మసీదులలో వక్ఫ్ బోర్డు నిరాసన వ్యక్తం చేయాలని. ముస్లిం పర్సనల్ లా కమిటీ తరపున పిలుపునిచ్చారు . నిజామాబాద్ నగరంలో ముస్లిం పర్సనల్ లా కమిటీ ఆధ్వర్యంలో ఖురేషి మజీద్ నందు పెద్ద ఎత్తున నిరాసన తెలుపుతూ ఖజి బాబార్ , ఇమామ్ అన్వర్ ఉల్లా ఖాద్రి మాట్లాడుతూ మోడీ గవర్నమెంట్ ఎప్పుడు హిందూ ముస్లింల పట్ల చిచ్చు పెట్టడానికి తప్ప వేరే ఆలోచనలు ఉండయని ఏదో ఒక విధంగా ముస్లిం మైనారిటీ లా లో బలత్కారంగా చూరబడి ఇలాంటి బిల్లులు అమలు చేస్తారని తెలిపారు. వక్ఫ్ బోర్డు బిల్లును త్వరగా తిరిగి వాపస్ తీసుకోవాలని హెచ్చరించారు. వక్ఫ్ భూములు మజీద్ లకు ,మదర్సాలకు ,స్మశానవాటికలకు చెందినవి . త్వరగా బిల్లును తిరిగి తీసుకోకపోతే వచ్చే రోజుల్లో చెడు అనుభవాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మసీద్ సదర్ నుస్రత్, ఫయాజ్ ఉద్దీన్, తమిజ్ వద్దిన్, తాహిర్, షాదాబ్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# శనివారం మద్యం దుకాణాలు బంద్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-11నగరంలో హనుమాన్ జయంతి సందర్భంగా మద్యం, కల్లు దుకాణాలు మూసివేయాలని సీపీ సాయి చైతన్య ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు.శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 వరకు మద్యం దుకాణాలు, బార్లు, కల్లు దుకాణాలు, కల్లు డిపోలు బంద్ పాటించాలని పేర్కొన్నారు. ఎక్కడైనా నిబంధనలు విరుద్ధంగా దుకాణాలు తెరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఆదేశాలు జారీ చేశారు.




# విద్యుత్ అంతరాయం...

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 11 :- ఇచ్చోడ, నర్సాపూర్ సబ్ -స్టేషన్ పరిధి లోని అన్ని గ్రామాలలో విద్యుత్తు అంతరాయం ఉంటుంది. కావున ఇచ్చోడ మండల ప్రజలు తేదీ 12.04.2025 శనివారం రోజున 33/11%ఖ౧% ఇచ్చోడ సబ్ స్టేషన్ మెయింటనెన్స్ కావున ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు సరఫరా నిలిపివేయడం జరుగుతుంది.ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులందరు సహకరించగలరని మనవి.



# అక్షర దీప్తి సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబాపులే చిత్రపటానికి నివాళ్లు అర్పించిన బోథ్ ఎమ్మెల్యే

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 11 : బోథ్, నేరడిగొండ మండల కేంద్రంలో తమ నివాసంలో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, స్ఫూర్తిప్రదాత మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించి మాట్లాడుతూ వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళ వర్గాల అభ్యున్నతి కోసం పూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనది. కుల, లింగ వివక్షకు తావు లేకుండా సమానత్వం, విద్య, హక్కుల పరిరక్షణ ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయన్న వారి ఆలోచనే తొమ్మిదిన్నరేళ్ల బిఆర్ఎస్ పాలనకు స్ఫూర్తి.వేల కోట్లతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ వర్గాల అభ్యున్నతి కోసం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి విజయవంతంగా అమలు చేశారు. మహాత్మ జ్యోతి రావు పూలే విదేశీ విద్యా పథకం ప్రారంభించి బడుగు బలహీన వర్గాల బిడ్డలకు అత్యున్నత విదేశీ విద్యను అందించారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఆడబిడ్డకు పెళ్ళికి సాయం చేశారు. బాల్యవివాహాలు కట్టడి



చేసి, సామాజిక మార్పుకు నాంది పలికారు.పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలు స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు అందరం పునరంకితం అవుదాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపనలో భావితరాలకు స్ఫూర్తి జ్యోతిబా పూలే : ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 11.బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి జ్యోతిబా పూలే అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా మండలంలోని అర్నకొండ గ్రామంలో పూలే విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ జ్యోతిబా పూలే కులవివక్ష, లింగ అసమానతల వంటి సామాజిక అన్యాయాల గురించి పోరాడటమే కాకుండా భారత దేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాల ప్రారంభించిన మహనీయుడన్నారు.ఈ కార్యక్రమంలో కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, డీసీసీ వర్కింగ్



ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, కొట్టే అశోక్,నాయకులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి గుడిలో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం..



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 11.వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం అన్నప్రసాద వితరణను దాతల సహకారంతో చేయుచున్నారు. ఇందులో భాగంగా ఈ శుక్రవారం 8 వ వారం మల్లారెడ్డి పల్లి గ్రామ వాస్తవ్యులు కర్రె స్వస్తిక్ యాదవ్ 14 వ జన్మదినం సందర్భంగా వారి తల్లిదండ్రులు కర్రె మమత - సాయిలు యాదవ్ దంపతులు (హోంగార్డు) అన్నప్రసాద వితరణ కొరకు 1116/- అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ..ఇక్కడ స్వయంబు వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ చేసి రాత్రి 8 గంటల నుండి 10గంటల వరకు గణేష్ కళాబృందం కళాకారులచే భజన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గణేష్ కళాబృందం అధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్,కొలిపాక రామస్వామి,కొలిపాక శ్రీనివాస్,బండారి రవి పటేల్, నల్లవెల్లి భవాని శంకర్,గోనెల నర్సయ్య,రాయణవేణి కనుకయ్య,రాయణవేణి అంజి,పూదరి సమ్మయ్య, రాజేష్,అనిల్ , కాంతాల సంపత్ రెడ్డి,ఆలయ అర్చకులు ముక్తవరపు శ్రీధరాచార్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి ఉత్సవ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్జగిత్యాల జిల్లా కొండగట్టులో మూడు రోజులు జరుగుతున్న ఆంజనేయ స్వామి వారి చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. అనంతరం ఆలయ అధికారులతో ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. మాల విరమణ కోసం అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లను, భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని చెప్పారు, స్నానమాచరించే కోనేరుని పరిశీలించారు. ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా అలాగే మంచినీరు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, డీఎస్పి రఘు చందర్, కొండగట్టు ఆలయ అధికారులు , జిల్లా పంచాయతీ



అధికారి మదన్ మోహన్ , వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11:స్వర్గీయ మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ ఇతర ముఖ్య నేతలు హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నగర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలోని శాతవాహన యూనివర్సిటీ వద్ద గల పూలే విగ్రహానికి మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ , నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం , కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఇతర ముఖ్య నేతలు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..అణగారిన వర్గాల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం పోరాడి, వారి జీవితాల్లో వెలుగు నింపిన మహాత్మా జ్యోతి భాపూలే ఆలోచనలతో ఈ భారత దేశం నిర్మించబడింది.భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ సైతం మహాత్మ జ్యోతిబాపూలే నా గురువు అని, వారే నాకు ఆదర్శం అని



పేర్కొన్నారు అంటే పూలే ఘన చరిత్ర ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చు అక్షరాస్యత మహిళలు అణిచివేతకు గురవుతున్న కాలంలో రాత్రి బడులు స్థాపించి మహిళా పాఠశాలలు నెలకొల్పి విద్యా ప్రధానం చేసి మహాత్మునిగా కీర్తించబడినారు, వారి ఆశయాల సాధన కోసం వారు కన్న కలల సామ్రాజ్యాన్ని స్థాపించడం కోసం దేశంలోని ప్రతి పౌరుడు కృషి చేయాలని కోరుతున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి తాజ్, బానోతు శ్రవణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, గడ్డం విలాస్ రెడ్డి, చర్ల పద్మ, మల్లికార్జున రాజేందర్, మల్యాల సుజిత్ కుమార్, మల్లేశం, మునిగంటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గావ్ చలో బస్తి చలో...

గొల్లపల్లి ఎప్రిల్ 11(తెలంగాణ పత్రిక)వికసిత్ భారత్ లక్ష్యంగా అవినీతి రహిత పారదర్శక పాలన అందిస్తున్న భారతీయ జనతా పార్టీని తెలంగాణలో ఆదరించాలని ధర్మపురి నియోజకవర్గ మాజీ కన్వీనర్ కస్తూరి సత్యం పేర్కొన్నారు బిజెపిఆవిర్భావవారోత్సవాల్లో భాగంగా గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అయోధ్య కరసేవకులను సన్మానించారు పలువురు గ్రామ పెద్దలను కలిసి పార్టీకి మద్దతు తెలియజేయాలని కోరారు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కేంద్రంలో వేగవంతమైన సంస్కరణలతో కాలానుగుణంగా అవసరమైన చట్టాలు రూపొందిస్తూ ప్రపంచంలో భారత్ ను ప్రబలమైన ఆర్థిక శక్తిగానిలపడానికి కృషి చేస్తోందన్నారు అవినీతి నిత్య కుంభకోణాలు తోపాటు మావోయిస్టు తీవ్రవాదం లాంటి సమస్యలకు పరిష్కారం చూపని కాంగ్రెస్ పార్టీ తన వారసత్వ రాజకీయాలతో దేశంలో ప్రాభవం కోల్పోయిందని తెలంగాణలో ఆరు హామీల పేరిట రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని రాబోవు స్థానిక సంస్థల



ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారుఇట్టి కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ కొక్కు లక్ష్మణ్ పార్టీ ఉపాధ్యక్షుడు భీమ మహేష్ పార్టీ కార్యదర్శి సాయిని రాజు సీనియర్ నాయకులు పాదం మహేష్ పటేల్ ఏలేటి లింగారెడ్డి ఉప్పమల్ల సత్తన్న అనుమండ్ల రాఘవరెడ్డి బైరం నారాయణ స్థానిక నాయకులు జంగిలి నరసయ్య సామ అనంతరెడ్డి బొల్లం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ఆన్ వీల్స్' అమలుపై సన్నాహక సమావేశం

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11: త్వరలో ప్రారంభించనున్నఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం అమలుపై శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆరు మండలాలకు ఎంపీడీవోలు, తహసీల్దార్లతోపాటు వివిధ శాఖలకు చెందిన అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల చెంతకే వెళ్లి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నఉద్దేశంతో చేపట్టిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు తోడ్పాటునందించాలని కోరారు. గ్రామ సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయానికి ప్రత్యేకమైన యాప్ ను రూపొందిచామని, ఈ యాప్ ద్వారా ప్రజల నుంచి వచ్చే విన్నపాలను పరిష్కరించేందుకు రోజుకు మూడు గ్రామాలకు ప్రత్యకంగా తయారు చేయించిన వాహనంలో అధికారులతో కలిసి వెళ్లడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామాలకు వెళ్లినప్పుడు యాప్ ద్వారా తెలియజేసిన సమస్యల గురించి తెలుసుకొని అప్పటికప్పుడు వాటిని పరిష్కరించాలన్నదే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. మంచి ఉద్దేశంతో చేపట్టే ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు



పూర్తిస్థాయిలో సహకరించాలని, సమస్యల పరిష్కరించేందుకు పాటుపడాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఇంజినీర్లు రవి ప్రకాశ్, మంజులా భార్గవి, తహశీల్దార్లు కె.వరలక్ష్మి, బత్తుల భాస్కర్, విజయ్ కుమార్, ఎంపీడీవోలు విజయ్ కుమార్, శ్రీనివాస్, ప్రవీణ్, వై.శశికళ, డిప్యూటీ తహసీల్దార్లు సమ్మయ్య, నర్సింహచారి, గోపాల్, సత్యనారాయణ, ఏఈలు సురేందర్ రెడ్డి, స్నేహజ్యోతి, వ్యవసాయ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్, సంతోష్ తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు

# కోరుట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నిరసన...

కోరుట్ల తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 11.బి ఆర్ ఎస్ పార్టీ కల్వకుంట్ల కవిత జనసేన పార్టీ అధ్యక్షులు ఏ.పి.ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర అధినాయకత్వం వారి ఆదేశాలతో కోరుట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ప్రెస్ మీట్లో కవిత తన యొక్క అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనిచో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటది అని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ పది సంవత్సరాలు తన యొక్క రాజకీయ ప్రస్థానాన్ని ప్రజాక్షేత్రంలో గడిపి ఎన్నో ఒడిదుడుకులు ధైర్యంగా ఎదుర్కొని మరెన్నో అవమానాలను భరిస్తూ సొంత పార్టీని 100% స్ట్రైక్ రేట్ తో గెలిపించుకున్న గొప్ప ధీశాలి అని తన లాగా కుటుంబ పాలనలో రాజకీయ పబ్బం గడిపిన వ్యక్తి కాదు అని తెలియజేశారు. సీరియస్ పొలిటీషియన్ అంటే కవిత తన యొక్క రాజకీయ జీవితములో చేసిన అన్యాయాలు అక్రమాలు లిక్కర్ స్కాంలు కాదని తన జైలు జీవితాన్ని మర్చిపోవధన్ని హితవు తెలిపారు. నిజనికి పవన్ కళ్యాణ్ సీరియస్ పొలిటీషియన్ కాదు అని అతను ప్రజా జీవితాల్లోని సుఖసంతోషాల్లో తోడు ఉండే ప్రజా నాయకుడు అని ఎల్లప్పుడూ మహిళలకు



ప్రప్రథమ స్థానం ఇస్తూ గౌరవప్రదమైన సముచిత స్థానం కల్పించే నాయకుడు అని గుర్తు చేశారు, ఆ ఒక్క కారణంతోనే జనసైనికులు ఓపికతో ఉన్నారని గుర్తుచేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు వొద్నాల రామారావు జనసైనికులు సాయికృష్ణ,విజయ్, శశి, కరుణాకర్, ప్రశాంత్, అరవింద్, అనిల్, సంపత్, జగదీశ్, సురేష్, ప్రదీప్,అభినవ్ పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిబా పూలే జయంతోత్సవం


చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 11.అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు కడారి గంగరాజు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే 198వ జయంతోత్సవ కార్యక్రమాన్ని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ హాజరై మాట్లాడుతూ బడుగు బలహీన



వర్గాల కోసం కృషి చేసిన మహనీయుడు పూలే అని అన్నారు. అనంతరం మాచర్ల వినయ్ - సౌజన్య మాజీ జెడ్పిటిసి,రిటైర్డ్ ఉద్యోగులు ఎనగందుల రాజయ్య, కడారి రాజలింగం మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడుగా ఎంతో ప్రఖ్యాత ఆదరణలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా ప్రభుత్వ పాలన

## మామిడాలపల్లి వాసి గుడిపాటి నవీన్ రెడ్డికి డాక్టరేట్ ప్రధానం..



**- చరవాణిలో అభినందనలు తెలిపిన చింతల శ్యామ్ సుందర్ రెడ్డి..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 11.వీణవంక మండలం మామిడాలపల్లికి చెందిన గుడిపాటి వెంకట్ రెడ్డి - అరుణ దపంతుల కుమారుడు గుడిపాటి నవీన్ రెడ్డి , అస్సాం అగ్రికల్చర్ యూనివర్సిటీలో డాక్టర్ అంజుమోని దేవి ఆధ్వర్యంలో పీహెచ్డీ పూర్తి చేసి అధికారికంగా అస్సాం రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ఆచార్య చేతులమీదుగా డాక్టరేట్ అందుకున్నారు. మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతల శ్యాంసుందర్ రెడ్డి చరవాణిలో మాట్లాడి అభినందనలు తెలిపారు..

## మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి. ఎస్ లత మరియు కరీంనగర్ స్థానిక సంస్థల ఎం ఎల్ సి ఎల్ రమణ లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ కారణంగా దళితులు, బడుగు బలహీన వర్గాల పట్ల తీవ్ర వివక్షతకు గురయ్యేవారని అన్నారు. 1827 లో మహిళలను సమానంగా చూడటం అనే ఆలోచన కూడా చాలా కష్టమని, అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని కలెక్టర్ అన్నారు.బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు.అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు మంచి విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల ఏర్పాటు, బీసీ స్టడీ సర్కిల్, ఎస్సి స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జి.సునీత , కలెక్టరెట్ ఏ ఓ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు,ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

**- రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**
**- 34 కోట్లతో నేతన్న లకు లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి**
**- నేతన్న జీవనోపాధి కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా 900 కోట్ల ఆర్డర్లు అందించాం**
**- అపెరల్ పార్క్ లో మరో పరిశ్రమ యూనిట్ ను ప్రారంభించిన మంత్రులు**





సిరిసిల్ల, ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో 7.6 ఎకరాల విస్తీర్ణంలో 62 కోట్లతో లక్షా 73 వేల చదరపు అడుగుల పంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్( టెక్స్ పోర్ట్)యూనిట్ ను శుక్రవారం చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమ శిలా ఫలకాన్నీ ఆవిష్కరించారు. యూనిట్ లోని ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం యూనిట్ లోని ఉద్యోగుల తో ముచ్చటించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, నేతన్నల జీవనోపాధి కల్పించే విధంగా సిరిసిల్ల గడ్డ మీద వర్కర్ టూ ఓనర్, అపెరల్ పార్క్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతన్నలు, నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, వీరిని దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతులు కల్పిస్తూ రాష్ట్ర యువతకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. 20 వేల 600 కోట్ల రూపాయల రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, నేతన్న లకు కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా 34 కోట్ల రూపాయలతో లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి చేశామని మంత్రి తెలిపారు. నేతన్న లకు పెండింగ్ లో ఉన్న 914 కోట్ల బకాయిలు విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఒకే రోజు వివిధ పథకాల క్రింద 290 కోట్ల నిధులు జమ చేసామని, చేనేత భరోసా, చేనేత బీమా పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని శాఖలలో అవసరమైన వస్త్రాలను చేనేత కార్మికుల ద్వారానే కొనుగోలు చేస్తున్నామని, ఇప్పటికే కార్మికులకు 900 కోట్ల రూపాయల ఆర్డర్స్ ప్రభుత్వం అందించిందని అన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే వర్కర్ టు ఓనర్ కార్యక్రమం పునరుద్ధరిస్తామని అన్నారు.చేనేత రంగానికి చెందిన పరిశ్రమలను సిరిసిల్ల , వరంగల్ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామని, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న చేనేత కార్మికులు తిరిగి వచ్చేలా మౌలిక వసతుల కల్పన కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఏ పని చేసినా తెలంగాణ ప్రజల కష్ట ఫలితం మాత్రమేనని అన్నారు. కేంద్రాన్ని పోషించే రాష్ట్రాలలో తెలంగాణ మందు వరుసలో ఉంటుందని అన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,గత కాంగ్రెస్ హయాంలో నేతన్నలు కాపాడేందుకు వీలుగా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. నేతన్న లకు అంత్యోదయ కార్డులను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. టెక్స్ పోర్ట్ సంస్థ ప్రతినిధులతో చర్చించి వారికి ఉన్న సమస్యలను పరిష్కరించి నేడు ఈ పరిశ్రమను ప్రారంభించామని అన్నారు. సిరిసిల్ల నేతన్న లకు దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.వేములవాడ దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. శాతవాహన విశ్వ విద్యాలయాన్ని తమ ప్రభుత్వం స్థాపించిందని, దీనికి సంబంధించి ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాలలను మళ్లీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో నీటి పారుదల సౌకర్యం, రహదారుల సౌకర్యం, విద్యా, వైద్య సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని, అన్ని రంగాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచుతామని అన్నారు. స్థానికులకు వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించే ఇటువంటి పరిశ్రమకు భవిష్యత్తులో ఎటువంటి అవసరమున్న ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని అన్నారు.బీసీ సంక్షేమం , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, బెంగళూరు నగరానికి చెందిన టెక్స్ పోర్ట్ సంస్థ అప్పెరల్ పార్క్ లో 62 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని, భవిష్యత్తులో పరిశ్రమ విస్తరణకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, టెక్స్ పోర్ట్ సంస్థ ఇక్కడ మరింత విస్తరించాలని, స్థానికులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలలో అవసరమైన బట్టలను చేనేత కార్మికుల నుంచి సేకరిస్తున్నామని, మహిళా సంఘాలకు ప్రభుత్వం రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించిందని వీటి ఆర్డర్లను కూడా సిరిసిల్ల నేతన్న లకే ప్రభుత్వం అందించిందని అన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం సన్న బియ్యం పథకం అమలు చేస్తుందని వివరించారు. లిప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, చేనేత కార్మికులకు లక్ష రూపాయల రుణ మాఫీ పూర్తి చేశామని, మహిళా సంఘాలలో ఉన్న 65 లక్షల మంది మహిళలకు ఉచిత 2 చీరలు పంపిణీ చేయాలనే నిర్ణయించి ఆ ఆర్డర్ ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు.ఈ ప్రాంతంలో కాటన్ పరిశ్రమ, పాలిస్టర్ పరిశ్రమ, అనుబంధ రంగ పరిశ్రమలు తీసుకొని రావాలని, ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఆయన మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల చిరకాల కోరిక నూలు డిపోను కూడా వేములవాడ పట్టణంలో 50 కోట్లతో ఏర్పాటు చేసుకున్నామని, దీని వల్ల 99 సంఘాలకు ఇప్పటివరకు సబ్సిడీ పై నూలు అందించామని అన్నారు. అనంతరం పరిశ్రమలో శిక్షణ పొందిన మహిళలకు నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, కంపెనీ సీఈఓ చంద్రశేఖర్ ఎస్పీ మహేష్ బీ గీతే, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధా బాయ్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ రాఘవేందర్, ప్రజా ప్రతినిధులు ప్రజలు కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోదురుపాక రింగ్ రోడ్డు, వాటర్ ట్యాంక్ దగ్గర బస్సులు ఆపేలా చేయాలని వినతిపత్రం అందజేత...

**- మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రం అందజేసిన గ్రామస్తులు**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,11)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక రింగ్ రోడ్ వద్ద మాత్రమే ఆర్టీసీ బస్సులను ఆపుతున్నారు కానీ ముందున్న మరో స్టాప్ వాటర్ ట్యాంక్ దగ్గర బస్సులను ఆపకుండా వెళ్తున్నారు ఆర్టీసీ డ్రైవర్లు రింగ్ రోడ్డు వద్ద ప్రయాణికులు ఎలాగైతే ఉంటారో అలాగే వాటర్ ట్యాంక్ వద్ద కూడ ప్రయాణికులు అధిక సంఖ్యలో నిలబడతారు. కొదురుపాక ముందు గ్రామం కావడం వలన ఇక్కడ పనులు లేకపోవడంతో కొదురుపాక నుండి పనుల నిమిత్తం కరీంనగర్ సిరిసిల్ల ప్రాంతాలకు వెళ్తుంటారు. కొదురుపాక వాటర్ ట్యాంక్ దగ్గర ఆర్టీసీ డ్రైవర్లు బస్సు ఆపకుండా వెళ్లడం వలన వృద్ధులు, మహిళలు, హాస్పిటల్ కు వెళ్లే వాళ్ళు,స్కూల్ పిల్లలు, కాలేజీ వెళ్లే విద్యార్థులు, సుతారి పని చేసేవాళ్లు షాపింగ్ మాల్ లలో పని చేసే వాళ్ళు రింగ్ రోడ్డు నుండి వాటర్ ట్యాంక్ వరకు రోడ్డు పైన నడవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . వాటర్ ట్యాంకు దగ్గర బస్సు ఆపకుండా వెళ్లడం వల్ల రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లే వాళ్లకు కుక్కల బెడదతో అలాగే వాహనాల రాకపోకలతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. అందుకోసం బస్సులు ఆపేలా ఆర్టీసీ తో మాట్లాడి ఆపేలాగా చూడాలని శుక్రవారం రోజు కొదురుపాక గ్రామస్తులు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో రాజన్న సిరిసిల్ల జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కత్తెరపాక రవీందర్, కొదురుపాక గ్రామ శాఖ అధ్యక్షుడు కత్తెరపాక మల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు కే ఆనంద్, మచ్చ ప్రశాంత్, ఎమ్మార్పీఎస్ బోయినిపల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్ మనోహర్, పాల్గొనడం జరిగింది



# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి...

**- ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్**



హుజురాబాద్ ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక)కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ మరియు కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ మాట్లాడుతూ దేశానికి జ్యోతిబాపూలే అందించిన సేవలను స్మరించుకున్నారు. వర్ణవివక్షను రూపుమాపడం కోసం దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం ,మహాత్మా జ్యోతిబాపూలే ఆచరించిన కార్యచరణ మహోన్నతమైందని తెలిపారు. భారతదేశంలో అట్టడుగు వర్గాల పై జరుగుతున్న దాష్టికాలపై పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే. తన జీవితాన్ని భార్య సావిత్రిబాయి సహకారంతో పోరాటం ప్రతిఘటన సంస్కరణకు అంకితం చేసిన మహోన్నతుడాయన.కుల లింగ వివక్షతకు తావు లేకుండా విద్యా సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయని పూలే ఆలోచన విధానాన్ని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతి బాపులే ను స్మరించుకుంటూ ప్రగతి భవన్ కు మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ గా నామకరణం చేసుకున్నామని గుర్తు చేశారు. జ్యోతిబాపూలే విద్యా కు ఇచ్చిన ప్రాధాన్యత తో వెనబడిన తరగతుల గురుకులాలకు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాలుగా ముందుకు వెళ్తున్నాయి. తెలంగాణలో సామాజిక న్యాయం కోసం దేశానికే దిక్సూచిగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసుకున్నామని వెల్లడించారు. బీసీలకు 42% రాజకీయ విద్య ఉద్యోగాలు రిజర్వేషన్లు పెంచడానికి చట్టం చేసుకున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోతూ సామాజిక న్యాయం ఆర్థిక అభివృద్ధి తదితర అంశాలతో ముందుకు పోతున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కనుమల్ల సంపత్, పెద్ది శివకుమార్, గోలి కిరణ్ , గుడిశాల పరమేశ్వర్ , బొమ్మ శీను , మారపల్లి ప్రశాంత్ , కారింగుల రాజేందర్,మీస రాజయ్య, గంగారపు మహేష్ ,కోడం శ్రీనివాస్, తోడేటి కిషన్ ,గురుకుంట్ల స్వామి , అన్నారపు సాయి, బండి మల్లయ్య ,మ్యాడిద తిరుపతిరెడ్డి, కారెట్ల పెళ్లి మణి, మోటపోతుల రాము, దారా నరేష్, జక్కు కుమార్ ,మంకు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు..

# మహిళా సంఘాల ద్వారా ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**
**- ప్రతి మండలంలో 2 షాపుల చొప్పున ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం**
**- మహిళా సంఘాల ద్వారా ఎరువుల %డ% విత్తనాల డీలర్ షిప్ దుకాణాల ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



సిరిసిల్ల, ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక)మహిళా సంఘాల ద్వారా ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మహిళా సంఘాల ద్వారా ఎరువుల %డ% విత్తనాల డీలర్ షిప్ దుకాణాల ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలోని మహిళా సంఘాలలో అర్హులైన వారిని గుర్తించి వారిచే ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఎరువులు విత్తనాల షాపులు నడిపే వారికి బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీ లేదా డిప్లమా, స్వంత గోడౌన్ లేదా అద్దెకు తీసుకున్న గోడౌన్ , ఎరువులు, విత్తనాల లైసెన్స్ సర్టిఫికెట్ అవసరం ఉంటుందని అన్నారు.మహిళా సంఘాలకు ఎరువులు, విత్తనాల డీలర్ షిప్, షాపుల ఏర్పాటు అవసరమైన లైసెన్స్ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘం పూర్తి వివరాలు తీసుకుని ఎరువులు, విత్తనాల షాప్ ఏర్పాటు లైసెన్స్ కోసం మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రతి మండలంలో 2 ఎరువులు , విత్తనాల షాపులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటయ్యేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఎరువులు, విత్తనాల షాప్ ఏర్పాటుకు అవసరమైన గోదాం తో కూడిన భవనాల అద్దె స్వీకరించాలని అన్నారు. మహిళా సంఘాల్లో బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీ లేదా డిప్లమా సర్టిఫికెట్ ఉన్న మహిళలు ఎరువులు విత్తనాల షాప్ ఏర్పాటుకు ముందుకు వస్తే వారికి అవసరమైన లైసెన్స్ సర్టిఫికెట్ వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తారని కలెక్టర్ తెలిపారు.రాబోయే పంట సీజన్ ముందు ఈ షాప్ ల ఏర్పాటు చేస్తే ఎరువులు కేటాయింపు జరుగుతుందని అన్నారు. ఈ - పాస్ యంత్రాల ద్వారా ఎరువుల విక్రయం గురించి శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు.

## అత్యవసర సమయంలోమేమున్నాం స్వచ్ఛంద సేవాసంస్థ



**- రక్తదానం చేసిన ఇందూరి రమేష్,ఇందూరి రాజు**

కొడిమ్యాల ఏప్రిల్ 11. తెలంగాణ పత్రిక. కొడిమ్యాల మండలం కొనాపూర్ గ్రామానికి చెందిన మోహన్ రెడ్డికి ఆరోగ్యం బాలేక జగిత్యాల పట్టణంలో విజయ హాస్పిటల్ %శ్రీశీ% చికిత్స పొందుతున్న పేషెంట్ రక్తహీనత తో బాధపడుతున్న పేషెంట్ మోహన్ రెడ్డికి రక్తం అవసరం అని పేషెంట్ బంధువులు డోనర్ కోసం వెతుకుతూ మేమున్నాము స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మొగిలిపాలెం శ్రీనివాస్ సమాచారం తెలపగా సంస్థ సభ్యుడైనా ఇందూరి రమేష్, ఇందూరి రాజు ఇరువురిని జగిత్యాల బ్లడ్ బ్యాంక్ పంపించి రక్తదానం చేయించారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న రమేష్, రాజు ని మేమున్నాం స్వచ్ఛంద సంస్థ సభ్యులు పేషెంట్ బంధువులు కుటుంబ సభ్యులు స్నేహితులు పలువురు అభినందించారు.రక్తదానం చేయండి ఒక ప్రాణాన్ని కాపాడండి.

# జి.డి.కే ఓసి 5 లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ,198 వ జయంతి మహోత్సవం...

**- ముఖ్య అతిథులుగా ఆర్ కిష్టయ్య ఎంపీ రాజ్యసభ బీసీ ఉద్యమ నాయకులు.**
**- ఆవిష్కరణలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్, ఆర్-1జిఎం లలిత్ కుమార్, ఎస్ బి సి ఈ ఏ ప్రెసిడెంట్ వసంత్ కుమార్.**
**- బీసీల పోరాటం ఆకలి పోరాటం కాదు ఆత్మగౌరవ పోరాటం - ఆర్ కిష్టయ్య**





గోదావరిఖని:ఏప్రిల్ 11( తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఈ రోజు మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జిడికే ఓసి 5 లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహా అవిష్కరణ మహోత్సవం కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్. కృష్ణయ్య ఎం.పి రాజ్యసభ, బీసీ ఉద్యమ నాయకులు మరియు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆర్జీ.1 జిఎం డి. లలిత్ కుమార్ మరియు పంజాల శ్రీనివాస్, ఎస్.బిసిఈఎ ప్రసిడెంట్ వసంత్ కుమార్ హాజరు అయి వారి చేతుల మీదుగా "మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ" చేయటం జరిగింది. ముఖ్య అతిథులు ఆర్. కృష్ణయ్య ఎం.పి రాజ్య సభ మాట్లాడతూ జ్యోతీరావు గోవిందరావ్ పూలే సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడు వెనుకబడిన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై పూలే చేసిన కృషిని స్పూర్తిగా తీసుకుని వారి ఆశయాల సాధనకై బీసీ సోదరులమంతా ఎల్లవేలలా సిద్దంగా ఉంటామని ముక్త కంఠముతో ప్రతినబూనడం జరిగింది. గతంలో బీసీ లపై ఎన్నో అవమానాలు, అనిచివేతలు చిన్న చూపు ఉ ఒడేది, బీసీ అభ్యున్నతికి వారి చేసిన సేవలను కొనియాడారు, సింగరేణి సంస్థలో కుడా తమ మాయొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, సింగరేణిలో బిసి ఉద్యోగులకు సంబందించి రావలసిన అన్ని బెన్ఫిట్స్ లను తప్పకుండా సాదిస్తామని, బీసీ ఉ ద్యోగులు ఐక్యంగా ఉండాలని సూచించారు. బీసీ ఉద్యోగులు వారి యొక్క పిల్లలను ఉన్నత చదువులు చదివించి కలెక్టర్, డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, ఉన్నత ఆఫీసర్లు అయి ఉన్నత స్థానాలకు వేల్లాలని కోరారు, ఉన్నత చదువుల ద్వారా ఉన్నత స్థానాలకు వెళ్ళటం బీసీ లలో ఒక గుర్తింపు, గౌరవం ఉంటుందని అన్నారు. బిసి ల పోరాటం ఆకలి పోరాటం కాదని అత్మ గౌరవ పోరాటం అని అన్నారు. సింగరేణికి మంచి చైర్మెన్ వచ్చారని వారు తప్పకుండా సింగరేణి బిసి ఉద్యోగుల అభ్యున్నతికి తప్పకుండా సహకరిస్తారని అన్నారు. బిసి లు అందరు ఐక్యంగా ఉంటు వారికి రావలసిన ప్రయోజనాలు సాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ శ్రీనివాస్ బిసి లైజన్ అధికారి, పిఒ చంద్ర శేఖర్, ఎస్.ఓ.ఎం అనిల్ గబాలే, దిటి చంద్ర మౌళి, మల్లేశం, జనరల్ సెక్రటరి వూట్ల దేవా చారి, ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, యునియన్ నాయకులు సదానందం, రాజి రెడ్డి, యాదగిరి సత్తయ్య, కయ్యుం, వడ్డేపల్లి శంకర్, మోహన్, పెంచాల తిరుపతి, గుర్రం ప్రభుదాస్, నాయకులు మహంకాళి స్వామి, పెద్దేల్లి ప్రకాష్, ఎసిపి మడత రమేష్, మెందె రమేష్, బిసి పిట్ సెక్రటరి చిందం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లునూర్ ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11:అల్గునూర్ గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శు క్రవారం కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూరు గ్రామంలో రూ. 105 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు ఆయన సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ఇప్పటికే అల్గునూరు గ్రామంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇక ముందు కూడా గ్రామ అవసరాలు తీర్చి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తానన్నారు. నియోజకవర్గ నిధులతోనే కాకుండా మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో ఇక్కడ చేపట్టే పనులతో అల్గునూరు శకవేగంగా అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోగల ఈ గ్రామ సమస్యల పరిష్కారానికి పాటుపడతానన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా వివిధ పనుల నిమిత్తం ఇప్పటికే కార్పొరేషన్ నుంచి నిధులు కేటాయించడం జరగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కంది లక్ష్మినారాయణరెడ్డి, తమ్మనవేణి రమేశ్ యాదవ్. కంది అశోక్ రెడ్డి, ఎల్లారెడ్డి, కొమ్ము శ్రీనివాస్, అనోహర్, మహేశ్ తదితరులుపాల్గొన్నారు

# భీమరంలో పోషన్ అభియాన్ కార్యక్రమం



భీమరం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11 పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా భీమరం మండల కేంద్రంలో తల్లులకు వెయ్యి రోజుల ప్రాముఖ్యతను తెలియజేయడం గర్భస్థ దశ నుండి బిడ్డ పుట్టి రెండు సంవత్సరంల వయసు వచ్చేవరకు ఉన్న కాలాన్ని వెయ్యి రోజులు అంటారని చెప్పడం చాలామంది స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారని పల్లీలు బెల్లం నువ్వులు బెల్ల%శీ%, స్థానికంగా లభించే ఆకుకూరలు కూరగాయలు గుడ్డు పాలు అన్ని రకాల పండ్లు తీసుకోవడం వల్ల సరైనఆహార పద్ధతులను పాటించడం వలన రక్తహీనతకు గురికాకుండా ఉండవచ్చానే తల్లులకు తెలియజేయడం మహిళలకు చిరుధాన్యాల లోని పోషక విలువలను వివరించారు ప్రతి ఒక్క మహిళ సజ్జలు రాగులు కొర్రలు అండు కొర్రలు సామలు వంటి చిరుధాన్యాలు తీసుకోవడం వలన అందులో ఉన్న ఐరన్ పిండి పదార్థాలు శరీరానికి కావలసిన శక్తి అందుతుందని చిరుధాన్యాలు లో ఉన్న పోషక విలువలను తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తల్లులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బాగ్యాలక్ష్మి, స్కూల్ హెచ్ ఎమ్ వేణు ,అంగన్వాడి టీచర్లు పల్లవి,కవిత,మంజుల రాణి,స్వరూప,శ్యామల, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

**- ఇప్పలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఎలవేన రమేష్..**



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 11వీణవంక మండలం ఇప్పలపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యం లో మహాత్మా జ్యోతిబా పులే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామ కూడలి వద్ద మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అణగారిన జీవితాలలో అక్షర దీపాలు వెలిగించిన అక్షర యోధుడు, దంపతులిద్దరూ పేదల జీవితాల్లో జ్ఞాన జ్యోతులను నింపిన విజ్ఞానవంతులని, గ్రామ గ్రామాన పిల్లలకు విద్య ఆవశ్యకతను తెలియజేసిన జ్ఞాన దీపమని, వెనుకబడిన జాతులకు విజ్ఞాన నేత్రమని, మహాత్మ జ్యోతిబా పులే సేవలను కొనియాడారు.ఈ వేడుకలో మండల ఫిషెర్మెన్ కాంగ్రెస్ చైర్మెన్ ఎలవెన సదయ్య, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ఎలవెన రమేష్,ఎలవెన శ్యామ్ సుందర్, కొయ్యాడ లక్ష్మణ్ , కదాసి రవీందర్, రెగుల సందీప్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్ల విభాగంలో ఎక్స్టెన్షన్ లెక్చర్



సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 11తెలంగాణ పత్రిక)డాక్టర్ యెలగొండ ఆంజనేయులు ఆంగ్ల విభాగాదిపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ గంభీరావుపేట ఈరోజు ఎక్స్టెన్షన్ లెక్చర్ ఆన్ "బ్రోకెన్ ఇంగ్లీష్ టు స్పోకెన్ ఇంగ్లీష్" అనే అంశంపై గ్రామర్ పద్ధతిలో కాకుండా అత్యంత సులభమైన టిప్స్ ద్వారా తెలుగు నుంచి ఇంగ్లీషులోకి ఏ విధంగా భయం లేకుండా మాట్లాడవచ్చు, రాయవచ్చును, పోయెట్రిక్ ఎక్స్ ప్రెసన్, ప్రనన్సియేషన్ స్కిల్స్ తదితర ఆంగ్ల భాష నైపుణ్యాలను మెరుగు పరుచుకోవటం మూలంగా ఎలాంటి అద్భుతమైన అవకాశాలను ప్రపంచ వ్యాప్తంగా అందిపుచ్చుకోవడంలో ఎంతగానో దోహదపడుతుందని విద్యార్థినీ విద్యార్థులకు పలు రకాల ఉదాహరణలతో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్, ఆంగ్ల విభాగాదిపతి డాక్టర్ యం. శోభారాణి, మహేందర్ లెక్చరర్ ఇన్ ఇంగ్లీష్ తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# జిఎం కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు...





**- పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన- ఆర్జి -1 ఏరియా జి.ఎం డి.లలిత్ కుమార్.**

గోదావరిఖని :ఏప్రిల్ 11( తెలంగాణ పత్రిక ప్రతినిధి )ఈ రోజు మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఆర్.జి 1 ఏరియా జీఎం కార్యలయం మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకలను నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ జి 1 ఏరియా జి.ఎం డి.లలిత్ కుమార్ హాజరు అయి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిఎం మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడెట్కన జ్యోతీరావ్ గోవిందరావ్ ఫులే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడని. వెనుకబడిన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై పూలే గారు చేసిన కృషిని స్పూర్తిగా తీసుకుని వారి ఆశయాల సాధనకై బీసీ సోదరులు ఐఖ్యంగా ఉ ఒడాలని తెలిపారు. సింగరేణి అద్వర్యంలో ఏరియాలోని అన్ని గనులు మరియు డిపార్ట్ మెంట్ లలో బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు మహాత్మా జ్యోతీరావు పూలె గారి జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ కిరణ్ బాబు, పెరుమాళ్ళ శ్రీనివాస్ బిసి లైజన్ అధికారి, గుర్తింపు యునియన్ నాయకులు రంగు శ్రీనివాస్, యస్ఓటు జిఎం గోపాల్ సింగ్, అధికారుల సంఘం వర వరప్రసాద్, మల్లేష్, అధికారులు వెంకటేశ్వర్ రావు, ఆంజనేయ ప్రసాద్, కుమార స్వామి, ధనలక్ష్మి బాయి, మోహన్ రావు , జితేందర్ సింగ్, వీరా రెడ్డి, సాంబ శివరావు, బీమా, సీనియర్ పిఓ హనుమంత రావు, పిఓఏ వూట్ల దేవాచారి మరియు ఇతర అధికారులు ఉన్నారు.

# పోషణ పక్షం ఆరోగ్య-పౌష్టికాహారం పై అవగాహన సిబ్బంది ప్రతిజ్ఞ



మల్లాపూర్ ఏప్రిల్ 11 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో మొదటి అంగన్వాడి సెంటర్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అంగన్వాడి సంఘం అధ్యక్షురాలు అల్లాడి శ్యామల మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అప్పుడే వారి కుటుంబం పిల్లలు ఆరోగ్యంగా ఎలా ఉ ంచాలో తెలిసే అవకాశం ఉంటుందని ముఖ్యంగా గ్రామ సంఘాల సభ్యులు వీఐలు మహిళలు గర్భవతులు మహిళలకు అవగాహన కల్పించాలని గ్రామాల్లో జరిగే పోషణ అభ్యన్ కార్యక్రమాల్లో మండలంలో కలిసి పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అందరి మహిళల ఆరోగ్యమే మా అధ్యయమని ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సౌజన్య, అంగన్వాడి ఉ పాధ్యాయురాలుమదీనా బేగం ,పుష్ప, రజిత ఆశా కార్యకర్తలు లలిత, విజయలక్ష్మి, ప్రేమలత నవ్య తదితరులు పాల్గొన్నారు.

# వావిలాలలో బోర్‌ను ప్రారంభోత్సవం...

**- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం.**



హుజురాబాద్ ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక)వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వావిలాల గ్రామంలో మంచినీటి కొరత ఏర్పడడంతో వారు పడుతున్న ఇబ్బందిని వావిలాల గ్రామ ప్రజలు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందంలో దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన వారు మంచినీటి కోసం వావిలాల గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందిని రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు ల దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన వారు వావిలాల గ్రామంలో బోరు ఏర్పాటు చేయాల్సిందిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లను ఆదేశించారు శుక్రవారం రోజున వావిలాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసే బోర్ ను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రమ గ్రామ కార్యదర్శి రాము కాంగ్రెస్ పార్టీ వావిలాల గ్రామ శాఖ అధ్యక్షులు వానరాశి జాన్, మాజీ ఎంపిటిసి మహేంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాడి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**- రామగుండం కార్పొరేషన్ పరిధిలోని విగ్రహానికి పూలమాల వేసి, మహాత్ముని సేవలను స్మరించుకున్న రామగుండం ఎమ్మెల్యే**
**- మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.**



గోదావరిఖని:ఏప్రిల్ 11( తెలంగాణ పత్రిక ప్రతినిధి))బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త మరియు నవయుగ వైతాళికుడు శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు రామగుండంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘనంగా నివాళులర్పించడమేకాక, ఆయన స్ఫూర్తిదాయక సేవలను గుర్తుచేసుకుంటూ ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రామగుండ శాసనసభ్యులు శ్రీ ఏం.ఎస్ రాజ్ ఠాకూర్ ముఖ్యఅతిథిగా హాజరై, మహాత్మా పూలే సిద్ధాంతాలు, సమానత్వం కోసం ఆయన పోరాటాన్ని వివరించారు. సమాజంలోని అంతర్యాళ్ళను తొలగించి విద్య, స్త్రీశిక్షణ, మరియు సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి అనంతమైనదని తెలిపారుపూలే సేవలను భావితరాలకు చాటిచెప్పే విధంగా, కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, యువత, సంఘసభ్యులు కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వ సమాజ నిర్మాణం పట్ల తమ కట్టుబాటును వ్యక్తం చేశారు.మహాత్మా జ్యోతిరావు పూలే 198 జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారుఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఉప్పరిమదన్ మోహన్ రావుకు సన్మానం

గొల్లపల్లి ఎప్రిల్ 11(తెలంగాణ పత్రిక) గొల్లపల్లి మండలం లోని చిలువ్వకోదూర్ డా,పశుసంవర్ధక శాఖ సబ్ సెంటర్ లో గత 7 సంవత్సరాలుగా వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ గా పని చేస్తున్న శ్రీ ఉ ప్పరి మధుమోహన రావు మార్చి 31 న ఉద్యోగ పదవి విరమణ సందర్బంగా శుక్రవారము చిల్వకోదూరు సబ్ సెంటర్ లో వీడ్కోలు సభ నిర్వహించారు ముఖ్య అతిధి జిల్లా సంక్షేమ శాఖ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్(వెటర్నరీ) డా.భోనగిరి నరేష్ హాజరు అయ్యారు సభను ఉద్దేశించి,ప్రసంగించారు మాజీ సర్పంచ్ కందుకూరి రవీందర్ తన ప్రసంగం లో మధుమోహన్ సేవలను గుర్తు చేసుకుంటూ బావోద్వేగం కి లోనై కంట తడి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ స్టేట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డా.బద్దం రాజేందర్ రెడ్డి జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు డా.మనీషా పటేల్ , వివిధ మండలాల వెటర్నరీ డాక్టర్స్ డా.రవీందర్,, డా.తిరుపతి గౌడ్, డా.రామకృష్ణ, డా. శ్రీప్రియ, మరియు టి ఎన్ జి వి ఎ



ప్రెసిడెంట్ పూర్ణ చందర్ జిల్లా టి ఎన్ జి ఓ ప్రెసిడెంట్ నాగేందర్ రెడ్డి గొల్లపల్లి మండల సిబ్బంది ఇక్బాల్, సంధ్య,రవీందర్,నరహరి, నర్సయ్య, నిశాంత్, శంకరమ్మ, శ్రీనివాస్, కమలాకర్ వివిధ మండలాల పారా వెటర్నరీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జ్యోతిబాపూలే జయంతి

హుజరాబాద్ ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బి రమేష్ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా మహాత్మ జ్యోతిభాపులే జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది మహాత్మ జ్యోతిభాపూల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాశులు అర్పించారు. బాబు జగ్జీవన్ రామ్ .మహాత్మ జ్యోతి బాపులే, డాక్టర్ .బి.ఆర్. బి. ఆర్. అంబేద్కర్ మహనీయులు జయంతిలను పురస్కరించుకోని విద్యార్థుయ రంగోళ ఉపన్యాసాల పోటీలను నిర్వహించారు. విజేతలను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ మాట్లాడుతూ బాబు, జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ మహానములు చేసిన సేవలను కొనియాడారు, విద్యార్థులు ఆ మహనీయులు ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదుగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.



ఓదేలు కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్. ఎంబాడి రవి, లోకండే రవీందర్ అధ్యాపకులు, డాక్టర్ గణేష్, డాక్టర్ .రాజేంద్రం, డాక్టర్ మాధవి, డాక్టర్ శ్యామల. కిరణ్ కుమార్, ఉ మాకిరణ్, శ్రీనివాస్ రెడ్డి, మమత, రవిప్రకాష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై యువకుడు అత్యాచార యత్నం

**- పోలీసులను ఆశ్రయించిన బాధితురాలి తల్లిదండ్రులు**

ఎలిగేడు, ఏప్రిల్11, (తెలంగాణ పత్రిక) – ఎలిగేడు మండలంలోని, రాములపల్లి గ్రామంలో గురువారం రోజున సాయంత్రం మైనర్ బాలికపై అత్యాచారం జరిగింది. వరుసకు మేనమామ అయిన 22 ఏళ్ల యువకుడు 5 ఏళ్ల చిన్నారిపై హత్యాచారానికి ఒడిగట్టారు. బాధితురాలి తల్లి ఫిర్యాదు పోలీసుల కథనం ప్రకారం ఎలిగేడు మండలంలోని రాములపల్లి గ్రామంలో తాళ్ల ప్రశాంత్, నవ్య దంపతులకు కూతురు (5) మరో చిన్నవాడైన కొడుకు ఉన్నారు. ప్రశాంత్ గ్రామంలోనే పని చేసుకోక నవ్య రోజు సుగుంపల్లిలో ఉన్న ఇండస్ట్రీలో పనికి వెళ్ళింది. ఈ క్రమంలో గురువారం పక్కనే ఉన్న దగ్గరి బంధువు ఇంటి వద్ద పిల్లలను వదిలి పనికి వెళ్లారు. ఇంటి యజమాని కుమారుడు వరసకు మామ అయిన నవదీపు (22) చిన్నారికి మాయమాటలు చెప్పి హత్యాచార ప్రయత్నానికి పాల్పడగా తప్పించుకొని ఇంటికి వెళ్లిన బాలిక వెంటపడి తీవ్రంగా బెదిరించాడు దీంతో భయాందోళనకు గురైన బాలిక, తల్లి ఇంటికి రాగానే



విషయం చెప్పి భయంతో పనికి పోయింది. వెంటనే తల్లి నవ్య తెలిసిన బంధువులను తీసుకొని జూలపల్లి పోలీస్ స్టేషన్లో జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేసింది ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగిందని అట్టి కేసులో ఈరోజు నిందితున్ని పట్టుకొని సుల్తానాబాద్ కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం అయినది అని ఎస్ఐ సనత్ కుమార్ తెలిపారు.

# మల్లాపూర్ లో మిల్లెట్స్ పై అవగాహన కార్యక్రమం

మల్లాపూర్ ఏప్రిల్ 11 2025 (తెలంగాణ పత్రిక) పోషణ పక్షంలో భాగంగా మల్లాపూర్ అంగన్వాడి సెంటర్లలో మిల్లెట్స్ తో చేసిన ఫుడ్ ఐటమ్స్ తయారుచేసి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది .ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు ఇచ్చే బాలమృతం తో దోశ లు తయారు చేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో హెల్త్ సూపర్వైజర్ ప్రభావతి ఏఎన్ఎం అంజలి ఎసిడిపి సూపర్వైజర్ శంకరమ్మ ఇంకా అంగన్వాడి టీచర్లు రాధా వసంత భవాని రాధా ఇంద్ర వసంత ఇంకా తల్లులు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు




# కెసిఆర్, కేటీఆర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన సిరిసిల్ల బి.ఆర్.ఎస్ నేతలు..



సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక)సిరిసిల్ల పట్టణ బీ.ఆర్.ఎస్ శాఖ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ గతంలో సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని, ప్రజలకు ఉపాధి కల్పించాలని, సంక్షేమ కార్యక్రమాలను పథకాలను కెసిఆర్ రూపకల్పన చేసి ప్రారంభించారని తెలిపారు. దీనిలో భాగంగా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో పరిశ్రమకు ప్రోత్సాహం ఇవ్వాలన్న ముందు చూపుతో అప్పటి పరిశ్రమల మంత్రి కేటీఆర్ సహకారంతో పెద్దూరు సమీపంలో అపారెల్ పార్కును ఏర్పాటు చేశారన్నారు. ముందుగా గోకుల్ దాస్ టెక్స్టైల్ తయారీ పరిశ్రమను ప్రారంభించి 1500 మంది మహిళలకు ఉపాధి కల్పించారన్నారు. 2022లో బెంగుళూరుకు చెందిన టెక్స్ పోర్టు సంస్థతో మాట్లాడి ఒప్పందం చేశారని అన్నారు ఇందులో దాదాపు 2000 మందికి కి ఉపాధి లభిస్తుందన్నారు. ఈరోజు రాష్ట్ర మంత్రులతో దీనిని ప్రారంభించారన్నారు. గత ప్రభుత్వ ముందు చూపుతో కేసీఆర్ కృషివల్లే గోకుల్ దాస్, టెక్స్ ఫోర్ట్ లాంటి పరిశ్రమలు ఏర్పడి మహిళలకు ఉపాధి లభిస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయరంగం, వస్త్ర పరిశ్రమల రంగం అభివృద్ధికి కెసిఆర్, కేటీఆర్ లు చేసిన కృషిని ఎవరు కాదనలేరని పేర్కొన్నారు. వారికి అందరూ రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# చలో కేశాపూర్ కరపత్రం ఆవిష్కరణ

మల్లాపూర్ ఏప్రిల్ 11 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్దమహనీయుడు, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఏప్రిల్ 14వ తేదీన ఇబ్రహీంపట్టణం మండలం, కేశపూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ మహెూత్సవం కలదు. కావున మల్లాపూర్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు కులాలకు, మతాలకు అతీతంగా ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని మల్లాపూర్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల రాష్ట్ర నాయకులు అడ్వకేట్ ఎర్ర రమేష్, పట్టణ అధ్యక్షులు పులేరి రాము, మండల నాయకులు



పెద్దిరెడ్డి లక్షణ్, మాట్ల సోమయ్య మరియు శేఖర్ రాజేందర్ మరియు కేశపూర్ గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు మరియు మల్లాపూర్ మండల నాయకులు పాల్గొనడం జరిగింది.

# సిరిసిల్ల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**- హాజరైన మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్**

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ, సత్య దూరమైన వార్తలను పరిశోధించి ప్రజలకు అందించాలని పరిశ్రమల మరియు ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు.ఈరోజు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం లహరి గ్రాండ్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుల జయంత్ , ఆడెపు మహేందర్ లతో పాటు కార్యవర్గ సభ్యులచే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన పాలకవర్గానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మరియు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... సిరిసిల్ల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దేశంలో ప్రెస్ నాలుగవ ఎస్టేట్ గా పనిచేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని పటిష్టంగా పనిచేసేలా చూస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారాధిగా నిలిచి సత్య దూరమైన వార్తలను పరిశోధించి ప్రజలకు అందించాలని వారు సూచించారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో... ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సెస్ చైర్మన్ చిక్కల రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, సిరిసిల్ల సీఐ కృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, కూర్మాని లింగారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కర్నాల భద్రాచలం, తడక విశ్వనాథం, టివి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ

హుజురాబాద్ ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక)కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన లో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గం కేంద్రంలోని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అధికారిక క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం రోజున జరిగిన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం పాల్గొన్నారు ఈ సందర్భంగా జమ్మికుంట మండలం తో పాటు జమ్మికుంట మున్సిపాలిటి కి సంబంధించిన సుమారు 233 కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు ఈ



కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డిఓ ఎస్ రమేష్ బాబు జమ్మికుంట తహసీల్దార్ గట్ల రమేష్ బాబు, ఇల్లంతకుంట తహసీల్దార్ రాణి, హుజురాబాద్ వీణవంక డిప్యూటీ తాసిల్దారులు నవాజ్, నిజాముద్దీన్ జమ్మికుంట ఆర్ ఐ గడ్డం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భావ ప్రకటన స్వేచ్ఛకు ద్వారాలు తెరిచిన 'సుప్రీం'

నిజానికి భారత అత్యున్నత న్యాయస్థానం భావ ప్రకటన స్వేచ్ఛకు ద్వారాలు తెరవడంపై సర్వత్రా హర్షధ్వానాలు వెల్లువెత్తుతున్నాయి. నిజానికి ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఒక్కసారిగా భారతీయ పౌర సమాజం ఊపిరి పీల్చుకుంది. ఈ క్రమంలో పౌరుల భావప్రకటన స్వేచ్ఛ అత్యంత కీలకమైనదని, వ్యక్తులు లేదా వ్యక్తుల సమూహం తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయటం నాగరిక సమాజంలో అంతర్భాగమని సుప్రీంకోర్టు ధర్మాసనం ఇటీవల తేల్చిచెప్పింది. 'ఆ అభిప్రాయాలతో లేదా ఆలోచనలతో విభేదించవచ్చు. ఆ అభిప్రాయాలకు భిన్నంగా మరో అభిప్రాయాన్ని ప్రకటించటం ద్వారా దాన్ని ఎదుర్కొనాలి తప్ప అణచివేస్తామనడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించటమే అవుతుంది' అని తెలియజేసింది. ఇన్స్టాలో, ఎక్స్లో గుజరాత్ కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ గర్హి పెట్టిన కవిత వల్ల సమాజంలో విద్వేషాలు రగులుతాయని ఆరోపిస్తూ అక్కడి పోలీసులు కేసు పెట్టారు. దీన్ని తప్పుబడుతూ, కేసును కొట్టివేస్తూ ఇచ్చిన ఈ తీర్పు అనేక విధాల ఎన్నదగినది. రాజ్యాంగ విలువల పట్ల, పౌరుల హక్కుల పట్ల వీసమెత్తు గౌరవం లేని

# ఘనంగా మహాత్మ జ్యోతి బాపూలే 199 వ జయంతి వేడుకలు

## - చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 11:విద్య ,మహిళల బలోపేతానికి మహాత్మా జ్యోతిబాపూలే చేసిన కృషి అపూర్వమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.మహాత్మా జ్యోతిబాపూలే 199 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే సాధించిన ఘనత దేశానికి మార్గదర్శకమైందని ,చదువు కోసం ,మహిళల సాధికారత కోసం ఆయన చేసిన కృషి అపూర్వమని అన్నారు.సామాజిక ఉద్యమకారునిగా, కుల వివక్షతకు వ్యతిరేకంగా ,అన్ని వర్గాల సమానత్వానికి కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే సేవలు నేటి సమాజం ఆచరిస్తున్నదని అన్నారు. జ్యోతిబాపూలే చేసిన సేవలను నేటి విద్యార్థులకు, చిన్న పిల్లలకు అధికారులు, సామాజికవేత్తలు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల ,మత, వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసి చదువుకునేలా ఒక్కొటి 200 కోట్ల రూపాయలతో "యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను" రాష్ట్రవ్యాప్తంగా స్థాపిస్తున్నదని, ఇందులో భాగంగానే నల్గొండ జిల్లాలో 6 పాఠశాలలు మంజూరయ్యాయని, ఇందులో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ అన్ని వర్గాల పిల్లలు ఉంటారన్నారు. మూడో విడత దేవరకొండకు కూడా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల మంజూరయ్యిందని తెలిపారు.కష్టపడి చదవటం తప్పా, చదువుకు దగ్గరి దారులు లేవని, ఆందువల్ల విద్యార్థులు బాగా చదవాలని, ప్రతి ఒక్కరు జ్యోతిబాపూలేని ఆదర్శంగా తీసుకొని బాగుపడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమానికి హాజరైన శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబాపూలే అని కొనియాడారు. సమానత్వం లేని కాలంలో "సత్యశోధక సమాజాన్ని" ఏర్పాటు చేసి సమానత్వానికి కృషి చేశారన్నారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడడమే కాకుండా, సంఘసంస్కర్తగా సేవలందించారని తెలిపారు. స్వాతంత్రం సాధించి 79 సంవత్సరాలైనప్పటికీ ఇంకా సమాజంలో కుల వివక్షత, రెండు గ్లాసుల విధానం అక్కడక్కడ అంటరానితనం ఉందని,వీటిని రూపుమాపేందుకు,మహాత్మ జ్యోతిబాపూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన,కుల వివక్షత, మహిళ విద్యకు కృషి చేసిన జ్యోతిబాపూలే మహానీయుడని అన్నారు .వారి త్యాగాల ఫలితంగానే సమాజంలో నేడు మార్పులు వచ్చాయని ,ఆనాటి పరిస్థితులు, నేటి పరిస్థితులు వేరైనప్పటికీ, మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లే విషయంపై ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు.అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే విద్య ప్రాముఖ్యతను విస్తరింప చేశారని, ప్రత్యేకించి మహిళల విద్యకు కృషి చేశారని, వర్ణ వ్యవస్థ నిర్మూలనకు ,అణగారిన కులాలను పైకి తీసుకువచ్చేందుకు తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు.విశ్రాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్ , సంఘాల నాయకులు లక్ష్మీనారాయణ, చక్రధర్ తదితరులు మాట్లాడారు.అడిషనల్ ఎస్పీ రమేష్, జెడ్పి సీఈవో



ప్రేమ్ కరన్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,డిఎస్పి శివరామిరెడ్డి, సహాయ బీసీ సంక్షేమ అధికారి సంజీవ, ఇతర అధికారులు, వివిధ సంఘాల నాయకులు కార్యక్రమానికి హాజరై మహాత్మ జ్యోతిబాపూలేకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులు మహాత్మ జ్యోతిబాపూలే గొప్పతనాన్ని తమ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఆహుతులకు అందజేశారు.

## బుడగ జంగాల కుటుంబంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సన్న బియ్యంతో భోజనం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 11యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో బుడిగా జంగాల కుటుంబంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న "సన్నబియ్యం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భోజనం చేశారు.ఈ సందర్భంగా వారి ఇంట్లో భోజనం చేస్తూ సన్నబియ్యం పథకం తో పాటు ఇతర పథకాలు ఎలా ఉన్నాయో మహిళలను అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తునట్లు తెలిపారు.ఈ సన్నబియ్యం తింటూ ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి



సూర్యాపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక ):మట్టం పల్లి మండలం లో ఉన్న మర్కస్ మస్జిద్ వద్ద వక్ఫ్ బోర్డు సవరణ చట్టం కి వ్యతిరేకం గా కేంద్ర ప్రభుత్వం మీద నిరసన కార్యక్రమం జరిగింది. ఇట్టి సమావేశం లో మౌలానా అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు వ్యతిరేకంగా అలాగే ముస్లిమ్ హక్కులను కాలరాస్తూ వికృత చేష్టలకు ఒడిగట్టిందని తెలిపారు.మన పూర్వీకులు స్వంత లాభం మానుకొని తమ ఆస్తులను వక్ఫ్ కొరకు ఇచ్చినారని ఇప్పుడు ఆ చట్టం ద్వారా అలాంటి ఆస్తులు ప్రమాదంలో పడుతున్నాయని అలాగే దానీ వల్ల మేలు జరిగే విషయం లో వ్యతిరేకం గా కేంద్రము తమ వక్ఫ్ బోర్డు నుంచి లాక్కునే విధంగా నల్ల చట్టాలను మా మీద రుద్దుతున్నారని తేలిపోయారు.ఏ ప్రభుత్వం అయినా దేశం లో ఉన్న మైనారిటీల ల మీద సంక్షేమం మరిచి ఇలాగే ప్రవర్తిస్తే తగిన మూల్యం చెల్లించాల్సి ఉ ంటుంది అని తెలిపారు. అలాగే ఇట్టి కార్యక్రమంలో మట్టం పల్లి మండలం ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్ డి .వహాబ్ మాట్లాడుతూ 13 వ తేదీన బిల్లు కి వ్యతిరేకం గా హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్ వద్ద నిరసన కార్యక్రమం కు వచ్చి మద్దతు తెలపాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో మౌలానా అబుల్ రహమాన్ సాహెబ్,మౌలానా షకీల్ సాహెబ్, హాఫిజ్ ఇమామ్ అలి,హాఫీజ్ సుభని సాహెబ్, జానీ,జహంగీర్, రిజ్వాన్,మధర్ సాహెబ్, సుభని,ఉమర్,హాసన్ మియ,హుస్సేన్,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత సామాజిక విప్లవాల పితామహుడు మహాత్మా జ్యోతిబా పూలే కు ఘన నివాళి

సూర్యాపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక ): సామాజిక విప్లవ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా హుజూర్ నగర్ పట్టణంలో ని కరెంటు %ణ జు% ఆఫీస్ దగ్గర గల పూలే విగ్రహానికి పూలదండలు వేసి శుక్రవారం ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేత సోమగాని నరేందర్ గౌడ్ మరియు హైకోర్టు అడ్వకేట్ ఇస్లావత్ బాలాజీ నాయక్ లు మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిబాపూలే ప్రస్తుత మహారాష్ట్రలోని సతారా జిల్లాలో పూలు అమ్ముకునే మాలి కులంలో 1827 ఏప్రిల్ 11న జన్మించారన్నారు. 19వ శతాబ్దంలో అణగారిన వర్గాల జీవితాలు చాలా దుర్భరంగా ఉండేవని మరియు అడుగడుగునా అవమానాలు ఎదురయ్యేవి అన్నారు. ఇటువంటి సందర్భంలో బడుగు వర్గాల సామాజిక పరిస్థితులలో మార్పు రావాలంటే విద్యనే ఆయుధంగా చేసుకోవాలని పూలే భావించాడన్నారు. ఈ దిశగా ఆయన 1848లో అంటరాని బాలికల కోసం ఒక పాఠశాలను ఏర్పాటు చేశాడన్నారు .అంతేకాకుండా పనికి పోయే దళిత బాలికల కోసం 1855లో రాత్రి బడులు ఏర్పాటు చేయటం ఒక విప్లవాత్మకమైన చర్య అన్నారు. వితంతు పునర్వివాహాలు జరిపించి అనేక మంది మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన సంఘసంస్కర్తనీ,వితంతు గర్భస్రావ వ్యతిరేక కేంద్రాన్ని ఏర్పాటుచేసిన తొలి వ్యక్తి పూలే అనీ,కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పూలే రాసిన గులాంగిరిలోని భావనలు కొన్ని కోట్ల మందికి ఆలోచనలను రేకెత్తించాయన్నారు. వర్ణ వ్యవస్థకు వ్యతిరేకంగా తన జీవితాంతం నిమ్న



కులాల కోసం పోరాడిన వ్యక్తి పూలే అనీ,సత్యశోధక్ సమాజ్, దీనబంధు సార్వజనిక సభ అనే సంస్థలను, దీనబంధు అనే జర్నల్ ను గులామ్ గిరి, సార్వజనీక్ సత్య ధర్మ పుస్తక్, ఇషారా మరియు తృతీయరత్న అనే గ్రంథాలను పూలే రచించాడన్నారు. అంబేద్కర్ తన గురువులుగా బుద్ధుడు, కబీర్ తో పాటు మహాత్మా జ్యోతిబాపూలే ను భావించాడన్నారు.ఈ కార్యక్రమంలో ప్రపంచ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ధారా మనోహర్, సామాజిక కార్యకర్త లు లింగం కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు





సూర్యాపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక ): మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాఘవ ప్లాజా దగ్గర ఉన్నా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా విగ్రహ దాత, దళిత రత్న అవార్డు గ్రహీత భాషపంగు భాస్కర్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిస్వార్థంగా, కర్తవ్యం గా జీవితమంతా ప్రజలకోసం త్యాగం చేసిన మహానుభావుడని, ప్రజాసేవ పరమావధిగా మానవ సేవే మాధవ సేవగా భావించిన కర్మయోగి, అలాంటి వారిని గౌరవించుకోవడం మనందరి భాగ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పిపి నాతి సవేందర్, పూలే నిర్వాణ కమిటీ సభ్యులు ఎర్రమల రాములు,ముద్దా బిక్షపతి యాదవ్, యాతాకుల సునీల్, నవీలే ఉపేందర్,వావిళ్ళ రమేష్ గౌడ్, సుంకర బోయిన రాజు యాదవ్, భూక్యా రాజు నాయక్,పడిదలప్రసాద్,మన్నే యాదగిరి యాదవ్, పోతుగంటి వీరాచారి, గంగారపు శ్రీనివాస్, భాషపంగు గౌతమ్, శేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబాపూలే ఈ గడ్డపై పుట్టడం మన అందరి అదృష్టం

### భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 11 :మహనీయులైన మహాత్మా జ్యోతిబాపూలే ఈ గడ్డపై పుట్టడం మన అందరి అదృష్టం అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం భువనగిరి పట్టణంలోని జగదేవ్ చౌరస్తా వద్ద మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి వివిధ సంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు మాట్లాడుతూ..దేశంలో ఎన్నో మార్పుల కోసం మహాత్మ జ్యోతిబాపూలే కారణమని అన్నారు.మహనీయులు ఏప్రిల్ 11,1827 వ సంవత్సరం జన్మించారని,వారు ఒక సామాజిక పరివర్తనగా తీసుకొని నాడు సాంఘిక దురాచారాలకు పోరాడి సామాజిక మార్పు తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు.పూలే అంటే అందరివాడు అంటూ కులాల భేదం లేకుండా సామాజిక న్యాయం అనే కోరుకున్నారు.కులాలకు అతీతంగా పనిచేయాలని అణగారిన వర్గాలను పైకి తీసుకొని రావాలనే దిశగా,ఆ కష్టానికి ఫలితమే ఈ దేశం ముందుకు పోతుందన్నారు.పేదవారు మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆశయంతో ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు.పాఠశాలల్లో,హాస్టల్స్ లో ప్రతి విద్యార్థి కడుపు నిండా అన్నం తినాలనే సంకల్పంతో మెస్ చార్జీలు పెంచి సన్న బియ్యంతో రుచికరమైన అందించేందుకు ప్రభుత్వం అందిస్తుందన్నారు.భువనగిరి పట్టణంలోని టౌన్ హాలుకు పూలే పేరు పెట్టుకుని వారి యొక్క ఆశయాలను విద్యార్థులు,ప్రతి ఒకరు స్ఫూర్తిగా తీసుకొని ఒక స్టడీ సర్కిల్ గా విద్యార్థులు ఉపయోగించుకొని



జీవితంలో ఎదగాలన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఈరోజు మహాత్మా జ్యోతిబాపూలే మహనీయుల జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఎంతో సంతోషం అని అన్నారు.పేద వారి సమస్య పరిష్కరించాలన్నదే ఈ జయంతి యొక్క ఉద్దేశమని అన్నారు.ఏప్రిల్ మాసం మొత్తం మహనీయుల జయంతి ఉత్సవాలు ఉ న్నందున్న ఒక పండుగ వాతావరణంలో నిర్వహించు కుంటున్నామని,సమ సమాజానికి నిర్మాణం చేయాలని, అట్టడుగున వర్గాల వారిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. పేదలకు అతీతంగా కులాల భేదం లేకుండా ప్రతి బీద కుటుంబం కడుపునిండా అన్నం తినాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందన్నారు.ప్రతి ఇంట్లో పిల్లలు మంచిగా చదువుకొని జీవితంలో బీద స్తితి పోవాలంటే తరతరాలుగా మార్చేది చదువు ఒక్కటే అని, కులాల అంతరాలు పోవాలంటే చదివే చిరునామా అని దానికి విద్యార్థులు మంచిగా చదువుకొని జీవితంలో ఉ న్నత స్థాయిలో ఉండాలని కలెక్టర్ అన్నారు.కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబురావు,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య,మున్సిపల్ కమిషనర్ రాజలింగం,మాజీ మున్సిపల్ చైర్మన్,వివిధ సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు

### మండల వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత.



హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక)సేంద్రియ ఎరువులను వాడడం ద్వారా రైతులు వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు వస్తాయని అక్కన్నపేట వ్యవసాయ విస్తరణాధికారి శ్రీలత అన్నారు శు క్రవారం ఆమె అక్కన్నపేట మండలంలోని గండిపల్లీ ,మైసమ్మ వాగు, కుందన్వాని పల్లి గ్రామాలలో రైతులు సాగు చేసిన కూరగాయల పంటలను పరిశీలించి, తగిన సలహాలు, సూచనలు రైతులకు అందించడం జరిగింది.కూరగాయలు పండించడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చునని అందుకు కేంద్రీయ ఎరువులు వాడడం ద్వారా ఎలాంటి క్రీడా పురుగుల బారిన పడకుండా పంట విస్తీర్ణం బాగా వస్తుందని దాని ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చునని ఆమె తెలిపారు

## మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలి



డోర్నకల్ ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక) మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో సామాజిక ఉద్యమాలను ముందుకు తీసుకొని పోవాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. జ్యోతిరావు 199వ. జయంతిని పురస్కరించుకుని సిఐటియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండ ఉప్పలయ్య మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. సత్యశోదక్ సమాజ్ ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేసిన యోదుడన్నారు. పూలే తన భార్యతో కలిసి స్త్రీ విద్య, హక్కులకై పోరాడుతూ నిమ్నకులాలకు అక్షర జ్ఞానం పంచాడన్నాడు. నాటి సామాజిక పర దృష్ట్యా కొందరివద్దే బందీ అయిన చదువుల తల్లిని అట్టడుగువర్గాల అందివ్వాలని పాఠశాలలు ఏర్పాటు చేశాడని తెలిపారు. 1827లో ఇదేరోజున జన్మించిన పూలే భౌతికంగా మనమధ్య లేకపోయినా సమాజానికి వారుచేసిన నిస్వార్థ సేవలు మన భవిష్యత్తుకు బంగారు బాట వేసాయన్నారు. చదువుతోనే మనిషి అభివృద్ధి అవుతాడని నమ్మిన ఆయన అందరికీ చదువును నేర్పాలని కృషి చేశాడని అన్నారు. పూలే ఆశయాలకనుగుణంగా దేశంలో పుట్టిన ప్రతిబిడ్డా చదువుకోవాలని అందుకు ప్రభుత్వాలు కృషిచేయాలని సూచించారు. పూలే ఆశయ సాధన కోసం రాబోయే రోజుల్లో విద్యార్థి యువకులు మేధావులు పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కే లింగన్న, వై రాము, బి చిరంజీవి, రమణ, సుశీల, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే ...

నంగునూరు, ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక):మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సమానత్వం కోసం ఎంతో కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని సిద్దిపేట జిల్లా బీసీ సంఘ నాయకుడు వాసర యాదమల్లు, మాలమహానాడు నాయకులు అల్లిబిల్లి నర్సింగ రావు అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని శుక్రవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలిపారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బట్ట బాల రత్నం, అచ్చిన మల్లయ్య, జాప రాంచంద్రం, పలారపు పరమేశ్వర్ రెడ్డి, బర్మ రాజు, బెండల రాజలింగం, బట్ట శ్రీనివాస్, బట్ట వెంకటేశ్, మయోజు మల్లేశం, బట్ట కనకయ్య, కొత్త మల్లయ్య, వేములవాడ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరాపూలే : బండిరాజుల శంకర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 11అంటరానితనం ఉద్ధృతంగా ఉన్నరోజుల్లో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన ధీరోదాత్తుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని సామాజిక సమరసత వేదిక తెలంగాణ ప్రాంత కళావిభాగం కన్వీనర్ బండిరాజుల శంకర్ అన్నారు.జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని పూలే విగ్రహానికి పూలమాల సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పూలే తన సహధర్మచారిణి సావిత్రిబాయి పూలేకి చదువు నేర్పి ఆమె అధ్వర్యంలో మహిళా విద్యాలయాలు స్థాపించి మహిళల అభ్యున్నతి కోసం పాటుపడిన స్త్రీ అభ్యుదయవాది అని అన్నారు. దంపతులిరువురు అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరు సల్పిన ఆదర్శ దంపతులు వారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సమరసత వేదిక సభ్యులు తరిగొప్పుల రమేశ్, జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్,బొడ్డు రమేశ్, మహదేవుని కృష్ణమూర్తి, సందెన శంకర్,బీజన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 11:మహాత్మా జ్యోతి రావు పూలే 199వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,కాంగ్రెస్ నాయకులతో కలసి పట్టణంలోని జ్యోతి రావు పులే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూసుప్రసిద్ధ భారతీయ సామాజిక కార్యకర్త, ఆలోచనాపరుడు, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త రచయిత. పూలే అంటరానితనం నిర్మూలన కోసం పనిచేశాడు. మహిళలు అణగారిన కులాల ప్రజలలో విద్యావ్యాప్తికి తన కృషిని కొనసాగించాడు. పూలే తన భార్య సావిత్రిభాయి పూలేతో కలిసి 1848లో పూణెలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించాడు. పులే అనుచరులు, అట్టడుగు కులాల ప్రజలకు సమాన హక్కులను సాధించడానికి సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించారు. భారతదేశంలో సాంఘిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. అలాగే పూలే కలలు కన్న సమాజం నిర్మాణం కోసం మన కాంగ్రెస్ పార్టీ, మన నాయకులు రాహుల్ గాంధీ ,ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కృషి చేస్తూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు కుల గణన నిర్వహించారని అన్నారు. అలాగే బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ పెంచి వారి అభ్యున్నతిని పెంచేందుకు కృషి చేశారని అన్నారు. జ్యోతి రావు పూలే వారి సతీమణి సావిత్రి బాయ్ పూలే మహిళా అభ్యున్నతి కోసం వారికి విద్యను అందించారు,కాంగ్రెస్ పార్టీ కూడా మన రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి పెద్ద పీట వేస్తుంది అని అన్నారు. పూలే ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి ఉత్సవాలు

# శాంతియుతంగా జరుపుకోవాలి

### - శోభ యాత్రలో ఇతర మతాల వారి మనోభావాలను కించపరిచే నినాదాలు చేయరాదు -జిల్లా పరిదిలో డీజే లు నిషేధం:జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ (ఐపీఎస్)



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 11: హనుమాన్ జయంతి సందర్భంగా శోభయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమాన్ శోభాయాత్ర లో ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన మార్గం ద్వారా,సమయపాలన పాటిస్తూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహించుకోవాలని అన్నారు. శోభ యాత్ర నిర్వహించే సమయంలో ఇతర మతాల వారి మనోభావాలను కించపరిచే విధంగా నినాదాలు చేయరాదని మత సామరస్యంతో సోదరభావంతో ర్యాలీ నిర్వహించుకో వాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో అభ్యంతరకరమైన పోస్టులు, తప్పుడు ప్రచారాలను పోస్టు చేస్తూ వివాదాలకు దారి తీసే విధంగా పోస్టు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ ద్వారా 24/7 పర్యవేక్షిస్తూ నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎలాంటి తప్పుడు ప్రచారాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. హనుమాన్ శోభాయాత్ర నిర్వహులు బాధ్యతగా శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తూ పోలీసు వారి సూచనలూ పాటిస్తూ సహకరించగలరని అన్నారు. నల్గొండ జిల్లా పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో ఉపయోగించే డీజేలతో సహా అధిక వాల్యూమ్ సౌండ్ ఎమిటింగ్ సిస్టమ్‌ల వినియోగంపై నిషేధం విధించడం జరిగిందని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో డీజేలు నుంచి ఉత్పన్నమయ్యే అధిక డెసిబెల్స్ కారణంగా మానవ ఆరోగ్యం,మానసి ఆరోగ్యంపై హానికరమైన ప్రభావాలు పడుతున్న కారణంగా నిషేధించడం జరిగింది ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించ రాదని అన్నారు.

# అనాధ,పాక్షిక అనాధ పిల్లలకు ప్రభుత్వం

# అన్ని విధాలుగా అండగా ఉంటుంది..

## భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 11 అనాధ,పాక్షిక అనాధ పిల్లలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని దానికి అనుకూలంగా బాలసదన భవనం నిర్మించుకుంటున్నామని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి బై పాస్ రోడ్ సింగన్నగూడెం ఎస్టి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ చౌరస్తా సముదాయం పక్కన దాదాపు 1 కోటి 34 లక్షల అంచనాతో బాలసదనం భవనాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంతరావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు మాట్లాడుతూ.. భవన నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని, నిర్మాణ పనులు 6 నెలల వ్యవధిలో పూర్తిచేసి 6 నుండి 18 సంవత్సరాల లోపు వయసు అనాధ,పాక్షిక పిల్లలకు ఉపయోగపడేలా భవనం అందంగా తీర్చిదిద్దాలని, త్వరతగతిన పనులు పూర్తి చేసి అందించాలన్నారు. కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు,జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం ఏ సి డి పి ఓ రమ,బీ ఆర్ బీ కోఆర్డినేటర్ అనంతలక్ష్మి,జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు పూలే

## - మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 11): ఖమ్మం : చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన గొప్ప మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అని మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను అన్నారు. శుక్రవారం ఆయన ఖమ్మంలోని ఆర్ అండ్ బీ అతిధి గృహం వద్ద గల పూలే ప్రాంగణంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దాసరి శ్రీను మాట్లాడుతూ వర్ణ, కుల వ్యవస్థ వల్ల దళితులు, బడుగు, బలహీన వర్గాలు గతంలో తీవ్ర వివక్షతకు గురయ్యారని, పూలే జీవించిన కాలంలో మహిళలను సమానంగా చూడాలన్న ఆలోచన కూడా లేదన్నారు. అటువంటి పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులు పూలే అని కొనియాడారు. బాలికల విద్యపై పూలే దంపతులు అహర్నిశలు శ్రమించారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని నిరంతరం ఆకాంక్షించారని తెలిపారు. సామాజిక సమానత్వం కోసం జ్యోతి బా పూలే సాగించిన పోరాట స్ఫూర్తితో సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మనమంతా ఉద్యమించాలని శ్రీను పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కరాటే వేణు, కామా ప్రభాకర్, తురక నాగేశ్వ రావు, జమ్మి వీరబాబు, చింతమల్ల వెంకటేశ్వర్లు, శీలం వీరబద్ర పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

# బొమ్మలరామారం మండల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 11: యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల జర్నలిస్టులకు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు వార్తలు సేకరించి తమ తమ పత్రికలలో ప్రచురితం చేస్తూ ప్రజల ముందుంచుతున్న విలేకరులకు పట్టాలివ్వడం ఆనందదాయకంగా భావిస్తున్నానని అన్నారు. గత ప్రభుత్వం ఆశ చూపి ఇళ్ళ స్థలాలు ఇస్తామని మభ్య పెడుతూ కాలయాపన చేసిందని గుర్తు చేశారు. ఏళ్ల తరబడి వేచి చూస్తున్న విలేకరులకు కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో తన చేతుల మీదుగా పట్టాలు అందజేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు ఇవే కాదు,నియోజక వర్గంలో పని చేస్తున్న విలేకరులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం పేదల పక్షాన ఉండే ప్రభుత్వం కాబట్టి ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే విధంగా తోడ్పాటున అందిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలి

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ

## మరిపెడ పట్టణ అధ్యక్షులు ఎస్,కె తాజుద్దీన్...



డోర్నకల్ , ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక):మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని 8వ వార్డు కూన్య తండా లో పట్టణ అధ్యక్షులు ఎస్.కె తాజుద్దీన్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కును లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని,రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదల కోసం పథకాలు అందజేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అందువలనే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేస్తూ,అందులో భాగంగా రైతులకు రైతు రుణమాఫీ,రైతు భరోసా,రైతు భీమా,పంటల భీమా పథకాలను ,రైతన్నలు అందుకుంటున్నారని.రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు ఉన్నారు.

# జ్యోతిబాపూలే ఆలోచన

# విధానాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

## సబ్ కలెక్టర్ నారాయణ అమిత్



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 11:బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు మార్గదర్శకులు మహాత్మా జ్యోతిబా పూలే అని నేటితరం వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని మహిళా విద్యకు పెద్దపీట వేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే 199 వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా సమాజం కోసం పోరాడిన,బహుజన తత్వవేత్త సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిబా పూలే అని కొనియాడారు. వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం, జ్యోతి రావు పూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనదని తెలిపారు. కుల, లింగ వివక్షకు తావు లేకుండ విద్య, సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే జ్యోతిబా పూలే ఆలోచన విధానాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. బాలికలకు, మహిళలకు చదువుకునేందుకు ప్రత్యేకంగా పాఠశాలలను నెలకొల్పారని ఈ విషయంలో ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కులవివక్షకు వ్యతిరేకంగా, మహిళలకు అండగా ఉంటూ ప్రస్తుతం అందరికీ విద్యను అందించేందుకు కృషి చేసిన ఘనత పూలేకు దక్కుతుందన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో రాణించడానికి ఆయన చేపట్టిన సంస్కరణలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా

# జ్యోతిరావు పూలే 198 వ జయంతి



ధర్మసాగర్ ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక)హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో మహాత్మ జ్యోతిరావు పూలే198వ జయంతి వేడుకను పురస్కరించుకొని శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు హనుమకొండ జిల్లా ఎంఎస్పి అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ లు పాల్గొని మాట్లాడుతూ మహనీయులు జ్యోతిరావు పూలే అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక గీటురాయి దీటురాయి అని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అన్ని మతాలు కులాల ప్రజలు సామాజిక సంస్కరణ ఉద్యమంలో చేరవచ్చునని సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడనీ తన సతీమణి సావిత్రిబాయి పూలే కు విద్యపట్ల ఉన్నటువంటి శ్రద్ధను గ్రహించి ప్రోత్సహించిన వ్యక్తి అని విద్యను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా అని అతని ప్రోత్సాహంతోనే సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా ఆదర్శప్రాయంగా నిలిచిందని అన్నారు. బాలికల కోసం పూణేలో వీరు పాఠశాలను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడని విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనేనని ఇలాంటి మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఈసందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి చిలుక రాజు వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు ఎమ్మ ర్పి స్ మండల నాయకులు బొడ్డు ప్రణయ్ నక్క రమేష్ రేపిక మహేష్ బొడ్డు శ్రవణ్ కుమార్ చిలుక సోమన్న బొడ్డు జానీ కె నాగచైతన్య యు హర్షవర్ధన్ ఎ మని కృష్ణ సి హెచ్ సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో జరిగే వక్ఫ్ బచావో మార్చ్ ను

# జయప్రదం చేయాలని ముస్లిం సంఘాల పిలుపు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 11 పార్లమెంట్లో అక్రమంగా ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లుకు,నిరసనగా ఈనెల 13వ తేదీన హైదరాబాద్ లోని ట్యాంక్బండ్ పై జరిగే,వక్ఫ్ బచావో,మార్చ్ లోయాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఎస్సీ ఎస్టీ,బీసీ,మైనార్టీలు, పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలపాలని ముస్లిం సంఘాలు కోరడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ అధ్యక్షులు ఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ ఇటీవల మోడీ అక్రమంగా ముస్లింల భూములు లాక్కోవాలని దురుద్దేశంతో,వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందని ఇది రాజ్యాంగానికి విరుద్ధమని ఈ అక్రమ బిల్లును పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా అల్లా పేరుతో పేద,బడుగు బలహీన వర్గాల,ముస్లిం ల సంక్షేమం కోసం దానం చేసిన భూములను లాక్కోవడం ఎంతవరకు,సమంజసం అని బిజెపి ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరిం చుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల కార్యచరణ ప్రకటించి పెద్ద ఎత్తున ఆందోళన కార్య క్రమాలు చేపడతామని బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే హైదరాబాద్లో జరిగే వక్ఫ్ బచావో మార్చ్ లో ఉమ్మడి నల్లగొండ నలుమూలల నుండి యువత పెద్ద ఎత్తున పార్టీలకు అతీతంగా జెండాలను పక్కన పెట్టి,ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసద్ సహాబ్,భువనగిరి పట్టణ మైనార్టీ యూత్ లీడర్ సయ్యద్ ఆమెర్,వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ ఉపాధ్యక్షులు ఎండీ ఇష్తియాక్,ఇస్లాంపూర యూత్ లీడర్ ఆసిమ్,ఎండీ ఆసిఫ్ నాయకులు సయ్యద్ ఆదిల్ ఎండీ రాషెద్ ఎండీ నసీమ్, సయ్యద్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ గామ్ చలో బస్తి చలో అభియాన్ కార్యక్రమం



వెంకటాపురం (తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 11 ములుగు జిల్లా వెంకటాపురం మండలం బిజెపి కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా రోజువారీగా గ్రామాలను సందర్శిస్తూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రజల్లోకి తీసుకుపోయే ఉద్దేశంతో అలాగే గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు వక్ఫ్ సవరణ బిల్లు కలిగే ప్రయోజనాలు ప్రజలకు తెలియజేసేందుకు గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్ తెలిపారు ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని నూగురు, బర్లగూడెం, వెంకటాపురం, పలు గ్రామాలలో పరిశీలించి స్థానిక ప్రజలను అక్కడి స్థితిగతులను తెలుసుకోవడం జరిగిందన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ఉభయ సభల్లో వ క్ఫ బిల్లు సవరణకు ఆమోదం లభించిందని వ క్ఫ సవరణ ద్వారా ముస్లింలకు ఎటువంటి నష్టం లేదని దాని ద్వారా జరిగే మేలు అలాగే భవిష్యత్తులో జరగబోయే ప్రయోజనాలు గురించి తెలియజేసేందుకు ఈ కార్యక్రమం అన్నారు మండలంలో ప్రతి గ్రామాన్ని బిజెపి కార్యకర్తలు సందర్శించి ఈ బిల్లు సవరణ ద్వారా జరిగే ఉపయోగాలు అలాగే ప్రభుత్వ పథకాలు గడపగడపకు తెలియజేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా సెక్రెటరీ అట్లూరి రఘురాం సీనియర్ నాయకులు సంక హేమ సుందర్, మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్ మండల ఉపాధ్యక్షులు చిత్తం ఈశ్వరరావు మహిళా మోర్చా అధ్యక్షులు అంకాల దుర్గ, బీజేవైఎం నోముల శ్రీ కిషన్ మండల నాయకులు రా మల్ల రాజు కుంజ నరేంద్ర తదితరులుపాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11:లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించండం జరిగింది.. క్లబ్ అధ్యక్షులు రామస్వామి మరియు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం మనందరికీ ఆదర్శప్రాయమని, విద్యార్థులు ఆయన అడుగుజాడల్లో నడుచుకుంటూ ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.కార్యక్ర మంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, జోన్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, చింతకుంట్ల పూర్ణచంద్ర రెడ్డి, ఉప్పల .లక్ష్మారెడ్డి,చిలక రాజు శ్రీనివాస్,సరి కొప్పుల నాగేశ్వరరావు, , పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణంలో చలివేంద్రం ప్రారంభోత్సవం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 11: మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఆలేరు పట్టణంలోని స్థానిక బస్టాండ్ సమీపంలో చలివేంద్ర కెంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ భీర్ల అయిలయ్య, తెలంగాణ రాష్ట్ర మహిళా కోపరేటివ్ డెవల్ఫమేంట్ చైర్మన్ బండ్రు శోభారాణి చలివేంద్రన్ని ప్రారంభించరు. అనంతరం సంస్థను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆలేరు పట్టణానికి పట్టణ ప్రజలు మండలానికి చెందిన వివిధ గ్రామాల నుంచి ప్రజలు వారి వారి పనుల రిత్యా నిత్యం ఆలేరు కు వచ్చి పోయే ప్రజల దాహార్తిని తీర్చడానికి ఇలాంటి మంచి పనులు ప్రజలకు ఉపయోగ కరమైన కార్యక్రమాలు మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఈలాంటి కార్యక్రమాలు మరేన్నో చేయ్యలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అద్యక్షులు కోంఢ్రాజు వెంకటేశ్వర రాజు,ఉపాధ్యక్షులు కూళ్ళ నర్సింహులు,ప్రధాన కార్యదర్శి తుంగ కుమార్,ట్రెజరర్ చిక్క శ్రావణ్ కుమార్, సంస్థ సభ్యులు దూసరి మురళి, బండి శ్రీనివాస్, సంద ఉప్పలయ్య, మలోత్ శ్రీను నాయక్,గల్మ రాజిరెడ్డి,గాజుల వెంకటేష్,అంగడి అంజనైయులు,తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థి చదువుకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థిక సహాయం



పెనుబల్లి ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక)మండల పరిధిలోని కరాలపాడు గ్రామానికి చెందిన సాతునూరి ప్రణీత్. తండ్రి శ్రీనివాసరావు. తల్లి కమలా కుమారి వ్యవసాయ కూలీలు కావడం వల్ల ప్రణీత్ వెటర్నరీ సైన్స్ ఫస్ట్ ఇయర్ మామునూరు వరంగల్ జిల్లా నందు చదువుతున్నాడు. తల్లిదండ్రులు ఇద్దరు వ్యవసాయ కూలీలు కావడం వల్ల ఆర్థికంగా కుమారుడికి పెట్టలేక ఇబ్బంది పడుతున్న సమయంలో స్ఫూర్తి ఫౌండేషన్ సహాయ కార్యక్రమాలను చూసి స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావుని సంప్రదించి వారి ఆర్థిక పరిస్థితులు తెలియజేశారు. అనంతరం వరక రామారావు ఆయన బృందంతో విద్యార్థి ఇంటిని ఆర్థిక పరిస్థితులు స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఇదే విషయాన్ని స్ఫూర్తి ఫౌండేషన్ దాతల దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే వారు స్పందించి విద్యార్థికి ఒక సంవత్సరానికి అయ్యే ఫీజు 1,00,000/- (లక్ష రూపాయలు) చెక్ ను విద్యార్థి కి అందించారు. ఇంతటి గొప్ప సహాయాన్ని అందించిన స్ఫూర్తి ఫౌండేషన్ దాతలకు విద్యార్థి కుటుంబం, బంధువులు, గ్రామస్తులు, కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషక పక్వాడ్ కార్యక్రమం

డోర్నకల్ ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక) మరిపెడ మండలం ఎలమంచిలి తండ గ్రామపంచాయతీ నందు ఎల్లమంచిలి తండా అంగన్వాడి కేంద్రంలో ఈరోజు పోషక పక్వాడ్ కార్యక్రమం అంగన్వాడీ టీచర్ సరిత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎల్లంపేట సెక్టర్ సూపర్వైజర్ ఉషారాణి హాజరై చిన్నారులకు బాలింతలకు పిల్లల తల్లిదండ్రులకు పోషకాహారం ఉపయోగాలను వివరించారు. తల్లులకు ప్రీస్కూల్ కార్యక్రమాల గురించి ఆహ్వాన కల్పించి ప్రతి ఒక్క పిల్లల తల్లిదండ్రులు ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని అంగన్వాడి కేంద్రంలో ప్రతిరోజు ఇచ్చే పాలు గుడ్లను సక్రమంగా తీసుకోవాలని బాలింతలు, గర్భిణీలకు, సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి తండా 1 అంగన్వాడీ టీచర్ భారతమ్మ, యలమంచిలి తండా 2 అంగన్వాడీ టీచర్ బానోతు సరిత, అంగన్వాడి ఆయాలు బానోతు శారద, నాగమణి, తల్లులు శారద, మౌనిక ,సంధ్య, సోనియా, సరస్వతి ,హిందూ ,అంకు , జమున, జెనీలియా ,గంగోత్రి, సింధు, హేమ, బిందు, తదితరులు పాల్గొన్నారు.

# కదలరు.. కుర్చీ వదలరు..! ఏళ్లుకు పైబడి ఒకే సీటులో తిష్ఠ

**- పాతుకుపోయిన ఉద్యోగులు- ఇష్టారాజ్యంగా మారిన వైనం-కొంత మంది ఉద్యోగులు అవినీతి చేసి సస్పెండ్ అయిన తిరిగి అదే కార్యాలయంలో పోస్టింగ్ వేయొచ్చుకొని ప్రజా ప్రతినిధులు తో చేతులు కలిపి చక్రం తిప్పుతున్నారు..- ఏజెన్సీలో ఉద్యోగ బదిలీలు చేపట్టాలి..!- ఏళ్లతరబడి పాతుకుపోయిన ఉద్యోగులు కదలాల్సిందే..- సామాజిక కార్యకర్త కర్నె రవి**

పినపాక,, ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక) పినపాక నియోజకవర్గం లోని మణుగూరు సబ్ డివిజన్ కేంద్రంలో చాలా మంది ఉద్యోగులు ఏళ్ళతరబడి ఆయా కార్యాలయాలలో ఎటువంటి బదిలీలు లేకుండా పాతుకుపోయారని, ఉన్నతా ధికారులు వెంటనే స్పందించి, ఏళ్ల తరబడి పాతుకుపోయిన ఉద్యోగాలను గుర్తించి, ఏజెన్సీలో ఉద్యోగ బదిలీలు చేపట్టాలని, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రభు త్వాలు మారినా.. ప్రజాప్రతినిధులు మారినా సబ్ డివిజన్ కేంద్రంలో పనిచేసే కొంత మంది ఉద్యోగులు మాత్రం ఇక్కడ జాయినై ఇక్కడే ఏళ్ల తరబడి ఉండిపోయారని, కద లరు, సీటు వదలరు అన్న చందం గా వీరి వ్యవహార శైలి నెలకొందని ఆరోపించారు. కొందరు ఉద్యోగులు ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖా తర్ చేస్తూ బదిలీల జీవోలను కూడా పక్కనపెట్టి విధులు నిర్వ హిస్తున్నారని ఆయన ఆగ్రహిం చారు. ఏళ్లుగా ఒక చోటే పని చేస్తుంటే చక్రం తిప్పక మరేం చేస్తా రు అనే విధంగా పరిస్థితి నెలకొంద న్నారు. కనీస బదిలీలు కూడా వీరికి లేకపోవడంతో సబ్ డివి జన్లోనే విభాగాలు మారుతూ ఉద్యోగాలు చేసుకుంటున్నారని, స్థానిక పరిస్థితులపై పూర్తి అవ గాహన ఉన్న వీరికి బదిలీలు లేకపోవడంతో వచ్చిన ఉన్నతాధికా రులు వారినే ఫాలో అవు తున్నారని,దీంతో అధికారం ఇష్టారాజ్యంగా మారుతోందన్నారు. కొంత మంది బదిలీలు వచ్చినా వెళ్లకుండా గతంలో నిలుపుదల చేయించుకున్నారని, కొంత మంది ఉద్యోగులు 10 ఏళ్లగా ఒకే సీటుకు పరిమితమై చక్రం తిప్పుతున్నారని. బదిలీలు ఉన్నా వివిధ విభాగాల్లో సీట్లు మారతారు తప్ప వేరొక చోటుకు బదిలీ ఉండకపోవడంతో ఆడిందే



ఆట అన్న చందాన సబ్ డివిజన్ కేంద్రంలో కొంత మంది ఉద్యోగుల తీరు ఉందన్నారు. దీంతో ఇష్టానుసారం పనిచేస్తు,అనేక ఆరోపణలు ఉన్న ప్పటికి వీరిని ఏమీ చేయలేని పరిస్థితి ఉన్నతాధి కారు లలో నెలకొందన్నారు. మరోవైపు బదిలీల ఉత్తర్వులు వచ్చిన కొందరు ఉద్యోగులు ప్రజాప్రతినిధులతో అంటకాగి బదిలీలు నిలుపుదల చేసుకున్న ఘటనలు కూడా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతా ధికారులు ఏళ్లుకు పైబడి ఒకే సీటులో తిష్ఠవేసి పాతుకుపోయిన ఉద్యోగులను గుర్తించి, ఏజెన్సీలో ఉద్యోగ బదిలీలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## అంధకార సమాజానికి వెలుగుదారి జ్యోతిరావ్ పూలే సామాజిక అణచివేతలపై పూలే పోరాటాలు ఆదర్శం

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి**

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 11 ( తెలంగాణ పత్రిక): సమాజంలో కొనసాగుతున్న వివక్షతకు, అణచివేతలకు గురవుతూ అంధకారంలో మగ్గుతున్న పీడిత కులాలకు, మహిళలకు వెలుగుదారి చూపిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావ్ పూలే అని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సాంఘిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే 199వ జయంతిని శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నందు ఘనంగా నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం దేశంలో అక్షరాస్యత కేవలం 11 శాతమేనని, సమాజంలో 89శాతం మందిని చదువుకు దూరం పెట్టిన పరిస్థితిలో ప్రధానంగా దళిత, బహుజన, మహిళలకు జ్యోతిరావు పూలే వారిలో జ్ఞాన కాంతులు వెలిగించారని కొనియాడారు. కులం పేరిట, ధర్మం పేరిట ప్రజలను అజ్ఞానంలో ఉంచేందుకు చేసిన కుట్రలను తిప్పి కొడుతూ ప్రజలను చైతన్యవంతం చేసేందుకు పూలే తన జీవితాన్నే అంకితం చేశారని అన్నారు. దళిత, బహుజన, స్త్రీల చదువుకోసం 1848లోనే తన సహచరి సావిత్రి బాయ్ పూలే, ఫాతిమా షేక్ సహకారంతో భారత దేశంలో తొలి పాఠశాలను స్థాపించాడని, గ్రామాల్లో ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాడని, బాల్యవివాహాల రద్దు, వితంతు స్త్రీల పునర్ వివాహం కోసం కృషి చేసి వారికి మెరుగైన జీవితం



అందించారని కొనియాడారు. స్వేచ్ఛా, సమానత్వం, సంక్షేమం, అందరూ ఆనందంగా బ్రతకాలన్న లక్షల్ని తన జీవితంలో భాగం చేసుకొని జీవితాన్ని సార్ధకత చేసుకున్న పూలే నేటి తరానికి ఆదర్శమని, ఆయన ఆశించిన లక్షలను నెరవేర్చేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, కె రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, నూనావత్ గోవిందు, బత్తుల సురేష్, కత్తెర్ల రాములు, అజీజ్, కొచ్చెర్ల జోసెఫ్, కొచ్చెర్ల రాకేష్, సోమయ్య, బాజోజు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రధాన ఆసుపత్రి నూతన సీఎంఓ డా.ఆర్ కిరణ్ రాజ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన సమాచార హక్కు సాధన స్రవంతి సంస్థ కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బండా. శ్రీధర్ రెడ్డి

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 11 ( తెలంగాణ పత్రిక )సింగరేణి హాస్పిటల్ నందు డా. ఆర్. కిరణ్ రాజ్ కుమార్ గారు సీఎంఓ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించినందున సమాచార హక్కు సాధన స్రవంతి సంస్థ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బండా. శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మెమొరాండం ఇవ్వడం జరిగింది సమాచార హక్కు చట్టాన్ని సింగరేణిలో పారదర్శకతతో నిష్పక్షపాతంగా అమలుచేసి దరఖాస్తు చేసిన వారందరికీ పూర్తిస్థాయిలో సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుకుంటూ అలాగే మెడికల్ బోర్డులో ఎలాంటి అవకతవకలు తావివ్వకుండా అర్హులైన కార్మికులందరికీ న్యాయం చేయాలని సింగరేణి హాస్పిటల్ నందు కార్మికులందరికీ అన్ని రకాల వైద్య సదుపాయాలను కల్పించాలని మాయొక్క సమాచార హక్కు సాధన స్రవంతి సంస్థ ద్వారా




మేము కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మురళీమోహన్, అంజాద్ పాషా, జితేందర్ రెడ్డి, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే 198 వ జయంతి



ధర్మసాగర్ ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక)హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో మహాత్మ జ్యోతిరావు పూలే198వ జయంతి వేడుకను పురస్కరించుకొని శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు హనుమకొండ జిల్లా ఎంఎస్పి అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ లు పాల్గొని మాట్లాడుతూ మహనీయులు జ్యోతిరావు పూలే అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక గీటురాయి దీటురాయి అని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అన్ని మతాలు కులాల ప్రజలు సామాజిక సంస్కరణ ఉద్యమంలో చేరవచ్చునని సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడనీ తన సతీమణి సావిత్రిబాయి పూలే కు విద్యపట్ల ఉన్నటువంటి శ్రద్ధను గ్రహించి ప్రోత్సహించిన వ్యక్తి అని విద్యను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా అని అతని ప్రోత్సాహంతోనే సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా ఆదర్శప్రాయంగా నిలిచిందని అన్నారు. బాలికల కోసం పూణేలో వీరు పాఠశాలను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడని విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనేనని ఇలాంటి మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఈసందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి చిలుక రాజు వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు ఎమ్మ ర్పి స్ మండల నాయకులు బొడ్డు ప్రణయ్ నక్క రమేష్ రీపిక మహేష్ బొడ్డు శ్రవణ్ కుమార్ చిలుక సోమన్న బొడ్డు జానీ కె నాగచైతన్య యు హర్షవర్ధన్ ఎ మని కృష్ణ సి హెచ్ సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘ సేవకుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి






కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 11 ( తెలంగాణ పత్రిక)మీడియా అకాడమీ యూనియన్ . ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు దాసరి సాంబశివరావు . ఆముదాల బాలకృష్ణ. పులి రమేష్.. రాజేష్. విష్ణు. సారధి. శీను. రాము. రమేష్. అవినాష్.. గణేష్.. శంకర్. యూనియన్ సభ్యులు... అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది. సమాజంలో కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని భావించారు...

## దాహం తీర్చడానికే చలివేంద్ర ఏర్పాటు

**సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి**




డోర్నకల్, ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక):వేసవిలో బాటసారులు, ప్రయాణికుల దాహం తీర్చడానికే చలివేంద్ర ఏర్పాటు చేసినట్లు జన వికాస సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి అన్నారు. శుక్రవారం మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలోని మంగ్రిగూడెంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో అలువాల సాయి దీపక్ తాత భద్రయ్య జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజు ఎండల తీవ్రత అధికమవుతున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రజల దాహార్తిని తీర్చడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. గ్రామాలలో జన వికాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అలువాల యాదగిరి, దుస్స బాబు,భాస్కర్, అజయ్ కుమార్,నాగు, శ్రీనివాస్,సంస్థ సహా ఆర్డినేటర్ జజ్జూరి వాణి, డోనికేన ఉపేంద్ర, గ్రూప్ సభ్యులు ఉష, సమ్మక్క, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి గురువు బొంపెల్లి రంగా రావు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వర్ధన్నపేట, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక)వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బొంపెల్లి రంగా రావు మరణించగా వారి పార్థివ దేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. తను చిన్నప్పుడు విద్యా బుద్ధులు నేర్పి తను ఇంత ఎత్తుకు ఎదగడానికి సహకరించిన చిన్ననాటి గురువును కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్వీపర్లకు పెండింగ్ వేతనాలు విడుదల చేసి ఆదుకోవాలి

నర్సంపేట ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక) ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు గత కొన్ని నెలల నుండి పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని బి ఆర్ టి యు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ ఇన్చార్జి డిఆర్ఓ సంధ్యారాణి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ వచ్చే అరకొర వేతనం కూడా సమయానికి రాక 9 నెలల నుండి కార్మిక కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొన్ని రోజులు అయితే వేసవి సెలవులతో పాఠశాలలు మూతపడుయి కావున కలెక్టర్ వెంటనే స్పందించి పెండింగ్ వేతనాలు ఇచ్చే విధంగా చూడాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ జిల్లా తప్ప అన్ని జిల్లాల్లో ఉన్న కార్మికులకు వేతనాలు అందాయని జిల్లా విద్యా అధికారుల నిర్లక్ష్యంతో ఈ కాలయాపన జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో గొర్రె విజయ రేణుక సరిత అనిత, తదితరులు పాల్గొన్నారు.

## బహుజన్ సామాజిక్ పార్టీ (బీ ఎస్ పీ) కార్యాలయంలో ఘణంగా 198వ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచన విప్లవ సాధనకై కృషి చేస్తాం- బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల నాయకులు

చర్ల ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక)చర్ల మండల కేంద్రంలోని బహుజన సమాజ్ పార్టీ (బీ ఎస్ పీ) కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం నియోజక వర్గ ప్రధానకార్యదర్శి, చర్ల మండల పార్టీ ఇంచార్జ్ సామల ప్రవీణ్, మండల అధ్యక్షులు కొండా కౌశిక్ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఒక సంఘసంస్కర్త, సామాజిక జ్ఞానోదయుడు, సంఘ సేవకుడు, రచయిత, విప్లవ కార్యకర్త, మహిళ విద్య అభివృద్ధికి మార్గదర్శి నిత్య స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఆయన ఏప్రిల్ 11, 1827 లో జన్మించారని, 1890 లో మహాత్మ జ్యోతిరావు పూలే మరణించారని అన్నారు. జ్యోతిరావు పూలే జన్మించిన తర్వాత తన తల్లిని కోల్పోయారని, ఆయన తండ్రి పూల వ్యాపారం కూరగాయల వ్యాపారం చేసేవారని తెలిపారు. జ్యోతిరావు పూలే చదువు 7 వ తరగతి వరకు సవాబుగా జరిగిందని, ఆయన పెరిగిన వాతావరణం మానసికంగా దృఢంగా వచ్చింది. జ్యోతిరావు పూలే బాల్యంలోనే 13వ సంవత్సరమున సావిత్రి బాయ్ పూలేతో వివాహం జరిగిందని, అప్పుడు సావిత్రిబాయి పూలే వయసు 9 సంవత్సరాలు ఉన్నాయని అన్నారు. తన జీవనం సాగిస్తున్న తరుణంలో ఒక సంఘటన అతని హృదయంలో ఒక హృదయంలో విత్తనంలా మొలకెత్తిదన్నారు. జ్యోతిరావు పూలే ఒక పెళ్లి బంతి భోజనంకి హాజరయ్యారైన సమయంలో బంతిభోజనంలో కొందరిని వెనక్కి నెట్టేశారని, ఆ సమయంలో ఆయన తట్టుకోలేక పోయారని అన్నారు. ఈ సంఘటన మహిళలు చదువు నేర్పించాలనే ఆలోచన, బ్రాహ్మణుల వ్యతిరేకించడం ఆపాలని ఆయన పోరాటం సాగించారు. ఇప్పటికీ ఆ పోరాటం కొనసాగుతూనే ఉందని, పోరాటం ఆగిన విప్లవం మాత్రం ముందుకు సాగుతునే ఉందన్నారు. 1848లో బాలికల కోసం ఒక పాఠశాలను ఏర్పాటు చేశారని, అదే సమయంలో మహారాష్ట్రలో మత సంస్కరణ సాగుతుందని,



ఒకపక్క స్త్రీలకు విద్య దూరం కాకుండా ఉండాలని పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభించారని, జ్యోతిరావు పూలే అప్పటి ఉద్యమం విప్లవం ఇప్పటివరకు ఆగకుండా మహిళల స్వేచ్ఛగా ఉండడానికి తోడ్పడిందని అన్నారు. జ్యోతిరావు పూలే ఆలోచన కారణంగా ఇప్పటివరకు మహిళలకు చదువు నేర్పించడం ఎంతోమంది ఉన్నత స్థాయికి చేరడానికి తన భార్య సావిత్రిబాయి పూలే మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పాఠశాలలో పాఠాలు చెప్పి వారి ఎదుగుదలకు తోడ్పడ్డారని అన్నారు. వారి జ్ఞాపకాలని స్మరించుకుంటూ ఈ రోజు బీఎస్పీ పార్టీ తరపున వారికి పూలమాలవేసి ఘనంగా సన్మానించుకుంటున్నామని అన్నారు. జరగబోయే ప్రతి కార్యక్రమాలు కూడా తన జ్ఞాపకాల విప్లవం అనేకమైన మహిళలకు అండగా ఉంటూ వారు ఎదుగుదలకు మనమంతా తోడ్పడాలని బాల్య వివాహాలు అరికట్టాలని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మహనీయుల ఆశయాల సాధనకై నిరంతరం కృషి చేస్తామని వారి ఆశయాలను సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, మండల ప్రధాన కార్యదర్శి ఏకుల వెంకటేశ్వర్లు, పార్టీ కార్యదర్శి నక్క సాంబయ్య, పార్టీ కోశాధికారి పంబి కుమారి, మండల నాయకులు నాగమణి, లక్ష్మీ, పున్నారావు,బి సూరమ్మ, లక్ష్మి, స్వామి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో విద్యతోనే ప్రాధాన్యత లభిస్తుందని జ్యోతిబా పూలే గుర్తించారు

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట – ప్రతినిధి, ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక) సమాజంలో విద్యకి చాలా ప్రాధాన్యత లభిస్తుందని జ్యోతిబా పూలే గుర్తించారని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సూర్యాపేట పట్టణంలో శుక్రవారం నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే 199 వ జయంతి ఉత్సవ కార్యక్రమం లో తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో విద్య వలన ప్రాధాన్యత, గుర్తింపు లబిస్తుందని గుర్తించిన మొదటి వ్యక్తి పూలే అని , ఆనాటి కాలంలో అస్పృశ్యత, లింగ వివక్షత ఉండేదని వాటిని నిర్మూలించేందుకు, వితంతువులకి పునర్వివాహం చేసేందుకు జ్యోతిబా పూలే ఎంతగానో కృషి చేసారని అన్నారు. మహిళ సాధికారత లభిస్తే వారు సమాజానికి ఆలంబనగా నిలుస్తారని నమ్మి మహిళలు చదువుకుంటేనే సమాజం బాగుపడుతుందని జ్యోతి బాపూలే సోదరికి,భార్య సావిత్రి బాపూలేకి చదువు చేప్పి మొదటి మహిళల ఉపాధ్యాయురాలుని తయారుచేయటంతో మొదటి అడుగు వేశారని వారిని ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు అంతరిక్ష యాత్రలు చేసే స్థాయి కి ఎదిగినారని తెలిపారు. జ్యోతిబా పూలే ఆశయాలు అమలులో భాగంగా నేడు కార్పొరేట్ పాఠశాలలకి దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత అర్హతలున్న ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను బోధిస్తున్నామని, ఉచితంగా యూనిఫారం, పుస్తకాలు, నోట్ బుక్స్ నాణ్యమైన భోజనం, ఆర్ ఓ త్రాగునీరు అందిస్తున్నామని, జిల్లాలో 13 ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ ని ఉపయోగించి చదువు చెప్పటం జరుగుతుందని, ఉన్నత పాఠశాలలో డిజిటల్ బోర్డులు ద్వారా బోదించటం జరుగుతుందని తెలిపారు. పాఠశాలకి వెళ్ళని విద్యార్థులని గుర్తించి వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందరిని పాఠశాలలో చేర్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని



తెలిపారు.జిల్లాలో చదువు రాని విద్యార్థులు ఉండకూడదని అన్నారు. మనం అందరం తెలిసిన విద్యార్థులని ఎలా చదువుతున్నారో అడిగి తెలుసుకోవాలని మంచిగా చదివే వారికి ఏదైనా బహుమతి ఇచ్చి ప్రోత్సాహించాలని సూచించారు. తదుపరి టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలించేందుకు, మహిళల విద్య , విద్య ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, అట్టడుగు వర్గాల ప్రజలను ఉన్నత స్థానానికి చేర్చేందుకు జ్యోతిబా పూలే ఎంతగానో కృషి చేసారని,జ్యోతిబా పూలే ఆశయాలు సాధించిన రోజునే మనం వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బాపూలే అడుగుజాడల్లో నడుస్తూ కులగణన చేసిందని, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగ ఫలాలను అందించాలని అన్ని రంగాలలో 42 శాతం అమలు చేసేందుకు అసెంబ్లీ లో చట్టం చేసి పార్లమెంట్ కి పంపటం జరిగిందని తెలిపారు. అనంతరం బిసి ఉద్యోగుల డైరీని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వి రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్,బి సి అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్, కుల సంఘ పెద్దలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలను నిబంధనలకు విరుద్ధంగా నియామకం చేసిన డిపిహెచ్ఎన్ఓ పై చర్యలు తీసుకోవాలి

### బి ఆర్ టి యు ఆధ్వర్యంలో కలెక్టర్ కి ఫిర్యాదు

నర్సంపేట ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక): వరంగల్ డి ఎం హెచ్ ఓ ఆఫీసు లో ఇంచార్జీ డిపి హెచ్ ఎన్ ఓ డిస్టిక్ పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తించిన సమయంలో అవినీతికి పాల్పడి నిబంధనలకు విరుద్ధంగా ఆశాల నియమాకాలు చేపట్టిన డి పి హెచ్ ఎన్ ఓ పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సత్య శారద కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఆశలను రిక్రూట్ చేసుకోవాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ గ్రామానికి ఆశా కార్యకర్త అవసరం ఉంటే స్థానికంగా నివాసం ఉంటూ ఆ ఊరి కోడలు అయ్యుండి గ్రామ సభ తీర్మానం లేదా హెల్త్ కమిషనర్ నుండి నోటిఫికేషన్ విడుదల చేసి జిల్లా కలెక్టర్ ద్వారా నియామకాలు చేపట్టాలి తప్ప ఎవరికి తెలియకుండా దొంగ చాటుగా అవినీతికి పాల్పడి నోడల్ ఆఫీసర్ల ద్వారా



సమాచారాన్ని సేకరించి నాన్ లోకల్ వ్యక్తులను తీసుకోవడం సరికాదని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఇలా నిబంధనల విరుద్ధంగా 20 మంది ఆశాలను నియమాకాలు చేసిందని ఒక్కొక్కరి దగ్గర నుండి లక్ష రూపాయల వరకు డబ్బులు వసూలు చేశారని ప్రత్యేక జిల్లా అధికారిని కేటాయించి లోతుగా విచారణ చేస్తే ఇంకా అనేక విషయాలు బయట పడతాయని తెలిపారు.

## కాటన్ కట్టడానికి తూట్లు

ఉభయ గోదావరి జిల్లాల్లో సుమారు 10 లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేస్తున్న ధవళేశ్వరం ఆన కట్ట భద్రతపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. కాటన్ మహాశయుడు నిర్మించిన ఈ అద్భుత కట్టడం కనీస నిర్వహణను గత అయిదేళ్లలో జగన్ సర్కారు పట్టించుకోలేదు. దీనికి అక్రమార్కులూ తోడయ్యారు. బ్యారేజీ గేట్లకు తూట్లు పొడుస్తూ రొయ్య సీడ్ అపహరిస్తున్నారు. ఆనకట్ట గేట్ల వద్ద రొయ్య విత్తనాల సేకరణ నిబంధనకు విరుద్ధం. బ్యారేజీ గేట్లకు కొందరు రంధ్రాలు చేసి గొట్టాలు అమర్చి ఈ పని చేస్తున్నారు. విజ్జేశ్వరం నుంచి ధవళేశ్వరం వరకు ఉన్న గోదావరి నాలుగు పాయల్లో రోజుకు వెయ్యి లీటర్లకుపైగా ఈ విత్తనాలు సేకరిస్తున్నట్లు అంచనా. లీటరు ధర సుమారు రూ.300 ఉండటంతో గిరాకీ ఉన్న ప్రాంతాలకు తరలిస్తున్నారు. బొబ్బర్లంకలో మత్స్యశాఖ కార్యాలయం ఉన్నా దృష్టిపెట్టడంలేదు. ఇప్పటికే గేట్లు తుప్పుపట్టి ప్రమాదకరంగా ఉన్నాయి. వీటికి తోడు రంధ్రాలు చేస్తుండడంతో జలాలు వృథాగా పోతున్నాయి. రబీ పంట కాలంలో గోదావరికి నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పుడు ఈ జలాలు ఎంతో కీలకం. ఫలానా నంబరు గేటు వరకు తమదంటూ సరిహద్దులు నిర్దేశించుకుని దందా సాగిస్తున్నారు. గతంలో బొబ్బర్లంక, ధవళేశ్వరం రహదారుల మధ్య వివాదం ఏర్పడి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తగా పోలీసులు జోక్యం చేసుకున్నారు. పటిష్ఠ నిఘాకు సీసీ కెమెరాలు పెడతామని చెప్పినా ఆ దిశగా చర్యలు లేవు. ప్రస్తుతం వరద తగ్గడంతో బ్యారేజీ వద్ద నిత్యం 100 మంది వరకు దందా సాగిస్తున్నట్లు జలవనరులశాఖ అధికారులు గుర్తించారు.

## జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి

### బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11:భారతదేశంలో అత్యున్నత గౌరవ పురస్కార మైన భారత రత్న అవార్డు ను పూలే దంపతులకు ఇవ్వాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.... ఈ గౌరవపురస్కారానికి పూలే దంపతులు తప్ప భారతదేశం చరిత్రలో మరో జంట దొరకదని అసలు ప్రపంచంలోనే రెండు శరీరాలు ఒకే మనసుతో జీవితాంతము మానవ మార్పు కృషి చేసిన మహోన్నతమైన జంట మరొకటి ఈ భూమి మీద లేదని అది ఒక పూలే జంటకు మాత్రమే సాధ్యమైందని వారికి భారతరత్న ఇచ్చి కేంద్ర ప్రభుత్వం తమ గౌరవాన్ని చాటుకోవాలని ఆయన అన్నారు. వెనుకబడ్డ బీసీ కులంలో పుట్టడం వల్లనే జ్యోతిరావు పూలే కు ఇంతవరకు భారతరత్న ఇవ్వలేదని అగ్రవర్ణాలు చెందిన అనేకమందికి ఈ దేశంలో భారతరత్న అవార్డు ఇచ్చారని, శూద్రుడైన చత్రపతి శివాజీని దేశం ముందు పెట్టింది పూలేనే అన్న విషయాన్ని అందరూ గ్రహించాలని జ్యోతిరావు పూలే కు భారతరత్న ఇవ్వాలని కర్ణాటక మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో తీర్మానం పాస్ చేసి కేంద్రానికి పంపాలని, ఆనాటి సంఘసంస్కర్తలుగా పేర్మిన అనేకమంది అగ్రకులాల వారు తమ భార్యలకు ఎలాంటి చదువు చెప్పించలేదని కానీ జ్యోతిరావు పూలే తన భార్యను మహిళా ఉపాధ్యాయు రాలిగా తీర్చిదిద్దిన ఘన చరిత్ర ఆయనది అని ఈ దేశంలో అగ్ర



కులాలు తమ చదువులకు పునాదులు వేసిన జంటగా పోలేరు చూడటం లేదని వారి నుంచి ఒక మేధావి కూడా వారి గురించి రాయడం మాట్లాడడం కల్పించడం లేదని వారిని గుర్తించి గౌరవించడం మన విధి అని ఆయన అన్నారు సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమ గుండ్ల నగేష్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య ఇంజమూరి వెంకటయ్య వాసా పల్లయ్య సయ్యద్ అవిరేండ్ల నాగేందర్ హుస్సేన్ కొమ్మరాజు వెంకట్ అంబటి బిక్షం వెంకటేశ్వర్లు మాజీ సర్పంచి ఆకారపు వెంకటేశ్వర్లు సు రోజు సీతారాము లు వడ్లమూడి ఉపేందర్ ముత్యాల భాస్కర్ బత్తిని శ్రీనివాసగౌడ్ పాల్గొన్నారు.

## జిపిఎఫ్ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

### టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు

సూర్యాపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక): జడ్పీ జిపిఎఫ్ పార్టీ ఫైనల్స్ లోన్స్ ఫైనల్ పేమెంట్స్ తదితర బకాయిలను వెంటనే చెల్లించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జెడ్పి జిపిఎఫ్ 4 ఫైనాన్స్ లోన్స్ ఫైనల్ పేమెంట్స్ తదితర బకాయిల చెల్లింపుల్లో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నివారించాలని కోరుతూ నిరసన ప్రదర్శన చేయడం జరిగింది ఈ నిరసన ప్రదర్శనకు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు హాజరయ్యారు వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ పరిధిలో నిర్వహించబడుతున్న జడ్పీ జిపిఎఫ్ పార్ట్ ఫైనల్స్, లోన్స్ ,ఫైనల్ పేమెంట్స్ గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్నాయని ,2023 నవంబర్ నుండి మార్చి 2025 వరకు 21 చెక్కులు పెండింగ్లో ఉన్నాయని ఈ చెక్కుల ద్వారా సుమారు 18 కోట్ల 72 లక్షల రూపాయలు ఉద్యోగులకు ,ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన అవసరం ఉందని, చెక్కుల చెల్లింపులు జాప్యంతో, పాటు వరుసక్రమం పాటించకుండా చెల్లింపులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ,ఈ రకమైన చర్యలు ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదనను కలిగిస్తున్నాయని తెలిపారు .నవంబర్ 2023 నుండి జనవరి 2024 వరకు 11 చెక్కులను పెండింగ్లో



పెట్టి ఫిబ్రవరి 2024 చెక్కుకు చెల్లింపు చేశారని, అదేవిధంగా మార్చి 2024 నుండి జనవరి 2025 వరకు 9 చెక్కులను పెండింగ్లో పెట్టి ఫిబ్రవరి 2025 చెక్కుకు చెల్లింపులు చేశారని తెలిపారు . ఈ రకమైన అసంబద్ధ చెల్లింపులను, చెల్లింపులలో జాప్యాన్ని నివారించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన ప్రదర్శనలో ఏ స్విచ్ ఆఫ్ జిల్లా అధ్యక్షులు సోమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు కె అరుణ భారతి పి శ్రీనివాసరెడ్డి జిల్లా కోశాధికారి జి వెంకటయ్య జిల్లా కార్యదర్శి ఆర్ దామోదర్ నాగేశ్వరరావు వి రమేష్ బి ఆడం డీలాలు కే పాండురంగ చారి కే బాల సైదిరెడ్డి సాంబయ్య డి శ్రీనివాస్ చారి చంద్ర శ్రీనివాసరావు ఆర్ సీనయ్య సిహెచ్ వీరారెడ్డి బి పాపిరెడ్డి వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ

## సామాజిక న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం తోటే సాధ్యం

### బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

తెలంగాణ పత్రిక,హైదరాబాద్ ఏప్రిల్ 11:పార్టీ జాతీయ విధానాల్లో భాగంగా తెలంగాణలో కులగణన జరిపిన కాంగ్రెస్ పార్టీ బీసీలు 56.36% ఉన్నట్లు లెక్క తేల్చిందని సోషల్ జస్టిస్ క్రెడిట్... కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, కాంగ్రెస్ అగ్ర నాయకుడు కేంద్ర స్థాయిలో రాహుల్, రాష్ట్రస్థాయిలో రేవంత్ రెడ్డి, సామాజిక న్యాయానికి న్యాయం చేశారని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. తేలిన లెక్కకు అనుగుణంగానే వారికి విద్య ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఉద్దేశించిన రెండు బిల్లులు ఇటీవల అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం అభినందనీయమని పేర్కొన్నారు. కామారెడ్డి లో చేసిన బీసీ డిక్లరేషన్ మేరకు వారికి రిజర్వేషన్లు కల్పించే విషయంలో ఎక్కడా తప్పటడుగులు వేయకుండా పకడ్బందీగా కులగణనకు పూనుకుందని బీసీల కుల గణన అన్ని రకాల పరిశీలనలో న్యాయపరమైన అంశాలలో నిలబడేలా డెడికేటెడ్ కమిషన్, డాక్యుమెంటేషన్ ద్వారా బిల్లులను ఆమోదించిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పట్ల తన నిబద్ధతను చాటుకుందని అన్నారు. అడ్డంకులు ఎదురు కావద్దు అని ఉద్దేశంతో వన్ మాన్ కమిషన్ ఏర్పాటు చేసి వ్యూహాత్మకంగా వ్యవహరించిందని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో వేసిన అపిడవిట్ల వల్లే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైంది అంటూ కొందరు చేస్తున్న వాదన హాస్యాస్పదమని అన్నారు. వర్గీకరణ పై బిజెపికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో వర్గీకరణ ఎందుకు చేయలేదు అని ప్రశ్నించారు.ఎస్సీలలో 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించారని గ్రూప్ 1 లో 15 ఉప కులాలు ఒక శాతం గ్రూప్ 2లో 18 ఉపకులాలు 9 శాతం, గ్రూపు3లో 26 ఉప కులాలకు ఐదు శాతం రిజర్వేషన్లు ప్రకటించడం జరిగిందని ఇక్కడే కొందరు రాజకీయం చేస్తున్నారని మాల లకు ఐదు శాతం రిజర్వేషన్లు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారని అయితే గ్రూపు మూడులో ఇచ్చిన ఐదు శాతం రిజర్వేషన్లు



కేవలం మాలలకు మాత్రమే కాదని అందులో 26 కులాలకు కలిపి ఐదు శాతం రిజర్వేషన్లు ఇచ్చిన విషయాన్ని ఉద్దేశపూర్వకంగా విస్మరించి ప్రజలను ఏ మారుస్తున్నారని ఇక బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి ఢిల్లీకి పంపిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాని మోడీతో చర్చించేందుకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్లాలని నిర్ణయించిందని ఈ అంశంలో ఇదొక ముందడుగు అని కుల గణన మొదలుకొని అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం వరకు షమీం అక్తర్ కమిషన్ నియామకం నుంచి ఎస్సీ వర్గీకరణ వరకు కాంగ్రెస్ పార్టీ చూపిన చిత్తశుద్ధిని ఆయా వర్గాల ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని ఆ పార్టీ నేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని ఎవరెన్ని రాజకీయాలు చేసినా అల్టిమేట్ క్రెడిట్ కాంగ్రెస్ పార్టీదే అని ప్రతిపక్షాలు గుర్తుంచుకోవాలని నూతి శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు.

## రేవుల్లో ప్రత్యక్షం..ఆన్‌లైన్‌లో అదృశ్యం

రాజమహేంద్రవరం: ఇసుక ఆన్‌లైన్‌లోనే కాదు.. ఆఫ్‌లైన్‌లోనూ పొందవచ్చు.. ఇదీ అధికారుల మాట. ఆన్‌లైన్‌లో చూస్తే ఆయా ర్యాంపుల్లో ఇసుక నిల్ అంటూ చూపిస్తోంది. రేవుల్లో మాత్రం భారీ లారీల్లో పెద్ద మొత్తంలో తరలిపోతోంది. ఆఫ్‌లైన్‌లో రేవు వద్ద ఇసుక కోసం వెళ్తున్న సామాన్యులు ఇదేంటని ప్రశ్నిస్తే.. అదంతే..! అనే సమాధానం ఎదురవుతోంది. ఇంటి అవసరాలకు రోజుకు లారీ, రెండు లారీలకు మించి ఇసుక అవసరం ఉండదు. అలాంటిది ఆఫ్‌లైన్ పేరిట అవకాశంతో రేవుల్లో ఏకమొత్తంగా 20 టన్నుల లారీలు ప్రత్యక్షమవుతున్నాయి. గాయత్రీ ర్యాంపులో పలు భారీ లారీల్లో ఇసుక తరలిపోయింది. 20 టన్నుల ఏకమొత్తంలో బుక్ చేసినట్లు బిల్లులు చూపిస్తున్నారు. అక్కడకు వచ్చిన సామాన్యుడికి మాత్రం.. లారీ ఇసుక కూడా లేదనే సమాధానం సిబ్బంది నగరానికి చెందిన సత్యనారాయణ ఇంటి పనుల నిమిత్తం ఇసుక కోసం ఆన్‌లైన్‌లో ప్రయత్నాలు చేస్తున్నారు. ఎక్కడా దగ్గర్లో ర్యాంపుల్లో ఇసుక చూపించడం లేదు. దీంతో రేవుల్లో చూద్దామని గాయత్రీ ర్యాంపునకు వెళితే అక్కడ భారీ లారీలతో ఇసుక తరలిపోతోంది. అవాక్కయిన ఆయన ర్యాంపు వద్ద రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. ఇసుక ఆఫ్‌లైన్‌లో లేదని, కేవలం ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలని సమాధానం ఇచ్చారు. అక్కడే ఆన్‌లైన్‌లో బుక్ చేసేందుకు ప్రయత్నిస్తే గాయత్రీ ర్యాంపులో ఇసుక ఉన్నట్లు చూపించడం లేదు.

# గర్భిణీ స్త్రీలకు సిజేరియన్ వద్దు- ప్రసవాలే ముద్దు

## -శాసనసభ్యులు బాలు నాయక్-ఆడ, మగ ఇద్దరూ సమానం ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దు:జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 11:ఆడపిల్లలు ఇంటికి మహాలక్ష్మిలని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపించవద్దని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అన్నారు.శుక్రవారం జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దేవరకొండలో పోషణ పక్షోత్సవాలలో భాగంగా "పోషణ జాతర" అమ్మ పోషణ- బిడ్డ లాలన అన్న అంశంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.50,60 సంవత్సరాలకు పూర్వం ఆస్పత్రులు అంతగా లేని సమయంలో 90% పైగా సాధారణ ప్రసవాలు అయ్యేవని, ఆ కాలంలో బాగా కష్టపడి పనిచేసేవారని, ప్రస్తుతం ఎలాంటి శారీరక శ్రమ లేకపోవడం ,సాంకేతికత పెరిగినందున అందరూ సిజేరియన్ ప్రసవాల వైపు వెళుతున్నారని అన్నారు. గర్భిణీ స్త్రీలు ఎట్టి పరిస్థితులలో సిజేరియన్ ప్రసవాలకు వెళ్లకుండా, సాధారణ ప్రసవం చేయించుకోవాలని, డాక్టర్లు సైతం తల్లి ,బిడ్డ ప్రాణాలకు ఇబ్బంది ఉన్నప్పుడు మాత్రమే సిజేరియన్ చేయాలని, లేదంటే సాధారణ ప్రసవాలు చేయాలని కోరారు. గర్భిణీ స్త్రీలు వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని,ఇందుకు పౌష్టికాహారాన్ని తీసుకొవాలని ,వారు బలంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన బిడ్డలు పుడతారని తెలిపారు .ముఖ్యంగా నువ్వులు, బెల్లం,పల్లి, మిల్లెట్స్ ఆహారం తీసుకోవడం, ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, పాలు తినాలని చెప్పారు. అలాగే కాలానికి అనుగుణంగా లభించే పండ్లు తినాలని , తల్లిపాలు సర్వరోగ నివారిని అని తల్లి పాలకు మించింది లేదని, ప్రతి గర్భిణీ స్త్రీ దీన్ని దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని చెప్పారు. ఆరోగ్యంగా ఉండి ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనివ్వాలని, రెగ్యులర్గా డాక్టర్ తో పరీక్షలు చేయించుకోవాలని, ఐరన్ టాబ్లెట్స్ వాడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, మహిళలకు, చిన్న పిల్లలకి ఇస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లలకు ఉన్న అవకాశాలు ఎవరికి లేవని, ఆడ పిల్లలు ఇంటికి మహాలక్ష్మి లని, ఆడవారికి ప్రస్తుతం అంగన్వాడీలతో పాటు ,పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయని, వీరందరికీ సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామని చెప్పారు. దేవరకొండ నియోజకవర్గానికి మరో 5 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ భావితరాలను ప్రపంచానికి తీసుకువచ్చే గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అన్నారు. డాక్టర్ల సలహాలను, సూచనలు పాటించాలని, పుట్టే బిడ్డ పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, పోషకాహారంపై దృష్టి పెట్టాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవద్దని, ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని




హెచ్చరించారు. ఆడ, మగ ఇద్దరూ సమానమని, ఆడపిల్లల పట్ల వివక్షత చూపించవద్దని, కడుపులో ఉన్న బిడ్డను బ్రతకనీయాలని పిలుపునిచ్చారు. దేవరకొండ ప్రాంతంలో గర్భిణీ స్త్రీలు, మహిళల రక్తహీనతను దృష్టిలో ఉంచుకొని వారు ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను పౌష్టికాహారం పై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డాక్టర్ శాలిని, డాక్టర్ విజయ, తదితరులు మాట్లాడారు. జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి సమావేశానికి అధ్యక్షత వహించారు.జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఏపీ డి శారద, హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ నుండి వచ్చిన డాక్టర్ రష్మీ, ఆర్డిఓ రమణారెడ్డి ,తహసిల్దార్ ,ఎంపీడీవో, వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ , గ్రామీనాభివృద్ధి శాఖల నుండి అధికారులు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు జిల్లా కలెక్టర్లు గర్భిణీ స్త్రీలు బాలింతలకు పోషణ కిట్లను అందజేశారు.గర్భిణీ స్త్రీలు , బాలింతలు, కౌమర బాలికలను ఉద్దేశించి ఏర్పాటుచేసిన స్టాల్స్, మిల్లెట్స్ వంటకాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి సందర్భంగా ఎంబీసీ కుల సంఘం నాయకత్వంలో బట్టర్ మిల్క్ అంబలి వాటర్ బాటిల్



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 11సంగారెడ్డి మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన స్మరించుకుంటూ ఆయన చేసిన కార్యక్రమాలు సంఘసంస్కర్త కుల వివక్షపై పోరాడిన యోధుడు వెనుకబడ్డ వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే ఆయన చేసిన కార్యక్రమాలు పూర్తితో ఎంబీసీ కుల సంఘం ఆధ్వర్యంలో వాటర్ బాటిల్ బటర్ మిల్క్ రాగిజావ ఏర్పాటు చేసిన ఎంబీసీ జిల్లా అధ్యక్షుడు రామ్ జోషి హనుమంతు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ ప్రజా సంఘాల నాయకులు అక్కడికి విచ్చేసిన నాయకులకు ప్రజలకు తమ వంతు సేవగా ఎండాకాలంలో నిరంతరంగా రాగిజావ పంపిణీ చేయడం జరుగుతుందని ఎంబీసీ కుల సంఘం జిల్లా అధ్యక్షులు రామ్ జోష్ హనుమంతు తెలిపారు

## సన్నధాన్యం సాగుకు ప్రభుత్వ ప్రోత్సహం



గజ్వేల్ రూరల్, ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక): సన్నధాన్యం సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని గజ్వేల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం బెజగామ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిబంధనల మేరకే ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం తరుగు పేరిట కోతలు విధించవద్దన్నారు. ధాన్యం అమ్మిన రైతులు డబ్బుల విషయంలో ఆందోళన చెందవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద బార్ధన్, లారీలు సిద్ధంగా ఉంచాలన్నారు. నాణ్యమైన ధాన్యం కోసం వీలైతే హార్వెస్టర్ యజమానులతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. అకాల వర్షాలు పడుతున్నందున కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ ఉండకుండా చూడాలన్నారు. సెంటర్ల నిర్వాహకులు దళారీ దందా ప్రోత్సహించకుండా రైతులకు న్యాయం చేయాలన్నారు. వరి ధాన్యం బస్తా 41కేజీలకు మించి ఉండరాదని నిబంధనలు ఉన్నాయన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో సమస్యలు ఉత్పన్నం అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# మరిపెడ మండలంలో యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా

## -నిమ్మకు నీరెత్తినట్టుగా సంబంధిత అధికారులు -ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిబంధనల పేరిట పంగనామం

డోర్నకల్ ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక) మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం లో అక్రమ ఇసుక దంద ఆగడాలు రోజురోజుకు పెరుగుతూ పోతుంది. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక ఫ్రీగా ఇవ్వాలని గత కొన్ని రోజుల కిందట. అధికారులు పోలీసు యంత్రాంగం రెవిన్యూ యంత్రాంగం అందరూ కలిసి కొన్ని డంపింగ్లను సీజ్ చేశారు మరికొన్ని డంపింగ్లను ఇందిరమ్మ ఇళ్ల కోసం ఉపయోగించాలని నిర్ణయించారు. . కానీ గత కొన్ని రోజుల నుంచి మరిపెడ మండలంలో యదేచ్ఛగా దళారులు ఇసుక రవాణా రాత్రి పగలు అనకుండా నిరంతరం రవాణా చేస్తుంటే. సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు మీరే తినట్లుగా వివరిస్తున్నారని . ప్రజలు అనుకుంటున్నారు. . ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇసుక రవాణా చేసుకోవాలంటే పలు నిబంధనల పేరుతో కొర్రీలు పెడుతుంటారు.. కానీ ఈ కొన్ని రోజుల నుంచి మరిపెడ మండలంలో ఎవరి ఆధీనంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా నడుస్తున్నదని చర్చ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.

ప్రభుత్వ సొమ్మును బుగ్గిపాలు చేస్తున్నారు.

ప్రభుత్వం ప్రజల పక్షం అనే ప్రభుత్వం మరి ఈ ఇసుక రవణ మీద అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్టుగా ఉంటున్నారు. తెలియదు అంటున్న ప్రజలు. ప్రభుత్వ సొమ్మును అక్రమ ఇసుక రవాణా దళారులు ప్రభుత్వ సొమ్మును బుగ్గిపాలు చేస్తున్నారని వాపోతున్న ప్రజలు.

అక్రమ ఇసుక రావణ వల్ల రోడ్లు భవనాలు నష్టపోతున్నాయి.

గత కొన్ని రోజుల నుంచి అక్రమ ఇసుక రవాణా రాత్రి పగలు నిరంతరంగా నడుస్తూ ఉన్నది. ట్రాక్టర్ సౌండ్ తోటి నిద్రపోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉంటుందని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. వాళ్లు వచ్చే స్పీటుతో రోడ్లు భవనాలు నష్టం వాటిల్లుతుందని గ్రామ ప్రజలు మాట్లాడుకుంటున్నారు.

దళారులు నిర్దేశించిందే ధర

ఇల్లు కట్టుకునే యజమాని ఇసుక కావాలంటే దళారులు ఎంత చెబితే అంతకే వాళ్లు నిర్ణయించిన ధరకే ఇసుక రవాణా చేయడం జరుగుతుంది. దానివల్ల ఇల్లు కట్టుకుని యజమానికి ఎంత నష్టం కలుగుతుందో అధికార యంత్రం ఆలోచించాలి. మండలంలో చింతలగడ్డ తండా, వెంకంపాడు, అజ్మీర తండా, తాళ్ళ ఊకల్, తానంచర్ల ,బావోజి గూడెం ,మీదగా ఇతర గ్రామాలకు అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు నిరంతరం ఇసుక సరఫరా చేస్తున్నారు. పోలీసులు రెవెన్యూ అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో దళారుల దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది. గుట్టు చప్పుడు కాకుండా నెంబర్లు ప్లేట్లు లేని వాహనాల్లో ఇసుక తరలిస్తున్నారు. ఇసుక వ్యాపారం లాభసాటిగా మారడంతో పగులు రాత్రి అని తేడా లేకుండా మండల సరిహద్దు దాటుకొని రోజుకు పదుల



సంఖ్యలో ఇసుక వాహనాలు వెళుతున్నాయి. ఇసుకను తరలిస్తున్న వాహనాలను ఎక్కువగా మైనర్లే నడుపుతున్నారు. ఇసుక వాహనాలను డ్రైవర్లు అతివేగంగా నడపడం వల్ల ఇతర వాహనదారులు పలు గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఓవర్ స్పీడ్ తో వస్తున్న ఇసుక వాహనాలతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందని. ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలను మైనర్లు డ్రైవింగ్ చేస్తున్న పట్టించుకునే నాధుడే లేదని పలు గ్రామాలు ప్రజలు వాపోతున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు తనిఖీ చేసి ఇసుక వాహనాలను స్వాధీనం చేసుకునే నామమాత్రపు జరి నామాలు విధిస్తూ వదిలేస్తున్నారని. పలు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న పోలీసు రెవెన్యూ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి. అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని పలు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అమరుల త్యాగాలు మరువలేనివి

# రైతంగా ఉద్యమాలను పెంపొందించాలి

## రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసంపెల్లి బాబు

నర్సంపేట ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక) స్వాతంత్ర ఉద్యమ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని అమరుల త్యాగాన్ని మననం చేసుకొని రైతాంగ ఉద్యమాలను పెంపొందించవలసిన అవసరం ఉన్నదని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి బాబు అన్నారు. ఏ ఐ కే ఎస్ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రేకంపల్లి గ్రామంలో సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాబు మాట్లాడుతూ ఆల్ ఇండియా కిసాన్ సభ 1936లో ఏర్పడిందని విదేశీ పాలకులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు దేశ స్వాతంత్రం కోసం నిర్వహించిందని అన్నారు భూస్వాముల పీడనకు వ్యతిరేకంగా రైతుల హక్కుల కోసం కౌలుదారుల రక్షణ కోసం తెలంగాణలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కేరళలో పున్నప్రవైలార్ పోరాటం, బెంగాల్లో తేబాగారౌతాంగా పోరాటాలు, అదేవిధంగా పంజాబ్లో బెటర్మెంట్ పన్నుకు వ్యతిరేకంగా రైతులను సమీకరించి అనేక ఉద్యమాలు నిర్వహించిందని ఈ సందర్భంగా అనేక మంది రైతాంగ నాయకులు తమ యొక్క ప్రాణాలను అర్పించినట్లు ఆయన పేర్కొన్నారు ఈ 89 సంవత్సరాల లో రైతాంగం అనేక హక్కుల్ని సాధించుకున్నదని భూసంస్కరణ చట్టం మొదలగు హక్కుల్ని సాధించడం జరిగిందని చెప్పారు. కానీ నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నాయకత్వంలోని మతోన్మాద ఎన్డీఏ ప్రభుత్వము రైతులట హక్కుల్ని కాలరాశి రైతాంగాన్ని నిలువునా ముంచే విధానాలను తీసుకొస్తున్నదని వీటికి వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో నాటి రైతాంగ



నాయకులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ మరింత సమరశీల పోరాటాలు నిర్వహించాలని అన్నారు. కేంద్రంలోని ప్రభుత్వం విద్యుత్తు సంస్కరణల బిల్లు జాతీయ మార్కెట్ చట్టం, అదేవిధంగా ఆహార వస్తువుల చట్టాలలో మార్పులు తీసుకొచ్చి దేశాన్ని ఆదానే అంబానీ లాంటి కార్పోరేట్ సంస్థలు దేశాన్ని రైతాంగాన్ని యదేచ్చగా దోపిడీ చేసే విధంగా చట్టాల రూపకల్పన చేసిందని ఈ చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నదని ఈ పోరాటాలను మున్ముందు ఇంకా ఎక్కువ చేయాల్సి ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల ముందు రైతంగానికి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రైతులకిచ్చిన హామీలను విస్మరించిందని ఈ ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికల ముందు రైతాంగానికి ఇచ్చిన మాట మీద నిలబడి రెండు లక్షల అప్పు మాఫీ గాని, రైతు భరోసా గాని, పంటలకు బోనస్ తదితర హామీలు ఉన్నాయో వీటన్నింటిని వెంటనే అమలు చేయాలని లేనిచో రైతన్న ఆగ్రహానికి గురకావలసి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మంద అఖిల్ ఈసం పెల్లి మహేందర్ స్టాలిన్ ప్రవీణ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి

జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక)ఈరోజు మహాత్మా జ్యోతిబా పూలే గారి జన్మదిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో వారి చిత్ర పటానికి పూలా మాలలు వేసి నివాళులు అర్పించిన గౌరవ శాసనసభ్యులు శ్రీ కోనింటీ మాణిక్ రావు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త సామాజిక సంఘ సంస్కర్త సమాజంలోని అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం మరియు విద్య కోసం జీవితాంతం కృషి చేసిన సంఘసేవకుడైన మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా వారి సేవలను స్మరిస్తూ వారికి నా ఘన నివాళులు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం సీనియర్ నాయకులు నామ రవికిరణ్ ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు బండి మోహన్ మహిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల జాగృతి అధ్యక్షురాలు అనుషమ్మ యువ నాయకులు మిథున్ రాజ్ మాజి ఆలయ



చైర్మన్ నర్సింహ గౌడ్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప వార్డ్ అధ్యక్షులు దత్తాత్రేయ అలి వెంకట్ విశ్వేశ్వర్ బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు రాకేష్ నాయకులు తులసి దాస్ గుప్తా రాజ రమేష్ జగదీశ్వర్ ఆనందం ప్రవీణ్ పాటిల్ ఎజాస్ బాబా గణేష్ నర్సింహ రెడ్డి దీపక్ లక్ష్మీకాంత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలు వేసిన మాజీ ఎమ్మెల్యే

రాయికోడ్ ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక)మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పూలమాలలు వేసి పార్టీ నాయకులతో కలిసి ఘనంగా జయంతి వేడుకలను జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోరకు ఎంతో కృషి చేసిన మహానియుడు పూలే గారని బడుగు బలహీన వర్గాలు వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుచుకోవాలని అన్నారు ముఖ్యంగా జ్యోతిరావు పూలే గారి విగ్రహాన్ని పట్టణంలో వెంటనే ఏర్పాటు చేయాలిని డిమాండ్ చెసారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ ప్రధాన కార్యదర్శి శంకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి వరం మాజీ చైర్మన్ తుకారం మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ సంగమేశ్వర పటేల్ మాజీ సర్పంచులు కిష్టారెడ్డి హనుమంతు ప్రవీణ్ కుమార్



రవి శంకర్ మాణిక్యం యూత్ ప్రెసిడెంట్ అంజి వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు నాయకులు కాశి బసవరాజ్ పటేల్ మల్లు పటేల్ పవన్ కుమార్ నర్సింలు శివరాజ్ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం




## - ఐసీడీఎస్ సీడీపీఓ ఎల్.సరిత

గజ్వేల్ రూరల్, ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక): లక్ష్మి పథకంలో గర్భిణీ, బాలింతలకు ఒక పూట సంపూర్ణ భోజనం పథకం సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ ఎల్.సరిత కోరారు. శుక్రవారం గజ్వేల్ మండలం గిరిపల్లి లో సెక్టార్ స్థాయి పోషణ పక్షం ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ ఎల్.సరిత మాట్లాడారు. ఈ నెల 8 నుంచి 22 వరకు నిర్వహిస్తోన్న పోషణ పక్షంలో భాగంగా గజ్వేల్ ప్రాజెక్టు పరిధిలోని ప్రతి అంగన్వాడీ, గ్రామ, మండల, పట్టణ స్థాయిలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య లక్ష్మి పథకంలో గర్భిణీ, బాలింతలకు ఒక పూట సంపూర్ణ భోజనం పథకం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భిణీ మొదటి రోజు నుంచి బేబీ 2 సంవత్సరాలు నిండే వరకు గల 1000 రోజుల ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన జాగ్రతలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత జీవితంలో చిరుధాన్యాల అవసరాన్ని వివరించడంతోపాటు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. బాలికల్లో రక్తహీనత లోపాన్ని నివారించడానికి ఆకుకూరలు, ఐరన్ చాలా ఉపయోగపడతాయని తెలిపారు. సరైన పోషణ- ఆరోగ్య తెలంగాణ-పోషణ లోపం ఏ ఊరిలో కనిపించకూడదనే నినాదంతో ప్రోగ్రాం చివరగా ప్రతిజ్ఞ చేశారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో నిర్వహించలన్నారు. సెక్టార్ సూపర్వైజర్ భవానీ మాట్లాడుతూ ఇల్లాలి ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్వైజర్ భవానీ, పోషణ్ అభియాన్ బ్లాక్ కో ఆర్డి నేటర్ పి.కిరణ్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రేణుక అంగన్వాడీ టీచర్లు విజయ మంజుల పద్మ ,లక్ష్మి , ఆశ, ఎఎన్ఎం ,ఎంఎల్హెచ్ లబ్ది దారులు గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు లేనిదే రాజ్యం లేదు - వద్దురా నాయన డంపింగ్ యార్డ్ మాకు వద్దు

## - అడవి తల్లి ముద్దు రా డంపింగ్ యార్డ్ వద్దు రాలి -66వరోజు కు చేరిన నిరాహార దీక్షలు

## - ఆర్డీవో కు వినతిపత్రం సమర్పించిన రైతు సంఘం నేతలు జేఏసీ నాయకులు ప్రజలు





పటాన్‌చెరు, గుమ్మడిదల ఏప్రిల్ 11(తెలంగాణ పత్రికలి): ప్యార నగర్ నల్లవల్లి డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో 66వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మేము నల్లవల్లి ప్యారా నగర్ డంపింగ్ యార్డ్ కు భూమి ఇస్తున్నాము మీకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపండి అని 3 తారీకు న నల్లవల్లి గ్రామ పంచాయతీకి గుమ్మడిదల ఎమ్మార్వో %దీ%/167/2025 గల నోటీసు బోర్డు అతికించడం జరిగింది అందుకుగాను గుమ్మడిదల కొత్తపల్లి మంబా పూర్ బొంతపల్లి వీరన్న గూడెం అన్నారం కానుకుంట వీరారెడ్డిపల్లి రామ్ రెడ్డి బాయి నాగిరెడ్డి గూడెం అనంతారం కొత్తపల్లి లక్ష్మాపూర్ పంచాయతీలు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కు వ్యతిరేకంగా తీర్మానాలు చేయడం జరిగింది తరువాత ఈ నోటీసుకు బదులుగా గ్రామ ప్రజలు జేఏసీ నాయకులు రైతులు రైతు సంఘాల నేతలు అందరూ తరలివచ్చి రైతు లేనిదే రాజ్యం లేదు, వద్దురా నాయన ఈ డంపింగ్ యార్డ్ మనకొద్దు, అడవి తల్లి ముద్దు రా డంపింగ్ యార్డ్ వద్దు రా అనే నినాదాలు చేసుకుంటూ ఎన్నో గ్రామాల ప్రజలు గుమ్మడిదల మండలం కు చేరుకొని ఎమ్మార్వో గారికి మరియు ఆర్డీవో కి డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా వినతి పత్రాలను అందజేయడానికి జనాలు తండోపతండాలుగా వచ్చారు దీనికిగాను అక్కడికి సంగారెడ్డి ఆర్ డి ఓ గుమ్మడిదల ఎమ్మార్వో మరియు పోలీసు వారు చేరుకొని ఇక్కడ చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ గారు తెలపడం జరిగింది మరియు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకోమని శాంతియుతంగా దీక్షలను జరుపుకోవాలని తెలపడం జరిగిందిమావినతి . నిరాహార దీక్షలో మున్నూరు కాపు సంఘం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ కలుషితంతో ఈ ప్రాంతం నాశనం అవుతుందని ప్రజలు మొరపెట్టుకున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం అన్నారు మేము శాంతియుతంగా దీక్షలు చేపడుతుంటే మా దీక్షలను పోలీసులు అడ్డుకుంటున్నారని ఎంత అడ్డుకుంటే అంత బలోపేతం చేస్తామని తెలపడం జరిగింది అందుకని ప్రభుత్వం దిగివచ్చి డంపింగ్ యార్డ్ ను రద్దు చేసి అడవి తల్లిని మా గ్రామాలను కలుషితం కాకుండా చూడాలని ప్రభుత్వనికి మొర పెట్టుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, రాష్ట్ర రైతు సంఘం మాజీ అధ్యక్షులు మంద బలరాం రెడ్డి,రైతు సంఘం అధ్యక్షులు అమ్మగారి సదానంద రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, రైతు సంఘం మాజీఅధ్యక్షుడు పోచుగారి మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, భాస్కరరెడ్డి, ఆకుల భిక్షపతి, సంఘం ప్రతినిధులు, జేఏసీ నాయకులు, మహిళ జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

# మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11. (తెలంగాణ పత్రిక) మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్బంగా జిల్లా పోలీస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ శ్రీ. డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే మహారాష్ట్రలో పేద కుటుంబం పుట్టి అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేశారని, ప్రజలందరికీ సమాన హక్కులు ఉండాలనీ తలచి మహిళలకు సైతం విద్య ఉండాలనీ మొదటి సారిగా వారి హక్కులకై పోరాడిన గొప్ప ఉద్యమ కారుడు, సామాజిక తత్వవేత్త మరియు సంఘ సేవకుడు మహాత్మా జ్యోతి రావు పూలే అనీ అన్నారు మరియు ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచాయాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ.ఎస్. మహేందర్ మరియు ఏ.ఓ శ్రీమతి. మణి ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీ. సందీప్ రెడ్డి మరియు డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీ. శైలంధర్ మరియు ఎస్సై లు సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



తెలంగాణ పత్రిక/కౌల్చారం/ మండలం పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి ఒకటోవ వార్షిక మహోత్సవ వేడుకల్లో భాగంగా మొదటిరోజు శుక్రవారం రోజు పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు సాంబశివశర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య శ్రీ పెద్దమ్మ తల్లి కల్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ యొక్క వేడుకకు నర్సాపూర్ ఎమ్మెల్యే వాగటి సునీత లక్ష్మారెడ్డి హాజరై పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గడ్డమీద శ్రీనివాస్ ఎమ్మెల్యే కు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గడ్డమీద శ్రీనివాస్ మాజీ ఎంపీపీ మంజుల నర్సింలు యాదగిరి షేకులు శివ శ్రవణ్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

## వెల్దుర్తిలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



వెల్దుర్తి, ఏప్రిల్ 11, (తెలంగాణ పత్రిక):మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి సందర్భంగా వెల్దుర్తి మండల కేంద్రంలో కేంద్రంలో రైతు సంఘాల నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలవేసి గానంగా నివాళులర్పించారు అనంతరం రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం మహిళలకు విద్యను అందించడానికి ఎంతగానో కృషి చేశారని పూలే దంపతులు వారు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని వారు సూచించారుఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు గౌరీ, యాదగిరి, బాబు, మరియు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం మహాత్మ జ్యోతి రావ్ పూలే చేసిన కృషి

మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11. (తెలంగాణ పత్రిక) మెదక్ ధ్యాన్ చాంద్ చౌరస్తాలో ఘనంగా మహాత్మా జ్యోతి రావ్ పూలే 199వ జయంతి వేడుకలు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ ఇతర ప్రజాప్రతినిధులు బీసీ సంఘ నాయకులతో జ్యోతి రావ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాటల రూపంలో కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావ్ పూలే 199 జయంతి ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు విద్యాపరంగా ఉ పాధి పరంగా సమగ్ర అభివృద్ధిని అందించేందుకు మహాత్మ జ్యోతిరావ్ పూలే చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమం లో పాల్గొన్న టిజిఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి

సదాశివపేట, ఏప్రిల్ 11, (తెలంగాణ పత్రిక ) సదాశివపేట మండల కేంద్రం లో జరిగిన మహాత్మా జ్యోతి రావు పూలె జయంతి సందర్బంగా మహాత్మా జ్యోతి రావు పూలె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం వంద ఏభై ఏండ్ల క్రితమే జ్యోతి రావు పూలె బహుజనులకు సామాజిక న్యాయం కోసం స్త్రీ విద్య మరియు సమానత్వం కోసం అగ్రకులాల వారి తో పోరాటం చేసి బహుజన వర్గాల సామాజిక హక్కులు కాపాడిన మహనీయుడు జ్యోతి రావు పూలె అన్నారు. ఆయన ఆశయాల సాధనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులలో, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సిద్దన్న, మాజీ కౌన్సిలర్ పట్లూరి నాగరాజు గౌడ్,రమేష్,కాంగ్రెస్ నాయకులు చిరంజీవి, శరత్ చంద్ర, తుకారం తధితరులు పాల్గోని మహాత్మ జ్యోతి రావు పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..

## బీజేపీ ఓబీసీ మోర్చా గజ్వేల్ పట్టణ, మండల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక): బిసమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో వారికి బీజేపీ నాయకులు శుక్రవారం ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ నలగామ శ్రీనివాస్, బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కుడికియాల రాములు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు వేదాంతం వెంకటరమణ, బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ ఎలకంటి సురేష్, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నత్తి శివకుమార్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట్ రెడ్డి, మన్నె శేఖర్, బిజెపి పట్టణ సీనియర్ నాయకులు నాయిని సందీప్ కుమార్, వంజరి రాజు, సదానంద్, మంద వెంకట్, మైస విజయ్, కందుకూరి కరుణాకర్, భాస్కర్ యాదవ్, భీం కుమార్, కుంకుమ రాణి, నీరజ, స్వరాజ్యలక్ష్మి, దువ్వల రాజు, నరసింహా రెడ్డి, సాయి కిరణ్, రాజేశ్వర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం బలహీన వర్గాలకు ఆరో ప్రాణం....

### - టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నంగునూరు, ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక): భారత రాజ్యాంగం బలహీన వర్గాలకు ఆరో ప్రాణమని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని గట్ల మల్యాల, సంతోష్ నగర్ గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రను కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ ప్రారంభించారు. పాదయాత్ర ఇంచార్జులు బొమ్మల యాదగిరి, పయ్యావుల ఎల్లం యాదవ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు పూజల గోపి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం పది సంవత్సరాల నుండి రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తోందని తెలిపారు. ఈ కుట్రలకు రాహుల్ గాంధీ అడ్డుకట్ట వేశారని చెప్పారు. రాహుల్ గాంధీకి ప్రజల మద్దతు ఇవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పెట శంకర్, అచ్చిన సత్తయ్య, గాండ్ల రమేశ్, తిప్పని రమేశ్, కర్ణ కంటి రవీంద్రాచారి, చెలికాని యాదగిరి, బాగు శ్రీకాంత్, అనరాజు నాగరాజు, గౌరబోయిన సంపత్ కుమార్, ముస్త్యాల యాదగిరి, గోనెపల్లి శివ గౌడ్, మాటూరి మల్లేశం గౌడ్, కసుంబ రాజేశం, దండ్ల కొమురవెల్లి, దండ్ల సంపత్, వెంకటేశ్ రాగుల మైసయ్య, సాయి శ్యామ్, రాగుల కృష్ణ, కరెడ్ల వెంకట్ రెడ్డి, దాసరి కిషన్, చేర్యాల బాలయ్య, తుపాకులశ్రీనివాస్, ఆరెపల్లి సురేశ్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, ఇమ్రాన్, బస్వరాజు రాములు, శేఖర్ రెడ్డి, రజినీకాంత్, సాగర్, బడే సాంబయ్య, మహిళలు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధన కోసం కృషి చేద్దాం..!

### -సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు.-చాడ వెంకటరెడ్డి,మాజీ ఎమ్మెల్యే , సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు.




హుస్నాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక):భారతదేశంలో సామాజిక సంస్కరణలు ,విద్యా మరియు స్త్రీ సమానత్వం కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన ఒక గొప్ప సంస్కర్త, గొప్ప ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిబాపూలే అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.. శుక్రవారం రోజున మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర పూలే చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ తో కలిసి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారాలో తోటమాలి కుటుంబంలో జన్మించారని, చిన్నతనంలోనే తల్లిని కోల్పోయిన ఆయన తన విద్యాభ్యాసం లోనే అనేక అడ్డంకులు ఎదుర్కొన్నారని, అదేవిధంగా చిన్న వయసులోనే కుల వ్యవస్థ యొక్క అసమానతలను గమనించారని, ఎప్పటికప్పుడు సమాజంలో జరుగుతున్న కుల కులాధిపత్యం పైన నిరంతరం ప్రశ్నించే వారని, 1873లో సత్యశోధకు సమాజాన్ని ఏర్పాటు చేసి సత్యం మరియు సమానత్వం ఆధారంగా సామాజిక సంస్కరణ చేపట్టారని కుల వివక్ష మతాచారాలు, అస్పృశ్యతను వ్యతిరేకించారని అన్నారు. కుల వ్యవస్థ పై పోరాటం చేస్తూనే దళితుల హక్కుల కోసం, అంటరాని వారి కోసం నిరంతరం ఉద్యమించారని అన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలిరండి..!

### రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్




హుస్నాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక) బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. హుస్నాబాద్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. నీళ్లు,నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యా యాలకు వ్యతిరేకంగా 25 ఏళ్ల క్రితం తెలం గాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించిం దన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం అలు పెరుగని పోరాటాలు చేసిందన్నారు. మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మెతో కేంద్రాన్ని కదిలించిం దన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలం గాణ పునర్ నిర్మాణంలో భాగంగా టీఆర్ ఎస్, బీఆర్ఎస్‌గా ఆవిర్భవిం చిందన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో అనేక విప్లవాత్మ కమైన మార్పులు తీసుకువచ్చిందని, రైతు లకు, బడుగు, బలహీనవర్గాలకు, దళి తులకు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా నిలిపిన ఘనత కేసీఆర్ దె అని అన్నారు హుస్నాబాద్ నియోజకవర్గం లోని ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరుగనున్న పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్ గుర్తించి దిశా నిర్దేశం చేయనున్నారని, ఈ సభకు హుస్నాబాద్ నియోజకవర్గం లోని ప్రజలు , పార్టీ కార్యకర్తలు హాజరై 27 నా జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష

### - 15 మందికి 7500రూపాయల జరిమానా- ట్రాఫిక్ సీఐ మురళి




గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందికి 7,500/- రూపాయల జరిమానా, ఒక వ్యక్తికి 2 రోజుల జైలు శిక్ష పడ్డట్లు గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి తెలిపారు. సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 15 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం గజ్వేల్ ల జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ శిక్ష విధించినట్లు తెలిపారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతి వేడుకలు



జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక)మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై నరోత్తం పూలమాలలు వేసి పార్టీ నాయకులతో కలిసి ఘనంగా జయంతి వేడుకలను జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా వై నరోత్తం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోరకు ఎంతో కృషి చేసిన మహనియుడు పూలే గారని బడుగు బలహీన వర్గాలు వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుచుకోవాలని అన్నారు ముఖ్యంగా జ్యోతిరావు పూలే గారి విగ్రహాన్ని పట్టణంలో వెంటనే ఏర్పాటు చేయాలిని డిమాండ్ చెసారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వామిదాస్ రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షులు సి బాల్ రాజ్ నాయకులు యస్ గోపాల్ టి శివన్న శివకుమార్ చెంగల్ జైపాల్ బి విఠల్ నాగన్న దిలీప్ అనిల్ బాల్ రాజ్ విఠల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక): శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహత్మ జ్యోతిరావు పూలే 119 వ జయంతి వేడుకలు డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ నివాసంలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. బలహీన వర్గాల ఆశాజ్యోతి ,గొప్ప సామాజిక దార్శనికుడిగా, సంఘ సంస్కర్తగా, అణగారిన వర్గాల విద్యాభివృద్ధికై బాటలు వేసిన గొప్ప సామాజిక తత్వవేత్త, వివక్షలేని సమానత్వ సమాజంకోసం జీవితాంతం శ్రమించిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మొనగారిరాజు, కార్యదర్శి నక్కరాములు గౌడ్, సుఖెందర్ రెడ్డి, గుంటుకుశ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, రాంచంద్రారెడ్డి,జంగంరమేష్ గౌడ్, శివులు, ఉడెంశ్రీనివాస్ రెడ్డి, జహీర్, అజ్గర్, మంద నర్సింలు, మన్నె అరుణ్, శ్రావణ్, మల్లారెడ్డి, రంగంపేట నాగరాజు, కొడకండ్ల బాలు, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల నిధులు విడుదల చేయాలి.!

## - ముఖ్యమంత్రికి లేఖ రాసిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక): రెండేళ్లుగా పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూళ్ళ నిధుల విడుదల చేయాలని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. "ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రారంభించిన 150 బెస్ట్ అవైలబుల్ స్కూళ్లకు మీ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం శోచనీయం. మీ ప్రభుత్వ నిర్లక్ష్యం విద్యార్థులకు, యాజమాన్యాలకు పెనుశాపంగా మారింది. సరైన భోజనం, వసతి, ఇతర సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటుంటే, యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నాయి. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా మిత్తికి పైసలు తెచ్చి, ఇంట్లో ఉన్న బంగారం బ్యాంకుల్లో తాకట్టు పెట్టి స్కూళ్లు నడుపుతున్నారు. తెచ్చిన అప్పులు చెల్లించలేక, ఈఎంఐలు కట్టలేక, బ్యాంకర్లకు సమాధానం చెప్పలేక ముఖం చాటేయాల్సిన పరిస్థితి వారికి వచ్చింది. అప్పుల భారం భరించలేక వనపర్తిలో ఒక పాఠశాల యజమాని ఆత్మహత్యాయత్యం చేసుకున్నడు. ఇంత జరుగుతుంటే మీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేకపోవడం దుర్మార్గం. విద్యకు అధిక ప్రాధాన్యం అని మీరు చెప్పే మాటలు నోటి మాటలేనని మీ నిర్లక్ష్య వైఖరి స్పష్టం చేస్తున్నది. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేరు కూడా మార్చకుండా, రాజకీయాలు చేయకుండా కొనసాగించిన పథకాల్లో ఇది ఒకటి. పేద విద్యార్థులకు మంచి విద్యను అందించే ఈ స్కీమ్ ను యధావిధిగా కొనసాగించాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. పాఠశాలల సంఖ్యను 80 నుంచి 150 కి పెంచుతూ ఎనిమిది వేల మంది విద్యార్థులకు అవకాశం ఉండే ఈ పథకాన్ని 25 వేల మంది విద్యార్థులు ప్రతి ఏటా చదువుకునే విధంగా విస్తరించారు. అంతేకాక ప్రతి విద్యార్థి మీద ఖర్చు చేసే నిధులను కూడా రూ.8000 నుండి రూ.20వేలకు, డే స్కాలర్ విద్యార్థులకు రూ.20వేల నుండి రూ.42 వేలకు, పెంచుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాల్లో సకాలంలో నిధులు కేటాయించి, విడుదల చేసి ఈ పథకానికి ఎలాంటి ఆటంకం కలగకుండా వేల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చింది. ఎంతోమంది విద్యార్థులను దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన విద్యాలయాల్లో ప్రవేశం పొందేలా పాఠశాలల్లోనే ఐఐటి, ట్రిబుల్ ఐటీ విద్యను కూడా బోధించే అవకాశాలు కల్పించింది. ఈ స్కూళ్లలో చదువుతున్న 25,000 మంది విద్యార్థుల్లో 18,000 మంది ఎస్సీ కేటగిరీకి, 7,000 మంది ఎస్టీ కేటగిరీకి చెందిన విద్యార్థులు ఉన్నారు. వీరంతా బడుగు బలహీనవర్గాల పిల్లలే. తమ కుటుంబాలలో చదువుకుంటున్న తొలి తరం వారు, జోగిని వ్యవస్థకు గురైన వారి పిల్లలు, రెక్కాడితే గాని డొక్కాడని కూలీల పిల్లలు ఉన్నారు. ఒక సామాజిక మార్పుకు దోహదం చేయాలనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం ఈ పథకం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.130 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసింది. ముఖ్యమంత్రి గానే కాకుండా, విద్యాశాఖ మంత్రిగా మీరు ఉండి బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు మంచి భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ పథకానికి నిధులు విడుదల చేయకపోవడం అత్యంత బాధాకరం. బిఆర్ఎస్ ప్రభుత్వం 2023 -24 విద్యా సంవత్సరానికి సంబంధించిన రూ.130 కోట్ల నిధులను కేటాయించడం జరిగింది. ఇందులో మొదటి విడత రూ.50 కోట్ల నిధులు విడుదలయ్యాయి. రెండో విడత నిధులు విడుదల చేసే సమయానికి ఎన్నికల కోడ్ రావడం వల్ల నిధులు విడుదల చేయలేక పోయాం. ఆ తర్వాత ఏర్పడిన మీ కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా రూ.80 కోట్లను విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహించింది. దీంతో పాటు 2024-25 విద్య సంవత్సరానికి సంబంధించిన నిధులను ఇప్పటికీ విడుదల చేయలేదు. బెస్ట్ స్కూళ్ల దీన స్థితి గురించి గతేడాది ఆగస్టు నెలలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి లేఖ రాయడం జరిగింది. యాజమాన్యాలు సైతం వివిధ రూపాల్లో వారి ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తెస్తూనే ఉన్నారు. అయినా పట్టించుకునే నాథుడే లేకుండా పోయిండు. నిధులు విడుదల కాక పాఠశాలలు అయోమయ పరిస్థితిలో ఉన్నాయి. పాఠశాలల్లో చదువుతున్న 25 వేల మంది పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికైనా మీరు స్పందించి, ఎంతోమంది పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు భవిష్యత్తును ఇచ్చే పథకాన్ని నీరుగార్చకుండా కొనసాగించాలని కోరుతూ.. రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం" అంటూ లేఖను ముగించారు.

# సామాజిక సమానత్వానికి, మహిళా విద్యకు మార్గదర్శకులు జ్యోతిరావు పూలే

## - డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



గజ్వేల్ రూరల్, ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక): సమాజంలోని కులపరమైన వివక్షను, అన్యాయాలను రూపుమాపడానికి, మహిళల హక్కుల పరిరక్షణ కొరకు తన జీవితాన్ని దారపోసిన మహామనిషి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని డిబిఎఫ్ అధ్వర్యంలో శుక్రవారం గజ్వేల్ మండలం బయ్యారం లోఉపాధి హామీ కూలీల సమక్షంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు ఘనంగా నిర్వహించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలు బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారన్నారు. ఆ మహానీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అన్నారు. సమసమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ఫిల్డ్ అసిస్టెంట్ మైసని మల్లయ్య, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# 11వ రోజుకు చేరిన జై బాపు జై భీమ్ జై సంవిదాన్ పాదయాత్ర



చిన్నకోడూరు, ఏప్రిల్ 11, (తెలంగాణ పత్రిక):టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ పూజల కృష్ణ ఆదేశాల మేరకు జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం మొదలైన పాదయాత్ర శుక్రవారం 11వ రోజుకు చేరుకుంది. చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో చిన్నకోడూరు మండల పరిధిలనీ మెట్టుపల్లి, మాచాపూర్ గ్రామాలలో పాదయాత్ర చేస్తూ బీజేపీ తమ అధికారాన్ని కాపాడుకోవడం కోసం తమ పార్టీకి అనుగుణంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని చేస్తున్న కుట్రను గ్రామస్థాయిలో ప్రతి పౌరుడికి వివరిస్తు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గ్రామస్థాయిలోనే బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రెటరీ కోరిమిరాజు, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాల రాజు, మాచాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బర్ల స్వామి, కిసాన్ సెల్ సెల్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ భక్తిని గణేష్,నాయకులు నమూర్ల వినోద్, కాల్వ జగన్, ఉడుత వేణు, శ్రీకాంత్, అనిల్, నక్కరాజు, మహేష్, భాస్కర్, గాజుల రవి, కొమ్ము ఎల్లయ్య, సలీం, మల్లేశం, పట్నం కనకయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం



చేర్యాల ,ఏప్రిల్ 11 ( తెలంగాణ పత్రిక)చేర్యాల మండలం కడవెర్గు గ్రామంలోబిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గావ్ చలో బస్తి చలో కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా భారత జనతా పార్టీ సిద్దిపేట ప్రధాన కార్యదర్శి బూర్గు సురేష్ గౌడ్ పాల్గొని గ్రామంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో ప్రభుత్వంఆధ్వర్యంలో నడుస్తున్న టు వంటి అంగన్వాడి కేంద్రాలపిల్లల యొక్క పౌష్టికాహారం గురించి మౌలిక వసతులైన సిసి రోడ్లు స్మశాన వాటికలు డంపింగ్ కేంద్రాలు ప్రతి వ్యక్తికి ఐదు కిలోల బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మడికొండ శ్రీనివాసరావు, చల్ల బల్ రెడ్డి, బయ్యారపు యాదగిరి గౌడ్, జాలిగామ రమేష్, కాసుల మల్లేశం, గర్నెపెల్లి సందీప్, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధి కి రూ.51,111ల ఆర్థిక సహాయం



నంగునూరు ఏప్రిల్ 11(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా కాంగ్రెస్ నాయకుడు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్ రూ.51, 111ల విరాళం అందించారు. ఈ మేరకు శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నంగునూరు మండల ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు దేవులపల్లి కనకయ్య, దేవులపల్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపల్లి గ్రామంలో జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీ



నార్సింగి ఏప్రిల్ 11 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి నర్సంపల్లి,పెద్ద తాండా లలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తలపెట్టిన జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కో ఆర్డినేటర్ జూకంటి రాజా గౌడ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా ప్రతిజ్ఞ చేశారు.అనంతరం గ్రామంలో పాదయాత్ర చేస్తూ ప్రజలను స్వాతంత్ర్యాన్ని తెచ్చిన మహాత్మా గాంధీ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగం పై చేస్తున్న దాడిని వివరించారు. అనంతరం రాజా గౌడ్ మాట్లాడుతూ అధిష్టానం ఆదేశానుసారం జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ లో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు.కార్యక్రమన్ని ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ ఇటీవల కేంద్ర బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చడానికి చేస్తున్న ప్రయత్నాల పై రాజ్యాంగ బద్ద పద్ధతిలో పోరాడడం అని వివరించారు.బాపు ఆశయాలను నెరవేరుస్తూ,అంబేద్కర్ ఎంతో శ్రమించి రాసిన రాజ్యాంగాన్ని, దేశ ప్రజలకు ఇచ్చిన రాజ్యాంగ పరమైన హక్కులను కాపాడుకునేందుకు పోరాడేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు పరుస్తున్న పథకాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా బీసీ లకు 42 శాతం రిజ్వేషన్లను,ఎస్సి వర్గీకరణ లాంటి సాహసోపేతమైన బిల్లులను పాస్ చేసి చరిత్ర సృష్టించారని,ఇతర పార్టీల ఓటు బ్యాంకు రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన పిల్లల భవిష్యత్తు నిర్ణయించే బిల్లులను తెచ్చిన విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగ విరమణ వయోపరిమితిని పెంచి రాష్ట్ర నిరుద్యోగాన్ని పెంచిందని, గ్రూప్ వన్, గ్రూప్ టూ ఉద్యోగాల కోసం ఇక్కడి పిల్లలు హైదరాబాద్ కు వెళ్లి వాళ్ల, వాళ్ళ తల్లి దండ్రులు కూలి నాలి చేసిన డబ్బులతో వేల రూపాయలు రూములకు అద్దెలు చెల్లించి,పరీక్షా ఫీజులు, కోచింగ్ ఫీజులు చెల్లించి పరీక్షలు రాస్తే, పరీక్షలు నిర్వహించిన తెల్లారి పేపర్ లీకూ, కోర్టు కేసులు అంటూ పరీక్షలను రద్దు చేస్తూ నిరుద్యోగాన్ని మరింత పెంచిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాకుండా గద్దెనెక్కిన వెంటనే నోటిఫికేషన్లు జారీ చేస్తూ, ఉద్యోగాలను కల్పిస్తూ యువతను, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని అన్నారు. మన మధ్య కుల మత భేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందుతున్న పార్టీల ను గుర్తించాలని అన్నారు. మణిపూర్ లో ఆదివాసీల పై దాడులు చేస్తూ, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీల పై జరుపుతున్న దాడుల పై చర్చలను నిర్వహించాలని, దాడులను ఆపాలని డిమాండ్ చేశారు. పార్టీల నిజ స్వరూపాన్ని గుర్తించి, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పాటు పడే కాంగ్రెస్ పార్టీ ను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బాలరాజు గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, భక్కన్నగారి సంపత్ రెడ్డి, టెలికాం బోర్డు మాజీ సభ్యుడు అంచనూరి రాజేష్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, మండల ఫిషర్మెన్ అధ్యక్షుడు సుధాకర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రాజేశ్వర్ గౌడ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎమ్.ఏ రఫీఖ్, పార్టీ గ్రామ ఎండీ అన్వర్, మైనారిటీ ప్రెసిడెంట్ ఎండ్ ఆంజద్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రెసా ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు





మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11.(తెలంగాణ పత్రిక)వచ్చే అర్జీదారులు సందర్శకులు వేసవి తాపం నుంచి సేద తీరేందుకు వీలుగా కలెక్టరేట్ లోపల తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్( ట్రేసా) ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ట్రేసా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ట్రేసా ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న 21 తహసీల్దార్ కార్యాలయాల ఆవరణలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు కలెక్టర్లలివేంద్రాన్ని ప్రారంభించిన తర్వాత కలెక్టర్ స్వయంగా మంచినీళ్లు పలువురికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ట్రేసా ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న 21 తహసీల్దార్ కార్యాలయాల ఆవరణలో సైతం చలివేంద్రాలను ఏర్పా చేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్, మే నెలలో ఎండలు బాగా ఉంటాయి కావున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి ప్రయాణం చేసేటప్పుడు చల్లని నీరు చల్లటి జ్యూస్ తాగాలన్నారు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఎండ వేడి చాలా ఉంటుంది ప్రజలు బయటికి రాకూడదు అత్యవసర పని ఉన్న సందర్భంలో మార్నింగ్ టైం లో పని చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మహేందర్ గౌడ్, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు తాటి నరసింహులు, కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ సిద్ధు, సెక్రెటరీ నవీన్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# గురుకుల పాఠశాలలో జ్యోతిబా పూలే జయంతి వేడుకలు



నర్సంపేట ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక) మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల గిర్నిబావి నందు మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇన్చార్జి ప్రిన్సిపాల్ సతీష్ మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించి టెంకాయ కొట్టి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ సతీష్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11 న జన్మించాడని 1890 నవంబర్ 28న మరణించాడని పూలే కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్ధరణకు కృషిచేసిన మహోన్నత వ్యక్తిని 1873 సెప్టెంబర్ 24 న తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశాడని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అతని భార్య సావిత్రిబాయి పూలే భారత దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలని మహిళా విద్యకు మారదర్శకులని పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడని 1853లో వితంతు మహిళల అనాధ శిశువుల కోసం ఒక సేవాసదనంను ప్రారంభించాడని వారి పేరు మీద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలను స్థాపించడం బి.సి. అనగారిన వర్గాల పిల్లలు విద్యను అభ్యసించుటకు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులు పూలే జీవితాన్ని మార్గదర్శకంగా తీసుకొని సామాజికవేత్తలుగా సంఘసంస్కర్తలుగా వారి అడుగుజాడల్లో నడవాలని ఈ జయంతి వేడుకల సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ సతీష్ కోరినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ శ్రీలత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం

## - వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది- రైతులకు రాష్ట్ర మంత్రుల హామీ

చిన్నకోడూరు, ఏప్రిల్ 11, (తెలంగాణ పత్రిక): గత రెండు రోజుల క్రితం కురిసిన వడగండ్ల వానతో నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుదని రాష్ట్ర మంత్రులు రైతులకు హామీ ఇచ్చారు. సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండల పరిధిలోనీ ఇబ్రహీంనగర్ గ్రామంలో పంట నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు వచ్చినటువంటి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఐటీ, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం అని రైతులను అన్నివిధాలుగా ఆదుకుటుందని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరీకృష్ణ వెంట వెళ్ళి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లడుతూ నియోజకవర్గంలో వడగండ్ల వానతో నష్టపోయిన వరి, మిర్చి, మామిడి ఇలా అన్నిరకల నష్టపోయిన రైతు పంటను అంచనా వేయాలని వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకుంటుందనీ కలెక్టర్ కు ఆదేశాలు జారిచేసారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మంత్రులకు, నియోజకవర్గ ఇంచార్జ్ ఘనస్వాగతం పలికి శాలువాతో సన్మానం చెసారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్, ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్ నాయకులు ఉడుత వేణు తదితరులు పాల్గొన్నారు.



# నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఆసుపత్రుల అభివృద్ధికి 85 కోట్లు మంజూరు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-11 శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్‌లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరైన ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనారసింహ అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం తర్వాత ఈ ప్రకటన



విడుదల చేశారు ఈ సమావేశంలో, షబ్బీర్ అలీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల ప్రస్తుత పరిస్థితిలతో సహా ముఖ్యమైన సమస్యలనువిద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించారు నిజామాబాద్‌లోని 750 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకే ఒక ఫంక్షనల్ లిఫ్ట్ ఉందని, రోగుల సేవలను తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆయన ఎత్తి చూపారు. వేగంగా స్పందించిన మంత్రి దామోదర్ రాజనారసింహ ఆసుపత్రికి రెండు అదనపు లిఫ్టులను మంజూరు చేశారు. డ్రైనేజీ మరియు తాగునీటి సౌకర్యాల మెరుగుదలలతో సహా సమగ్ర పునరుద్ధరణ మరియు అప్‌గ్రేడేషన్ పనులను కూడా ఆయన ఆమోదించారు. జిల్లాలో ఆసుపత్రి మౌలిక సదుపాయాలు, సిబ్బంది మరియు ఇతర నిత్యావసర అవసరాల కోసం మొత్తం రూ.63 కోట్లు మంజూరు చేయబడింది. కామారెడ్డి లోని 250 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ సౌకర్యం లేదని షబ్బీర్ అలీ మంత్రికి తెలియజేశారు. ప్రాథమిక రోగనిర్ధారణ మౌలిక సదుపాయాలు లేకపోవడంతో దిగ్భ్రాంతికి గురైన మంత్రి, వారంలోగా సిటి స్కాన్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అత్యవసర సంరక్షణ అవసరాలను తీర్చడానికి అతను కొత్త ట్రామా సెంటర్‌ను కూడా మంజూరు చేశాడు. ఒక ప్రధాన ప్రకటనలో, కామారెడ్డి జిల్లాలోని దోమకొండలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 30 పడకల నుండి 50 పడకల సౌకర్యంగా మార్చడానికి ప్రభుత్వం ఆమోదించింది. ఏప్రిల్ 8, 2025న హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ (%×%) డిపార్ట్‌మెంట్ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు నెం. 137 ప్రకారం, సివిల్ పనులు మరియు పరికరాల కోసం రూ. 22 కోట్లు మంజూరు చేయబడ్డాయి. టీవీవీపీకి సహాయ పథకం కింద నిధులు డ్రా చేయబడతాయి మరియు ఆర్థిక శాఖ నుండి సమ్మతితో ఆర్డర్ జారీ చేయబడింది. ఆరోగ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జె. చోంగ్తు ఈ పరిణామాలను ధృవీకరించారు మరియు తక్షణ అమలు కోసం తెలంగాణ వైద్య విధ్యా పరిషత్ (టి వి వి పి) మరియు తెలంగాణ రాష్ట్ర వైద్య సేవలు అండ్ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టి ఎస్ ఎం ఎస్ ఐడిసి) లకు అవసరమైన సూచనలు జారీ చేశారు కొత్తగా మంజూరైన సౌకర్యాలను ప్రారంభించి రాబోయే పనులకు శంకుస్థాపన చేసేందుకు ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనారసింహ స్వయంగా త్వరలో జిల్లాలను సందర్శిస్తారని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.గ్రామీణ మరియు సెమీ-అర్బన్ ప్రాంతాలలో పబ్లిక్ హెల్త్‌కేర్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నిబద్ధతకు ఇది స్పష్టమైన ప్రతిబింబం" అని ఆయన అన్నారు. ఈ సమావేశానికి డాక్టర్ నరేందర్ కుమార్ (మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్), వేముల థామస్ (అదనపు డైరెక్టర్, డి ఎం ఈ), భోర?డే హేమంత్ సహాదేరావు (ఎండి టీఎస్ ఎంఎస్ ఐడీసీ), డాక్టర్ బి. రవీందర్ నాయక్ (డైరెక్టర్, పబ్లిక్ ఆరోగ్యం), డాక్టర్ ఫరీదా బేగం (సూపరింటెండెంట్, కామారెడ్డి జి జి హెచ్), డాక్టర్ వి. శివ ప్రసాద్ (ప్రిన్సిపాల్, ప్రభుత్వ వైద్య కళాశాల,(కామారెడ్డి ), డాక్టర్ శ్రీనివాస్ (సూపరింటెండెంట్, జి జి హెచ్ నిజామాబాద్) మరియు డాక్టర్ శివ ప్రసాద్ (ప్రిన్సిపల్, ప్రభుత్వ వైద్య కళాశాల, నిజామాబాద్). తదితర అధికారులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు



వెల్దుర్తి, ఏప్రిల్ 11, (తెలంగాణ పత్రిక):వెల్దుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి పురస్కరించుకొని రైతు సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయులు జ్యోతిబాపూలే దంపతులను, వారు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ ఆర్ఐ నర్సింగ్ యాదవ్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి హాత్మహత్య



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్11(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండలంలోని రాజక్కపేట గ్రామానికి చెందిన బోయ మోహన్ (50) అనే వ్యక్తి రేకులకుంట మల్లికార్జున స్వామి ఆలయంలో ఎలక్ట్రిషన్ గా ఉద్యోగం నిర్వహిస్తూ, భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి గ్రామంలో జీవనం కొనసాగిస్తున్నాడు.వీరికి గ్రామంలో సొంత ఇల్లు, వ్యవసాయ భూమి కానీ లేదు. గత కొంతకాలం నుంచి మోహన్ తీవ్ర ఆర్థిక, ఇబ్బందులతో బాధపడుతూ, మానసికంగా కృంగిపోయి, మతిస్థిమితం తప్పినట్లు తనలో తాను బాధపడుతూ ఉండేవాడు. గురువారం రాత్రి ఆలయంలో విధులకు హాజరై, శుక్రవారం తెల్లవారుజామున ఆలయం సమీపంలో ఉన్న అడవిలో చెట్టుకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం కొంతమంది అటుగా వెళ్లిన స్థానికులు జరిగిన ఘటనను గుర్తించి, ఆలయ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు, పోలీసులకు, సమాచారం అందించారు.

# ఉద్యమ పార్టీకి 25ఏళ్ళు పూర్తి. కేసీఆర్ పదేళ్ల పాలనలో స్వర్ణయుగం

**- తెలంగాణా ప్రజల గుండెల్లో కేసీఆర్- భవిష్యత్ బిఆర్ఎస్ పార్టీ దే- రజతోత్సవ సభ సంబురాలు అంబారాన్ని అంటాలి.- బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి.నర్సంపేట నియోజకవర్గ%శీ% నుండి 25000 మంది కార్యకర్తలు తరలి రావాలి- బిఆర్ఎస్ నాయకులతో కలసి రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ చేసిన పెద్ది**





నర్సంపేట ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక) నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సంధర్భంగా మాట్లాడుతూ...నర్సంపేట నియోజకవర్గ లో అన్నీ మండలాల బాద్యులకి బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందీ..ప్రపంచ చరిత్రలో నిలిచిపోయే సభలు నిర్వహించిన సత్తా బి ఆర్ఎస్ పార్టీది , మన చైతన్యం అలంటింది. ఈరోజు నుండి గ్రామాల పరిధిలో ఉంటూ ప్రతీ గ్రామానికీ వెళ్ళి కార్యకర్తల సమావేశం నిర్వహించి అక్కడ అందుబాటులో ఉండే వాహనాలు సభకి వచ్చే పార్టీ శ్రేణుల సంఖ్యను అంచనా వేసుకుని వారిని సమన్వయం చేసుకొనుట కొరకి సమావేశాన్ని నిర్వహించుకోవడం జరిగిందీ....మండలాల, గ్రామాల పరిధిలో చర్చ మొదలు పెట్టండి , గ్రామాలలో మన పార్టీ కార్యకర్తలు చాలా ఉత్సాహంతో ఉన్నారు కెసిఆర్ ను చూడాలని సభకు రావాలని కార్యకర్తల నుండి ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభిస్తుంది కావున వారికి అనుగుణంగా మన ఏర్పాట్లు గ్రామస్థాయిలో జరగాలి.కేసీఆర్ నాయకత్వ తోనే తెలంగాణ అభివృద్ధి సాధిస్తుంది అని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఆనాడు ఎన్నికల్లో మనకోసం కష్టపడి ఇబ్బందులు పడ్డ దెబ్బతిన్న పార్టీకోసం కష్టపడిన వాళ్ళను వారి అవకాశాలు వచ్చినటువంటి వాళ్ళను రిజర్వేషన్లు కలిసి వచ్చేటువంటి వాళ్ళను ఖచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ నియోజకవర్గ%శీ%ల్లో మెజారిటీ స్థానాలను గెలిపించే బాధ్యత నాది...మన వృత్తి ప్రజాసేవ, రాజకీయం, వేరే పనులు ఏమీ లేవు ఓడిన గెలిచిన ప్రజల మధ్యలోని బ్రతికే వాడే నాయకుడు అవుతాడు ఆనాడు ఎలా ఉన్నానో ఇప్పుడు కూడా ఉంటాను మీ అందరికీ మాట ఇస్తున్నాను...ఇవాళ గెలిచిన ఎంఎల్ఏ కంటే నేను 10 రెట్లు ఎక్కువ గ్రామాల్లో పనిచేశాం...ఇది మనం అనడం లేదు అధికార పార్టీ వాళ్లు అంటున్నారు.ఏప్రిల్ 27 సభ విజయవంతం చేసి ఉమ్మడి వరంగల్ జిల్లాలో నర్సంపేట నియోజకవర్గం నుండి 25000 మంది కార్యకర్తలు ఒక్కరూ తక్కువ కాకుండా తరలి రావాలని కేసీఆర్ దగ్గర మన నర్సంపేట పౌరుషం చూపించాలని మీ అందరికీ చేతులు జోడించి నమస్కారిస్తున్న.ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది మహిళలను ఎక్కువ శాతం వస్తే ఇబ్బందులు ఉంటాయి ఎండకాలం కాబట్టి .అందుకే పురుషులు పైన ఎక్కువ టార్గెట్ చేస్తున్నాం మండల, గ్రామ, పట్టణ, జిల్లా స్థాయి వరకు అధిక సంఖ్యలో తీసుకురావాలని నిర్ణయించుకోవడం జరిగిందీ .ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, అన్ని మండల పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్ లు , మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, నియోజకవర్గ నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు...

## దార్శనికుడు, సంఘసంస్కర్త

# మహాత్మా జ్యోతిరావు పూలే

**- సమాజంలో విద్య, స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక): సామాజిక రుగ్మతలను రూపుమాపి బహుజనుల అభివృద్ధికి దశ దిశ తానై నిలిచిన గొప్ప దార్శనికుడు, సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కొనియాడారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, వివిధ సంఘాల నాయకులు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి (డి.ఆర్.ఓ) నాగరాజమ్మ లు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ సమాజంలో విద్య, స్వేచ్ఛ, సమానత్వం గురించి పోరాడిన మహోన్నత వ్యక్తి, దార్శనీకుడు, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబా పూలే అని.., ఆనాడు విద్య విషయంలో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపి ప్రతి మహిళ చదువుకోవాలనే సంకల్పంతో.., ఆయన పడకగదినే తరగతిగదిగా మార్చి సావిత్రిబాయికి చదువు చెప్పడమె కాదు దేశంలో మొట్టమొదటి మహిళా టీచర్ ను ఆయన ఇంటినుండే తయారు చేశారని.., ఆ దూరదృష్టే ఇప్పుడు అందరికీ వరంగా మారిందని గుర్తుచేశారు. పూలే ఆశయాలను పుణికిపుచ్చుకుని ఐక్యమత్యంతో విద్య, స్వేచ్ఛ మరియు సమానత్వంతో పాటు ఆయన ఆశయాలను కొనసాగించే గమనంగా మనందరం పయనించాలని పిలుపునిచ్చారు. రాబోయో పూలే 200వ జయంతి సిద్దిపేట బస్ స్టాండ్ వద్ద మరింత ఘనంగా నిర్వహించాలని, ఆ దిశగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా జిల్లా లోని అన్ని గ్రామాలలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాలను ఏర్పాటు చేసి, ఆయన సేవలు అందరికీ తెలియజేయాలని ఆకాంక్షించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ దేశ వైతాళికుడు, సత్య సాదక్ సమాజ స్థాపకులు, భావి భారత సామాజిక వ్యవస్థ ప్రగతి




పథాన్ని ఎంతో దూరదృష్టితో ఊహించి మార్గదర్శకం చేసిన మహా దార్శనికుడు మహాత్మ జ్యోతిబా పూలే అని అన్నారు. అనాగరికత, అసమానతలపై పోరాడి స్వాతంత్ర్యానికి పూర్వమె గ్రామాల్లో పాఠశాలలను ఏర్పాటు చేసి అస్పృశ్య అణగారిన ప్రజలకు, స్త్రీలకు విద్యను అందించారన్నారు. ఇలాంటి మహోన్నత వ్యక్తి జయంతి ఉత్సవాలు ప్రతి గ్రామాల్లో జరపాలని ఆకాంక్షించారు. జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే లాంటి మహనీయుల జీవిత ఆశయాలను పుణికిపుచ్చుకుని వాటిని ఆచరణలో పెట్టినప్పుడే సమాజం అభివృద్ధిని సాధిస్తుందని అన్నారు. దేశంలో అనాగరికత, అస్పృశ్యత మరియు తీవ్రమైన కుల వివక్ష కొనసాగుతున్న సమయంలోనే రేపటి భావి భారత పౌరులకు సరైన విద్యను అందించాలని అప్పుడే సమాజం అభివృద్ధి సాధిస్తుందని గ్రహించి.., అందుకు మొదటి అడుగు తననుండే ప్రారంభం కావాలని.., నిరక్షరాస్యులైన తన భార్యకు విద్య నేర్పించడం మాత్రమే కాకుండా మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలేను తీర్చిదిద్దిన మహనీయుడు పూలే అని చెప్పారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుల ఘనమైన మన్ననలు పూలే సాధించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, పలువురు వివిధ సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలిరండి..!

## రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

రాయికోడ్ ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక)బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని ఆందోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పిలుపునిచ్చారు రాయికోడ్ మండల పరిధిలోని ఇటికేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. నీళ్లు,నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యా యాలకు వ్యతిరేకంగా 25 ఏళ్ల క్రితం తెలం గాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించిం దన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం అలు పెరుగని పోరాటాలు చేసిందన్నారు. మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మెతో కేంద్రాన్ని కదిలించిం దన్నారు.రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలం గాణ పునర్ నిర్మాణంలో భాగంగా టీఆర్ ఎస్, బీఆర్ఎస్‌గా ఆవిర్భవిం చిందన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో అనేక విప్లవాత్మ కమైన మార్పులు తీసుకువచ్చిందని, రైతు లకు, బడుగు, బలహీనవర్గాలకు, దళి తులకు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా నిలిపిన ఘనత కేసీఆర్ దె అని అన్నారు ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరుగనున్న పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్ గుర్తించి దిశా నిర్దేశం చేయనున్నారని, ఈ సభకు రాయికోడ్ మండలంలోని వివిధ గ్రామాల లోని ప్రజలు , పార్టీ కార్యకర్తలు



హాజరై 27 నా జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ ప్రధాన కార్యదర్శి శంకర్ యూత్ ప్రెసిడెంట్ అంజి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ పటేల్ మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్ పటేల్ మాజీ వరం వైస్ చైర్మన్ తుకారం మాజీ కోఆప్షన్ మెంబర్ ఆబేద్ అలీ వివిధ గ్రామాల సర్పంచులు కిష్టారెడ్డి మాణిక్యం ప్రవీణ్ కుమార్ రవీందర్ హనుమంతు శంకరయ్య సౌకారి మాజీ ఎంపీటీసీలు నిరంజన్ విష్ణువర్ధన్ రెడ్డి టిఆర్ఎస్ యువ నాయకులు కాశి బసవరాజ్ పటేల్ మల్లు పటేల్ పవన్ కుమార్ నర్సింలు శివరాజ్ రాజు రమేష్ ముఖ్య నాయకులు బిఅర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. %శ్రీ

## సంవత్సరిక కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి నివాళులర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి



నర్సంపేట ఏప్రిల్ 11 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన బండి రాజయ్య బండి రాజమల్లు తండ్రి సంవత్సరీకా కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల యూత్ ప్రెసిడెంట్ కొత్తకొండ రవి వర్మ కోరే రాజేష్ భూసాని ఏకాంబరం కోలుగురి సుమంత్ వారికల కమలాకర్.తదితరులు పాల్గొన్నారు

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్11.(తెలంగాణ పత్రిక)మెదక్ జిల్లా నర్సాపూర్ మండల కేంద్రంలోని రెడ్డి పల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలవద్ద అన్ని సదుపాయాలను కల్పించాలని వరి ధాన్యం తూకం వేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత పంటకు మద్దతు కల్పిస్తూ బోనస్ పూర్తిగా అందజేయాలని..అలాగే రైతు భరోసా చాలా మందిరైతులకు అందలేదని తక్షణమే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్,స్థానిక తాజా మాజీ సర్పంచ్ చెందాగౌని వెంకటేష్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్,మహేష్ గౌడ్ ,కురుమ నవీన్,శేకయ్య, ఎర్ల కనకయ్య,శేఖర్ గౌడ్, ప్రవీణ,మంగ ,మహేశ్వరిఅండూరి గణేష్ మానయ్య, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి కథల పోటీలలో విజేతగా ఎన్నికైన రామంచ విద్యార్థి



చిన్నకోడూరు, ఏప్రిల్ 11,(తెలంగాణ పత్రిక):మాచిరాజు బాలసాహిత్య పీఠం హైదరాబాద్ వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల పోటీ లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామంచ కు చెందిన ఏడవ తరగతి విద్యార్థి బి.ఐశ్వర్య రాష్ట్ర స్థాయి ప్రోత్సాహక బహుమతికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్తవ్వ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న మాచిరాజు బాలసాహిత్య పీఠం వారికి ధన్యవాదాలు తెలిపారు. అమ్మాయికి పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.